POCKET BOOKS
EMESCO



ఎమెస్కో
సంప్రదాయ
సాహితి

శ్రీకాళహస్తి మహత్యము

కవిసమ్రాట్ విశ్వనాథ కమనీయ పీఠికతో

CP

R3301843

ఇంటింట నరన్వతీ పీఠం: 1

సంప్రదాయ సాహితి-5

శ్రీనాథుని

శృంగారనైషధము

ఆంధ్ర పంచకావ్యములలో

నైదవది

పీఠిక :

విశ్వనాథ సత్యనారాయణ

పరిష్కరణము :

రావూరి దొరసామిశర్మ

ముద్రణ:
హైదరాబాద్

గౌరవసంపాదకులు:

బొమ్మకంటి వేంకట సింగరాచార్య

బాలాంత్రపు నళినీకాంతరావు

POCKET BOOKS
EMESCO
ESS 5





POCKET BOOKS
EMESCO

Ess-5

EMESCO SAMPRADAYA SAHITI
(EMESCO CLASSICS)

SRUNGAARANAISHADHAMU

by
SRINATHA

Publishers :
M. SESHACHALAM & CO.

EMESCO POCKET BOOK
First Edition : JULY 1970

Cover Design .
BAPU

Printers :
SRI VENKATESWARA PRINTERS,
MADRAS-21.

Distributors :
ANDHRA PRADESH BOOK DISTRIBUTOR .
RASHTRAPATHI ROAD, SECUNDERABAD.

Soft Cover Rs. 4/-
Library Edition Rs. 6/-

విషయానుక్రమణిక

ప్రకాశిక	xi
విశ్వనాథ పీఠిక	xiii
పరిష్కర్త నివేదిక	xxxxii
ప్రథమాశ్వాసము	1-26

అవతారిక: ఇష్టదేవతా స్తుత్యాదికము (1). కథా ప్రారంభము (11). నలమహా చక్రవర్తి వైభవము (11). నలుని దాత్మత్వము (12). దమయంతికి నలునియం దనురాగోదయము (15). దమయంతి యందు నలుఁ దనుర క్తుఁ డగుట (18). నలుఁడు ఉద్యాన విహారమున కేఁగుట (18). నలుని వనవిహారము (20). సముద్రమును బోలిన సరోవరము (22). పసిఁడి రెక్కల రాయంచ (23). నలుఁడు పైడి హంసను బట్టుట (24). నలునకు రాయంచ ప్రార్థనము (24).

ద్వితీయాశ్వాసము	27-60

నలుఁడు హంసను విడిచిపుచ్చుట (28). హంస దమయంతి సౌందర్యమును నలునకు వివరించుట (28). నలుఁడు రాయంచను బ్రశంసించుట (33). హంస దమయంతి కడకు నలుని దూతగ నేఁగుట (35). కుండిన పురవైభవము (36). శ్రీయంతి హంసను బట్టఁ జూచుట (38). దమయంతితో హంస (39). హంస నలుని గుణగణములఁ బొగడుట ను దమయంతికి వివరించుట (41). ద (42). నలుని యెడ దమయం

తనను నలునకుఁ గూర్పుమని దమయంతి హంసను ప్రార్థించుట (45). దమయంతి శపథము (46). హంస దమయంతికి ధైర్యము సెప్పుట (47). దమయంతి వృత్తాంతము హంస నలునకుఁ దెల్పుట (50). దమయంతీ విరహతాపము (52). చెలిక త్తెల ఉపచారములు (53). చంద్రదూషణము (54). మన్మథ దూషణము (57). దమయంతికి సఖుల శిరోపచారములు (58). దమయంతీ స్వయంవర ప్రకటనలు (59).

తృతీయాశ్వాసము 61-100

నారద, పర్వతు లింద్రుని జూడ నేఁగుట (61). నారదుఁ డింద్రునికి దమయంతీ స్వయంవరముఁ గూర్చి తెలుపుట (64). ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, వరుణుఁడు దమయంతీ స్వయం వరమునకుఁ దరలుట (67). బంగరు విమానమున పయనము (68). ఇంద్రాదులు మార్గమ్మున నలుని గలయుట (68). ఇంద్రా దులు దమయంతి కడకుఁ దమ దూతగా నలుని బంపుట (69). వేల్పులదూతగా నలుఁడు దమయంతి కడకేఁగుట (75). నలుఁడు కుండిన నగరము ప్రవేశించుట (76). తిరస్కరిణీ విద్యా మహిమ వలన నలుఁ డదృశ్యుఁడై అంతఃపురమున ప్రవేశించుట (76). నలుఁడు దమయంతీ ప్రాసాదమున ప్రవేశించుట (79). నలు నకుఁ దమయంతీ సందర్శనము (81). వేల్పుల దూతికలు దమ యంతిని దర్శించుట (83). ఇంద్ర దూతిక హితోక్తి (84). ఇంద్ర దూతికకు దమయంతి ప్రత్యుత్తరము (86). నలుఁడు దమయంతి సోయగమును చికురాది పద నఖాంతముగఁ బ్రస్తుతించుట (89).

చతుర్థాశ్వాసము 101-133

తికి సాక్షాత్కరించుట (102). నలునకు

లు (103). నలుఁడు దమయంతికి

(105). ఇంద్రుని విరహతాప

(106). దమయంతికై అగ్ని

దేవుని విరహతాపము (108). దమయంతికై యముని విరహవేదన (109). దమయంతి యొద్ద వరుణుని అనురక్తి (109). దమయంతికి నలుఁడు వేల్పుల సందేశము వినిపించుట (111). దమయంతి నలుని వంశాదికముల నడుగుట (112). వేల్పులలో నొకని వరింపుమని నలుఁడు దమయంతిని గోరుట (113). నలుని దక్క అన్యుల వరింపనని దమయంతి ప్రతిజ్ఞ (116). దమయంతి దుఃఖించుట (120). నలుఁడు దమయంతికి తన నామాదికముల వెల్లడించుట (121). దూత్య వైఫల్యమునకు నలుఁడు చింతిల్లుట (122). దమయంతికి మారుగ నలునితో నామె చెలికత్తె పలుకుట (123). నల దమయంతులు లోలోన జింతిల్లుట (124). హంసాగమనము (124). హంస సాంత్వనములఁ బల్కుట (124). నలుని చిత్తశుద్ధికి దేవతలు హర్షించుట (125). స్వయంవరాగతుల అభివర్ణనము (126). వాసుకి, కర్కోటకుల యాగమనము (128). భీమభూపతి సరస్వతిని ప్రార్థించుట (131). సరస్వతీ సాక్షాత్కారము (132).

పంచమాశ్వాసము 134-171

స్వయంవర మండపమునకు దమయంతి యాగమనము (135). రాజులకు దమయంతి సౌందర్యము విస్మయము గొల్పుట (136). సరస్వతి దమయంతికి వరణీయు లొక్కొక్కరి ఘనతను వర్ణించి చెప్పుట (138). దేవతలు (138). వాసుకి (139). పుష్కర ద్వీపాధిపతి (140). శాకద్వీపాధిపతి హవ్యుఁడు (141). క్రౌంచద్వీపాధిపతి (143). కుశద్వీపాధిపతి (145). శాల్మలి ద్వీపాధిపతి (146). ప్లక్ష ద్వీపాధిపతి (147). జంబూద్వీప రాజులు (148). ఉజ్జయినీపతి (149). గౌడదేశాధిపతి (150). మథురాధిపతి (151). కాశీరాజు (153). అయోధ్యాధీశుఁడు (154). పాండ్యభూపాలుఁడు (155). కళింగరాజు (157). నేపాళ భూవిభుఁడు (159). కామరూపాధిపతి (160). ఉత్కల దేశాధీశుఁడు (161). కీకటాధీశ్వరుఁడు (162). ఐదుగురు నలుల అద్భుతాది వర్ణనము (164). దమయంతి నలుని గుర్తించుట (168).

షష్ఠాశ్వాసము 172_201

నల దమయంతులకు వేల్పులు వరము లిచ్చుట (174). నలు నకు భారతి చింతామణి మంత్ర ముపదేశించుట (175). భారతి దమ యంతికి కామరూపిణీ విద్య ప్రసాదించుట (177). నలుఁడు తన శిబిరమున కరుగుట (178). దమయంతిని బెండ్లికూతుఁ జేయుట (179). నలుని బెండ్లికొడుకు సేయుట (182). నలుఁడు వివాహ మండపంబున కేఁగుట (184). నల దమయంతుల కల్యాణము (180). నలునకు మామగారొసఁగిన కట్నములు (191). ఋవ్వపు బంతులాట (194).

సప్తమాశ్వాసము 202_247

నలుఁడు దమయంతితో నిజరాజధానికిఁ దరలిపోవుట (203). తండ్రి కూఁతునకు బుద్ధులు చెప్పి పంపుట (203). నల దమయంతుల స్వనగర ప్రవేశము (206). ఇంద్రాదులు మరలి స్వర్గమునకుఁ దర లుట (207). మన్మథుఁడు ఇంద్రాదుల కెదురు వచ్చుట (209). క్రోధుఁ డెదురు వచ్చుట (211). లోభుఁ డెదురు వచ్చుట (212). మోహుఁ డెదురు వచ్చుట (214). కలిరాజు ససైన్యముగ నెదురు వచ్చుట (215). కలిబట్ల విపరీత వాదములు (216). ఆర్షమత నిర సము (217). స్వైరవిహార ప్రబోధము (218). కలిబట్ల వాచాల తకు వేల్పులు కోపగించుట (220). కలిబట్లు వేల్పులను క్షమాభిక్ష యర్థించుట (221). కలి పురుషుని భీకరాకృతి (222). కలి వేల్పులఁ గని దమయంతీ స్వయంవరమునకుఁ బోవుచున్నట్లు తెల్పుట 223). దమయంతి నలుని వరించెనని వేల్పులు కలికిఁ దెల్పుట 224). కలి కినిసి, దమయంతి నెత్తుకొని వత్తుననుట (224). వేల్పులు నలుని బొగడి, కలిని వారించుట (226). కలి పురుషుని ప్రతిజ్ఞ (228). ఔషధ దేశమునఁ గలి వింత వర్ణనము (229). కామక్రోధ లోభ మోహములను గలి వేర్వేరు పనులకు నియోగించుట (233). నూతన దంపతుల గృహ ప్రవేశము (235). నలుని విహార సౌధ వర్ణనము

(235). నల దమయంతుల శృంగార కేళీ విహారములు (237). విద్యుద్దీప వైచిత్రి (239). నల దమయంతుల రహఃకేళి (240).

అష్టమాశ్వాసము 248-288

వైతాళికుల మేలుకొలుపు గీతముల (248). ప్రాతఃకాల వర్ణనము (251). నలుఁడు ప్రాతస్స్నాన సంధ్యాదులఁ దీర్చుట (254). నల దమయంతుల సరస సల్లాపములు (256). వైతాళిక పురంధ్రి సేయు మాధ్యాహ్నిక ప్రశ్నప్తి (265). నలుని శివారాధనము (266). నలుఁడు శ్రీహరిని బూజించుట (268). భగవన్నుతి (270). దశావతార స్తుతి (271). సంగీతాది గోష్ఠి (276). సాయం సంధ్యా వర్ణనము (277). నక్షత్ర వర్ణనము (278). అంధకార వర్ణనము (279). చంద్రోదయ శోభ (279). చంద్ర వర్ణనము (280). ప్రబంధోప సంహారము (286). కావ్యోప సంహారము (286). ఫలశ్రుతి (287).

ప్రకాశిక

.....

"దేశభాష లందు తెలుగు లెస్స"

శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముడు కంతో క్తిగా చేసిన ప్రశంస ఇది. ఆ మహనీయుడు తెలుగులో విద్వాంసుడు. మహాకవి. సంస్కృతం, కన్నడం, తమిళం, ఉరుదు మొదలైన బహు భాష లెరిగి ఆయా భాషలలోని సాహిత్యాలలో పాండిత్యము, కలవాడు; బహుభాషా సాహిత్య పోషకుడు.

తెలుగుభాషకు అంత శక్తిని, అటువంటి ఆసదృశ మాధుర్యాన్ని సంతరించి, ఈ అనన్య ప్రశంసకు అర్హతను కూర్చిన చరితార్థ జన్ములు మన ప్రాచీనాంధ్ర మహాకవులు.

ఆ మహాకవుల ప్రశస్త రచనల సమాహారమైన సంప్రదాయ సాహితి తెలుగువారందరికీఅక్షర ఔరసత్వంగా సంక్రమించిన పెన్నిధి.

ఆ సంప్రదాయ సాహిత్యమంతటిని సంస్కరించిన సంపూర్ణ పాఠాలతో, సులభంగా చేతబట్టి చదువుకొనటానికి అనువైన, ముచ్చ టైన చిన్నచిన్న సంపుటాలుగా ప్రచురించేందుకు ఇంతవరకు సమగ్ర మైన ప్రయత్నం జరుగలేదు.

ఎమెస్కో పాకెట్ బుక్స్ అభిమాన పాఠకులు,పండితులు పదే పదే చేస్తూ వచ్చిన సూచనల ఫలితంగా, మా పోకెట్ బుక్స్‌తోపాటు ఈ ప్రాచీన మహాకావ్యాలు కూడ నెలకొకటి చొప్పున సరస మైన ధరలకు అందరికీ అందజేయటానికి, ముందుగా తెలుగు పంచ కావ్యాలు (మను చరిత్రము, వసు చరిత్రము, ఆముక్తమాల్యద, పాండురంగమాహాత్మ్యము, శృంగారనైషధము) ప్రకటించటానికి పూనుకుని, వాటిలో అగ్రగణ్యమైన స్వారోచిష మను సంభవము (మను చరిత్రము)ను సాధారణ సంవత్సరాది పండుగకు ఉగాది కాను కగా అందించి, తరువాత వరసగా వసుచరిత్రమును, ఆముక్తమాల్య

దను. పాండురంగమాహాత్మ్యమును వెలువరించి, ఇప్పు డై దవదైన శ్రీనాథుని శృంగారనైషధమును తేగలుగుతున్నందుకు ఆనం దిస్తున్నాము. ఆ పైన క్రమంగా మన ప్రాచీన సాహిత్యంలో శాశ్వత ప్రయోజనం గల పురాణ, ఇతిహాస, కావ్య, ప్రబంధ, శతక గేయ సారస్వత మంతటినీ ఇలాగే తీరైన సంపుటాలలో అందజేయాలని మా సంకల్పం.

ఈ గ్రంథాలన్నిటినీ సాధ్యమయినంత తక్కువ ధరలకు అందజేయాలని మా ప్రయత్నం. దురదృష్టవశాత్తు ఇటీవల అచ్చు కాగితం వెల ఒకటిన్నర రెట్లు పైగా పెరిగిపోయింది. ముద్రణ రేట్లు పెరిగినవి. అందుచేత, ఇపుడు నిర్ణయించిన ధరకన్న తక్కువ వెలకు అందించటం అసాధ్యమయింది. ఈ సంప్రదాయ సాహితీ పరం పరలో వెలువడుతున్న సంపుటాలలో చిన్నవీ పెద్దవీ ఉండటంవలన అన్నిటికీ ఒకేవెల నిర్ణయించటం కూడా సాధ్యం కాకపోయింది.

మా సాహిత్య వ్యవసాయానికి సదా అండగా నిలబడుతూన్న పూజ్యులు కవిసమ్రాట్, కళాప్రపూర్ణ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు, ఈ ఇంటింట సరస్వతీ పీఠం ప్రణాళికను గురించి మేము తెల్పిన వెంటనే హర్షించి, ఆశీర్వదించి, ఈ పరంపరలోని పంచ కావ్యాలకు మేము కోరినట్లు నవసాహిత్యకులకు అనువుగా విశిష్ట పీఠికలు రచించి యిస్తూ వచ్చి సంతోషంగా అంగీకరించి, ఈ ఉద్య మానికి మరింత బలం చేకూర్చినందుకు తెలుగు రసజ్ఞులందరితో పాటు మేము వారికి సదా కృతజ్ఞులం.

శ్రద్ధగా శృంగారనైషధము బహు ప్రతులు పరిశీలించి, సముచిత పాఠ నిర్ణయాలు చేసి, శుద్ధప్రతి తయారుచేసి ఇచ్చిన పరి ష్కర్తలు విద్వాన్ రావూరి దొరసామి శర్మ, ఎం.ఏ., గారికి మా అభివాదాలు. ఈ ప్రణాళికకు చేదోడు వాదోడుగా ఉండి ఉచిత రీతిని ప్రోత్సాహమిస్తూ, గౌరవసంపాదక బాధ్యతను వహిస్తూన్న శ్రీయుతులు బాలాంత్రపు నళినీకాంతరావు, బొమ్మకంటి వేంకట సింగరాచార్య గార్లకు మా ధన్యవాదాలు.

యం. యన్. రావు

పీఠిక

విశ్వనాథ నత్యనారాయణ

.....

ఇది తెలుగు పంచకావ్యములలో నైదవది. మనుచరిత్రము. వసు చరిత్రము. ఆముక్తమాల్యద. పాండురంగమాహాత్మ్యము—ఇవి నాలుగు మొదటివి. ఇది యైదవది. ఇది చివరి దెందు కైనదిఁ

మొదటి నాలుగింటిలో కథ లున్నవి. ఆ కథలు వేఱు. ఇందులోని కథ వేఱు. భేద మేమిటిఁ మనుచరిత్ర, వసుచరిత్రలలోని రెండు కథలు పురాణముల లోనివేఁ మనుచరిత్రము యొక్క కథ మార్కండేయ పురాణములో నున్నది. వసుచరిత్రములోని కథ భారతము లోనే యున్నది. తక్కిన రెండు గ్రంథములు అట్టివి కావు. ఎచ్చటెచ్చటివో పురాణ కథలు. భక్త చరిత్రములలోని కథలు తెచ్చి వ్రాయబడినవి.

నల చరిత్ర వైశిష్ట్యము

ఇది నల చరిత్ర. నలుని కథ భారతములో నున్నది. కాని ఆకథకు ఈ కథకు చాల భేద మున్నది. ఒక రామాయణ కథ, ఒక పాండవుల కథ, బహు ప్రసిద్ధికల కథలు. ఒక హరిశ్చంద్ర కథ. ఈ నల చరిత్రము రెండు నించుమించుగా రామాయణ కథ, ప్రధాన భారత కథ—ఎంత ప్రశస్తి కలవో అంత ప్రశస్తికల కథలు. హరిశ్చంద్ర కథ యున్నది. ఈ కథ వేదములో నున్న [illegible] ములలో నెక్కువ కనిపించదు. వేదములో నున్న [illegible] కము లో ప్రసిద్ధి పొందిన హరిశ్చంద్ర క[illegible] చరిత్రము భారతములోనే పెద్దగా నున్న[illegible] మనుచరిత్ర వసుచరిత్రముల కథలు[illegible]

ములలో కొద్దికొద్దిగా చెప్పబడినవి. ఆ కథలను పెద్దన్నగారు, భట్టుమూర్తి విస్తరించి వర్ణన లెక్కువచేసి కొన్ని క్రొత్త కల్పనలు చేసి పెంచి వ్రాసినారు.

ఈ నలచరిత్రము భారతములోనే మహాకథగా నున్నది. కథలో కల్పించవలసిన అంశములు లేవు. అన్నియు నక్కడనే యున్నవి. ఈ కథను కావ్యముగా వ్రాయ నెంచినచో కల్పన లన్నియు చిన్నచిన్న విషయములందే చేయవలయును. అందుచేత ఈ నలచరిత్ర కథ తత్పూర్వ కథలకంటె భిన్నముగా నుండును.

మన పురాణములలో నున్న ఏ కథలైనను చదివినచో, వ్రాసినచో సర్వపాపములు పోవునని ఫలశ్రుతి చెప్పబడును. అట్లు మొదటి నాలుగు కావ్యములలోని కథలు కూడ కావచ్చును. ఈ నల చరిత్ర మట్టిది కాదు. నలుని కథ స్వతంత్రముగా పాపమును పోగొట్టగల శక్తికలది. ఇందులో కర్కోటకు డన్న పాములరాజు కలడు. దమయంతి, నలుడు, ఋతుపర్ణు డను రాజునున్నారు. వీరిని గురించి స్మరించినచో పాపనాశన మగునని ప్రసిద్ధమైన ధర్మము. ఆ నలు డంత గొప్పవాడు.

నిషధయోగ్యుడు

లోకములో నెవడైనను సదాచార సంపన్నుడైనచో మంచి వాడైనచో ధర్మాత్ముడైనచో వానిని నిషధయోగ్యు డందురు. ఒకడు నిజముగా మంచివాడు గాక మంచివానివలె నటించినచో ఆక్షేపణగా వానినిగూడ నిషధయోగ్యుడని వెక్కిరింతురు. నలచక్రవర్తి నిషధ దేశములకు రాజు. ఆయననే నిషధు డందురు. ఆయన పేరు నిషధుడై, ఆయన పాలించిన దేశమునకు కూడ నాపేరు వచ్చియుండ వచ్చును. కనుక నిషధు డనగా నలమహారాజు. ఆయన యంత యోగ్యుడగు [illegible] గాగ్యుడు.

[illegible]ని గురించి వ్రాయబడిన కావ్యము నైషధము. [illegible]ను వ్రాసిన మహాకవి పేరు శ్రీహర్షుడు. [illegible]ర్ష నైషధ మనుటకూడ నున్నది. [illegible]డు తెలుగు చేసెను. దానికి శృంగార

నైషధమని పేరుపెట్టెను. ఈ కావ్యములో నలదమయంతుల వివాహమై వారింటికి తిరిగివచ్చి నంతవఱకే వ్రాయబడినది. అసలు నల చరిత్ర కథ యింకెంతో యున్నది. దానిని శ్రీహర్షుడును వ్రాయలేదు. శ్రీనాథుడును వ్రాయలేదు.

శ్రీహర్ష దీకథ ఎందుకు వ్రాసెననగా శ్రీహర్షునకు తన మేన మామతో వాగ్వాదము జరిగినది. శ్రీహర్షుడు మహా పండితుడు.

మన కున్న ఆరు శాస్త్రములలో తర్కశాస్త్ర మొక్కటి కదా! ఆ శాస్త్రములో శ్రీహర్షుడు ఖండనఖాద్యము అన్న యొక గ్రంథమును వ్రాసెనట. ఆ శాస్త్రములో దానిని మించిన గ్రంథము సంస్కృతములో లేదట! ఆయన యంతవాడు.

ఈ పాండిత్యము ఆ శ్రీహర్షుడు తాను వ్రాసిన నైషధములో కూడ చూపించెను. మన తెలుగుభాషలో గాని, సంస్కృతభాషలో గాని యొకనానుడి యున్నది. 'నైషధం విద్వదౌషధమ్' అని; నైషధము పండితులకు ఔషధము వంటి దని. అనగా పండితులకున్న సర్వ వ్యాధులను పోగొట్టును. పండితుల వ్యాధు లెట్టివి? తమకు సర్వము తెలియుననునది యొకవ్యాధి. నైషధము ఆ వ్యాధియొక్క దుమ్ము దులుపునని యర్థము.

తెలుగు భాష యదృష్టము

శ్రీనాథుడును గొప్ప పండితుడే! శ్రీనాథుడు షట్భాషావేత్త యనియు, వేమారెడ్డి యాస్థానములో పండితులమీద పరీక్షాధికారి యనియు చెప్పుదురు. అయన ఈ హర్ష నైషధమును తెలుగు చేయుటకు పూనుకొనుట తెలుగు భాషయొక్క యదృష్టమని చెప్పవలయును.

ఈ శ్రీనాథుడు నైషధమును తెలుగు చేయుటలో తాను కొన్ని చోట్ల తగ్గించెను. కొన్నిచోట్ల హెచ్చించెను. ఇది యట్లుండగా సంస్కృత కావ్యములో చాల అనౌచిత్యములు కలవనియు, వానిని తాను పరిహరించితి ననియు వ్రాసెను. నిజానికి, సంస్కృత కావ్యములో కొన్ని పచ్చి బూతులవలె కనిపించునవి యున్నవి. శ్రీనాథుడు

వాని నన్నిటిని పరిహరించలేదు. కొన్నిటిని శ్రీనాథుడు కూడ వాసెను. ఎన్ని యని పరిహరించును।

ఆ శ్రీహర్షు డన్న మహాకవి యున్నాడే। ఆయనను సరిగా నర్థము చేసికొనుటయే కష్టము. ఆయన నర్థము చేసికొనుట కొక కిటు కున్నది. ఆ కిటుకు తెలిసికొనిన గాని సంస్కృతములోని నైషధము సంపూర్ణముగా నర్థముకాదు. దానిపేరు చింతామణీ మంత్రము. ఆ మంత్ర మెట్టిదో. ఆ మంత్రసిద్ధి యెట్టిదో. ఆ మంత్రసిద్ధి కలిగిన వాని స్వరూప మెట్టిదో తెలిసికొన వలయును. ఈ కావ్యములో సరస్వతీదేవి నలునకు చింతామణీ మంత్రము నుపదేశించెను.

దీనిని గురించి చాల వ్రాయవలయును. ఇది మన యుప నిషత్తులలోని పరమార్థమును బోధించును. అటు బ్రహ్మజ్ఞాని—ఇటు లోకమునందు ప్రవర్తించుచునే యున్నాడు. లోకదృష్టితో చూచెడి నీకు కొన్ని యనౌచిత్యములు. అతనికి కావు.

కావ్యము లోకముకొఱకు కదా। లోకదృష్టితో నౌచిత్యమును పాటించ నక్కరలేదా। ఉపనిషత్తులు మాత్రము లోకముకొఱకు కావా।

కనుక ఈ కావ్యముయొక్క స్వరూపమే వేఱు. తక్కిన కావ్యములలోని కల్పనలు వేఱు, ఇచ్చటి కల్పనలు వేఱు. దీని నెక్కువ శ్రద్ధగా చదువవలయును. కొన్ని కొన్నిచోట్ల సంస్కృతముతో పోల్చిన గాని యర్థముకాదు. బహు శాస్త్ర విషయములు బోధించిన గాని యర్థము కాదు. వ్యాఖ్యానము లేకుండ నీ పుస్తక మర్థ మగుట కాదు. ఇది కంఠతః రావలసిన గ్రంథము.

కావ్యము-పురాణము-ప్రబంధము

[illegible]ములలో మనము కొంత మేర వర్ణనలు వదలి [illegible]చ్చును. ఇందులో కథ ప్రధానమైన విష [illegible]ధానములైన విషయములు.

[illegible]ము—నాటకము ఇవి ప్రధానములైన

ప్రబంధము కథ నాశ్రయించియే నడచును ఇచ్చట ప్రధాన మైన విషయము వర్ణనములు.

నాటకము—ఇచ్చట కథ యుండును కొద్ది కొద్దిగా వర్ణన లుండును. ఇచ్చట ప్రధానమైనది రసము.

పాఠకుడు విస్పష్టముగా నీ విభిన్నమైన దృష్టులతో నీ మూడు విధములైన కావ్యములను చదువుట నేర్చికొనవలయును.

పురాణములయందు వర్ణనలకొఱకు, ప్రబంధముల యందు రసముకొఱకు వెదకినచో, నవి లేవని యూరాటపడినచో తప్పు పాఠకునిది గాని కవిది కాదు

కుండ; మానవశరీరము; బొమ్మ—ఈ మూటియందును మన్ను ఉన్నది. దేని లక్షణము దానిదే! మానవుని శరీరము మంటితో చేయబడినది గనుక, కుండలోని మన్నుకంటె మానవ శరీరములోని మన్ను చాల సొగసైనది యనుట ఏమి న్యాయము!

ఇప్పు డీ కావ్యమునకు తక్కిన నాల్గు కావ్యములకు వలెనే కథ వ్రాయటయే తప్పు. ఈ కావ్యమును పాఠకుడు గాని, విద్యార్థి గాని తాను వ్యాఖ్యానమును దగ్గఱ పెట్టుకొని చదువుకొనవలయును.

కాని, పంచకావ్యములు సామాన్య పీఠికతో మూలము లభించు నట్లుగా ప్రకటింతుమన్న యొక్క పద్ధతిగా నడచుచున్న ఈ పథక ములో కథ వ్రాయక తప్పదు.

సాహిత్య లక్షణ మెక్కువగ గల కావ్యము

తక్కిన కావ్యములలోని కథలు సర్వజనులకు తెలియును. తెలియవు. హరిశ్చంద్ర కథయు, నలుని కథయు నెఱుగని జన ముండరు. అవి నాటకములుగా నాడబడెడి కథలు.

నలచరిత్రలో సాహిత్య లక్షణ మెక్కువ యున్నది. గడుసు తన మెక్కువ యున్నది. అనగా నేమి?

స్త్రీ పురుష లిద్దఱు పరస్పరము ప్రేమించిరి. వివాహమాడిరి.

స్త్రీ పురుష లిద్దఱిమధ్య ప్రేమ యెక్కువై వివాహము దూరమై ఒకరికొర కొకరు బాధపడుట జరిగినది.

స్త్రీ పురుషులమధ్య కొంత భాగబారము జరిగినది.

ఒకచే స్త్రీ పురుష ప్రేమ సంబంధమైన కథ చెప్పబడిన మూడు లక్షణములచేత నొకదాని కంచె నొకటి గడుసగుచున్నది. వర్ణనలకు నధికమైన స్థానము వచ్చుచున్నది. ఆ వర్ణనలు చేసెడి కవియొక్క కల్పనా శక్తిచేత నొకదానికంచె నొకటి క్లిష్టమగు చున్నది.

ఈ మూడవ కథలో మరల భేదములు. ఆ రాయబారము చేసెడిది పురుషుడైనచో నొక భేదము. స్త్రీ యైనచో నొక భేదము. మానవుడు కానిచో నొక భేదము. పక్షి యైనచో నొక యాశ్చర్యము.

అది హంస. వట్టి హంస కాదు శివుని యొక్క అవతార మైన హంస. ఇంక సీకథ యెట్లుండును?

స్త్రీ పురుషులమధ్య పరమేశ్వరుడు రాయబారము చేసినచో ఆ నాయికా నాయకు లెట్టివారు? ఇది యాశ్చర్యము.

ఇప్పుడు చింతామణి మంత్ర మనగా నేమియో ఆలోచించ వలయును. సంపూర్ణముగా సంస్కృతములో నున్న హర్ష నైషధ మెంతమందికి అర్థమైనది యన్నది యొక పెద్ద గడ్డుప్రశ్న.

తెలుగు దేశమునందు సంస్కృతములోని నైషధము మొన్న మొన్నటివఱకు పాఠ ప్రవచనములలో నున్నది. ఈ మహా రహస్యము ఆ పాఠ ప్రవచనములలో కూడ పరామర్శింప బడినట్లు నేను వినలేదు.

మన పూర్వులు వేదము:ను, శాస్త్రములను ఎంత నిష్ఠతో, పరాకాష్ఠతో పఠించిరో కావ్యముల నట్లే పఠించినట్లు కనిపించును. తరువాత తరువాత శాస్త్రములమీద మోజు ఎక్కువై కావ్యముల నధ:కరింప నారంభించిరి.

ఇట్టి విషయముల యొక్క పరిజ్ఞానము లేకుండ శృంగార నైషధమును చదువుచున్నాము. ఇక్కడి కిక్కడికే!

ఒక కావ్యమును వ్రాయుట అనేక విధములుగా నుండును. కథనుబట్టి యొకటి. కవినిబట్టి యొకటి ఆ కథకు లోకములో నున్న ప్రచారమును బట్టి యొకటి—ఒకటి రసదృష్టితో, ఒకటి వర్ణనా

దృష్టితో, ఒకటి కల్పనాదృష్టితో మఱియొకటి కవి తనశక్తిని ప్రదర్శించు దృష్టితో—

మహాభారతమున నలచరిత్ర

రామాయణ మున్నది. క్రొత్తగా నొకడు రామాయణము వ్రాయుచున్నాడు. కథాదృష్టితో వ్రాయనక్కర లేదు గదా; రామాయణ కథ ఎఱుగని వారెవరు? విశేషములను బోధించుటకు వ్రాయవలయును.

అట్లే నైషధ కావ్యము.

నైషధ కథ సర్వజనులకు దెలియును. కనుక విశేషములు తెలియజేయుటకు కవి వ్రాయవలయును.

దుష్యంతుని కథ యున్నది. చాలమందికి తెలియును. కాళిదాసు దానిని మార్చినాడు. దుష్యంతు డబద్ధము చెప్పునట్లు కల్పించినాడు. రసదృష్టితో సీపని చేసినాడు. ఆ మార్పు చేయునప్పటికి దానినిబట్టి మరికొన్ని మార్పులు వచ్చినవి.

ఈ నలచరిత్ర మున్నది. ఈ కథ భారతములో విశిష్టాంశములతో కూడి చెప్పబడినది. రసము సమృద్ధిగా గలుగునట్లే వ్రాయబడినది.

కథలోనన్నే గడుసుదన మున్నది కదా; ఒకటి, కలియొక్కయీర్ష్య. రెండు, జూదము. మూడు, పక్షులు నలుని యుత్తరీయము నెత్తికొని పోవుట. నాలుగు, నలుడు భార్య చీర చించుకొనిపోవుట. ఐదు, కర్కోటకుడు నలమహారాజును కఱచుట, అతని మూర్తి మారుట అతడు ఋతుపర్ణునివద్ద సేవచేయుట. దమయంతి అడవిలో తిరుగుట. వర్తకులు, ఈమె చివరకు పుట్టిల్లు చేరుట. ద్వితీయ స్వయంవరము. ఋతుపర్ణుని యొక్కదినములో నలుడు రథముపై తీసికొని వచ్చుట. దమయంతి బాహుకుని నలునిగా గుర్తించుట.

ఈ కథలో నిస్సృష్టము లున్నవి. కథ యెన్ని వంకరలు పోవలయునో యన్ని వంకరలు పోయినది. నలదమయంతుల నిడిమి ప్రేమ యెప్పుడును భంగపడలేదు. అంచుచేత రసభంగ మెప్పుడును జరగలేదు. కథలో సూక్ష్మాంశములు సమృద్ధిగా నున్నవి.

కథయొక్క మొట్టమొదటనే రెండు మూడు చమత్కారము లున్నవి. ఒకటి. హంసయొక్క దౌత్యము. రెండు. ఇంద్రాదులు దమయంతిని ప్రేమించి వచ్చుట. మూడు. ఇంద్రయమాగ్ని వరుణులు వారు దేవతలు గనుక, వారియిష్టము వచ్చిన రూపము వారు ధరింప గలుగుదురు గనుక, నలుగురును నలువివలెనే కన్పింతురు. దమయంతి ప్రార్థించగా వారు ప్రసన్ను లగుదురు. ఆ దేవతలు నలునికి వరము లిచ్చుట.

ఈ కథలో కొత్తగా కల్పించవలసిన దేమియు కన్పించుట లేదు కల్పించినచో కథ వికారమగును.

శ్రీహర్ష దీట్టి కథను వ్రాయవలయును.

శ్రీహర్షుడు గాని. శ్రీనాథుడు గాని సంపూర్ణమైన కథను వ్రాయనేలేదు. స్వయంవరమైన తరువాత నలదమయంతులు నిషధ రాజ్యమునకు వచ్చినంతవరకే వ్రాసిరి. అంతవరకు జరిగిన కథకు శృంగార కథ అని శ్రీనాథుడు పేరుపెట్టెను. ఈ నల కథలో శృంగారరసము లోపించిన దెపుడు? ద్వితీయ స్వయంవర ఘట్టములో శృంగారరసము మరియు నధికముగా నున్నదేమో? కాని. యాకథలో వారి ప్రేమకంటె వా రనుభవించిన కష్టము లెక్కువ. మొత్తము కథలో ప్రధానముగా నీ రసమని చెప్పుట యెట్లు?

రస వివేకము

సీతారాముల నడుమ ప్రేమ యెప్పుడును లోపించలేదు. అందుచేత రామాయణమునందు ప్రధానమైన రసము శృంగార మనుటకు వీలులేదు. రాముడు దండెత్తిపోయి రావణాసురుని సంహరించుటకు ప్రాధాన్య మిచ్చినచో నది వీరరసమగును. అందు కనియే భవభూతి రామాయణ కథను నాటకముగా వ్రాసి మహావీర చరిత మని పేరుపెట్టెను. అయినను వాల్మీకి రామాయణము నందలి రసము కరుణ రసమని చెప్పుదురు.

అట్లే నలచరిత్రలో కూడ నలదమయంతులు పడిన కష్టములు మిక్కిలిగా నున్నవి కనుక కరుణరస మనవలయునా?

రామ కథలో చిట్టచివర సీతయొక్క అగ్నిప్రవేశ మున్నది.

రాముడు సీతను వదలిపెట్టునేమో అన్న భయమువరకు కథ వచ్చినది. అప్పుడు రామునకు సీతమీద ప్రేమ లేదా?

ఈ కథలో కూడ యాంచు మించుగా నంతటి దురవస్థయు పట్టినది. నలుని రూపమే మారిపోయినది. ఇది మరియు ఘోరముగా నున్నది. ఇది కరుణరస మందమా?

అచట రాముడు రావణుని వధించెను. ఇచట నలుడు చివరకు పుష్కరు నోడించెను. అయినను వీరరసమునకు ప్రాధాన్యము లేనేలేదు.

ఈ నల చరిత్ర యొక విచిత్రమైన కథ. ఏ రసమును ప్రధానముగ లేకుండ వట్టి కథాంశముల చేత మానవుల హృదయములను పట్టి పాలార్చగల యొక మహా కథ.

కావ్యమునందు రస మెందులకు? భావుకుడైన పాఠకుడు కవి ఆ రసమును భిన్న భావములచేత పోషించుచుండగా దాని వెంట ప్రయాణము చేసి యొక యనిర్వచనీయమైన యానందమును పొందుట రసము ఆ రసములు ప్రసిద్ధముగా తొమ్మిది. ఆ రసము లప్పుడప్పుడు కలియుట కూడ నున్నది. అయినను ప్రధాన రస మొకటి యుండును. దానిని అంగిరస మందురు. తక్కినవి అంగ రసము లగును.

రతి, ఉత్సాహము, దయ: కోపము, భయము, జుగుప్స: హాసము, ఆశ్చర్యము—ఈ భావములు మానవుని హృదయములో ప్రధానముగా నుండెడి లక్షణము లనియు, వీనిని ప్రపంచించి చూపించినచో చిట్టచివరకు మానవు డొక యనిర్వచనీయమైన యానందమును పొందునని యు, నందుచేత నవి ప్రసిద్ధములైన రస ములుగా కల్పింపబడినవి.

కవి తన శక్తిచేత వానిలో నొక దానిని ఒక గొప్ప స్థితికి తీసికొని పోయినచో అప్పుడు రసము రూపు కట్టవచ్చును. ఈలోపుగా రసము రూపు కట్టక పోయినను పాఠకుడు ఆయా భావముల ననుభవించుచునే యుండును. కొద్ది కొద్దిగా ననుభవించును. అవి ప్రధానమైన యొక రసముగా రూపొందునట్టి స్థితి వాని కుండదు.

అట్టి స్థితి ఈ నల చరిత్ర యందున్నది. ఏ రసమునకు ప్రాధాన్య మిచ్చుటకు వీలులేదు.

కాని యింకొక చమత్కారమున్నది. ఈ చిన్న చిన్న భావ ములే గాఢముగా వర్ణించినచో నొక మహా రసావస్థ కలుగునో కలు గదో కలిగినంత పని జరుగుటకు కావలసిన లక్షణము లీ కథ యందున్నవి. ఇంకను ప్రపంచించి చెప్పవచ్చును. కాని శ్రీ హర్షుడు గాని. శ్రీనాథుడు గాని ఈ కథను చారి వివాహము వరకే వ్రాసిరి. దానికి శ్రీనాథుడు శృంగారనైషధమని పేరు పెట్టెను.

అంతవఱకు శృంగారస మున్నది. నిస్సందేహముగా నున్నది. ఇంక విచారించ వలదు వద్దు.

మూల కావ్య కర్త మహనీయత

శృంగార రసము ప్రధానముగా దూతిక నాశ్రయించి యుండుట సహజమే! ఆ దూత హంస. శృంగార రసము పోషింప బడినది. ఐదుగురు నలుఱున్నప్పుడు కూడ పోషింపబడినది.

ఇంకొక విషయ మున్నది చింతామణీ మంత్రమున్నది. శ్రీహర్షుడు చింతామణీ మంత్రము నుపాసించిన వాడు. హర్షుని గూర్చినకథ కలదు. హర్షుని మేనమామయు తండ్రియు పెద్ద పెద్ద పండి తులు వారు పండెము పెట్టుకొని శాస్త్ర చర్చ చేసినారు. ఎవడు ఓడి పోవునో వాడు గెలిచిన వాని పాదుకలు తన దేవతార్చనలో పెట్టికొని యారాధించుచుండవలెను. ఇద్దరు బాలమరదులు.

పూర్వకాలములోని శాస్త్ర చర్చ లిట్లుండెడివి. వారి తీవ్రత లిట్లుండెడివి. శ్రీహర్షుని తండ్రి యోడిపోయెను. శ్రీహర్షుని తల్లి పేరు మామల్ల దేవి. అప్పటి కామె నిండు చూలాలు! శ్రీహర్షుడు మిక్కిలి పసివాడో! శ్రీహర్షుని తండ్రి దుఃఖముతో చనిపోవుచు. భార్యతో నిట్లు చెప్పెను. "స్త్రీలు మంత్రము నుపాసించ రాదు. నేను నీకు నొక మంత్రమును చెప్పెదను. పిల్లవాని కుపనయనము చేసి తరు వాత వాని కా మంత్రము నుపదేశింపుము. ఆ మంత్రమును శవము మీద కూర్చుండి జపించవలయును. పిల్లవానికి మంత్రసిద్ధి కలిగినచో నతడు విద్యావంతు డగును. మీ యన్నగారిని గెలుచును. మనదేవతా ర్చన పేటికలో నుండి మీ యన్నగారి పాదుకలు తీసివేయబడును."

మామల్లదేవి పిల్లవాని కుపనయనము చేసెను. మంత్రము నుపదేశించెను. పిల్లవానిని తన తొమ్మ్మీద కూర్చుంద బెట్టుకొని తాను ముసుగు వేసికొని కత్తితో మెడ కోసికొనెను. శవముమీద కూర్చుండి జపము చేయుట పిల్లవానికి తెలియకుండ సిద్ధించెను. అది చింతామణీ మంత్రము.

ఈ చింతామణీ మంత్రము నైషధములో కనిపించుచున్నదా; రెండవది శ్రీకృష్ణ కర్ణామృతము నందు కనిపించుచున్నది.

"చింతా మణీ ర్జయతు సోమగిరిర్గురుర్మే
శిక్షా గురుశ్చ భగవాన్ శిఖిపించమౌళిః"

ఈ చింతామణీ మంత్రాధిదేవత శ్రీ కృష్ణుడా; ఆ మంత్రము వేఱు ఈ మంత్రము వేఱా; ఒక్కటి మాత్ర మున్నది. ఆ మంత్ర సిద్ధి కలవానికి బ్రహ్మ సాక్షాత్కారము కలుగును. బ్రహ్మ సాక్షాత్కార మనగా లోకమంతయు మిథ్యయని తెలియుట. ఈ లోకములో చూడ బడుచున్న భేదము లన్నియు వ్యవహార దృష్టితో నున్నవే కాని యథార్థ దృష్టితో లేవు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు లేరు. వారి భార్యలు లేరు. స్త్రీ పురుషులు లేరు. ఇది యంతయు నొక మిథ్య. తన్నది లేదు. బ్రహ్మజ్ఞాన సంపత్తి కలిగినచో లేదు. లేనిచో నున్నది.

వ్యావహారికముగా నిచ్చట యెంత యున్నదో అంతయు నున్నది.

పచ్చి శృంగారము

కాళిదాసు కుమార సంభవములో పార్వతీ శంకరుల యొక్క శృంగారమును కొంత పచ్చిగా వర్ణించినాడని యొక నింద యున్నది. ఈ నైషధములో కూడ శ్రీహర్షుని గురించి యించుమించుగా నట్టి నిందలు గలవు. నలుని సౌందర్యమును గూర్చి బ్రహ్మ మొదలైన వారి భార్యలు కూడ మనసులలో కలత పొందినట్లు వర్ణించబడినది. లోకములో నున్న స్త్రీ పురుషుల మధ్యనున్న పలు విషయములు మనము వర్ణింపబడినవి అనుకొనునట్లు వర్ణింపబడినవి. ఇట్టి వన్నియు ననౌచిత్యములని చాల మంది వ్రాసిరి. లోక దృష్ట్యా నిజముగా ననౌచిత్యములే; రనబుద్ధితో చూచినచో నౌచిత్యములే;

ఈ కావ్యము నందు రసము యొక్క స్వరూపము చెప్పబడి నది కదా! ఇందులో కథకున్నంత ప్రాధాన్యము రసమునకు లేదనియే చెప్పవలయును.

రామాయణములో రసమున్నచో నుండనిండు. కాని శ్రీరామ చంద్రుడు సాక్షాత్తు భగవంతుడు. రామ కథ రస దృష్టితో కంటె, కథా దృష్టితోకంటె, భగవద్భావనా దృష్టితో నెక్కువ చదువవుదురు. రామ కథలో కథకంటె రాముడు గొప్పవాడు. అచ్చట మున్న రస మునకంటె రాముడు గొప్పవాడు, రామాయణమునకు పోలిక రామాయణమే!

రెండవది శకుంతల కథ తీసికొందము. ఇచ్చట కథకు ప్రాధాన్యమున్నది. దుష్యంతు డొక రాజు. ఆ కథ యందు భారత ములో కథలో నున్న మెలికకు ప్రాధాన్య మీయబడినది. కాళిదాసు రసమునకు ప్రాధాన్య మిచ్చినాడు. అచట కథగాని, రసముగాని శకుంతలా దుష్యంతులను పురస్కరించుకొని వృద్ధి పొందినది. శకుంతలా దుష్యంతుల కంటె ఆ కథయో, రసమో ఎక్కువైనది.

ఇక్కడ నలచరిత్ర మున్నది. ఇచ్చట మున్న కథకు నల దమయంతులకు భేదములేదు. కథ వారితో పెనవేసికొని యున్నది. వారును కథయు నొక్కటియే! వారిని మించి యొక రసము ప్రవర్తించదు.

ఇది చాల సూక్ష్మమైన విషయము. గ్రహించినచో నిజమేరా! అనుకొనుట. లేనిచో పోసిలే! అనుకొనుట.

పుణ్యకథ

నలుడు శ్రీరామచంద్రునివలె పరమేశ్వరుడు కాడు. నలుడు, నలుని కథయు భిన్నములు కావు. ఈ నలుని గూర్చి ఈ శృంగార నైషధములో మొదటి పద్యములో నొకసంగతి యున్నది. అది సీస పద్యము. అందులో నొక చరణ మిది—

"నిర్మల నిజకథానిమిష కల్లోలినీ
క్షీ తాఖిల జగ త్కల్మషుండు"

అనిమిషకల్లోలిని—గంగానది.

నిర్మల—స్వచ్ఛమైన, దోషరహితమైన; నిజకథా—తన కథ యనెడి, అనిమిషకల్లోలినీ—గంగానదిచేత, కలిత—కడుగబడిన అఖిల జగత్కల్మషుండు—అన్ని లోకముల పాపములు కలవాడు

అనగా నలచరిత్రము చదివినచో సర్వమైన పాపములును పోవునని యర్థము. ఈ రహస్యము నలచరిత్రములో నెచ్చటి నున్నదిఁ

శ్రీహర్షుడు దాని నెట్లు నిక్షేపించెనుఁ

ఒక గ్రంథమును చదివినంతనే పాపములు పోవు ననుటలో నర్థమెమిఁ భగవంతుడు మోక్షము నిచ్చు ననుటలో నర్థమేమిఁ ఊరకే మన నొకచోట పెట్టి శరీరముతో చేసినచో నవి ఫలించవు. మనస్సు యొక్క లోతులను గ్రహించి ఆ లోతులలో నుండి భగవంతుని సేవించినచో, ఆ గ్రంథమును చదివినచో నా ఫలితము వచ్చునని యర్థము

నలు డెట్టివాడుఁ ఇంతకుముంచు చెప్పితిని కదాఁ అతని కథ యను గంగానదిచేత జగత్తునందలి కల్మషములను కడిగినవాడు—అని. అతని కథయే గంగానది. ఎందుచేతఁ అతడు సర్వవిద్యలు చదివినవాడు. మహావీరుడు. విద్యకు నాల్గు స్థానములు. మొదటిది చదువుట. రెండవది బోధించుట. మూడవది ఆచరించుట. నాలుగవది ఇతరులచేత నాచరింపజేయుట. సర్వ విద్యలకు నతనియందు ఈ నాల్గు లక్షణము లున్నవి. అతడు పెద్ద దాత. అతని రాజ్యమునందు ధర్మము నాల్గు పాదములతో ప్రవర్తించును. అతని రాజ్యములో దరిద్రు డన్నవాడు లేడు. అతడు గొప్ప యాచారవంతుడు.

కలి పురుషు డతని నావహించవలయు ననుకొన్నాడు. కలి యాతని నావేశించుట కేడేండ్లు పట్టినదటఁ అత డంత పవిత్రుడు.

నలుని బ్రహ్మత్వము

ఒకటి: మహాపండితుడు. రెండు: ఆచారవంతుడు. మూడు: ధర్మమే మూర్తి గొన్నవాడు. పురుషుడైన తరువాత నింతకంటె నేమి కావలయునుఁ అతడు మహారాజు. బ్రహ్మకును అతనికిని భేద

మేమిఁ అతడు బ్రహ్మవంటివాడు. సర్వవిద్యల యొక్క చిట్టచివరి తనమును గ్రహించినవాడు. ఆచరించిన వాడు.

ఈ లోక మనగా నేమిఁ స్త్రీ పురుషులు కలసికొని సంతానమును కనుట. అందుచేత లోకము సాగుచున్నది యిది ప్రధానమైన విషయము.

బ్రహ్మయు సరస్వతియు నున్నారు. వారిద్దరు దేవతలు. ప్రధానమైన మూడు జంటలలో వా రొక జంట. యిక్కడ నలదమ యంతు లున్నారు. వీరికిని సరస్వతీబ్రహ్మలకును భేద మేమిఁ బ్రహ్మ ఎంత విద్యావంతుడో నలుడంత విద్యావంతుడు. బ్రహ్మ యెంత జ్ఞానియో నలు డంత జ్ఞాని. బ్రహ్మ యెంత పవిత్రుడో నలు డంత పవిత్రుడు. దమయంతీ సరస్వతుల మధ్య కూడ నిట్లే చెప్ప వచ్చు నందము. భేదము లేదు.

కాని, భేద మున్నది. ఆ భేద మేమిటిఁ సరస్వతీ బ్రహ్మలు దేవతలు. వారు తేజోమూర్తులు. వారి ఉపాధులు [అనగా శరీర ములు అందము—శరీరము వేఱు ఉపాధి వేఱు. శరీరము పాంచ భౌతికము.] తేజోమయములు. వీరి ఉపాధులు పాంచభౌతికములు. ఇవి నశించిపోవును. సరస్వతీ బ్రహ్మల యుపాధులు నశించవు

ఇదియే భేదము. ఈ సృష్టిలో మొదటిది జ్ఞానము. రెండవది శరీరము. ఈ జ్ఞాన శరీరములలో ముఖ్యమైనది జ్ఞానము. నలుడు జ్ఞానమునందు బ్రహ్మతో సమానుడు. కాని పాంచభౌతిక శరీరము కలవాడు. ఈ శరీరము నశించిపోవునది. ఎందుచేతఁ పాంచ భౌతికము కనుక. ఈ నలునకు గూడ తేజోమయమైన యుపాధి యెందుకు లేదుఁ జ్ఞానముచేత బ్రహ్మ యంతవాడు గదాఁ అంతటి యాచారవంతుడు కదాఁ సర్వ వేద వేదాంగములు చదివినవాడు కదాఁ అతనికి తేజోమయమైన శరీర మెందుకు లేదుఁ

బ్రహ్మకు కర్మ లేదు. కర్మ యున్నచో జీవునకు శరీరము కలుగును. శరీర మెందుకుఁ ఆ కర్మ ననుభవించుటకు.

అనగా బ్రహ్మ యంతటి వాడైనను. జ్ఞానముచేత నెంత యుత్తము డైనను శరీర మున్నప్పుడు కర్మ ననుభవింప వలయును

కర్మ ననుభవించుటకే శరీరమును ధరించును బ్రహ్మకును నలున కును భేద మిది.

అయినచో జ్ఞానము కలవానికి, జ్ఞానము లేనివానికి భేద మున్నది కదా। ధనము కలవానికి, లేనివానికి భేద మున్నది. ధనము లేనివాడు కష్టముల ననుభవించును. ధనము కలవాడు వానిని సులభ ముగా దాటును. అట్లే, జ్ఞానము కలవాడు కర్మ ననుభవించడు. అది సహజమని భావించును. లోకమున కనుభవించినట్లే కనిపించును. జ్ఞానము లేనివాడు సతమత మగును. దుఃఖ మనుభవించును. మరల కొంత కర్మను సమకూర్చుకొనును. మాటిమాటికి జన్మ లెత్తు చుండును. జ్ఞానము కలవాని లక్షణము వేఱు. నలుని వంటి మహా పండితుడు. నలునివంటి యాచారవంతుడు. నలునివంటి బ్రహ్మవేత్త. 'ఈ ప్రపంచక మింతే।' యని తెలిసికొన్న నలువివంటి బ్రహ్మజ్ఞాని బ్రదుకును. కర్మనుబట్టి యతనికి కష్టములు వచ్చును. ఆ కష్టము లతని నేమియు చేయవు. దేవత లతని ననుసరించి యుందురు. దేవత లతనిని పరీక్షింతురు. దేవత లతనికి వరము లిత్తురు

సామాన్యముగా నొక స్త్రీయు, నొక పురుషుడు భార్యా భర్త లగుదురు. ఆడపిల్లకు సంబంధములు మాటాడుచుందురు. ఒక పిల్ల వానికి నొకపిల్లకు సంబంధము మాటాడిరి. చివరకు చెడిపోయెను. లోకమం దేమందురు। వా రిద్దరికి వ్రాసి లే దందురు. వ్రాసి లే దనగా భగవంతుడు వా రిద్దరను భార్యా భర్తలనుగా నిర్ణయించలే దని యర్థము. అసంగతి మనకు తెలియదు అని యర్థము. ఒకచోట వివాహ మగును. ఆ భార్యా భర్తలకు పడదు. తెగతెంపులు జరుగును. లోకమునం దెన్ని జరుగరాదు। జరుగుచునే యున్నవి కదా। కర్మ లెంత చెడ్డవి!

పరమేశ్వరుఁడే బంగరురెక్కల యంచ

కాని, నలదమయంతుల విషయములో నేమి జరిగినది। వారిద్దరిని భార్యా భర్తలుగా నిర్ణయించిన పరమేశ్వరుడు తానే వచ్చి రాయబారము నడపి, వారిని భార్యా భర్తలుగా చేసెనా। ఇదియేమి యాశ్చర్యము। ఇది నలుని గొప్పదనములలో నొకటి.

నలుని జీవితములో జరిగిన వన్నియు నిట్టివే: ఆ జీవుడు బ్రహ్మతో సమానమైన జీవుడు, మహా పుణ్యాత్ముడు. అనుభవించ వలసిన కర్మ యేకొంచెమో మిగులగా ఆకర్మ శరీరము నెత్తి వివాహ మాడి కొన్ని యిబ్బందులు పడవలసిన లక్షణముకలది యగుచుండగా జన్మమెత్తిన వాడని యర్థము.

తక్కినవన్నియు నట్లుంచి పరమేశ్వరుడు నలదమయంతులకు మధ్య రాయబారము నడపెను. ఆ పరమేశ్వరు డెట్లు వచ్చెను: హంసగా వచ్చెను, హంస యనగా నేమి: హంసో హంసః పరమ హంసశ్శివోఽహం. శివునకు హంసయని పేరు. అందుకనియే పరమ యోగీశ్వరుని పరమహంస యందురు. జీవునకు హంసయని పేరు. ఎవడైన చనిపోయినవేళ బంధువులు హంస లేచిపోయిన దందురు.

లోకములో భూతభవిష్య ద్వర్తమాన కాలములయందు ఇన్ని జీవులని చెప్పుటకు వీలులేనన్ని జీవులు పుట్టుచున్నారు. చచ్చు చున్నారు-పుట్టగలరు. శివుడనగా ఈ సర్వజీవుల యొక్క కలయిక యైన జ్ఞానము. అనగా, సర్వసృష్టికి మూలహేతువైన జ్ఞానము శివుడు. ఆయన హంస. ఆయన వచ్చి నలదమయంతుల మధ్య రాయబారము నడపెను. నలదమయంతుల జీవులు శివుడైన మహా జీవుని లక్షణమునకు సమీపమందున్న లక్షణము కలవారని యర్థము.

ఈ కావ్యమునందున్న హంస తాను లక్షణములు కల జీవుడ నని చెప్పదు. తాను శివుడనని పేర్కొనదు. 'ఆ హంస సర్వజ్ఞుడు. ఆ హంస యిట్లు చేయుమనగా చేయుటయే: ఆ దమయంతిని నీకు భార్యగా నిర్దేశించితిని, ఆ నలుని నీకు భర్తగా నిర్దేశించితిని—అని హంస చెప్పదు. లోకములోని వార్తగా చెప్పును. నీ కామె తగును. నీ కతడు తగును—ఈ మాటలు చెప్పును. లోకము కదా: ఎన్నో కల్పించి చెప్పును. అది యంతయు లోకము. అందుచేత కావ్యము.

తరువాత స్వయంవరము. దేవతలు వచ్చుట. ఇక్కడ మరల చమత్కారము. ఒక యందమైన స్త్రీ కలదు, ఆమెను దేవ తలు వాంఛించినారు. వారు స్వయంవరమునకు వచ్చినారు. వారు ఆ స్త్రీని తమలోకములకు తీసికొని పోవలదని ఎవరు చెప్పిరి: పోరని

నియమమేమొన్నదిఁ ఆ స్త్రీతో రాయబార మెందులకుఁ మరియు నా స్త్రీ యెవనిని ప్రేమించుచున్నదో వానిచేత రాయబారము పంపించుట యేమిఁ ఆమె తమ్ము నిరాకరించినదని తెలిసిన తరువాత తాముకూడ నలునివలె రూపములు మార్చుకొని కూర్చుండుట ఏమిఁ తాము దేవత లాయెను. నలుడు మనుష్యు డాయెను. ఇతని రూపమును ధరించుట తమ కమర్యాద కదాఁ ఇదివఱకు నలుని చిత్తశుద్ధిని పరీక్షించిరి. ఇప్పుడు దమయంతి యొక్క చిత్తశుద్ధిని పరీక్షించుచున్నారు. నిజముగా నింద్రుడు దమయంతిని ప్రేమించినచో, విరహ మనుభవించినచో నామె నలుని ప్రేమించినది కనుక తన ప్రేమను చంపుకొనునాఁ తన విరహమంతయు నై పోయినదాఁ ఈ కథ యెట్లున్నదిఁ చిత్రముగా లేదాఁ అదికాక పరమశివుడు దూతగా వచ్చి వారిద్దరకు దాంపత్యము నిర్ణయించి పోయిన తరువాత ఆ శివుని యొక్క యాజ్ఞలో మెలగుచున్న యింద్రాగ్ని యమవరుణులు ఆ దమయంతి నెట్లు ప్రేమించిరిఁ శివుని సంగతి తెలియకనాఁ ఆ దేవత లంత మూర్ఖులాఁ కనుక నలదమయంతులను పరీక్షించుట కొఱకే యీ పని జరిగినది.

పరమేశ్వరుడు నిర్ణయించిన తరువాత వీరిపరీక్ష యెందులకుఁ

లోకచిత్రణము వెనుక బ్రహ్మజ్ఞానము

ఆంజనేయుడు సీతను కనుగొని వచ్చునని భగవంతుడైన రాముడు నిర్ణయించి ఆయన చేతి కుంగరము నిచ్చెను. అతడు సముద్రము మీద దూకుచుండెను. ఇత డీపని కర్త్రూడా కాడా యన్న సంశయము దేవతలకు పుట్టినది. నాగమాతను పంపించిరి. ఆంజనేయుడు తగినవాడని రుజువైనది.

ఇది లోకము. ప్రపంచకము మనస్సు. మనస్సు సంకల్ప వికల్పాత్మకమైనది. ఊహ వచ్చును. ఇది జరుగునా జరుగదాఁ యన్న సందేహము. జరిగెడివరకు సందేహ మట్లేయుండును. జరిగెడి వరకు సందేహము. జరిగిన తరువాత నిశ్చయము. తెలిసినవానికి, బ్రహ్మజ్ఞానికి. సర్వజ్ఞునకు నెల్లప్పుడు నిశ్చయమేఁ తక్కిన వారికి

సందేహము. ఇదే లోకము; ఇంతే లోకము; కావ్యమునందు లోక చిత్రణ ముండును. మహాకవి యొక్క కావ్యమునందు ఈ లోక చిత్రణము వెనుక బ్రహ్మజ్ఞానము, మహావిద్యలు, తత్త్వము, మంత్ర శాస్త్రము, సత్పదార్థము యొక్క లక్షణము భాసించుచుండును. మహా కవి కానివాని కావ్యమునందు వట్టి లోకము భాసించుచుండును. అనగా, మట్టి లోకము భాసించుచుండును, కుకవికి మన్ను కావల యును. సుకవికి మన్నును మిన్నును కలిపి కావలయును.

శ్రీహర్షుడు మహాకవి. సుకవి. చింతామణీ మంత్రసిద్ధి పొందినవాడు. నలకథలో మన్న పరమరహస్యము తెలిపినవాడు. అందుచేతనే నలుని చిత్రణమే యట్లున్నది. ఆ నలు డెట్టివాడుగా వర్ణించబడెను; కొంత లౌకికముగా. కొంత పారమార్థికముగా విచిత్ర ముగా మానవరూపము ధరించిన యొక బ్రహ్మగా, ఒక మహా తత్త్వ ముగా. ఒక వైదికాచారముగా వర్ణించబడెను.

నలదమయంతుల విరహమును వర్ణించినాడు. అదియొక యద్భు తము. అందులో నుపనిషత్తులలోని రహస్యములు పెట్టినాడు. కొన్ని శ్రీనాథుడు వదలి పెట్టినాడు. సంస్కృతములో నున్న అటు వంటి యొండు రెండు శ్లోకములకు వ్యాఖ్యాతలు సరిగా నర్థము వ్రాయలేదు.

గుంటూరు శేషేంద్రశర్మగారని యొక గొప్ప తెలుగుకవి యున్నాడు. ఆయన యీ సంస్కృత హర్ష నైషధము మీద కొన్ని వ్యాసములు వ్రాసినాడు. ఈ హంసను గూర్చి వ్రాసినాడు. ఆ పుస్తకము పేరు "స్వర్ణహంస." ఆ హంస యెవరు; పరమశివుడా;- సాక్షిత్పరమేశ్వరియా; శ్రీ విద్యాధి దేవతయైన శ్రీదేవియా; ఈ సంగతి యాయన కొంత చర్చించినాడు.

కొందఱు పండితులు, కావ్యములయందు శాస్త్రములు, మంత్ర ములు, విద్యలు వ్రాయవచ్చునా యన్న సంశయమును వెడల గ్రక్కి నారు. మన కాది కావ్యము శ్రీ వాల్మీకి రామాయణము. అందులో గాయత్రీ మంత్రము నిక్షేపింపబడ్డ దన్నమాట ప్రసిద్ధమే; వేదమే

సాక్షిత్తు రామాయణముగా చేసెనని వాల్మీకియే వ్రాసికొన్నాడు. మన యాలంకారికులు మాత్ర మేమి చెప్పిరి? ఏది ప్రభుసమ్మితమైన వేదము చేత చెప్పబడినదియో, మిత్రునివలె శాస్త్రములు చెప్పుచున్నవో. దానినే భార్యా సమ్మితముగా కావ్యములు చెప్పుచున్నవి-యని.

కనుక కావ్య మెందులకు? పాఠకుడు భావుకుడై కావ్యములో నున్న యర్థములను మననము చేసి ధర్మములను గ్రహించి రసాను భవమును పొంది తరించుటకు.

వలదమయంతుల యనురూపత

ఇప్పుడు నలుని యొక్క కథ యెట్టిదైనది? నలుడు ఎట్టి వాడైనాడు? ఈ నలుని యొక్క కథ లోకమునొక్క పరమరహస్య మును నిక్షేపించున దైనది. నలుడా రహస్యము తెలిసికొనుటకు యోగ్యుడైన కథానాయకు డైనాడు.

ఇట్లు శివునితో ప్రత్యక్ష సంబంధము కల నలుడు కథానాయ కుడు కాగా దమయంతి యెట్టిది? ఆమె యతనికి తగినది కదా! దమ యంతి తండ్రి యెట్టివాడు? దమయంతియే కాదు, దమయంతి తండ్రి కూడ నసాధారణ ప్రజ్ఞాశాలి వలె నున్నాడు. స్వయం వరము చాటిం చిరి. స్వయంవరమునకు వచ్చిన వా రెవరు? కర్కోటకుడు-వాసుకి మొదలగు మహా సర్పరాజులు, ఇంద్రుడు-అగ్ని-యముడు-వరుణుడు మొదలైన దేవతలు, మేధాతిథి మొదలైన మనుష్య లోకనివాసులు. సామాన్యముగా నొక రాచకన్నియ స్వయంవరమునకు స్వర్గలోకము నుండి పాతాళలోకము నుండి దేవతలను సర్పరాజులను వత్తురా?

సరస్వతీ కటాక్షము

వచ్చిరి నరేం పెండ్లికూతునకు వచ్చిన వారిలో నెవరెవ్వరో చెప్పవలయును. మానవలోకము నందు గల సర్వరాజులను చెప్పుటయే కష్టము. అందులో పాతాళము నుండి స్వర్గము నుండి వరులు వచ్చి నచో వా రెవ్వరో యెవ్వరికి తెలియును? ఈ తెలియ జెప్పుట కెవ్వరు

కావలయును; సరస్వతీదేవికి తప్ప మరి యెవ్వరి కీ వృత్తాంతములు తెలియును; అందుచేత భీముడు, అనగా దమయంతి తండ్రి, మూడు లోకములకు తల్లియైన సరస్వతీదేవిని ప్రార్థించెను. ఆమె ప్రత్యక్ష మాయెను. ఆమె నందఱును చూచిరి. అందఱు నామె సరస్వతీదేవి యని గుర్తించిరి. అందఱును నమస్కారము చేసిరి.

సరస్వతీదేవి వచ్చుట యేమి; లౌకికము, అలౌకికము, మాన వులు, దేవతలు. ఇవి రెండును కలిపి కథ లల్లుట కలదు. ఈ కథలను వ్యాఖ్యానము చేయవచ్చును. ఇచ్చట హంసగా వచ్చిన శివుని దృష్టితో సరస్వతి నిజముగా వచ్చిన దనియే చెప్పవలయును. ఏదో కథ కోసము వచ్చినది. ఒప్పుకొందము. అట్లు కాదే; ఆమె చిట్ట చివరకు నలునకు చింతామణీ మంత్ర ముపదేశించెను. ఎ ట్లుపదేశించెను; ఆ మంత్ర మేమిటి; సరస్వతి నలునితో 'ఇది మదీయ మంత్రము' అని చెప్పెను. దాని యుద్ధార ప్రకారము చెప్పెను. కీలకముతో సహా ఉపదేశించి చెప్పెను. ఆ మంత్రము సిద్ధసారస్వత సంసిద్ధి కారణం బని చెప్పెను. ఆ సరస్వతి తాను ఉపనిషద్వీథుల యందు చరించు చుండునట; తాను చింతామణీ దివ్య మంత్ర మూర్తియై యుండునట; అని మరియు నేమి చెప్పెను; ఇట్లుచెప్పెను.

కలియుగములో కాశ్మీర దేశమున సరస్వతీ పీఠము నందు ఆది శేషువు యొక్క యవతారముగా శ్రీ హీరుడని యొక పండితుడు పుట్టును. అతని భార్య పేరు మామల్లదేవి. వారి కొక కుమారుడు జన్మించును. అతని కాకాశవాణి శ్రీహర్షుడని పేరు పెట్టును. అతనికి పదునాల్గు విద్యలును వచ్చును. అతడు ఖండనకారుడు. అతడు నైషధమును వ్రాయును; ఈ మాటలు చెప్పెను. దీనిని బట్టి ఈ సర స్వతి వచ్చుట శ్రీహర్షుడు కల్పించినాడేమో; యనవచ్చును.

కల్పించెను. హంస దౌత్యమును మాత్రము కల్పించలేదు. అది కథలోనే యున్నది.

సరస్వతీ స్వరూపము

సరస్వతి యెవరు; వాక్కు. పరిశుద్ధమైన మాట సరస్వతి

యనగా వేద వేదాంగములును. శాస్త్రములును. ఆమెయే సరస్వతి. ఈ సర్వ విద్యలకు రూపకల్పన చేసినచో నామె సరస్వతి. రూపకల్పన చేయక ముందు తత్సర్వ విద్యలకు నొక రూపమున్నచో నామె సరస్వతి.

ఈ విద్య లెచ్చట నున్నవి? పూర్వమునుండి బ్రాహ్మణుల వాక్కులయం దున్నవి. తత్పూర్వ మున్నవా? శాస్త్ర దృష్ట్యా యున్నవి. ఉచ్చరింపబడక పూర్వమే శబ్దమున్నది. లేనిచో నది రాదు. అసలు లేనిదానికి స్థితి యుండదు. ఇది శాస్త్రముచేత నిర్ధారణ చేయ బడిన విషయము. అందుచేత వేదములు నిత్యములు. వేదవేదాంగ ములు సరస్వతీదేవి యొక్క శబ్దమయమైన రూపము. ఆమెకు వేఱే రూపమున్నది. అది తేజోమయమైన రూపము. ఆ రూప మునకు కరచరణాదు లుండును.

సర్వ జీవశక్తియైన శివునకు రూప మెట్లున్నదో సర్వ పరిశుద్ధ మైన వాక్కునకు నట్లే రూపమున్నది. వారు తేజోమయమూర్తులు. మంత్రమయమూర్తులు. ఆమె సరస్వతి. ఆమెను దమయంతి తండ్రి ప్రార్థించగా ప్రత్యక్షమయ్యెను. దమయంతి తండ్రి యంత గొప్ప వాడు. దమయంతికి తండ్రి యగుటకు తగినవాడు. నలునికి మామ గా రగుటకు తగినవాడు.

శ్రీహర్ష మహాకవి చేసిన కల్పన సందర్భమును బట్టి కొన్ని రహస్యములు చెప్పక తప్పదు.

శివుడు సర్వజీవమయ స్వరూపుడు.

ఆ జీవులలో నిత్యశుద్ధులైన వారు మహర్షులు. మంత్ర ద్రష్టలు. మంత్రము శబ్దమయము వేదము శబ్దమయము. వీని నుచ్చరించెడివాడు పరమోత్తముడైన బ్రాహ్మణుడు. లోకములో నర్థవంతమైన మాటలు మాటాడునది మానవులు. వారిలో జీవు లున్నారు.

ఆ జీవునకు, ఈ శబ్దమునకు నిత్య సంబంధములో నున్న జీవునియొక్క భావములు, వాంఛలు మాటలుగా వెలికి వచ్చుచున్నవి.

కనుక జీవునకు. మాటిలకు నిత్య సంబంధము. శివునకు సరస్వతికి నిదియే సంబంధము. శివుడే సరస్వతి. సరస్వతియే శివుడు.

శివుడు తేజోమూర్తియైన జీవుడు. సరస్వతి వాఙ్మయమైన జీవశక్తి. నలుని యొక్క కథలో శ్రీహర్షుడు సరస్వతిని తీసుకొని వచ్చుటకు కారణ మిది.

ఆ సరస్వతి చింతామణీ మంత్రాధి దేవత. చింతామణీ మంత్ర మును జపించి సిద్ధి పొందినచో సరస్వతి ప్రత్యక్ష మగును. వాడు మహాకవి యగును. శ్రీ హర్షు డైనాడు.

శ్రీ హర్షు డైన ట్లింకొక దగుట కష్టము కదా!

కలి పురుషుని న్వరూపము

ఈ కావ్యము శృంగారనైషధము. నలుని యొక్క కథ చివరి వరకు వ్రాయబడలేదు. నలదమయంతు లిద్దఱు వివాహమైన తరువాత నిషధదేశము వెళ్లువఱకు మాత్రమే వ్రాయబడినది. కాని, శ్రీహర్షుడు దీనిలో నొక చమత్కారము చేసెను. నలుని వదలిపెట్టి యింద్రుడు స్వర్గమునకు పోవుచుండగా నింద్రునకు క్రోధుడు. లోభుడు, మోహుడు, కలియు నెదురు పడిరి. ఇవి పుంలింగములుగా నున్నను. గుణములే! క్రోధము, లోభము, మోహము నని యర్థము.

ఇందాక శివునకు రూపము చెప్పితిమి. సరస్వతికి రూపము చెప్పితిమి. అట్లే యీ గుణములకు రూప ములున్న వన్న మాట. అవి యున్నవి గనుకనే సృష్టి సాగుచున్నది.

వీరందరకు నాయకు డున్నాడు. వాని పేరు కలి.

ఈ కలియొక్క కథ యీ నైషధ కావ్యము పూర్తియైన తరువాత నున్న కథ నింద యున్నది. శ్రీ హర్షుడు వారిని ప్రవేశ పెట్టెను. ప్రవేశ పెట్టకుండ నూరకుండినచో బాగుగా నుండెడిది. ప్రవేశపెట్టిన తరువాత నేమి జరుగుచున్నది! భవిష్యత్కథ సూచింప బడు చున్నది. ఆ కథను శ్రీ హర్షుడు వ్రాయలేదు. ఇది న్యాయము కాదు గదా!

కాని మన మొక యర్థము చేసికొనవలయును.

మానవుడై జన్మించిన తరువాత నివి తప్పవు. నలుని వంటి మహాపురుషుని విషయమున కూడ నివి తప్పవు. భేద మేమనగా నలుడు వానిని జయించును. వానికి గెలుపు లేదు. అందుచేత వానిని పేర్కొని వదలిపెట్టుటయు శ్రీ హర్షుడు చేసినా దనుకొనవలయును.

అనంతర కథా విశేషము

మనకు భవిష్యత్కథతో సంబంధము లేదు. కాని యొక మహా విషయ మున్నది. నల చరిత్రములో నున్న అనేక ప్రధానాశ్చర్యము లలో నది యొకటి. దానిని గూర్చి మాత్రము మనము విచారించినచో పెద దోషము లేదు.

నలుని లక్షణమే వేఱు. నల దమయంతు లిద్దఱు నట్టడవిలో నుండిరి. నలుడు దమయంతి యొక్క చీరలో సగమును చింపికొని యామెను వదలిపెట్టి వెడలిపోయెను. అతని యూహ యేమనగా తనతో నుండుటవలన దమయంతి కష్టపడు చున్నదని తా నామెను వదలిపెట్టి వెళ్లినచో నామె యెట్లో యొకట్లు తన పుట్టినింటికి పోయి సుఖముగా నుండు నని. అత డీ ట్లూహించెను. ఇ ట్లెవ్వరు నూహిం చరు. అయ్యో! మన మీమెను వదలిపెట్టి వెళ్లినచో నీమె యేమగునో! ఒక యూరా! యొక పల్లియా! నట్టడవి! ఆమె పుట్టినింటికి పోవు నను కొనుటకంటె సామాన్య మానవుల విషయములో నడవిలో నణించి పోవు ననుటయే ధ్రువము.

ఇది యొక విచిత్రమైన భావము. విచిత్రమైన కథ. ఎవ్వరు నిట్లనుకొనరు. ఎవ్వరు నిట్లు చేయరు.

అతడు బ్రహ్మ యనుట కీది యొక కారణము. అతనికి తెలియ కుండ నతనికి తెలియును.

ఊహలు కొన్ని మనస్సు లోతు గలవి. కొన్ని ఆత్మలోతు కలవి. అందఱు మానవులు మనసు లోతుగల యూహలతోడనే ప్రవర్తింతురు. మహాపురుషులు, దేవతాంశ సంభూతులు ఆత్మలోతు గల యూహలతో ప్రవర్తింతురు.

ఇంకను నలు డెట్టి వా డనగా—అతనిని కలుచి యతని రూప మును మార్చిన కర్కోటకుడు నలుని కుపకార మే చేసెను.

చివరకు కలి బయటపడి నలుడు తన్ను శపించునని భయ పడెను. ఓహో! ఇది యేమి నలుడు!

ఇంకొక్క రహస్యమును కూడ చెప్పినచో ప్రస్తుతము చాలును. ఈ కథలో నున్న వన్నియు చిత్రములే! మరియొక కథలో నుండవు. కర్కోటకుడు నలమహారాజును కలుచెను. అతని రూపమే మారిపోయెను. ఎట్లు మారిపోయెను? ఒక వ్యాధివచ్చి మారిపోవుట కాదు. వయసు వచ్చి మారిపోవుట కాదు. కత్తి దెబ్బలు తగిలి మారి పోవుట కాదు. ఈ మారిపోవుటయే వేఱు.

మారి బాహుకు డైనాడు.

నలు డాజానుబాహువు. బాహుకుడు పొట్టివాడు. కుబ్జుచ చేతుల వాడు. నలుడు లోకోత్తర సౌందర్యవంతుడు. బాహుకుని కన్న వికారి వాడే. అనగా నలున కది యింకొక జన్మ. వాడు నలుడు కాడు. ఆ శరీరములో కూడ నలుని యాత్మయే యున్నది. నలునకు గల పాండిత్యము పోలేదు. నలునకు గల విద్యలు పోలేదు.

నలుడు బ్రహ్మవంటి వా డనగా ఏ లక్షణములచే బ్రహ్మ యైనాడో యా లక్షణములకు నతడు మారిన బాహుకుని రూపమునకు సంబంధము లేదు.

ఈ వికారరూపము పొందినప్పుడేనా? తత్పూర్వము కూడనా? ఇప్పుడు కాక అప్పుడగునా? అప్పుడు కాక యిప్పుడగునా?

కనుక జీవునకు శరీరమునకు సంబంధము చాల అల్పిష్ఠ మైనది. శరీరము నశ్వరము. జీవుడు నిత్యుడు.

శరీరము మారును. జీవుడు మారడు.

నలుని సౌందర్యము

జీవు డనగా సంస్కారముల యొక్క సంపుటియైన జ్ఞానము. నల కథలో నున్న రహస్యములలో ప్రధానమైనది యిది యొకటి.

ఇప్పుడు చూడవలయును. నలుడు పరమ సౌందర్యవంతు

దనగా నేమిఁ అది యెంత అయథార్థమైన విషయముఁ ఎంత వృథా మోహజనకమైన విషయముఁ ఇట్టి దానిని గూర్చి పెద్ద కల్పనలు.

సృష్టిలో నైదుగురే మహా సౌందర్యవంతులట-జయంతుడు, నలకూబరుడు, నలుడు, మన్మథుడు, సహదేవుడు.

తక్కిన వారి మాట యట్లుంచి, జయంతు డింద్రుని కొడుకు, నలకూబరుడు కుబేరుని కొడుకు. వారిద్దరు దేవతలు.

నలుడు మానవ సృష్టియైన వాడు. ఈ సౌందర్యమును గూర్చి యేమి చెప్పవలయునుఁ ఎట్లు పోల్చవలయునుఁ జయంత, నలకూబరులవి పాంచభౌతిక దేహములు కావు. నలునిది పాంచ భౌతిక దేహము. సౌందర్యము దేని నాశ్రయించి యుండునుఁ ఇది యెట్టిదో తెలిసికొనుటకు వీలులేదు. ఇంక దీనిని గురించిన వర్ణనలు మన మెట్లర్థము చేసికొనవలయునో తెలియదు. ఈ దృష్టితో శ్రీ హర్షుడు చేసిన వర్ణనలు చూడవలయును.

నలుని యొక్క విలక్షణమైన మనోవృత్తి చెప్పుచు, తాను దమయంతిని వదలి పోయినచో నామె పుట్టింటికి పోయి సుఖపడునని యత డనుకొనుట యట్టిది యని చెప్పబడినది. ఇచ్చట నొక ప్రశ్న పుట్టుచున్నది. ఇచ్చట నలుని దేమున్నదిఁ కలి యతని నావహించి యతని మనస్సు నట్లు చేసినాడు—అని యనవచ్చును. అందురు. అప్పుడు నలుని వైశిష్ట్యము లేదు. అది యావిష్టుడైన యొక పురుషుని మాట. ఇక్కడ నొక సమాధాన మున్నది. ఇంద్రుడు దమయంతీ స్వయంవరము నుండి తిరిగి పోవుచుండగా క్రోధుడు, లోభుడు, మోహుడు, కలి—ఈ నలుగురు నింద్రుని కెదురు పడిరి. కలి పురుషుడన్న మాట మనము వినుచున్నాము. వానికి గూడ నొక రూపమున్నది కాబోలునుఁ లోభ మోహ క్రోధులకు రూపము లున్నవాఁ వారు కూడ దేవతలాఁ ఈ ప్రశ్న యొకటి యున్నది. సంస్కృతములో ప్రబోధ చంద్రోదయ మన్న నాటకము కలదు. అందులో ఈ లోభ మోహ క్రోధులకు రూపము లున్నవి. వారు పాత్రలుగా వత్తురు. మరల నీ హర్ష నైషధములో తప్ప మరి యొక్కడను వీరు పాత్రలుగా లేరు. అవి గుణములు. ఆ గుణములు మనుష్యులయం దుండును.

కలి ఆవేశించుట

కలి యనగా పాపము. వీడు గుణము కాదు. మానవులు కర్మలు చేయుదురు. కొన్ని పుణ్యకర్మలు. కొన్ని పాపకర్మలు. పాప కర్మలకు అధిదేవత కలి. ఒప్పికొందము. పుణ్య కర్మల కధిదేవత యెవ్వరు? పుణ్యదేవత యని లేదే! ఎందుకో? పాపమున కొక రూప మిచ్చి వానిని కలి యన్నారు. అంతే కాదు. కాలము నాల్గు యుగ ములుగా విభజించి చివరి యుగము కలియుగ మని, దాని మీద వాని నధికారి చేసినారు.

మొత్తముమీద జూచినచో, లోక దృష్టిలో చూచినచో ఇందులో కొన్ని గుణములు, కొన్ని కర్మ ఫలితములు. కర్మల యొక్క తత్త్వములు.

కలి యటువంటి వాడు.

వాడు కోపి అనగా, వానియందు కోప మను గుణ మున్నది. వాడు కోపావేశమును పొందెను. వానిని కోప మావేశించిన దన్నమాట. కోపము వానిలోనిది కాదు. అది యింకొకటి. అదివచ్చి వీని నావేశించి నది. చాల జాగ్రత్తగా చూచినచో కొన్ని పరిస్థితులలో మానవుడు కోపము పొందును. లోభమును పొందును. పాపభావమును పొందును. ఈ భావము లన్నియు పరిస్థితులను బట్టి మానవుడు పొందుచున్నాడు. పొందుచున్నా డనగా వాని కవి సహజము కాదన్న మాటయేనా? మరి కొంచెము జాగ్రత్తగా చూచినచో కామ క్రోధ లోభమోహము లెట్టివో. పాప భావన కూడ నట్టిదియే కదా? కొన్ని సందర్భముల యందు ఈ భావములలో కొన్ని మానవునియం దుదయించుచు, వానిని పొందు చున్నవి. అంతకు పూర్వము లేవు. అనగా వానికి వేఱే స్థితి యున్నది. వానికి మనము రూపకల్పన చేసి చెప్పుచున్నాము.

కలి వాని నావేశించె ననగా, క్రోధము వాని నావేశించె ననగా నర్థమేమి? వాని ప్రకృతిలో అప్పటి సందర్భముల యొక్క పరిస్థితిని బట్టి ఆ యూహ వచ్చెడి లక్షణము వాని యందుండుట చేత వా డా భావమును స్వీకరించెను.

ఒక పరిస్థితి యున్నది. అప్పుడు సామాన్య మానవునకు

ధనము పోవును. ఇతనికి కోపము వచ్చును. అదే పరిస్థితిలో యోగి యైనవాడు పోని మ్మనును. క్రోధమో, స్వార్థమో, లోభమో—ఈ మూడింటిని సామాన్య మానవుడు అట్టి పరిస్థితిలో స్వీకరించినాడు. యోగి వానిని దగ్గఱకు రానీయలేదు.

ఆ భావములకు, నీ మానవునకు నభేద ప్రతిపత్తి. వాడు కోప మును పొందె నందుమా? ఆవేశ వానికి కోపము వచ్చిన దందుమా? వానిని కోప మావేశించిన దందుమా? ఎట్లన్నను వానికి కోపము వచ్చి నది. కోపము వానియందు కనిపించు చున్నది. అనగా కోపము పొందిన మాటలును పనులును చేయుచున్నాడు. వాని లక్షణ మది. వాని సహజ ప్రవృత్తి యది—అనుటలో తప్పులేదు. కోపము వచ్చిన యందరు నొక్కటే విధముగా ప్రవర్తించు చున్నారా? వారి వారి ప్రవృత్తుల కనుకూలముగా ప్రవర్తించుచున్నారు.

అట్లే కలి యావేశించినంత మాత్రము చేత నందరు నొకటే విధముగా ప్రవర్తించరు. వారి ప్రత్యేకత్వము వారికుండనే యున్నది.

ఈ భార్య నడివిలో వదలి పెట్టినచో నామె తన పుట్టినింటికి పోయి సుఖపడును—అని నలు డెందు కనుకొనినాడు? ఆమెను చంపి, తాను చత్తు నను కొనక పోయినాడా? దారిలో నెవరైన కనిపింతురు. ఈమెను వారి కిచ్చివేసి తాను వేరే లేచిపోవుదమని యనుకొనక పోయినాడా?

కనుక మానవులకు వచ్చేది యూహలు వారి ప్రకృతిని బట్టి, వారి కర్మను బట్టి, వారి యోగ్యతా యోగ్యతలను బట్టి వచ్చును. ఒక యపకారిని మన కెందుకు పోని మ్మనెడి వా డుండును. వానిని సాధించి తీరుదు ననెడి వా డుండును. వానిని సంహరింతు ననెడి వా డుండును.

ఏదో సిద్ధాంతమును బెట్టుకొని అపకారి కాని వానిని గూడ సంహరించుటకు వెనుదీయని వా రుందురు.

ఇది యొక విచిత్రమైన జగత్తు. నలమహారాజున కా యూహ వచ్చుటలో కలి యెంతవరకు కారణము? ఇంతవరకే కారణము.

కామ లోభ మోహ పాపము లేమిటి? అన్ని గుణములకు, అన్ని

శక్తులకు రూప కల్పనలు చేసినచో వారు దేవతలు. ఆ శక్తులయొక్క, ఆ గుణముల యొక్క బలా బలములను బట్టి వారు గొప్ప దేవతలు. కొద్ది దేవతలు. లోభాదులు దేవతలు కారు. వట్టి గుణరూపులు.

ఇది యంతయు నొక విచిత్రమైన ప్రపంచకము. మనఃప్రపంచకము. భావ ప్రపంచకము. దీనిని గురించి యెంత చెప్పినను తరుగదు.

చింతామణీ మంత్రసిద్ధి పొందిన శ్రీహర్షుడు మహానుభావుడు. తత్త్వవేత్త. మహాకవి. మహాపండితుడు. ఆయన నర్థము చేసికొను టయే కష్టము. అయన చేసిన కల్పనలే యాశ్చర్యములు. స్వయం వరమునకు వచ్చిన రాజులను వర్ణించుటకు సరస్వతిని పిలుచుటయేమి? ఆ సరస్వతి చింతామణీ మంత్రమును నలున కుపదేశించుట యేమి? ఆ చింతామణీ మంత్రాధి దేవత సరస్వతి. సరస్వతి యనగా నెవరు? జీవుని యందు ప్రతిబింబించుచున్న వాగ్రూపమైన శివమూర్తి. బ్రహ్మ పదార్థమునకు నామెకు భేదములేదు. అమెను తెలిసికొన్నచో మోక్షము సిద్ధించును. శివు డెట్లు మోక్ష మిచ్చునో, శ్రీకృష్ణు డెట్లు మోక్ష మిచ్చునో సరస్వతి యట్లు మోక్ష మిచ్చును. అందుకనియే "యా కుందేందు తుషార హారధవళా" యన్న ప్రార్థనాశ్లోకములో "బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి భిర్దే వైస్సదా పూజితా" యని యున్నది. అనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరు లామె నెప్పుడు పూజింతురట! మనోవాక్కాయము లని మూడున్నవి కదా! మూడు నొకటియే! మనస్సు బ్రహ్మస్థానము. కాయ మనగా కర్మ. నడుము నున్నది వాక్కు. అటు బ్రహ్మలోక ములు, భావలోకములు, మనోలోకములు మొదలైన వన్నియు రూపము లేని వున్నవి. ఈ చివర క్రియాలోకము లున్నవి. అన్ని కర్మలు నిచ్చట, రాజ్యములు, హింసలు, పుణ్యములు, పాపములు-ఇవి యంతయు క్రియాలోకము.

ఈ రెంటికి నను సంధానము చేయునది వాక్కు. ఆమె పేరు సరస్వతీదేవి. మూడు నొకటే వస్తువు యొక్క మూడు దశలు. క్రియా జగత్తు అధమదశ. భావ జగత్తు ఉత్తమదశ. సరస్వతి మధ్యమ దశ. క్రియాదశలో వివేకము లేదు. మనోదశలో-ఇచ్చట మనోదశయనగా

భావదశ: చైతన్యదశ-రూపము లేదు. సర్వ వివేకముతో నిండిన దశ వాక్కు-సరస్వతి

క్రియాజగత్తు నెంత యధోగతికి తీసికొని పోవచ్చునో సరస్వతిని కూడ నట్లు చేయవచ్చును.

కాని చతుర్దశ విద్య లున్నవి. వేద వేదాంగములు. పురాణేతిహాసములు. శాస్త్రములు-అవి నిత్యములు. ఆ విద్య లన్నియు కలిపిన సరస్వతి.

మిగిలినది గ్రంథమును చదువుట!

మానవుడు మాటాడు చున్నాడు కదా! ఇది యంతయు సరస్వతి కాదు. ఇది మానవుని చాంచల్యము. వ్యవహారము. వాని కామక్రోధాదులు ఇట్లుగా శబ్దించి. అట్లుగా క్రియా రూపము పొందును.

సరస్వతి సాహిత్యరమేశ్వరి. వేదాకృతి. చతుర్దశ విద్యలయందు మాత్రమే యుండును. అందుకనియే నలుని వర్ణించుచు మొట్ట మొదటనే శ్రీహర్షుడు ఇట్లు వ్రాసెను ఇది రహస్యము.

అలయ కధీతి బోధములు నా చరణంబు ప్రచారణంబుఁ గాఁ
గలుగు సుపాధి భేదముల గాధమతి న్నిగమాదులైన వి
ద్యలు పదునాలు గింటికి నతం దొనరించేఁ జతుర్దశత్వముం;
దెలియఁగ లేము కారణము దీనికి నెమ్మొయిఁ జర్చ చేసినన్.

అతని విద్య జిహ్వానటి ప్రతివిధమున
నంగ గుణమున నష్టాద శాత్మ్యయగుచు
విస్తరిల్లె నవద్వయ ద్వీప పృథగ
శేష భూజయలక్ష్మి జిగీషఁ బోలె.

శృంగార నైషధములోని కథయంతయు నీ పీఠికలో వరుసగా కాకుండ సర్వమును చెప్పబడినది. ఇంక గ్రంథమును చదువుటయే మిగిలినది. పండితుల సాహాయ్యముతో, వ్యాఖ్యానముల సాహాయ్యముతో గ్రంథమును చదువవలయును. అంతే మిగిలినది!

పరిష్కర్త నివేదిక

రావూరి దొరసామిశర్మ

ఎం.ఎ.బి.ఒ.ఎల్.

.....

నల దమయంతుల పరిణయ వృత్తాంతమును ఇరువది రెండు సర్గలలో నత్యద్భుత వర్ణనావమత్కారముతో నారికేళ పాకమున సూక్తి వైచిత్రితో శ్రీ హర్షుఁడు నైషధ కావ్యమును సంస్కృతమున సంతరించెను. శ్రీ హర్షుని కెందును దీసిపోని పాండిత్య కౌండీర్యము గల శ్రీనాథ మహాకవి యా సంస్కృత కావ్యము ననుసరించి శృంగార నైషధమును దెనుఁగున రూపొందించెను. 'నైషధం విద్వ దౌషధ' మ్మను విఖ్యాతి సంస్కృతాంధ్ర నైషధముల రెంటికిని గలదు. రెండును పంచ కావ్యములలో స్థాన మేర్పఱచుకొన్నవి.

శృంగారనైషధము పఠన పాఠన వ్యవహారమున బహు వ్యాప్తి గలది. అనేక లాక్షణికులచే లక్షణ గ్రంథములం దిందలి పద్యము లుదాహృతములు. ఈ గ్రంథము పెక్కు సంస్థలచే ముద్రితము. ఆనంద ముద్రణాలయము వారు కేతవరపు వేంకటశాస్త్రి కృత గూఢార్థ ప్రకాశినీ వ్యాఖ్యతో దీనిని ముద్రించిరి. తరువాత వేదము వేంకటరాయశాస్త్రిగారి సర్వంకషా వ్యాఖ్య వెలువడినది. వేదము వారు పాఠ పరిష్కరణతో సర్వంకషమైన బృహద్వ్యాఖ్య రచించిరి. వారి వ్యాఖ్య యద్వితీయమైనది. కాని, వారి పాఠ పరిష్కరణ విలక్షణమైనది. ఆధునిక లక్షణ గ్రంథములఁ బ్రమాణముగాఁ గొని వారు దమకు సాధువుగాఁ దోఁచని పాఠముల సవరించి వైచిరి. ప్రాచీన కవుల పాఠములను సవరించుటకు పరిష్కర్త కధికారము లేదు. సవరణలు సూచింపవచ్చును. పూర్వ ముద్రిత ప్రతులు లిఖిత ప్రతులు లక్షణ గ్రంథోదాహృతములు నిఘంటు ప్రద

ర్శితములు మున్నగు వానిని బరిశీలించి యీ ముద్రణయందు సాధు పాఠము గ్రహింపఁబడినది.

ప్రకృత శుద్ధప్రతిని సిద్ధము చేయుటలో నా పరిశీలించిన ముఖమ్యులైన ప్రతులు:

1. సరస్వతీ నిలయ ముద్రాలయ ప్రతి
2. వావిళ్ల వారి ముద్రిత ప్రతులు
3. ఆనంద ప్రెస్సు వారి ప్రతి
4 వేదము వారి ప్రతి
5. అకాడెమీ ప్రతి
6. నా వద్దనున్న తాళపత్ర ప్రతి.

ముద్రిత ప్రతులలోని పాఠములను బరిశీలించి భేదము లున్న చోట నతి ప్రచారములో నున్న పాఠములనే సంగ్రహించి శుద్ధ ప్రతి సిద్ధము చేయఁబడినది. సందేహము లున్నచోటఁ దాళ ప్రతి పాఠములు లక్షిణ గ్రంథస్థ పాఠములు సంప్రతించి సాధు పాఠములు సంగ్రహింపఁబడినవి. మూల గ్రంథ భాగమున నొక్క పాఠమే పరి గ్రహింపఁబడినను గొన్ని ముఖ్యములగు పాఠాంతరము లుచిత ములు నవశ్యములు సనితోచిన పట్ల నధస్సూచిలోఁ జూపఁబడినవి.

సత్పాఠముల పాఠాంతరములఁ గూర్చి యించుక వివరణము:

(1-2) పురము లక్షిణైక దోశ్శక్తి గెల్చిన జోడీశ్వరుఁ డిచ్చు గాత జయలక్ష్మి సుస్థిరైశ్వర్య శోభనముల్ పెద్దయ సింగ మంత్రికి.

'దోశ్శక్తిఁ గాల్చిన జోదు' అని వేదము వారి పాఠము. త్రిపుర ములను దహించిన యను నర్థమున కది యను గుణముగనే యున్నది. లిఖిత ప్రతి యందును లక్షిణ గ్రంథము నందును 'గెల్చిన' అను పాఠమే కలదు. పురములను గెల్చిన జోదు సింగ మంత్రికి జయలక్ష్మి నిచ్చుఁ గాత మనుట సాభిప్రాయము. మీఁదు మిక్కిలి కృతిపతికి మంగళాశీస్సు గావించు పద్యమున 'కాల్చిన'

అను నమంగళ వాచకము కన్న 'గెల్చిన' అను శుభవాచకము సర్వథా గ్రాహ్యము.

(1-109) నిగ్రహింపకు మయ్య యో నిషధరాజ.

నిగ్రహింపకు వయ్య-అని వేదము పాఠము. బాలవ్యాకరణములోని 'సంప్రార్థనంబున ఎదాదు లనుప్రయుక్త మగునపుడు ముజ్జునకు వుజి రుజి యగు' నను సూత్రము నాధారముగాఁ జేసికొని నవరించి నట్లున్నది. సూరి అయ్యాదుల పరకత్వమున నుదాహరణ లీయలేదు. నిగ్రహింపకువయ్య పాఠము కృతకము, భ్రుతి కటుకము. ఇట్టి రూపమునకుఁ బూర్వకవి ప్రయోగము మృగ్యము.

(1-112) లీలామక రాంక చంద్ర + రేఖాంకుర

ఇందు ల-ర యతి యగ్రాహ్యమని 'చంద్రలేఖ' యని పఠించినాఁ డప్పకవి. ల-ర యతి కొందఱు లాక్షణికులు సమ్మతించిరి. పూర్వ ప్రయోగములు గలవు. లిఖిత ప్రతియందు 'రేఖ' యను పాఠమే యున్నది.

(2-80) దాక్షిణ్య బలము కలిమి.

దాక్షిణ్య బలిమి కలిమి-అని వావిళ్ల ప్రతి. మూల పాఠము నిర్బాధము. వావిళ్ల పాఠము వైరి సమాసము. దిన వెచ్చము వంటి మిశ్ర సమాసములు శ్రీనాథ ప్రయుక్తములు. మఱి 'బలిమి కలిమి' అనుచోఁ బ్రాస విన్యాసము రమ్యము.

(2-82) అలరఁ జేసితి నిషధ రాజంత వాని.

'రాజు + అంత—రాజునంత' అని నుగాగమము రావలయును. రాజంత యను రూప మసాధుయని వేదము వారు 'అదురఁ జేసితి నైషధు నంతవాని' అని సవరించిరి. షష్ఠిలో నకారము రామికిఁ బై పాదము నుదాహరించినారు కూచిమంచి తిమ్మకవ్యాది లాక్షణికులు. రాజల్లుఁడు, బిచ్చింట, శిరసందము ఇత్యాది ప్రాచీన ప్రయోగములు గలవు. కాన వేదము వారి సవరణ సాహసము.

(2-141) కలకంఠి చేర్పు చెంగలువ యెత్తులదండ
కలికి పై జిలికించు కమ్మ దేనె.

'కలిక' అని వేదము పాఠము. ఈ సీసము ప్రతి పాద పూర్వోత్తరార్ధము లందు స్త్రీ సంబుద్ధి యున్నది. కాన 'కలికి' అను పాఠమే గ్రాహ్యము.

(3-71) నీ యళ శ్ఛాయా మండలము....స్వచ్ఛంబు సంధించు....
ళితి పీతరోహిత హరి ద్వర్ణోప సంహారము.

'సిత పీత రోహిత' అని వావిళ్ల పాఠము. సిత-తెలుపు. ఈ యర్థ మిందు సమన్వయింపదు. ఇందుండ వలసినది నలుపు గాని తెలుపు గాదు. కాన 'ళితి' అను పాఠము గ్రాహ్యము. ఆనంద వేద ప్రతులు 'ళితి' గ్రహించెను. ళితి యనగా నలుపు.

(3-120) నముచిదమనుండు పుత్తెంచి+నాడు నీకు.

దీనికి వేదము వారి పూర్వపక్ష సిద్ధాంతము లిట్లున్నవి—ఇట యతి విచారణీయము. 'పుత్తెంచిన వాడు' అను సమానమున సంధి వళమున వకార లోపముచే 'ఆడు' మిగిలి 'పుత్తెంచి నాడు' అయి నది. కావున నిట ఆకారమునకే యతి యిడవలయును. 'పుత్తెంచె నాతి నీకు' అని కవి రచించెనని తలంపనగును. ఇది యత్యంత సాహసమైన సవరణ. పుత్తెంచినాడు అను పాఠమే లిఖిత ముద్రిత ప్రతులలో నున్నది. ఇది యఖండవడి యన్నను దోషము లేదు. అఖండవడి శ్రీనాథ సమ్మతము. ఇట్టి యతి భారతములో బ్రయుక్తము. 'నాకు దక్షిణగా నిచ్చి+నాడ వింక' (శాంతి—2-87)

(4-24) చిలుకలు కూయునో...., వెలలడు.

'వెడలడు' అను పాఠము అప్పకవీయాది లక్షణ గ్రంథము లలో 'ల-డ' ప్రాసకు లక్ష్యముగా నొసగబడి యున్నది. వెలలడు- అను పాఠమే చూపినాడు తిమ్మకవి. సమప్రాస పాఠము యుక్తమని గ్రహింపబడినది.

(4-48) అమర పతి న్వరించెదవొ హవ్యవహాం జరణంబు దొక్కెదో.

చరణంబు ద్రొక్కెదో-అనుటకు మాఱు 'వరణం బొనర్చెదో' అను పాఠము వేదము ప్రతిలో నున్నది 'వరించెదవొ, వరణం బొనర్చెదో' అన్నవి పునరుక్తులు. 'వరించు, చరణంబు ద్రొక్కు, చెట్ట వట్టు, పెండ్లియాడు' అని పర్యాయ పదముల వాడినట్లు దోఁచెడు. చరణంబు ద్రొక్కు అను పాఠమే రమ్యము, గ్రాహ్యము. చరణంబు ద్రొక్కు--పెండ్లి యందు వధూవరు లొండొరుల కాలను ద్రొక్కుట యాచారము. దీనికిఁ బెండ్లియాడు అని యర్థము.

(4-65) హరి హయుఁ డేమి యయ్యెనొ కదా మదనానల

తాపవేదన

ఆనంద వేదము ప్రతుల పాఠము—'హరి హయుఁ డేమి యయ్యె నొకొ యా మదనానల తాపవేదన'. కూచిమంచి తిమ్మన ప్లుతయతికి లక్ష్యముగాఁ బై పాద ముదాహరించెను. పాఠాంతర ములో ప్లుత యతి ప్రసక్తి గలుగదు. తిమ్మన ప్లుత యతి యుక్త పాఠమే యుక్తము.

(7-11) అనేక భారువుల్.

ఈ మిశ్ర సమాసము దుష్టమని 'అనేక భారముల్' అని సవ రించినారు వేదమువారు. తక్కిన ప్రతులం దెల్ల 'భారువుల్' అని యున్నది. ఇట్టి మిశ్ర సమాసము శ్రీనాథాది సమ్మతము. 'అనేక బారువుల్' అన్న నే మిశ్ర సమాసమగును. అనేక భారువులు మిశ్ర సమాసము గాదు. ధర్మము ధర్మ్య మయినట్లు తత్సమమున భారము భారువు కావచ్చు. అప్పుడది సాంస్కృతిక సమాసమే యయి సాధు వగును.

(8-199) శ్వభ్రాళి పతయాళు దీధితి సుధా + సారచ్ఛటా వాహియై

వేదముప్రతిలో 'శ్వభ్రాళి....సుధా + హారచ్ఛటా వాహియై'

అని యున్నది.

ఇందు యతి మైత్రికి భంగ మేర్పడును. 'సార' అనియే తక్కిన ప్రతుల పాఠము. ఎందులకు హార పాఠము గ్రహించినారో: శ్వభ్ర-శబ్దము 'శ్వభ్రగతౌ', అను ధాతువునుండి నిష్పన్నము. ఇందు స్వరసంధి గానరాదు. శోభన మభ్ర మస్మిన్నితి శ్వభ్రమ్మని వ్యుత్పత్తి కల్పించి స్వర మైత్రికి గతి సంఘటింపవచ్చు. ఈ మార్గ మసహాజము ననవసరమును.

మఱియు నిఘంటు లక్షణ గ్రంథములను లిఖిత ముద్రిత ప్రతులఁ బరిశోధించి యీ క్రింది సత్పాఠములు సంగ్రహింపఁబడినవి. (కుండలీ కృతములు వేద ప్రముఖ ప్రతి పాఠములు)

(2-44) నలిన సంభవు వాహనము వారువంబులు (సాహిణము వారు వంబుళు)

(2-137) దీకొని వచ్చు....దిక్పవమాన (దీకొనివచ్చు-ఇందు ద-ధ యతి ప్రశస్తము)

(3-11) మా భువనంబునందు (భవనంబు-ఇందు లోక మను నర్థము ప్రకరణోచితము)

(3-16) సాధు సాధు (సాదు సాదు)

(3-169) మగువ ముక్కు- (మగువ నాస-ముక్కేమి దోషము చేసెనో:)

(3-177) కోకిల బ్రహ్మచారి (కోయిల బ్రహ్మచారి-సంయుక్తాక్షర పూర్వవర్ణము లఘువు కారాదని యీ మార్పు:అనవసరము)

(3-182) సరివోల (సరిఁబోల)

(3-205) దిగఁదాఁచె (దిగదాఁచె, దిగడాఁచె)

(4-28) గీష్పతి యేమి చెప్పు (ఏమి చెప్పె)

(6-44) పూఁబోఁది పైఁది యందియ (పూఁబోణి పసింది యందియ-అనుప్రాసరమ్యత చెడినది)

(6-87) మండప (మంటప)

(6-100) ప్రౌఢిమ (ప్రౌఢత)

(6-132) మార్వెట్టఁగ (మాఱ్వెట్టఁగ-మాఱు + పెట్టు-మాఱువెట్టు, మార్వెట్టు-స్వరలోప సంయుక్తతలో శకటరేఫము లఘు రేఫ మగును)

(7-12) కహ్లోర (కల్హార)

(7-39) గరిమ నాకాశచరుల కాకాశవీథి (నానాక పతుల కాకాశవీథి)

(8-29) వేగనేతెంచె (వేగ యేతెంచె)

(8-91) అవధారు (అవదారు)

(8-2-2) నైషధశృంగార కావ్యం బాంధ్ర భాషావిశేషంబున (నైషధ శృంగార కావ్య ప్రబంధ విశేషంబున—ఈ పాఠము హృద్యము గాదు)

ఇంకను నిట్టి సత్పాఠములు పెక్కు లున్నవి. మచ్చునకుఁ గొన్ని చూపఁబడినవి.

ఎమెస్కో వారి సంప్రదాయ సాహితీ ప్రచురణ పరంపరలోఁ బంచ కావ్యములలో శృంగారనైషధ మైదవది. పంచ కావ్యములఁ బఠించి యాంధ్ర పాఠకలోకము ప్రాచీన సాహిత్య సౌహిత్యము నరసి యానందమందుఁ గాత.

నాకీ పంచకావ్య పరిష్కార కార్య సదవకాశమును జేకూర్చిన ఎమెస్కో యజమానుల యౌదార్యమునకు ధన్యవాదములు.

—————

శృంగారనైషధము

ప్రథమాశ్వాసము

[దేవతా స్తుతి – పూర్వకవుల ప్రస్తుతి – కవికి కృతివతి అభ్యర్థన – కృతికర్త వృత్తాంతము – కావ్య ప్రశంస – కృతివతి వంశాభివర్ణనము - దాన శౌండులు, సౌభ్రాత్రధర్మవరులు - షష్ట్యంతములు - కథా ప్రారంభము - నల మహాచక్రవర్తి వైభవము – నలుని దాతృత్వము– దమయంతికి నలుని యం దనురాగోదయము - దమయంతి యందు నలు(డనురక్తు(డగుట – నలు(డుద్యాన విహారమున కే(గుట – నలుని వన విహారము – నముద్రమును బోలిన వరోవరము – వసి(డి రెక్కల రాయంచ - నలు(డు వైచి హంసను బట్టుట – వలువకు రాయంచ ప్రార్థనము – ఆశ్వాసాంతము.]

అవతారిక

దేవతా స్తుతి

శ్రీరామా కుచమండలీ మృగమద
శ్రీ గంధ సంవాసిత
స్ఫారోదార భుజాంతరుండు, ధరణీ
సంశ్లేష సంభావనా
పారీణుండు, కృతార్థు(జేయు(గరుణా
పాథోధి పద్మాక్షు(డిం
పార్థ మామిడి పెద్దమంత్రిసుతు సిం
గామాత్య చూడామణిన్.

మ. కనకక్షోణీధరంబు కార్ముకముగాఁ, గద్రూతనూజుండు ధిం
జిని గా, షాధవుఁ డమ్ముగాఁ, బురము లక్షిణై క దోశ్శక్తి గె
ల్చిన జోదీశ్వరుఁ డీచ్ఛాగాత జయలక్ష్మీ సుస్థిరైశ్వర్య కో
ఠనముల్ పెద్దయసింగమంత్రికి జగత్ప్రఖ్యాత సత్కీర్తికిన్. 2

ఉ. హాటకగర్భచేతఁ, గమలాసనుచేఁ, జతు రాస్య కంఠ శృం
గాటక వీథికా కృత విగాహ చతుఃశ్రుతిచేత, దేవతా
కోటి కిరీట సంఘటిత కోమల పాదసరోజుచే, జగ
న్నాటక *సూత్రు చేతఁ, గృతినాథుఁడు గాంచుఁ
జిరాయురున్నతుల్. 3

క. జే జే యంచు భజింతు, నిష్టఫలసంసిద్ధుల్ మదిం గోరి, ని
ర్వ్యాజ ప్రౌఢ కృపావలంబునిఁ గటప్రస్యంది దానాంబునిం
బూజాతత్పర దేవదానవకదంబుల్, బాలకేళీకళా
రాజ త్కౌతుక రంజితోరగపతిప్రాలంబు హేరంబునిన్. 4

సీ. సింహాసనము చారుసితపుండరీకంబు,
చెలికత్తె జిలువారు పలుకుఁ జిలుక,
శృంగార కుసుమంబు చిన్ని చుక్కఅరాజు,
పసిఁడికిన్నెరవీణ పలుకుఁ దోడు,
నలువనెమ్మోముఁ దమ్ములు కేగృహములు,
తలుకు టద్దంబు సత్కవుల మనసు,
వేదాదివిద్యలు విహరణస్థలములు,
చక్కని రాయంచ యొక్కరింత,

తే. యెపుడు నేదేవి, కాదేవి యిందు కుంద
చంద్ర చందన మందారసార వర్ణ
శారదాదేవి మామక స్వాంత పీథి
నిందువేడుక విహరించుచుండుఁ గాత. 5

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు చేసి. 6

---

* సూత్రి

పూర్వకవుల ప్రస్తుతి

సీ. వ్యాస వాల్మీకిసంయమి వాక్సుధాంభోధి
లోలోర్మిపంక్తుల నోలలాడి,
భట్టబాణ మయూర భారతీసందర్భ
సౌభాగ్యగరిమంబు సంగ్రహించి
భాస సౌమిల్లిక ప్రతిభాసమున్మేష
హేలావిశేషంబు నిచ్చగించి,
మాఘ భారవి వచోమకరందనిష్యంద
మాధుర్యమునకు సమ్మదము నొంది,

తే. కాళిదాసు మనంబులోఁ గాంచి మ్రొక్కి,
రాజశేఖరుఁ గవిరాజుఁ బ్రస్తుతించి,
ధీరమతి నన్నపార్యునిఁ దిక్కయజ్వ
శంభుదాసునిఁ గరమర్థి సన్నుతించి. 7

వ. నవరసభావానుబంధబంధురంబుగా నొక్కప్రబంధంబు నిర్మింపం
దలంచి, కౌతూహలాధీన మానసుండనై, తన్మహాప్రబంధప్రార
ంభంబునకుం దగిన పుణ్యశ్లోక పురాతన మహారాజచరిత్రం బెయ్యది
యొకోయని వితర్కించుచున్న సమయంబున. 8

కవికి కృతిపతి అభ్యర్థన

సీ. తనకృపాణము సముద్ధతవైరి కుద్దాంత
కాటంకముల కెగ్గు దలఁచుచుండఁ,
దనబాహుపీఠంబు ధరణీభృత్కుమ తాహి
సామజంబులకు విశ్రాంతి యొసఁగఁ,
దనకీర్తి నర్తకి ఘనతర బ్రహ్మాండ
భవనభూముల గొండ్లిఁ బరిధవిల్లఁ,
దనదానమహిమ సంతాన చింతారత్న
జీమూత సురభుల పిగ్గుపఱుపఁ,

తే. బరఁగు శ్రీవేమమండలేశ్వరుని మంత్రి,
యహితదుర్మంత్రివదనముద్రావతార

శాసనుఁడు 'రాయవేశ్యాభుజంగ' బిరుద
మంత్రిపెద్దన సింగానామాత్యవరుఁడు. 9

శా. పంచాంగ స్థిర మంత్రరక్షిణ కళాప్రౌఢుండు, బాలా మనఃపాంచాలుండు, విరించి వంశజలధి ప్రాలేయభానుండు, దోశ్చంచచ్చాప కృపాణలబ్ధ విజయైశ్వర్యుండు, దిక్కామినీకాంచీమౌక్తికకీర్తి, పెద్ద విభుసింగం దొక్కనాఁడిమ్ములన్. 10

వ. మృదు మధుర చిత్ర విస్తర కవితావిలాస వాగీశ్వరు లగు కవీశ్వరులును, బతంజలి కణా దాక్షిచణ పక్షిలాది శాస్త్రసిద్ధాంత కమలవనహంసులగు విద్వాంసులును, భరత మతంగ దత్తిల కోహ లాంజనేయ ప్రణీత సంగీత విద్యారహస్య విజ్ఞాన వైజ్ఞానిక స్వాంతులగు కళావంతులును, శక్తిత్రయ చతురుపాయ షాడ్గుణ్య ప్రయోగ యోగ్య విచారులగు రాయబారులును, నిఖిల పురాణేతిహాస సంహితా తాత్పర్యపర్యాలోచనా ధురంధర ధిషణా సముత్సాహం బగు పౌరాణిక సమూహంబునుం బరివేష్టింపం గొలువుండి సకల విద్యాపారీణుండు సరససాహిత్య గోష్ఠీ వినోద ప్రసంగంబున. 11

కృతికర్త వృక్తాంతము

శా. భారద్వాజపవిత్ర*గోత్రు, విమలాపస్తంబ సత్సూత్రు, విద్యారాజీవభవుండు మారయకుఁ బుణ్యాచార భీమాంబకుఁ గారామైనతనూజు, న న్ననఘు శ్రీనాథాఖ్యునిం బిల్చి సత్కారం బొప్పఁగ గారవించి పలికెఁ గంభీరవాక్ప్రౌఢిమఁ. 12

శా. బ్రాహ్మీదత్త, వరప్రసాదుఁడ, వురుప్రజ్ఞావిశేషోదయా జిహ్మస్వాంతుఁడ, వీశ్వరార్చనకళాశీలుండ, వభ్యర్హిత బ్రహ్మాండాది మహాపురాణచయ తాత్పర్యార్థ నిర్ధారిత బ్రహ్మజ్ఞానకళా నిధానమవు నీ భాగ్యంబు సామాన్యమే! 13

---

* గోత్రుని శభావస్తంబ

క. జగము నుతింపఁగఁ జెప్పితి
ప్రెగదయ్యకు, నాయనుంగుఁ బెద్దనకుఁ, గృతుల్
నిగమార్థసారసంగ్రహ
మగు నా యారాధ్యచరిత మాదిగఁ జెక్కొల్. 14

వ. కావున నాకు నొక్కప్రబంధంబు పుణ్యశ్లోక పురాతన రాజర్షి చరి
తానుబంధ బంధురంబుగా రచియింపు, మందును. 15

సీ. కవిరాజ రాజి శేఖర హీర ముకుటంబు,
శ్రీ హీర కలశాబ్ధి శీరకరుఁడు,
మామల్లదేవీ కుమారరత్నంబు, చిం
తామణీమంత్ర చింతన ఫలంబు
కవికు లాదృ ష్టాధ్వ గమ నాధ్వనీనుండు,
కాశ్మీర నృపసభా కమలహేళి,
ఖండనగ్రంథ సంగ్రంథ కర్కశబుద్ధి,
షట్తర్క మార్తిక చక్రవర్తి,
కావ్య ప్రశంన

గీ. భట్టహర్షుండు ప్రౌఢవా క్పాటవమున
నెద్ది రచియించె బుధలోకహితము పొంచె,
నట్టి నైషధసత్కావ్య మాంధ్రభాష
ననఘ యొనరింపు నాపేర నంకితముగ. 16

చ. పనివడి, నారికేళఫలపాకమునం జవియైన భట్టహ
ర్షుని కవితానుగుంభములు సోమరిపోతులు కొంద అయ్య లౌ
నని కొనియాడ నేర; రది యట్టిద; లేజపరాలు చెక్కఁగీఁ
టిన వసవల్చి బాలకుఁడు డెందమువం గలఁగంగ నేర్చునే; 17

వ. అని పలికి సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలం బొసంగి,
జాంబూనదాం బరాభరణంబులు గట్టి నిచ్చి, వీడ్కొలిపిన; నేను
నమ్మహాప్రధానునిం గృతినాయకుం జేసి నైషధకావ్యంబు చెప్పం

దొడంగితిఁ. దత్ప్రారంభంబునకు మంగళాచారంబుగాఁ దదీయ
వంశావతారం బభివర్ణించెద. 18

కృతిపతి వంశాభి వర్ణనము

క. తోరంబైన తపోవిశేషమున సద్యోజాత వక్త్రింబునఁ
గౌరీవల్లభుచేత దీక్షఁగొనియెఁ, నప్తర్షులం దొక్కఁడై
తారాపీఠి నలంకరించెఁ, గనియెం ద్రయ్యర్థసంఘాతమునఁ,
భారద్వాజమహాముసీంద్రుఁ దగదే భక్తిం బ్రశంసింపఁగఁ. 19

ఉ. ఆ మునినాథు నన్వయమునం దుదయించెఁ బయోనిధిఁ
యామవతీ కళత్రుఁ డుదయంబయినట్లుగఁ గల్పవృక్షి చిం
తామణి కామధేను సమదాన నిరూఢుఁడు విద్విషత్తమ
స్తోమదివాకరుండు పెదతూర్కనమంత్రి కులాగ్రగణ్యుఁడై. 20

వ. తత్సంతాన క్రమంబున. 21

మ. కుటి లారాతి వరూథినీధవ శిరఃకుట్టాక ఢాటీ మహా
పటహ ధ్వాన విపాట్యమాన దశదిగ్భాగుండు, త్రైలోక్య సం
పుట పేటీ పరిపూర్ణ కీర్తిమయ కర్పూరప్రకాండుండు, శ్రీ
చిటిపెద్దప్రభుఁ డొప్పె విక్రమపురీ సింహాసనాధ్యాసియై. 22

క. ఆ చిటిపెద్ద ప్రభునకు
వాచస్పతిసదృశ నీతివైభవ లక్ష్మీ
వైచిత్రి కధిక విమల శీ
వాచారఘనుండు మామిడన్న జనించెఁ. 23

ఉ. స్వామిహితంబునఁ, సమదశత్రవభంజనశక్తి, బంధుర
క్షి మహనీయసంపద, వసంతసమాగమ పుల్ల మల్లికా
స్తోమ తుషారపాండుర యశోగరిమంబున, ధర్మశీలతఁ,
మామిడిమంత్రిఁ బోల మతిమంత్రులులేరు వసుంధరా స్థలిఁ. 24

గీ. అతని యర్ధాంగలక్ష్మి యక్కాంబ గనియె
నాత్మజుల, వేదమూర్తుల, నబ్ధి నిభుల,

ప్రథమాశ్వాసము

వెలయ శ్రీపెద్దనామాత్య వీరభద్ర
మారనప్రభు నామన మంత్రివరుల. 25

సీ. అనవద్య హృద్య విద్యాబుద్ధి సంపద్ధి
బిసరుహాసను నుద్ది పెద్దవిభుఁడు;
భద్ర నిర్మిద్ర వాజ్మాద్రా సముద్వృత్తిఁ
గద్రూభవుఁడు వీరభద్రమంత్రి;
మేగుభూధరసార ధీరతా గుణహారి
వైరివైలబలారి మారశౌరి;
స్వామిభక్తిహితైకభావ వైభవభూమి
భామినీరతిరాజు నామరాజు;

గీ. మామిడీశ్వరసాగరామరకుజంబు,
లక్కమాంబికాభక్తి రత్నాంకురములు,
వంశపావను, లర్థార్థి వాంఛితార్థ
దానకొండులు, సౌభ్రాత్రధర్మపరులు. 26

మ. అన తారాతి వసుంధరారమణ సప్తాం గాపహారక్రియా
ఘనసంరంభ విజృంభమాణ పటుదోఃకర్మా ద్వితీయార్జునుం,
డనవేమాధిపరాజ్యభారభరణ వ్యాపారదక్షుండు పె
ద్దనమంత్రీశుఁడు మామిడన్నసుతుఁ డేతన్మాత్రుఁడే చెప్పఁగాఁ. 27

ఉ. హేమధరాధరేంద్రమున కెక్కటిపెద్ద ధృతిఁ, భుజంగమ
స్వామికి మేలు చేయి పటువాగ్వైభవంబున, బుద్ధిసంపదం
డామరచూలికి న్సరి, ప్రధానులు దక్కినవారు సాటియే
మామిడి వీరభద్రున కమాత్యశిఖామణి కివ్వసుంధరఁ. 28

ఉ. సత్యవచోనిరూఢుఁడు, నిశాకరశేఖరభక్తిభావనా
సాత్యవతేయుఁ, డుద్భటభుజాబలవిక్రమకేళి విక్రమా
దిత్యుఁడు, కార్యఖడ్గసముదీర్ణుఁడు, మామిడిమంత్రి మారనా
మాత్యుఁడు, వానిఁ బోలవశమా ధరణీధవమంత్రికోటికిఁ. 29

శా. 'స్వా మి ద్రో హ ర గం డ' లాంఛనునకుఁ, సంగ్రామ
గాండీవికిఁ,
వేమక్ష్మాపతి రాజ్యధార కలనా విఖ్యాతధీశక్తికిఁ,
నామామాత్యున, కన్యరాజనిటలాంతర్న్యస్త భాగ్యాక్షర
స్తోమాపాకరణప్రవీణునకు మంత్రు ల్నాటియే యెవ్వరుఁ? 30

ఉ. తమ్ములు దన్ను మువ్వురను దైవముగా, గురుఁగా, మహానిధా
నమ్ముఁగ, దాతఁగాఁ, దమ మనంబుల భావన సేసి కొల్వ, భా
గ్యమ్ములకెల్ల నెల్లయయి కాంచెఁ బ్రసిద్ధి నృపప్రధాన ర
త్నమ్ముగు మంత్రిపెద్దన యుదాత్తమతిఁ రఘురాముకైవడిఁ. 31

సీ. గౌతమగోత్ర విఖ్యాతుఁ, డాపస్తంబ
పరమ సంయమి సూత్ర పావనుండు,
గారాబుపౌత్రుండు గంధవారణుఁడగు
శ్రీ కేతనామాత్య శేఖరునకు,
'పే ష ణీ హ ను మ ం త' బిరుదాంకు లగు రాచ
వారికి నెయ్యంపు వరసుతుఁడు,
'చౌహ త్త మల్లుం'డు, 'దోహ త్త నారాయ
ణుం'డు, 'ఖండియరాయ' చండవిక్రమ

తే. మంత్రి యల్లాదరాజును మహితపుణ్య
యన్నమాంబయుఁ దనకు నత్యంత గరిమఁ
దల్లియును దండ్రియును గాఁగఁ దనరునట్టి
తల్లమాంబికాదేవి నుద్వాహ మయ్యె. 32

మ. వనితారత్నము తల్లమాంబికకు శ్రీవత్సాంకతుల్యుండు పె
ద్దనకుఁ బుట్టిరి నందనుల్ విమలవిద్యాభారతీ వల్లభుల్,
వినతాసూను సమాన విక్రమనిధుల్. వీరుండు వేమాహ్వయుం
డును శ్రీప్రెగ్గడదండనాథతిలకుండుఁ పింగనామాత్యుఁడుఁ. 33

వ. అం దగ్రజుండు, 34

సీ. కాలకంఠ కఠోర కంఠహుంకారంబు
చెవులు సోఁకనినాఁటి చిత్తభవుఁడు,
కుపిత రాఘవ ఘన క్రూర నారాచంబు
తనువు నాఁటనినాఁటి వనధిరాజు,
క్రుద్ధ కుంభోద్భవ భ్రూలతా కౌటిల్య
వికృతిఁ గ్రుంగనినాఁటి వింధ్యశిఖరి,
వీరభ ద్రోదార ఘోర వీరావేశ
విహతిఁ గందవినాఁటి తుహినకరుఁడు,

తే. చక్కఁదనమున గాంభీర్యసారమునను
ప్రకట ధైర్య కళా కలాపములయందు
దండనాయకి చూడావతంస మైన
మంత్రి మామిడివేమనామాత్యుఁ డెలమి. 35

మ. తగుఁగైవార మొనర్ప విక్రమకళా ధౌరేయతాశాలి శ్రీ
ప్రెగడన్నధ్వజినీశుఁ డంబునిధిగంభీరుండు కుంభద్విష
న్నగరద్వార కవాట పాటన విధానప్రౌఢ బాహార్గళా
యుగళుం డాహవసవ్యసాచి ధరలో నొక్కఁండు పేరుక్కొనఁ. 36

సీ. గగన కల్లోలినీ కల్లోల మాలికా
హల్లీసకములతో నవఘళించి,
చరమసంధ్యాకాల సంపుల్ల మల్లికా
స్తబక పంక్తులతోడ సరసమాడి,
శరదాగమారంభ సంపూర్ణ పూర్ణిమా
విమలచంద్రికలతో వియ్యమంది,
విసరుహాసనవధూ పృథు పయోధరభార
హారవల్లరులతో ననఁగి పెనఁగి,

తే. వెలయు నెవ్వాని యభిరామ విమల కీర్తి
యతఁడు 'త్రిభువనరాయవేశ్యాభుజంగ'
'కదనగాండీవి' 'జగన్నొబ్బగండ' విరుద
శాశ్వతుం డొప్పు సింగన సచివవరుఁడు. 37

మ. అరుదార నవవిధాగ్రహారములతో నాందోళికా చ్ఛత్త్రి చా
మర కల్యాణ కళాచికాది బహు సమ్మానార్హ చిహ్నంబు, లా
దరమొప్పారఁగ, వేమభూవరునిచేతం గాంచె, సామ్రాజ్య సం
భరణప్రౌఢుఁ డమాత్యసింగఁడు నయప్రాగల్భ్య గర్వోన్నతిన్. 38

వ. ఈ దృగ్విధ గుణాలంకారుండైన యమ్మహాప్రధానశేఖరునకు, 39

షష్ట్యంతములు

క. శ్రీమంతున, కావర్జిత
సామంతున, కహితహృదయ జలజాత వసీ
హేమంతునకును, సలలిత
భామాకంతునకు, సచివ భాస్వంతునకున్. 40

క. కుకుర కురు చోళ కేరళ
శక మరు కర్ణాట లాట సౌవీర నృప
ప్రకర సభాభరణ మహా
సుకవిజ నానీక వినుత శుభ చరితునకున్. 41

క. చెంచిమలచూరకారున
కంచిత కరుణా తరంగి తాపాంగునకున్,
జంచలనయనా కల కీల
కించిత లీలావిలాస కేళీ రతికిన్. 42

క. హాటకగిరిధీరున, కరి
తాటంకవతీ కపోల తల కరిమకరీ
పాటచ్చర కఠిన ధను
ర్ఘ్యాటంకారునకు, మన్మథాకారునకున్. 43

క. శ్రీమహిత పెద్దసుతునకు,
వేమ క్షితిపాల రాజ్యవిభవ కళా ర
క్షామణికి సింగసచివ
గ్రామణికిం బాంధ్యరాజగజ కేసరికిన్. 44

కథా ప్రారంభము

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పఁబూనిన యిమ్మహా
ప్రబంధంబునకుం గథానాయకుండు. 45

నల మహాచక్రవర్తి వైభవము

సీ. తపనీయ దండైక ధవళాతపత్రితో
ద్దండ తేజఃకీర్తిమండలుండు.
నిర్మల నిజకథానిమిష కల్లోలినీ
షోఢశాఖిల జగత్కల్మషుండు.
విత నవద్వ్యయ ద్వీప నానాజయ
శ్రీవధూటీ సమాశ్లిష్ట భుజుఁడు.
నిఖిలవిద్యానటీ నృత్యరంగస్థలా
యతనాయమాన *జిహ్వాంచలుండు.

తే. ప్రస్తుతింపంగఁదగు సముద్భట కఠోర
చటుల గుణటంక్రియా ఘన స్తనిత ఘోష
చాప నీరద భవ శరాసార శమిత
బలవ దహిత తేజో దవానలుఁడు నలుఁడు. 46

చ. ఆలయ కధీతి బోధములు నాచరణంబుఁ బ్రచారణంబుఁగాఁ
గలుగు మహాధిభేదముల గాఢమతి న్నిగమాదులైన వి
ద్యలు పదునాలుగింటికి నతం డొనరించెఁ జతుర్దశత్వముం:
దెలియఁగలేము కారణము దీనికి నెమ్మొయిఁ జర్చచేసినన్. 47

తే. అతవివిద్య జిహ్వానటీప్రకృతివిధమున
నంగగుణమున నష్టాదశాత్మ యగుచు.
విస్తరిల్లె నవద్వ్యయ ద్వీప పృథ గ
శేష భూ జయలక్ష్మిజిగీషఁబోలె. 48

---

* జిహ్వాస్థలుండు

తే. తా ద్రినేత్రుని యపరావతార మగుట
దెలుపు దిక్పాల కాం శావతీర్ణ దతఁడు
కామ సంచార హరణ ప్రగల్భ మైన
శాస్త్ర మనుపేరి యధికలోచనము కలిమి. 49

చ. కెరలి మహాసివేమ సహకృత్వరి తద్భటకోటి చాతురీ
తురి సమరాంగణంబులఁ జతుర్హరిదావరణంబులన్ యశో
బిరముల నేయుచుండు బహుభంగులఁ బుష్పమనాఁటి నిందుచం
దురు సునుసోగవెన్నెలలతోఁ దులఁదూఁగెడు తద్గుణంబులన్. 50

తే. తద్దిశాజయ యా త్రోత్థ ధరణీధూళి
దోఃప్రతాప వైశ్వానర ధూమరేఖ
పాలమున్నీటిలోఁ బడి పంకమయ్యె.
నమృత దీధితి మైఁ జెంది యంకమయ్యె. 51

చ. అరయిక గల్గి. భూమి వలయం బఖిలంబును నీతిబాధలం
బొరయకయుండ. నా నృపతిపుంగవుఁ డేలుచునుండ. నొండుచో
టిరవయి యుండకుండుటఁ జుమీ యతివర్షము లాశ్రయించెఁ ద
త్పర నరనాథ యూథ వనితా జనతా నయనోత్పలంబులన్. 52

నలుని దాతృత్వము

ఉ. 'కొండ'ని వేడ్కతోఁ బసిఁడికొండ ధనార్థుల కెల్లఁ బంచి యీ
కుండుట. దానధారకుఁ బయోనిధులెల్ల వ్యయింపలేమి. యీ
రెం డపకీర్తులం దల ధరించినవాఁడు ప్రదానశీలుఁ డా
తం డిరువాయగా ముడికిఁదార్చిన వెండ్రుకలన్మిషంబునన్. 53

చ. నియమవిచిత్రభంగి మహనీయుఁడు భూమివిభుండు మి త్త్రిజే
తయును నమి త్త్రిజేతయుఁ బ్రతాపగుణంబున. నీతిఁ జారదృ
ష్టియును విచారదృష్టియు. నటేఁ పరిపంథిమహీభులట్ల త
ద్భయమున భేత్తృతాగుణము వాపెనొ కాక విరుద్ధధర్మముల్. 54

మ. ధరనేకాంఘ్రి కనిష్ఠికాంగుళమ యాధారంబుగా నిల్చి. ని
ర్భరలీలం గృతవేళ నెట్టన యధర్మంబుం దపస్వీత్వముం
బొరసెం; దక్కినవార లెవ్వరు తపంబుల్ సేయ; రమ్మేదినీ
శ్వరుసామ్రాజ్యమునందు ధర్మము చతుష్పాదంబులం గ్రాలఁగన్.

క. ఆరాజు విజయలక్ష్మికి
సీరాజన మాచరించు నిర్దగ్ధ దిగం
తారాతి రాజనగరీ
దారుణ వైశ్వానర ప్రదక్షిణ శిఖలన్. 56

చ. 'ఇతఁడు దరిద్రుఁడౌ' ననుచు నేర్పడ నర్థిలలాటపట్టికన్
శతధృతి వ్రాసినట్టి లిపిజాల మనర్థము గాని యట్లుగన్.
వితరణ ఖేలనా విభవ విభ్రమ నిర్జిత కల్పభూరుహాం
దతఁడు, దరిద్రతా గుణమునందు దరిద్రునిఁజేయు నాతనిన్. 57

తే. 'అతని కీర్తిప్రతాపంబు లవనిఁ గలుగ
నేల యివి' యంచు మదిలోన నెపుడు దలఁచు,
నపుడు పరివేషమిషమున నబ్జసూర్య
మండలముల విధాత్రుండు గుండలించు. 58

వ. అన్నలుండు నళినబాంధవుండునుం బోలెఁ బ్రతిదినంబును నభ్యుదయంబు నొందుచుఁ, గ్రమంబున శైశవంబు నతిక్రమించి, యౌవనారంభంబున నరిదుర్గలుంత నావసరంబులం బోలె లోహార్గళ దీర్ఘ పీనతయును గోపుర ద్వారకవాట దుర్ధర్ష తిరః ప్రసారిత యును బాహావక్షంబులచేత బందీగ్రాహంబు గ్రహించి, రోమకోటి కపటంబున హాటకగర్భుండు పాటించి లిఖించిన సుగుణగణనా రేఖ లవయవంబులం బొలుపార, సంపూర్ణ పూర్ణిమా చంద్రబిం బంబు విడంబింపంజాలు నెమ్మొగంబునను గళంకాలంకార శంక నంకురింపఁజేయం జాలు కోమల శ్మశ్రురాజి విరాజిల్ల, గండు మెఱసి, రెండవ కుసుమకోదండుండునుం బోలె విలాసినీమం దలికిం గన్నులపండువై వెండియు,

తే. దాస్యమొనరించు విధుఁ డేతదాస్యమునకుఁ,
బల్లవము లేత దంఘ్రిసంప ల్లవములు,
జలరుహాములకుఁ దచ్ఛాయ చ్ఛాయ దాయ
యనఁగ నతఁడొప్పె నవయౌవ నాగమమున. 60

వ. అయ్యవసరంబున. 61

తే. వానిఁ గలలోనఁ గానని వనజముఖియు,
వాని మార్పునఁ బేర్కొ-ని మానవతియుఁ,
వానిఁగా నాత్మభావించి వరునిఁ గవయ
నప్పుఁపని సతియు, లే దయ్యె నెచట. 62

క. దరహసి తావధీరిత సుధాకరబింబము నేత్ర నిర్జి తాం
బురుహము నైన యానిషధ భూవరు నుల్లసితాననంబుతో
సరి మఱియొండు గల్గమికి సంశయమేటికిఁ దద్ద్వయీ విజి
త్వర కమనీయ వస్తు రహితంబగునట్టి చరాచరంబునన్. 63

క. తలవెండ్రుక లెగఁగట్టెడు
కొలఁదిన యానృపకుమారకుఁడు కడిమిమెయిన్
నలుదెనలఁ గరుల గండ
స్థలఫలకములన్ లిఖించె జయశాసనముల్. 64

తే. తరుణ పాథోరు హాధో విధానములను,
ధరణినాథ కిరీటాగ్ర ధానములను,
నూర్ధ్వ మయ్యెడు నిది యంచునొకొ విధాత
తత్పదం బూర్ధ్వరేఖాంకితంబు సేసెఁ. 65

తే. అపుడు లీలావినిర్జితానంగుఁ డైన
యతనిఁ గనియును వినియుఁ జిత్తానురక్తి
స్వర్గ మర్త్య పాతాళ విష్టపములందు
విబుధ నర భోగి కాంతలు వివశ లైరి. 66

ఉ. తెప్పలు వాల్చ కప్పుదమిఁజేని మనోహరమూర్తి నిచ్చలుం
దప్పక చూచి చూచి విబుధప్రమదల్ ప్రమదంబు లాత్మలం
జిప్పిలుచుండ నెద్ది పరిశీలన సేసిరొ యట్టియబ్బెసం
బిప్పుడు వారు చూపుదు రపేతనిమేషము లైన చూపులన్. 67

తే. తద్గుణాకర్ణనంబునఁ దదనిరీక్ష
ణమున ధన్యత్వమును నధన్యతయుఁ బొంది
యభిమతానభిమత మైన యక్షియుగముఁ
దాల్చు ఋతుశ్రీవ స్త్రీ కదంబకంబు. 6

చ. *మొలచినకూర్మఁ గన్నుఁగవ మోడ్చిన యప్పు దజస్రభావనా
బలమున నాన్యపాలకునిఁ బాయక చూతురు మర్త్యభామ: లా
యలికులనీలవేణులకు నమ్మొయి నవ్విభుఁ జూచువేళలన్
గలఁగవు వో నిమేషపరికల్పనఁ బుట్టెడు నంతరాయముల్. 69

దమయంతికి వలునియం దనురాగోదయము

సీ. కోరి లీలాగేహ కుడ్యభాగంబుల
వ్రాయుదు రమ్మహీశ్వరుని మూర్తి.
వ్రాసి కన్యాత్వగౌరవము వీసరవోవ
దర్శింతు రనురాగ తరళ దృష్టి.
దర్శించి యతని కేఁ దగుదునో తగనొ యం
చించుకించుక సంశయింతు రాత్మ.
సంశయించి కరాంబుజములఁ గ్రొమ్మించు ప
ద్దము లెత్తి చూతురు తమ్ము దారు.

తే. రాజకన్యలు జగతి. నాక్రమమునందుఁ
గందు వారలనిట్టూర్పు గాడ్పువేఁడి
ముకుళములు. చారుమోహనమూర్తి యనఁగఁ
బరఁగు దమయంతిచేతి దర్పణము దక్క. 70

---

* పొలుపొనఁ గూడి

వ. ఱివ్వీధంబున నసన్య రూప లావణ్యరేఖా విలాస భాసమానయగు భీమనందన యానరేంద్రబృందారకునియందు దెందంబు నిలుపుట యును. 71

తే. అప్పు డనలావరుద్ధత నొరఁ గూరి
బాణపురమును బోని యాభై మిమనముఁ
బుష్పబాణాసనుఁడు భోగభోజియైన
వరవయోవిశేషంబు వార్యముగఁ దటిసె. 72

వ. దమయంతియు శ్రవణప్రీతి వాసనావశంబునం బ్రతిదిన ప్రవర్ధమా నంబగు మనోనురాగంబు నిరూఢంబై యుండ. 73

మ. జనకుం గొల్వఁగ వచ్చినప్పుడు తదాస్థానంబులోఁ బాతకుల్
వినుతప్రౌఢి వసుంధరాధిపతులఁ వేర్వేఱ కీర్తించుచో
వనితారత్నము వీరసేనతనయఁ బ్రవర్ణింపఁగా నున్నత
స్తనభారంబు కెలంకులఁ నినుఁ జంచల్లీల రోమాంచముల్. 74

తే. మహిమ హిమవేలందు నమ్మానవతికి
మానరములయ్యెఁ దలఁపంగ వాసరములు;
పొడవుగలిగి తపర్తు సంపూర్తియందు
నంచి తాయామవతు లయ్యె యామవతులు. 75

సీ. సఖులుఁ దాఁ బుష్పాస్తు సామ్రాజ్యపదవికి
నభిషేక మొనరించు నవనినాథు,
నలనామధేయమైన తృణంబు వినఁబడ్డ
నధిపతి పే ర్వినన్న యట్ల యలరు,
నిషధదేశపు విప్రనికరంబుఁ బూజించి
యలయక ప్రియసుద్ది యడుగఁ దలఁచు,
నభ్యాసవశమునఁ బ్రాజేశ్వరుని మీఁది
యించుగీతములు వాయించు వీణ,

తే. నేర్పు గలచిత్రకడులచే నిలయభిత్తి
భువన మోహనాకారతఁ బొలుపు మిగుల

మగని మగువను ప్రాయాఁచి మదిఁ దలంచు
నిషధరాజును దన్నుఁగా నీరజాక్షి. 76

ఉ. 'పువ్వులకానితోడ సరిపోలెడు చక్కనివాఁడు భూమిలో
నెవ్వఁడు చెప్పుఁడా' యనుచు నిష్టవయస్యలఁగూర్చి యాత్మలో
నువ్విళులూరుచుం బలుకు: 'నొప్పులకుప్ప, వలుండుగాక యెం
దెవ్వఁ' డనంగ మెచ్చుఁ దరళేక్షణ, నెయ్యము *తియ్యమెట్టిదో. 77

వ. మఱియు, మనోరథ పరంపరా సంవరణ ప్రసూన దామంబున
నమ్మహీపతింబతిఁగా వరియించియు:ద్విభాగశేషంబులగు విభావరీ
సమయంబుల నిమీలితంబైన నేత్రయుగ్మంబును బాహ్యేంద్రియ
మౌన ముద్రాభిముద్రితంబైన యంతఃకరణంబును మొఱంగి
నిద్రా సమాపీతుండైన యా రాజమనో జాతుతో నెంతయుం దడవు
మంతనం బుండియు: నిరంతర స్మరణసరణీ ధారావాహికావగా
హంబున నెడనెడం బొడసూపు నప్పుడమితేనిం గనుంగొని, లజ్జా
సాధ్వస భ్రమంబులు మనంబులో ముప్పిరిగొనం బ్రమోదించియు:
నవ్వైదర్భి నిర్భర మదనశర శలాకా శంకు సంకలిత వేదనాదూయ
మాన మానసయై విజృంభిత మనోభవ భుజావష్టంభంబులగు
హిమారంభంబులును, గాలాగరు కళంకిత కామినీ కంఠమూలం
బులగు శిరకాలంబులును, గలకంఠ కామినీకంఠ కోమల
కుహూకార కోలాహల కరంబిత కకుబంతంబులగు వసంతంబు
లును, సాయంసమయ సంపుల్ల మల్లికామోద మేదుర సమీరణౌ
ఘంబులగు నిదాఘంబులును, విరహిజనహృదయ భయంకర
స్తనిత సందోహంబు లగు జలధరానేహంబులును, సకలజన మనో
వికాసమయంబులగు శారదసమయంబులును గడపుచుండె. నవ్వేళ
జలధివేలావలయిత వసుంధరాభువనమండలాఖండలుండగు నలుం
డును విమల నిజకీర్తి మౌక్తిక మాలికా సంతానంబులకు నంత
ర్ఘటనాగుణంబులుంబోలెఁ బొలుచు నక్కాంతలలామంబు గుణం
బులు జనపరంపర వలన వినియె; నా సమయంబున. 78

---

* వియ్య, లియ్య

దమయంతియందు నలుఁ డనురక్తుఁ డగుట

కా. ఆ వామాక్షి మనోహరాకృతి యమోఘాస్త్రింబుగా భూవరుఁ.
లావణ్యాధికు, నిచ్చలంబుమెయి గెల్వంబూని యిందిందిర
జ్యావల్లీ కిణ కర్కశం బయిన హస్తం బుద్ధతిం జాఁపి వే
పూవుందూపులజోదు పుచ్చుకొనియెం బుండ్రేఁకుకోదండమునఁ. 79

క. శ్రవణావతంస మయ్యెను
ధవళాయతనేత్రగుణము ధరణీపతికిఁ;
శ్రవణావతంస మయ్యెను
బువ్వింటిగుణంబు నపుడ పుష్పాస్త్రినకుఁ. 80

ఉ. ఆవసుధాధినాథుని మహాధృతిశాలి జయించు తెంపునఁ
భావజుఁ డప్పు డున్మదనబాణము తియ్యనివింటఁ గూర్చుచోఁ
గేవలసాహసంబు మదిఁ గీల్కొనఁజేసియు ముంచెఁ దాఁద్రిలో
కీ విజ యార్జితంబులగు కీర్తిభరంబులు సంశయాంబుధిఁ. 81

తే. అతనుఁ డటజోదు: పూమొగ్గ యటశరంబు:
చించినది యటతద్ధైర్య కంచుకంబు:
నలునిఁ దమయంతితోఁ గూర్పఁ దలఁచి యున్న
ధాతమది యెత్తికోలుతుదిఁ దాకకున్నె. 82

ఉ. ఎయ్యది కారణంబుగ మహీపతి యంచిత ధైర్యకంచుకం
బయ్యతనుండు సించె నలరమ్ములచే నది కారణంబుగాఁ,
దొయ్యలి రాజనందనుని తోఁ గెడఁ గూర్పఁ దలంచియున్న యా
దయ్యము నెత్తికోలు తుదిఁ దాఁకుటఁ గానఁగ నయ్యె నయ్యెడఁ.

ఉ. ఏసవిరిఁ విరించి నొకయేటునఁ దామరపాన్పుపై బడం
ద్రోసినజోదు మన్మథుఁడు దుర్వహ నూత్న వియోగ వేద నా
యాసిత మైన రాజహృదయాబ్జము గాఁడఁగ నేసె నెంతయుం
గాసిలి తేఁటిపెక్కు గతి గట్టిన పుష్పశిలీముఖంబులఁ. 84

తే. లలన లజ్జా నరి ద్దుర్గ లంఘనమున
రాజహృదయంబుఁ జొచ్చిన క్రమముఁ జూడఁ
దరుణిమారంభ పరికల్పితంబులైన
వలిఁద కుచకుంభముల ప్రభావమునఁ జూపె. 85

సీ. జాగరోద్భూత దృగ్రాగంబు మాణిక్య
కర్ణకుండలదీప్తిఁ గప్పి పుచ్చు.
రాజకార్య పరంపరా ఖేద మిషమున
నిట్టూర్పుగాడ్పుల నిహ్నవించు.
ఘనసార బహళ చందన విలేపనమున
నాపాండుభావంబు నపలపించు.
దోరంతర న్యస్త తారహారంబుల
నంతఃపరీతాప మపనయించు.

తే. మానసీయ శశాంక కోమలము లైన
యామినీ సమయములుఁ బర్యంకములును
సాక్షులుగ నొంచువలవంక జనవిభుండు
కన్నెకూర్మి ప్రకాశంబు గాక యుండ. 86

నలుఁడు ఉద్యాన విహారమున కేఁగుట

వ. ఇవ్విధంబున నసంవరం బైన శంబరవైరివిక్రమంబు క్రమక్రమంబునం బరిస్ఫుటం బగుచుండ వియోగ వేదనా చిహ్నంబులు నిహ్నవింపం గొలందిగాక, చీకాకుపడి యాకారరేఖా వినిర్వర్తిత మత్స్యలాంఛనుం డగు నా రాజకుమారుం డొక్కనాఁడారామవీక్షవిహారంబునం గాలక్షేపంబు సేయువాఁడై, ప్రభంజనాధ్యేయజవంబును, జంచల ఖురాంచల క్షోదిత క్షోణిమండలంబును, నిగాళగ దేవమణి దీప్తి చ్ఛటాపటల శంకావహ కృకాటికా ధవళ కేసర కేళరశ్మి సంచయంబును, వల్గా వల్గానుషక్త వదనతా విడంబిత వక్త్రిష్ఠ భుజగ వైనతేయంబును, జలాచలప్రోథతాను మీయమాన నిజ వేగ దర్ప ప్రశంసా ప్రవచ నోపన్యాసంబును

నై. పిందుజంబును శీతమహా స్నహోదరంబును నగుట రెండవ యుచ్చైశ్శ్రవంబునుం బోలిన యౌపవాహ్యంబు నారోహించి.

తే. ప్రమద నిష్పందతర నేత్ర పద్మ లగుచుఁ
బౌరజనులు విలోకింపఁ బ్రకటలీల,
సముచి తానల్ప పరివార సహితుఁ డగుచు,
నవనినాథ సుతుండు వాహ్యాళి వెడలె. 88

వ. తత్ప్రదేశంబున. 89

ఉ. నేమ మెలర్పఁగా గొడుగునీడ వహించు వసుంధరా స్థలీ
సీమనె యెక్కి యాడెను విచిత్రగతిం దురగోత్తమంబు నా
భూమివిభుండు: దద్భ్రములు వో యెడ త్రెవ్వక యభ్యసించు వా
త్యామయ చక్ర చంక్రమ విహారములన్ సుడిగాడ్పు లీడ్చుచున్.

వ. ఇవ్విధంబునఁ గొంతతడ వతిజవన చతుర తురగ నర్తన క్రీడా దోలాయమాన మణికుండల మరీచి మండలీ నీరాజిత గండస్థ లుండై వాహ్యాళి విహారంబు సలిపి, వలయు నమాతుల్యం బరి వారంబును నచ్చోటన యుండ నియమించి, యొక్కరుండునుం బాదచారియై, ఘనచ్ఛాయంబునుం ప్రవాళ రాగచ్ఛురితంబును నగు విలాసకాననంబుం బయోనిధానంబు నంబుజాక్షుండునుం బోలెఁ బ్రవేశించి. 91

నలుసి వనవిహారము

తే. పత్త్రిములమీఁద మూఁగిన భ్రమరకులము
హార విసర్జన జనిత దుర్యశముఁ బోలఁ,
గమియ విచ్చిన గేదంగికన్నె పువ్వుఁ
గౌతుకము పల్లవింపంగఁ గాంచె విభుఁడు. 92

వ. విరహిజన హృదయ చ్ఛేదన క్రియాక్రకచంబులు వియోగి మర్మ

విదారణ వ్యాపార కర్ణినారాచంబులు, పాంథజన హృషీక *సూచక
శలాకలు నగు కనక కేతకీ జాలంబులఁ జేరం జనుదెంచి. 93

చ. 'చిలుపని కిమ్మఁదేనియలు చిప్పిలి హస్తము లస్తకంబునఁ
నిలువక జీరువాఱునెడ, నీయతిసాంద్రపరాగము ల్గదా
యలరులవింటిజోదునకు నప్పటికప్పటి కప్పఁించుకోఁ
గలిగెడుఁ' నంచు వే కనలు గైకొని దూతె విభుండు కేతకిఁ. 94

మ. దమయంతీస్తనకుంభ విభ్రమముఁ బొందం గోరుటఁ ధూమపా
నముఁ గావించు చధోముఖంబు లగు నానాకుంభముల్ వోలె ధూ
పములఁ దోహద మాచరింపఁగఁ గడుం బిక్వంబు లైయున్న దా
డిమముల్ సూచి నృపాలకుండు మదిఁ బాటించెఁ
మహౌత్సుక్యముఁ. 95

తే. మన్మథుం డేయు కింశుక మార్గణములు
చన్నుఁగవ నాటుటయుఁ బాంథ సతియుఁ బోలెఁ
బాఱుదెంచి కీరంబులు పండ్లు గఱువ
వణఁకు దాడిమిఁ జూచె భూవరుఁడు వేడ్కఁ. 96

వ. మఱియు, మందానిల పరిస్పందంబునం గందళితంబులైన మక
రంద బిందు నిష్యందంబులు చిందించు గురివెంద పూఁ బందిరు
లును, వలరాచరాచవారికి వనదేవతలొనర్చు నీరాజన ప్రదీపాంకు
రంబులుం బోని కోమల కోరకంబులం గరంబు సొంపారు
సంపెంగలును, మదనచాప విముక్తంబులై మొదలం గ్రోలిన
భవళకీర భస్మాంగరాగంబు పరాగవ్యాజంబున వెడలంగ్రాయు
చున్న సురపొన్నలును, రోలంబ నికురుంబంబులకుఁ బానగోష్ఠి
స్థానంబులగు వికస్వర స్థలకమలినీ కందంబంబులును, గలకంఠ
కంఠ హుంకారంబులం బాంథులకు భయంబు నాపాదింపంజాలు
క్రొమ్మావి మోక చాలును, ధూమకేతు మండలంబులుం బోలె
విరహిజనుల గుండియ లవియించుచుఁ జంచరీక పరంపరా శేఖ

---

* మూలశలాక

రంబులై సొంపారు చాంపేయంబులను, వలయాకారంబునం బరిభ్రమించు భ్రమరంబుల సంగతిం గేసరరేణు విస్ఫులింగంబు లెగయ బాలో త్తేజన ప్రకారంబు నంగీకరింపుచు ననంగునకుం బ్రధానబాణంబులగు నారంగంబులను, మృదుల పవమానసంపాత కంపమాన కిసలయ కంటక ప్రక్షితంబులై మదన ముద్రాభి ముద్రితంబులగు వారాంగనాజనంబుల వట్రువ పాలిండ్లకుం జూట్టంబులై తోరంబులగు మారేడుఁబండ్లును, నిఖిల యువద్వయీ చిత్త నిమజ్జనోచితంబులగు సజ్జకపు పూమొగ్గలను, బ్రవాళగర్భ గహ్వరంబులందు వహించుచు నించువిలుకాని తూణీరంబులకుం బోల్పంబట్టయినట్టి కలిగొట్టుఁబొదలును, నొండొండ చంద్రఖండం బుల వెడలం గ్రక్కు రాహుమండలంబులుం బోలె గుటిల సిత కుట్మలంబులు ప్రేలం గాఢాంధకారంబునం గారుకొను మునిద్రు మంబులును, గనుంగొనుచుఁ, బోషితరాజకీరంబులు కయివార ంబులు పేయఁ, బ్రోది కోయిలలు మంగళగానం బొనర్పఁ, గొలం కుల కెలంకులను బావుల క్రేవలను నికుంజ క్రోడంబుల నీడలను విశ్రమించుచుఁ, బ్రసవ మృదు గంధ పశ్యతోహరంబులగు గంధవాహంబులరాకలు విహారశ్రాంతి నపనయింప, వికటఘటీ యంత్ర సలిలధారా సారణీ మార్గంబులఁ దెక్కొంబునకుం జక్కని గండుమీను వెదకు మీనకేతుండునుం బోలె నుద్యానం బెల్లఁ గ్రుమ్మరి యగ్రభాగంబున. 97

సముద్రమును బోలిన సరోవరము

సీ. శేష పుచ్ఛ చ్ఛాయఁ జెలువారు బిసములు
తన్మగ్న సురడంతి దంతములుగ,
నిందార విరిసిన పుండరీక శ్రేణి
యామినీ రమణ రేఖాళి గాఁగఁ,
బ్రతిబింబితోపాంత బహుల పాదపములు,
గర్భస్థశైల సంఘములు గాఁగఁ,
నేకదేశంబున నిందీవరంబులు
కాలకూట మయూఖ ఖండములుగ,

తే. బాల శైవాల వల్లరీ జాలకంబు
బాడబానల భవధూమ పంక్తిగాఁగ,
వారిరాశియుఁ బోలె గంభీరమైన
ఘనతటాకంబు గాంచె న జ్జనవిభుండు. 98

వ. కాంచి యొక్కింత తడవు మనంబునం గొనియాడుచుం దిమి తిమింగిల భుజీ కుళీర మత్స్య కచ్ఛప మకరనికర సంచార తరళ తరంగ మాలికా డోలి కాధిరోహ లీలావ్యాలోల కలహంస సంసదాలాప కోలాహల ముఖరిత దిఙ్ముఖభాగంబైన యమ్మహాతటాకంబు తీర ప్రదేశంబున. 99

పసిఁడి రెక్కల రాయంచ

సీ. విలసితజంబాల పులినభాగమున ను
ద్దండ పద్మాతపత్రంబు వీడఁ,
గమలకాండ కఠోర కంటకాంకుర పంక్తి
నొయ్యనఁ గంధరం బొరసికొనుచు,
నొంటికాలనె నిల్చి, యూర్మి మారుతములఁ
జగురుతెక్కలఁదేకు లెగయుచుండ,
విరళమై పక్షతి ద్వితయంబు వెడ జాఱఁ,
జంచు లొకించు కాకుంచితముగ,

తే. వరుణరాజున కిడిన చామరము వోలెఁ
బొడవు మిగిలిన పొందమ్మిపువ్వువోలె,
నిబిడనిద్రాభిముద్రిత నేత్రమైన
రాజహంసంబుఁగాంచె నా రాజసుతుఁడు. 100

క. కాంచనపక్షిం బగు రా
యంచం గనుఁగొని నృపాలుఁ డను రాగముతో
వంచించి పట్టుకొనియెద
నంచుఁ దలఁచె దైవఘటన కనుకూలముగా. 101

నలుఁడు పైడిహంనను బట్టుట

తే. వామనుండైన కైటభవైరి విధము
నభినయించు క్రమంబున నధిపసుతుఁడు
నడిఁకి నడిఁకి యల్లల్లన నడిచి పట్టెఁ
బాణి పద్మద్వయంబునఁ బసిఁడియంచ. 102

వ. ఇట్లు నిషధరాజు చేతం బట్టువడి బిట్టుమేల్కాఁంచి యక్కాఁంచన హంసంబు కంచుగీసిన తెఱంగున నెలుంగించుచు, నెగయనుం కించుచుఁ జంచుపుటంబున బాణిపల్లవంబులు గఱచుచుఁ, జరణం బులు గింజుకొనుచు, నఖంబుల నొత్తుచు, నలుదిక్కులం జూచుచు, నెద్దియుం జేయునది లేక చీకాకుపడుచుండ, నప్పాటన సంభ్రమ సముత్పత త్పతగకులంబై కమలషండంబు గలగుండు వడియెఁ; గూలంబులం గులాయంబులనుండి పుండరీకవనలక్ష్మి చరణనూ పుర క్రేంకారంబుల ననుకరించుచుఁ గారండవ బక క్రౌంచ రథాంగ కోయష్టి కాదులు విహాయసంబున కెగసి కూయం దొణంగె నప్పుడు. 103

నలునకు రాయంచ ప్రార్థనము

తే. 'జాతరూప చ్ఛద చ్ఛటా జాత రూప
లక్ష్మి యిం తొప్పునే మరాళమునఁ' కనుచు,
నద్భుతంబంది తనుఁజూచు నధిపసుతున
కిట్లనె మనుజ భాషల హేమ ఖగము. 104

క. 'తెక్కల కొనలం గలిగిన
యిక్కాంచన హసపడియెదే నృపఁ నీకే
యక్కఱ దీనం దీరెడు
నక్కటఁ నీహారలేఖ మబ్ధికిఁ బోలెఁ' 105

మ. "ఎఱుఁగనే నీవు ప్రాంతమున నింతట నంతటనున్కిఁ యింత యే మఱుదునెఁ నిన్ను విశ్వజనమాన్యుఁడ వంచును విశ్వసించి యి

త్తఱి సుఖనిద్రఁబొందితి వృథామతి, నెట్టన యాత్మ నమ్మినం
బెఱుపఁ దలంతురే ఘనులు చిత్తమునన్ బగవారి నేనియున్. 106

ఉ. హింసయ నీకు వేడ్కయగునేని కృపాశ్రయమైన యీ సరో
హంసముఁ జంపనేల? కటువా తరవాత వసుంధ రాధి పో
త్తంస, విజృంభమాణ భుజదర్ప నిరంకుశ సాహసక్రియా
మాంసల చిత్తవృత్తు లయి మత్తిలి యుండు నరాతిభూపతుల్? 107

వ. ఫలకుసుమ మూల మాత్రంబున శరీరయాత్ర నడపుచు మునులుం
బోలె సలిలంబులలోనం దపంబు సేయుచున్నవారము; మామీఁద
దండనీతిం బ్రయోగింప నీకుం దగునె? యదియునుంగాక. 108

సీ. "తల్లి మదేకపుత్త్రిక, పెద్ద, కన్నులా
గాన దిప్పుడు; మూఁడు కాళ్ల ముసలి;
యిల్లాలు గడు సాధ్వి యేమియు నెఱుఁగదు,
పరమ పాతివ్రత్య భవ్య చరిత;
వెనుక ముందర లేరు నెనరైన చుట్టాలు,
లేఁడి యొంటిని జీవనంబు;
గానక కన్న సంతానంబు శిశువులు.
జీవనస్థితి కేన దావలంబు;

తే. కృపఁ దలంపఁ గదయ్య యో నృపవరేణ్య,
యభయ మీవయ్య యో తుహినాంశు వంశ,
కావఁగదవయ్య యర్థార్థి కల్పశాఖి,
నిగ్రహింపకుమయ్య యోనిషధరాజ. 109

వ. అక్కటకటా దైవంబ, నీకంటికిం బేలగింజయుం బెద్ద యయ్యెనే?
జననీ, ముడిసి మప్పుఁగాలంబున సుతశోక సాగరం బెబ్బంగి
నీఁదఁ గలదానవు? ప్రాణేశ్వరి, యేచందంబున మద్విరహవేదనా
దవానలనంబునం దరికొనియెదవు? సఖులార, యేప్రకారంబున
బుటపాకప్రతీకాశంబైన కరుణరసంబునఁ బురపురం బొక్కెదరు?
బిడ్డలార, యేలాగున నతిక్షుత్పిపాసాకులంబు లై కులాయ కూలం

బులం గులగులం గూసెదఁ" రని విలాపంబు సేయుచు దృగ్గోళ
కంబుల వేఁడికన్నీరు వెడల గోలుగోలున నేడ్చినం. గృపాళుండై
యా భూపాలుండు హస్తపల్లవంబులు వదలి 'రాజహంసంబి.
పొమ్ము. సుఖంబుండు' మని విడిచిపుచ్చె. ననంతరంబ. 110

ఆశ్వాసాంతము

శా. భారద్వాజ పవిత్ర గోత్ర. విమలా
పస్తంబ సత్సూత్ర. వి
ద్యా రాజార్ధ కిరీట. రాజహిత కా
ర్యారంభ నిర్ధారణా
ధౌరంధర్య కళా యుగంధర. సమి
ద్ధాండీవి. శ్రీఖండ క
ర్పూరక్షోద విపాండు నిర్మల యశ:
పూర్ణ క్షిమామండలా. 111

క. కేళాదిరాయ. యభినవ
లీలా మకరాంక. చంద్ర రేఖాంకుర చూ
డాలంకార పదాంబురు
హాలింగన సుభిత నిర్మ లాంతఃకరణా. 112

మాలిని.

జరఠ కమఠ రాజ స్తబ్ధరోమ ప్రధాన
ద్విరసన పతి భూభృద్దిగ్గజ గ్రామ భూమ
స్థిర తరధృత సంప ద్గేహ బాహాగ్ర పీఠీ
పరిచయ సుఖ లక్ష్మీ పక్ష్మల క్షోణిచక్రా. 113

గద్యము

ఇది శ్రీమత్కమలవాళపౌత్ర మారయామాత్య పుత్ర సకల విద్వానవాథ
శ్రీవాథ ప్రణీతంబైన శృంగారవైషధ కావ్యంబునందుఁ
ప్రథమాశ్వాసము.



శృంగారనైషధము

ద్వితీయాశ్వాసము

[నలుఁడు హంసను విడిచి పుచ్చుట – హంస కృతజ్ఞతతో నలున కుపకారము సేయఁ బూనుట - హంస దమయంతి సౌందర్యమును నలునకు వివరించుట - హంస కాను దమయంతిని జూచిన విధముఁ దెలుపుట – హంస నలునకు దమయంతిని గూర్తు ననుట – నలుఁడు రాయంచను ప్రశంసించుట - హంస దమయంతి కడకు నలుని దూతగ వేఁగుట – కుండినపుర వైభవము – దమయంతి హంసను బట్టఁ జూచుట - దమయంతితో హంస చతుర భాషణము - హంస నలుని గుణగణములఁ బొగడుట – హంస తన ప్రజ్ఞలను దమయంతికి వివరించుట – దమయంతి హంసను ప్రస్తుతించుట - నలునియెడ దమయంతికి గాఢానురాగము కలుగుట - తన్ను నలునకుఁ గూర్పుమని దమయంతి హంసను ప్రార్థించుట - దమయంతి శపథము – హంస దమయంతికి ధైర్యము సెప్పుట – దమయంతి వృత్తాంతము హంస నలునకుఁ దెల్పుట - దమయంతి విరహతాపము – చంద్ర దూషణము – మన్మథ దూషణము – దమయంతికి నఖుల శిరోవచారములు – దమయంతి స్వయంవర ప్రకటనము – ఆశ్వాసాంతము.]

శ్రీరాజరాజ వేమ

క్ష్మారమణ కృపాకటాక్ష సంవర్ధిత ల
క్ష్మీరక్షిత బుధలోక. యు
దారగుణాధార. పింగనామాత్యమణీ. 1

వ. అవధరింపుము. 2

నలుఁడు హంసను విడిచిపుచ్చుట

తే. అట్లు పురోషోత్తముండైన యతని వలన
ముక్తి గాంచిన యా ద్విజముఖ్యుఁ డెలమి
డెందమునకును వాక్కున కందరాని
యధికతరమైన యానంద మనుభవించె. 3

క. చుట్టంబులుఁ జెలులుం దన
చుట్టుఁ దిరిగి యుండ, ముదము సొంపెసలారఁ,
నెట్టిపడి, చచ్చి క్రమ్మఱఁ
బుట్టిన చందమున హంసము దటాకములోఁ. 4

సీ. టిక్కించుకొనియున్న తెక్కమొత్తము తోడి
యొడలు జాడించి నెవ్వడి విదుర్చుఁ,
జేదోయి యొత్తునఁజేసి నెత్తురు లైన
యవయవంబులు నోర సవర చేయుఁ,
గుటిల చంచూపుటకోటి కుట్టనములఁ
దను కీటముల నిరోధంబు మాన్చుఁ,
దొడరుజుంజుఱుమేని దుర్వికారంబునఁ
బులుఁగుఁ జుట్టాల బిట్టులియఁజేయు,

తే. నూర్మిపంక్తుల నుయ్యాల లూఁగి యాడుఁ
దివుటఁ దియ్యని తమ్మిపూఁదేనె గ్రోలుఁ,
భ్రమదమున నాఁచుఁ దీఁగె జొంపములఁ దూఱు,
నరుగుఁ గేళీకులాయ కుద్దాంతములకు, 5

హంస కృతజ్ఞతతో నలున కుపకారము సేయఁబూనుట

వ. ఇవ్విధంబునఁ గొంతతడవు క్రీడించి యాసీదోద్భవంబు భవార్చనా
యోగ్యంబును రుద్రాక్ష మధుప్రవత పరీవృతంబును బహు శైవ
లక్ష్మతా సమన్వితంబును నగుటఁ బద్మంబునుంబోని నిషధరాజు

హస్తంబునకుఁ గ్రమ్మఱ వరుగుదెంచె. నమ్మహాభుజుండును భుజంబు సాఁచి యమ్మానసౌకంబు మన్నించి యిమిడ్చికొని యుండె. నప్పుడు. 6

తే. ఇష్టమానస మయిన యా హేమశిగము
నలుని మానస మానంద జలధియందుఁ
గర్ణశష్కులి కలశంబుఁ గౌఁగిలించి
యాఁదఁ జేయుచు మృదుభాష నిట్టు లనియె. 7

వ. దేవా, యవధరింపుము, ధర్మశాస్త్రమర్మ పారగులైన పెద్దలు 'దుర్బలస్వకుల జిఘాంసువులైన రుషంబులను నిజ సీధ ద్రుమ పీడాకరంబులైన పీడజంబులను ననవద్య తృణహింసాన్యశంసంబు లగు మృగంబులను మృగయావినోదంబుల వధించి మహీధవుండు కిల్బిషంబునఁ బొందం' దని చెప్పుదు; రిప్పట్టునం బట్టువడిననన్ను విడిచిపెట్టి ప్రాణంబు రక్షించిన యుపకారికిం బ్రియంబుసేయుదు నన నేర్తునే? యైనను నీకు నొక్క ప్రియంబు చేపెద; నయాచితోపపన్నంబైన హితంబు పరిహరింపం బని లేదు; నిఖిలభువన నాయకుండవైన నీకు మముబోంట్లు సేయు నుపకారం బపేక్షణీయంబు గాకుండుట యెఱుంగుదు; నైనను గృతజ్ఞతాగుణలేశంబు క్లేశపఱచుచున్నయది; పన్నంబు దొడ్డ యనువిశేషంబు; విచారింపక హస్తకల్పజనాంతరంబయిన దైవంబు ప్రశస్తి విమర్శించి నాచేయు ప్రయోజనం బంగీకరింపుము. 8

హంస దమయంతి సౌందర్యమును నలునకు వివరించుట

సీ. ప్రత్యర్థి సార్థ సార్థక నామధేయుండు
భూమీశ్వరుం డొప్పు భీముఁ డనఁగ;
నారాజు త్రిదివంబు నమరేంద్రుఁడును బోలెఁ
దేజంబున విదర్భదేశ మేలు;

దమనాహ్వయుండైన తపసి సద్వరమునఁ
గాంచె నాతఁడు కన్యకా లలామ;
సర్వలోకాంగనా సౌభాగ్య గరిమంబు
దమియించు కతమున దాని నామ

తే. మత్ప్రభారతి దమయంతి యనుచు నొడివెఁ;
దద్గుణంబులు వర్ణింప ధరణినాథ,
యజ్ఞసూతికినైన శక్యంబుగాదు,
పలుకుఁబూఁటోఁటికైనను నలవిగాదు. 9

తే. విదుషి యాయింతి దలఁదాల్చి వెండ్రుకలకు
నహహ! యెబ్భంగి సాటి పేయంగవచ్చుఁ
బరువుచేతఁ బురస్కృతిఁ బరయలేక
చాపలంబున వర్తించు చామరములు; 10

క. ఖర కందూయన మిషమున
హరిణంబులు సాంత్వనంబు నాపాదించుఁ
దరుణీవిలోచనములచేఁ
బరిభూతములైన తమ చపల దృష్టులకుఁ 11

క. అలన కనుదోయి ముందట
నలవడ నలినంబు మలినమయ్యెను; హరిణం
బులు పూరిమేయఁ దొణఁగెను;
గలితద్యుతి ఖంజమయ్యె ఖంజనకులముఁ. 12

శే. రాజబింబంబునందు సారము హరించి
చేయఁబోలు విధాత యాచెలువమోము;
నదిమిరంధ్రంబునందుఁ గానంగవచ్చు
ఖని ఖ వీలిమ యది నిదర్శనము గాదె; 13

క. ప్రవిలేపన పాండురమును
నవలాంఛన గోమ యాంచనము నగు రాకా

ధవళాంశు మండలము విధి
నివాళిసేయును లతాంగి నెమ్మొగమునకున్. 14

సీ. జగము లొక్కుమ్మడి సాధింప నెత్తిన
రతి మన్మథుల విండు లతివ బొమలు:
కాంతినిర్ఝర మీఁదు కామ యౌవనముల
కుంభప్లవము లింతి కుచయుగంబు:
నడు మింతియని కేలఁ దొడికి పట్టిన ధాత
యంగురేఖ లబ్జాస్య వళులు:
యవ మనో మృగరాజిఁ దవిలింపఁ దీర్చిన
మదనవాగుర లిందువదన కురులు:

తే. బాల్య తారుణ్య సీమా విభాగమునకు
నజుఁడు వ్రాసినరేఖ తన్వంగియూరు,
భానువరమునఁ బడసిన పంకజముల
యపర జన్మంబు పూఁబోఁడి యడుగు లధిప. 15

క. జలదుర్గస్థ మృగాక్షీ
వలి జి త్కమనీయ బాహా వల్లరి యగు నా
జలజానన నీకుం దగుఁ:
బలుకులు వేయేల యధిక బలశౌర్యనిధీ! 16

క. హాటక కలశంబులకును
బాటి యగు వధూటి మెఱుఁగుఁ బాలిండ్లు నిరా
ఘాట స్ఫురణప్రభ యను
నేటికిఁ జక్కవల కవయయి విరాజిల్లున్ 17

తే. వలుఁదయును వట్టువయుఁగాఁగ నలినభవుఁడు
భీమభూపాలపుత్రికిఁ బిఱుఁ దొనర్చె.
నర్కరథ శిల్పికిఁ బుష్పాస్త్రి తేరు
నేక చక్రంబు సేయ నూహించి యొక్కొ 18

మ. వనజాతేక్షణ యూరు యుగ్మమున లావణ్యంబునం గేళికా
నన సంక్రందన పట్టణ ప్రకట జన్మ స్థానలఁ రంభలఁ
ధన దాపత్య తపః ఫల స్తనుల నత్యంతాభిరామాంగులఁ
మనుజాధీశ, యధఃకరించుఁ; బొగడఁ మాబోంట్లకుఁ శక్యమే?

హంస తాను దమయంతిని జూచిన విధముఁ దెలుపుట

మ. మృదురీతిం బ్రతివాసరంబు గమికర్మీభూత నానా నదీ
నద కాంతార పురీ శిలోచ్చయుఁడనై నైకాద్భుతశ్రీజిత
క్షితివంబైన విదర్భదేశమున నారీరత్నముం గాంచితిఁ
సదస త్సంశయ గోచరోదరి శరత్సంపూర్ణ చంద్రాననఁ. 20

మ. కమ లేందీవర షండ మండిత లసత్కాసార పేవారతిఁ
గమికర్మీకృత నైకనీవృతుఁడనై కంటిఁ విదర్భంబునఁ
రమణీం బల్లవపాణిఁ బద్మనయనఁ రాకేందు బింబాననఁ
సమపీన స్తని న స్తి నా స్తి విచికిత్సా హేతు శాతోదరిఁ. 21

వ. కాంచి, విబుధ పురపురంధ్రీరామణీయకం బీ రమణీరత్నంబు ముం
దట నిస్సారంబు పొమ్మనియును, విధాతచిత్తంబున నీమత్తకాశి
నికిం దగిన యుత్తముఁడగు వరుం డెవ్వండు గలిగియున్న వాఁ
డొకో యనియును, జింతించుచుం గొంత తడవు నివ్వెఱపడి
చూచుచుండితి, ననంతరంబ యనురూప లావణ్య రేఖా సంప
న్నుండైన పిన్నవయసురాకొమరు నవలోకింతునని లోకాలోక
పర్యంతంబుగా నీలోకంబు విశ్వంబునుం బరిభ్రమించి, యుర్వీశ్వ
రకుమారకుల నెల్లం బూర్వపక్షంబు గావించుచు వచ్చివచ్చి,
యిచ్చోట నిన్నుం గనుంగొని సిద్ధాంతీకరించితి, సాదృశ్య విబం
ధనం బయిపోడమిన నంస్కార బోధంబునఁ జిరకాలావలోకిత
యగు నబ్బాల యిప్పుడు నామనంబునం బొడ గానవచ్చుచున్న
యది. 22

క. దమయంతీ కీలకించిత
మృతాంకు కులావతంస యలరించు నినుఁ,

విమలతర హారహారము
రమణీ రమణీయ కుచభరంబును బోలెఁ. 23

తే. సౌరభము లేనియట్టి పుష్పంబు వోలె,
గండుఁగోయిల వెలియైన కానవోలె,
నధిప దమయంతితోడి సఖ్యంబు లేని
సీదు సౌందర్యవిభవంబు నిష్ఫలంబు. 24

హంస నలునకు దమయంతిని గూర్చు నమటి

వ. కావున నిఖిలవైమానిక నికాయ కామ్యమానయైన యమ్మానవతిని నిన్నుం గూర్చి నాకు నేర్పుగలఁ దక్కొమ్మ నెమ్మనంబున నిన్నుం దక్కఁ దక్కొరుం బరిగ్రహింపకుండునట్లుగా భవద్గుణంబులు ప్రశంసించెద, నన్నుం బనిగొమ్ము, లెమ్ము, కార్యంబున నార్యులు నిజప్రయోజనంబు నెఱింగింతురు గాని మాటలం బ్రకటింప, రని పరిస్ఫుటంబుగాఁ బలికిన. 25

తే. ఆద్విజాధిపువలన సంప్రాప్తమైన
వాక్సుధాధారఁ గ్రోలి భూవల్లభుండు
లలితలీలఁ దదుద్గార లవముఁ బోలె
మొలకనవ్వు వహించెఁ గెమ్మోవిమీఁద. 26

నలుఁడు రాయంచను ప్రశంసించుట

వ. ఇవ్విధంబున మందస్మిత సుందర వదనారవిందుండై కరారవిందంబునం బతంగ పుంగవు నంగంబు నివురుచు మృదుభాషణంబుల నిట్లనియె. 27

పతగపుంగవ, నీ సుభాషితంబుల యట్లి
యవయవంబులు సువర్ణాత్మకములు;
పక్షివంశవతంస, పక్షపాతము నీకు
గతియంద కాడు సద్వితతియందు:

తే. నధికతాపపరీతాత్ముఁడైన నాకు
నెట్లు వచ్చితి చలిగాడ్పునట్లు నీవు:
పూర్వజన్మ మహాతపఃస్ఫురణఁ జేసి
నీదు సన్నిధి సమకూరె నిధియుఁబోలె. 28

మ. త్రిజగన్మోహ మహౌషధీలతిక ధాత్రీపాల కన్యావరో
ధ జనోత్తంస మణిప్రరోహ మగు నాతన్వంగి వేమాఱును
ద్రిజలెల్లఁ వినుతింప విందు మొదలం బక్షీంద్ర: యూహింప న
క్కఁజ: మీ విప్పుడు సంస్తుతింప నది సాక్షిత్కారముం
బొందెడుఁ. 29

తే. సహృదయుండును హృదయంబు సమ్మతింప
నరయువారికి నఖిలంబు నకలుషంబు:
చెంత నైనను సూక్ష్మ మీక్షింపఁజాల,
దాన నాలంక్రియా మాత్ర మక్షియుగము. 30

ఉ. తియ్యని తేనెవోలె సుదతీతిలకంబు గుణంబు లుత్సవం
బయ్యె ద్రుతిద్వయంబునకు నాదిమకాలమునందు: విప్పుడా
తొయ్యలి నీవు సమ్మదముతో వినుతింపఁగ మన్మథాగ్నికిం
ధాయ్యయుఁ బోలె నయ్యె నది: ధైర్యము పల్లటిలెఁ ఖగేశ్వరా. 31

కా. కాలాంతఃపురకామినీ కుచతటీ కస్తూరికా సౌరభ
శ్రీలుంటాకము చందనాచలతట శ్రీఖండ సంవేష్టిత
వ్యాల స్ఫార ఫణాకఠోర విష నిశ్వాసాగ్ని పాణింధమం
బేలా నాపయి దక్షిణానిలము పక్షీ, సేయు దాక్షిణ్యముఁ. 32

క. నెల నెలఁ దప్పక యుండఁగ
నెల భాస్కరుఁ జొచ్చుచెల్ల నియమముతోడం,

గలహంస! వేఁడి వెన్నెల
సొలయక నాయంగకములు సూఁడుటకుఁజూమీ. 33

ఉ. మోహము దాహముఁ గా మదికి మూఁడ్చుచు నున్నవి.పాయ దెప్పు సం
దేహము, మీనకేతనుని దివ్య శరంబులు పువ్వుమొగ్గలో?
యూహ యొనర్పఁగాఁ బిడుగులో కులిశంబులో? యట్ల! భారతీ
వాహకులావతంస, విషవల్లి సముద్భవముల్ ప్రసూనముల్? 34

వ. కావునం దీరంబు లేని విరహభార పారావారంబున మునుంగం
బాయుచున్న నాకుం దెప్పగా విరించి నిన్నుఁ గల్పించినాఁడు:
మిము బోంట్లగు పెద్దల గుణంబులు పరార్థ ప్రవణంబులుగదా
పొమ్ము, గార్యమ్ము సాధింపుము: పునస్సమాగమం బయ్యెడు.
నీవు వచ్చునంతకు నిచ్చోటనయుండుదుంజూమీ. చూతముగదా నీ
గమనవేగం బని పల్క- యస్మిదజంబు వీడుకొల్పి క్రీడావనంబులో
నొక్క- నికుంజ క్రోడంబునీడ నన్నరేంద్రుండు చంద్రకాంత
శిలాతలంబున విశ్రమించి, రాయంచ పలుకులు మనంబునం
దలపోయుచుండె.

హంస దమయంతి కడకు వలునిదూతగ వేఁగుట

కలహంసంబును నలుని వీడ్కొని భూమండల మండనా
యితంబైన కుండిన నగరంబున కభిముఖంబై ప్రార్థనాసిద్ధి సూచ
కంబు లగు ననుకూల గంధవాహ నానావిధ శుభ నిమిత్తంబు
లనుసంధించుచు, నికషపాషాణ పట్ట నిభంబియిన సభ స్థ్సలంబునఁ
దన పసిండి తొక్క-లొర వెట్టు చందంబున నందంబుగా, ధూంకారిత
పత్త్రి ధారావిహారంబుగ గోడివడి డిగ్గునప్పు, డల దిగువనున్న
పతంగంబులు వడవడ వడంకుచు నొంటికంటఁ గనుంగొన
నొక్కొక్కమాఱు విధూత పక్షితియును నొక్కొక్కసారి
యూర్ధ్వాయన దుర్విభావంబును, నొక్కొక్కమాటు వితతీకృత
సిళ్ళలచ్ఛదగుచ్ఛంబును, నగుచు వనంబులు గడచి, శైలంబులు
దాటి, నదులు లంఘించి చనిచని ముందట. 35

కుండినపుర వైభవము

ఉ. అండజరాజు గాంచె లవణాంబుధి వేష్టిత మేదినీవధూ
కుండల మండనం బయిన కుండినముగా, నిజకీర్తి కల్పితా
ఖండల పట్టణప్రథిత ఖండనముగా, గ్రథకైశికేంద్ర దో
ర్దండబలాభి గుప్తము నుదగ్ర హిరణ్మయ వప్రదీప్తముగా. 36

వ. అప్పట్టణంబున కరిగి, కనకగిరి వప్ర దీప్రాకారంబు లగు ప్రాకా
రంబుల వలనను, నా రసాతల గంభీర సలిల సంచారంబులగు
పరిఖాకూపారంబుల వలనను, బ్రస్ఫుటస్ఫటి కోపల విగ్రహంబు
లగు గృహంబులవలనను, శశిధ్త విమలభిత్త సముత్సేధంబులగు
సౌధంబుల వలనను, వింద్రనీల మణీచ్ఛాయా కల్పితాకాల కాలిక
లగు చంద్రశాలికల వలనను, గేలీ విలోల శాలికాకుచ లికుచ
ఘుసృణ పంక కషాయి తాంతఃపూరంబులగు కాసారంబుల వల
నను, ఘన ఘనాఘన ఘటా కఠోర ఘర్ఘర ధ్వాన గోధూమ ఘర
ట్టంబులగు హట్టంబుల వలనను, ననిలచల చ్చేలాంచల దండ
తాడనా విహిత హేళిహయాళీ కాలనక్రియా దత్తానూరు విశ్రాంతు
లగు ప్రాసాద వైజయంతుల వలనను, నవవికచ వివిధ కుసుమ
వాసనా పేటిక లగు శీలోద్యాన వాటికలవలనను, బటీర కర్పూర
కస్తూరికా కుంకుమ సంకుమద హిమాంబు ప్రముఖ నిఖిల
పరిమళ వస్తు విస్తార సౌరభోద్గార సముల్బణంబులగు నాపణంబుల
వలనను, భావహావవిలాస విభ్రమైక భాజనంబులగు వనితాజనం
బుల వలనను, జవవిజిత మరుత్కురంగంబులగు తురంగంబుల
వలనను, ననమ నమర విజయకారణంబులగు వారణంబుల
వలనను, నభిరామంబై యక్కలహంసంబునకుఁ గౌతుకం
బాపాదించె వెండియు. 37

తే. పరిఖ గుడివోలెఁ దనచుట్టుఁ దిరిగియుండఁ
బరుల కేరికి గ్రహణ గోచరము గాక,
విషధరాధీశభాషిత విషమభాష్య
ఫక్కికయుఁబోలె నొప్పె నప్పట్టణంబు. 38

క. నెలపొడుపుల సురనది ని
ర్మలతర తదగార కుట్టిమ ప్రవదిందూ
పల తుందిలాప యగుచుం
దెలివొందుఁ బతివ్రతౌచితీ సంపత్తిన్. 39

తే. క్రుంకఁబాఱు సహస్రాంశుఁ గూడలేక
వెనుకఁ జిక్కిన జర దంశు వితతి వోలెఁ,
బొలుచు నపరాహ్ణవేళ నప్పురమునందు
ధాసు రాలేప కాశ్మీర పణ్యవీథి. 40

శా. వేదాభ్యాస విశేష పూతరసనా విర్భూత భూరి స్తవా
సాద బ్రహ్మ ముఖోథ విష్ణుత నవస్వర్గ క్రియా కేళిచే
నాదిన్ గాధి తనూజుచే సగము పేయం బిడ్డ మిన్నేఱు ప్రా
సాదస్వచ్ఛ దుకూల కైతవమునం జాలంగ నొప్పుం బురిన్. 41

తే. అమరు హాటకమయ కవాటములతోడ
గురుతరంబైన యవ్వీటి కోట గవను,
కులిశధారకుఁ దప్పి పోకలాను దాను,
బయటఁ గొలువున్న పసిఁడి కొండయునుబోలె. 42

మహాస్రగ్ధర.
దమయంతీ కేధాత్రీధర శిఖరహరి
ద్రత్న భా దర్భ సందో
హ మజాం డాఘాత భగ్న స్యద భవ మద కా
వాప్త ల జ్జావనమ్ర
త్వమునై నుత్తాన గామర్త్య సురభి వద నాం
తఃస్థనై లీల నత్య
ర్థము గోగ్రాస ప్రదాన వ్రత సుకృతము తో
రంబుగా పీటి కిచ్చున్. 43

వ. ఇట్టి విచిత్ర శోభావైభవంబులకుం బట్టయిన యప్పట్టణంబు
గలయం గనుంగొని పతంగపుంగవుండు కన్యాంతఃపుర

ప్రదేశంబున నొక్క శృంగార వనంబులోన సఖీమధ్యంబునఁ
దారకామధ్యంబున శీతాంశు రేఖయుంబోలె నున్న యా రాజ
పుత్త్రిని వీక్షించి. యభ్రమండలంబున నుండి విభ్రమ భ్రమణ
రయ వికీర్ణ స్వర్ణమయ పర్ణపాశ్చ్ఛాయా పటలంబు దిక్కులఁ
బిక్కటిల్ల మెఱుంగు మెఱుంగిన చందంబునం గొఱవి ద్రిప్పిన
పోల్కి దమయంతీ వదన చంద్రబింబంబు సేవింపం బనిబూని
వచ్చు పరివేష చక్రంబు చాడ్పున వ్యయాకారంబున నవతరించుచు.
నా కుంచిత పక్షమూలంబును నివేశ దేశాతత ధూత పక్షంబు
నుంగా నక్షిణంబ వ్రాలిన. 44

దమయంతి హంసను బట్టఁజూచుట

ఉ. దుందుభి వాద్య నిస్వనముతోఁదులఁ దూఁగెడు పక్షినాద మం
దంద యతర్కితోపనతమై వినఁబడ్డ, విహార లీలలం
జెంది పరాకునఁ మెలఁగు చిత్తము లుద్దవిడిం గలంగఁగా,
నిందునిభాస్యలప్పుడు సమీక్షణ జేసిరి రాజహంసమున్ 45

వ. అమ్మృత్తకాకీనులు దమచిత్తంబులు విముక్తత్తద్విషయ
గ్రహంబులై యా హంసంబునందుఁ బరబ్రహ్మంబునందునుం
బోలె వర్తించుచుండం జూచుచుండిరి: విదర్భరాజు పట్టి తన
నెమ్మనంబునం బుట్టిన కౌతూహలంబున నమ్మరాళంబుఁ బట్టం
దలంచి యెయ్యనొయ్యన కదియ నేతెంచిన, నజ్జాలపాదంబును
నబ్జాల తలం పెఱింగి యెగసియుం దప్పఁ గ్రుంకియు దాఁటు
కొనియుఁ దనమీఁద వాలుకేలుదోయి యొడుపు దప్పించుకొనియెం:
గాంచన పత్త్రి రథగ్రహణ లీలా వ్యవసాయంబు నిష్ఫలంబైన
రాచూలిం జూచి చెలులు కలకలం జేసఱచి నగిరి: 'హస్త తల
తాళ కోలాహలంబునం బులుఁగు బెదరించితిరి. దీన మీకు నేమి
లాభం బయ్యెఁ' నని సఖీజనంబులం గనలి పలుకుచు, మార్తాండు
ననువర్తించు ఛాయాదేవియుంబోలె నత్తోయజాక్షి మానసౌకంబు
వెనుకొని చనియె, నన్నారీ నివహంబును మేలంపు మాటలకైవడి
'హంసగమన, హంసాభి ముఖియైన యాత్రఁ బెద్దలు నిషేధింతురు

సుమీ' యనుచు మందగతిం బిఱియందన యేతెంచె: నీ దోద్భవంబును
నచ్చేడియ మందగమన విలాసంబు పరిహాసంబునకై యనుక
రింపునదియుంబోలె ముందటం జరియించుచుం, జేయాక యాఁకలు
ముడిఁగించుకొని యాఱంబైన యొక్క లతాగారంబు దూఱె: నట్లు
దూఱిన వెలరువాఱి చేయునది లేక నిషేధ జనిత రోష నిరుద్ధాశేష
నిజ వయస్యయు, నాత్మచ్ఛాయా ద్వితీయయుఁ, బ్రస్వేదాంభఃకణ
విభూషితాంగియు, నిశ్వాస వేగకంపిత స్తనభారయు నై యూర
కుండె నప్పు డయ్యండజంబు మనుష్య భాషణంబుల నయ్యండ
జయానతో నిట్లనియె. 46

దమయంతితో హంస చతురభాషణము

శా. కాంతా, శైశవచాపలంబున లతా కాంతార వీథిం బరి
శ్రాంతిం బొందెదవేల? బేలవె? నసుఁ శక్యంబెపట్టంగ? నీ
వెంతే దవ్వుగ నేఁగుదెంచితి గదే యేలమ్మ! నీబోటు లం
తంతం జిక్కరి; చిక్కకుండుదురె నీ వాక్షేపముల్ పల్కఁగన్. 47

ఉ. అళియుఁ బోలె నిప్పుడు వనాళి యమార్గమునం జరించు ని
న్నో న్న లలితాంగి, కాదనుచు నున్నది మంద సమీరణంబునం
గ్రాలు ప్రవాళ మంజరులు గమ్రకరంబుల విభ్రమంబుగా
బాలరసాల పుష్ప రస పాయి వనప్రియ కంఠ హుంకృతిన్. 48

సీ. నలినసంభవు [1]వాహనము వారువంబులు
కులము సాములు మాకుఁ గువలయాక్షి,
చదలేటి బంగారు జలరుహంబులు తూండ్లు
భోజనంబులు మాకుఁ బువ్వుఁ [2]బోఁడి,

---

1. వాహముల, సాహిణము
2. బోడి

సత్యలోకము దాఁక సకల లోకంబులు
నాటపట్టులు మాకు నబ్జవదన,
మధురాక్షరములైన మా మాటలు వినంగ
వమృతాంధసులె యోగ్యు లనుపమాంగి.

తే. భారతీదేవి ముంజేతి పలుకుఁ జిలుక
నమద గజయాన సబ్రహ్మచారి మాకు,
వేదశాస్త్ర పురాణాది విద్యలెల్లఁ
దరుణి నీయాన ఘంటాపథంబు మాకు. 49

వ. ఒక్కనాఁడు విధాత వినోదార్థంబు వాహ్యాళి వెడలి మరలి వచ్చు
నప్పుడు మా కులస్వాములైన యతని రథ రథ్యంబులు శ్రమం
బునం దీలుపడియున్నం జూచి యేను విమానదండంబు కంఠం
బున ధరియించి విరించి చేతం బారితోషికంబు వడసితి. నేను
దివ్య తిర్యగ్జాతిని: మముబోంట్లు పాశాదికంబులం గట్టువడుదురే.
గుణపాశంబులం గాక: భూలోకంబునందు రాజబ్బృందారకులు
కొందఱు గలరు. వారితోఁ జెలికారంబు వాటించి యుందుము:
విశేషించి యందు నిషధదేశాధీశ్వరుండగు నలుండను రాజుమీఁద
మిగులం బక్షపాతంబు గలిగియుందు. 50

హంస నలువి గుణగణములఁ బొగడుట

తే. కనకశైలంబు దిగ్గి యాకాశసింధు
సలిలములఁదోఁగి మిగులంగఁ జల్లనైన
చారు హాటకమయ గరుచ్ఛామరముల
వీతు నతనికి సైశాఖ వేళలందు. 51

మ. రణకండూళర దుస్సహంబయిన యా రాజన్యదేవేంద్రు ద
క్షిణబాహాగ్రమునం జనించిన మహాకీర్తి ప్రవాహంబు గా
రణ సంక్రాంత గుణానుషంగముననో ప్రస్ఫీత దిఙ్మ త్త వా
రణగండస్థల కుంభకూలములతో రాయుం దివారాత్రముల్. 52

తే. అతని బాహాపరాక్రమం బభినుతింప.
నలవియే పద్మజునకైన నబ్జవదన
శాత తద్బాణధారా భుజంగ భుక్తి
వైరిరాజ వ్రజీ యాసు మారుతంబు. 53

చ. వినుకలిఁ గూర్మిఁ జిక్కి. పృథివీభువనంబునకుం దిగంగ నే
యనువుమ లేక. రంభయను నచ్చరలేమ. నలా వరింపఁబూ
నినతనకోర్కి నొక్కమెయి నిండఁగఁ జేయుటకై భజించెఁదాఁ
గానకొని వేల్పులందు వలకూబరుఁ దచ్ఛుభనామవాసనా. 54

వ. ఆ రాజాకడం జనవు గలిగి వర్తింతు మతీయును. 55

హంప తన ప్రజ్ఞలను దమయంతికి వివరించుట

మ. స్మరవాత్స్యాయన కూచిమారకృత శాస్త్ర గ్రంథ సందర్భముల్
పరిశీలించినవాఁడ; దంపతుల కుత్పాదింతు సారస్యముల్;
మురిపం బొప్పఁగ మంద మందగమనంబుల్ నేర్పుదుఁ మేదినీ
శ్వర శుద్ధాంత నితంబినీ జనులకుఁ సంపూర్ణ చంద్రాననా. 56

వ. భూమినీ జనంబులకు భావభవ నవ్యాజ్ఞా విన్యాస ముద్రానిక్షేప
భూమినైయుండుదు; నన్నుఁ దిర్యగ్జాతి మాత్రంబుగాఁ దలంప
వలదు. విరించి వదన కమల వినిర్గత వివిధశాస్త్ర వాసనా పూర్ణ
కర్ణుండనైన యేను సామాన్యుండనేఁ నన్నుం బనిగొమ్ము; ఈ
శరీరంబు పరోపకారార్థముగదా; పద్మాసనుని శిల్పప్రయాసంబు
లక్ష్మీనారాయణుల యెడలను గౌరీవృషభాంకుల పట్టుననుంబోలె
మీయెడఁ బరస్పర యోగ్య సమాగమంబునకుం బాల్పడుంగాక.
"వేలాతి క్రాంత కాంత గుణాఢ్యవేణీవగు నీవు నలుని పాణిపల్లవంబు
పరిగ్రహింప నర్హురాలవు. కోమలంబగు మల్లికాముకుళదామంబు
గర్కశంబగు కుశసూత్రంబునం గట్టఁ బాత్రంబు గాని తెలుంగున
నిషధరాజుఁ దక్క వేఱొక్కండు నిన్ను వరియింపం బాత్రుండు
గాఁడు; మతీయు నొక్క విశేషంబు. 57

చ. అడిగితి నొక్కనాఁడు కమలాసను తేరికి వారువంబనై
నడచుచు 'నుర్విలో విషధనాథుని కెవ్వతె యొక్కొ భార్యయ
య్యెడుఁ' ననిఁ; చక్రఘోషమున నించుకయించుకగాని, యంత యే
ర్పడ వినినైతిఁ; నీవనుచుఁ బిల్కిన చందము దోఁచె మానినీ.58

ఉ. నిర్ణయమాస్థపాలనకు నీకును సంగతిఁ; యెల్లి నేఁటిలోఁ
దూర్ణముసేయఁగాఁ గలఁడు తోయజసూతిఁ; తదన్యథావృథా
దుర్ణయవృత్తికిఁ మనసు దూర్చెనయేని, జగజ్జనావవా
దార్ణవ ముత్తరించుటకు నాతని కెయ్యది దెప్ప చెప్పుమాఁ 59

వ. అనిన విని ముహూర్త మాత్రంబు చింతించి యా యింతి శకుంత
వల్లభున కిట్లనియె. 60

దమయంతి హంసను బ్రస్తుతించుట

తే. "బాల్యమునఁజేసి యేను జాపలముఁ బూని
నిన్ను నాయాసపెట్టితి నిగ్రహమునఁ;
దప్పుఁ జేసితి, లోఁ గొమ్మ దయ దలిర్ప,
బ్రహ్మవాహనకులముఖ్య, పక్షిరాజ. 61

సీ. దర్శనీయంబు నీ తనువిలానం బెప్డు,
సీమనం బత్యంత నిర్మలంబు,
మధురాక్షరములు నీ మహితభాషణములు,
కీర్తనీయంబు నీ వర్తనంబు,
ప్రౌఢియుక్తంబు నీ ప్రతిభావిశేషంబు,
కమనీయతరము నీ కల్పితనము,
శ్లాఘనీయంబు నీ సౌహార్దగరిమంబు,
ప్రార్థనీయంబు నీ ప్రాభవంబు,

ఆ. మత్స్యమూర్తియైన మధుకైటభారాతి
భాతి నీవు భువన పావనుఁడవు;
నిండు నెలయుఁ బోలె నేత్రోత్సవంబవై
యున్నవాఁడ, విట్టియొప్పుగలదె! 62

వ. నా మనోరథంబు కంఠపథంబున వర్తించుచున్నయది; దుర్లభ జనానురాగంబును, బ్రబల లజ్జాభియోగంబును సమప్రాధాన్యంబు నధిష్ఠించి యున్నయవి; యందని మ్రాఁకుల పండ్లు గోయం దలంచెద; రాజుఁ బాణిగ్రహణంబున వశీకరింపం గోరెద; బాల్య చాపలంబున బేలనై యున్నదాన." నని సాభిప్రాయంబుగాఁ బలికె నప్పుడు. 63

తే. రమణి మందాక్షి మందాక్షరంబు గాఁగఁ
బరిమితోక్తుల నిబ్భంగిఁ బలుకుటయును,
సంశయాళువై హంస తచ్ఛంపితంబు
హృదయమున నొయ్యఁ జింతించి యిట్టులనియె. 64

వ. రాజవదన, రాజపాణిగ్రహణంబు దృష్టాంతీకరించి నీపలికిన సుభాషితంబులకు నర్థం బెయ్యదిఁ యంతిమవర్ణంబునకు వేదవర్ణం బునుంబోలె నయ్యర్థంబు నావీనులు ప్రవేశింప నర్హంబుగాదెఁ. తిర్యగ్జాతి నై యుండియు, మాయేలిక నాకథవునియాన, యేను జన్మించినయది యాదిగా నెన్నండును మృషాభాషణంబులు వలుక; సత్యంబు పలుకుదుం; బలికిన ప్రయోజనంబు సాధింతు; లోకాలోక పర్యంతంబైన ధాత్రీమండలంబునందు నీవెయ్యది యపేక్షించితి వప్పదార్థంబు గొనివచ్చి నీకు సమర్పింపం జాలుదుఁ; గందర్పాకారు లైనరాకుమారు లెల్లరు నాకు వశవర్తులై యుందురుగా; విశేషించి యున్నిషధభూవల్లభుండు నన్నుం బ్రాణంబుగా మన్నించియుండు. 65

సీ. అతఁడు పాణిగ్రహణార్హుండు వినుఁ నీకు
నతనిఁ గూర్పఁగనేర్తు నతివ యేను;
పిన్నపాపవు నీవు, పితృపరాధీనవు
కార్యనిర్ణయశక్తి గలదె నీకుఁ

నావల విషధరా జఖిలలోకేశ్వరుం,
దీవలఁ బరమేష్ఠి హితుఁడ నేను;
నందేహదోలాధిరాయాయైన ప్రసంగ
మిస్పట్టు నందు వే నెట్లొనర్తుఁ

తే. మొదల సంఘటియించినఁ బొంది కార్య
మవల విఘటించెనేని, గౌరవము దప్పి,
ప్రాణమై నన్ను 'రమ్ము పో' మ్మను నృపాలు
నెదురఁ దలవంచికొనియుండ నెట్లు నేర్తు. 66

ఉ. ఇప్పటి నీ తలంపుతెఱఁ గిట్టిదయౌ; నిటమీఁద నెప్పుడే
చొప్పున నుండునో; నిజము సుద్ది యెఱుంగము గాని; యుగ్మలీ,
చెప్పెదిదేమిఁ బాలికల చిత్తము లంబుతరంగలోలముల్;
తప్పునొ తాఁకునో కుసుమ ధన్వుని యేటులు దైవికంబుగఁ. 67

వ. శంకా కళంకితం బియాన యివ్విషయంబునందుఁ బ్రామాణికుం
డనై యేమ వర్తింప నంగీకరింపంగాని; వేఱొక్క కార్యంబు
వకు నన్ను వియోగింపుము; దుర్ఘటంబియాన నది సంఘటిం
చెద; ననిపలికిన, నా పతత్రిపుంగవునకు ధాత్రీపురుహాతపుత్రి
యిట్లనియెఁ: 68

వలునియెడ దమయంతికి గాఢానురాగము కలుగుట

తే. నిషధభూపాలు నొల్ల కే నృపతి నొరుని
నభిలషిం చెదనేని, హంసాగ్రగణ్య
యామవతి చంద్రునొల్లక యన్యునొకని
నభిలషింపంగ నోంకార మాచరించు. 69

తే. అట్టినీమాన సానురా గాభివృద్ధి
యర్క సంపర్కమునఁ దక్క నగునె యొంటిఁ
నలునిఁదక్కంగ నొరుని నే దలఁతు నెట్లుఁ
విడువు నందేహమోహంబు విహగరాజ. 70

తే. అనల సంబంధ వాంఛ నాకగున యేని,
యనలసంబంధ వాంఛ నాకగున చూవె;
చాలు సందేహవక్రభాషణము లింక;
దరుణ, చక్రాంగ, పాతఃపతంగ శక్ర, 71

ఉ. దివ్యఖగేంద్ర, నమ్మవు మది న్నను: వీయెడ నాకు విప్రలం
భ వ్యవహారము న్నిలువఁబట్టఁగ నేమిఫలం; బశక్యశం
క వ్యభిచారహేతువనఁ గల్గినమాటియ వేదవాక్యముల్
భవ్యవిచార, కావనిన: భావనసేయుమ యెవ్వివేదముల్, 72

తే. తండ్రి నిషధాధిపతి కీక తక్కఁ యొరున
కీఁ దలంచెనయే, విహగేంద్ర, వినుము.
దేహ మనలంబునకు నాహుతిగ నొనర్చి,
యతనిఁ బొందంగఁగందు జన్మాంతరమున. 73

శా. తద్దాసీత్వవదంబు గైకొని కృతార్థత్వంబునం బొందుదుం,
ద ద్దివ్యాంఘ్రి సరోజవందనవిధిం దాత్పర్యముం జెందుదుం,
దద్దాక్షిణ్య మపేక్షసేయుదు మదిం, దత్సేవకుం జొత్తు నేఁ,
దద్దోరంతరపీఠిఁ జేరుతుఁ గుచద్వంద్వంబు వీనత్కృపన్. 74

తే. అతనిఁ గోరుదు నే నంతరంగ సీమ,
నంత జింతామణికిఁ జింత యాచరింపఁ;
బద్మముఖుఁడైన యతఁడు నాపాలి కనఘ,
పెన్నిధానంబు, మాటలు పెక్కఁ లేల? 75

తన్ను నలునకుఁ గూర్పుమని దమయంతి
హంసను ప్రార్థించుట

తే. వింటిఁ దద్గుణనికరంబు వీనులలరఁ;
గంటి నాతవి మోహసంక్రాంతి దిశలఁ;
బోలఁదలఁచితి వీరంద్రబుద్ధి ధారఁ;
జాలవలచితి నతనికే; సత్య మిదియ. 76

సీ. ఆతనిఁగూర్చి నా ప్రాణంబు రక్షింపు:
మింతయు నీచేతి: దేమి చెప్పు:
నాశ్రితసంరక్ష ణాభ్యుత్థితంబైన
పరమపుణ్యంబు చేపట్టు మిపుడుఁ
మిథ్యావిశంక యేమిటికిఁ: బాటింపుమీ
యవలంబినంబు: సేయకు విలంబ:
మనురాగ జలధివే లాంత ర్వినిర్మగ్నుఁ
దెప్పవై ననుఁ జేర్పు తీరమునకు:

తే. ధర్మపరులు వరాటికా దానమాత్ర
లాభమునకైన మెత్తు రుల్లములలోనఁ:
బ్రాణనాథప్రదాన తత్పరుఁడవైన
నిన్ను నేమని మెత్తునో నిర్మ లాత్మ: 77

దమయంతి శపథము

చ. మనమున లోకపాలు రెనమం(డును మెచ్చఁ దృణీకరింతుఁ ద
క్కినసురకోటి: రాసుతులఁ గీడ్వడఁ జూచుటఁ జెప్ప నేటికిఁ:
గొనకొని యాన్యపాలునకుఁ గూర్చుటకై శపథంబు చేసెదఁ
ననవిలుకాని పాదనలినంబులపై రతి చన్నుదోయిపై. 78

క. కార్య మి దకాలయాపన:
స్థైర్యసహాము గాదు: చను ముదంచితగతి: నో
యార్య. భవన్నయధౌరం
ధర్యము చూతముగదా యుదాత్తస్ఫురణఁ. 79

తే. అతఁడు భద్రాంతగతుఁడైన యపుడు నీవు
నాప్రసంగంబుపేఁత విన్ననువు గాదు;
భామినీముఖదాక్షిణ్య *బలము కలిమి
నితరకాంత నిషేధించు నెవ్వఁడైన. 80

---

* బలిమి కలిమి

ఉ. నాగతి విన్నవించుట యనర్హమునుమ్ము నిజావరోధ సం
భోగ నితాంతతృప్తుఁడగు భూపతికిఁ; సలిలంబు దప్పివో
ద్రాగినవారి కిం పగునె తన్పును దియ్యఁదనంబు వాసనా
యోగము గల్గెనేనియు, ఖగోత్తమ, నిర్మలవారిపూరముల్. 81

తే. అధికరోషకషాయిత స్వాంతుఁడైన
నరపతికి విన్నవించకు నాయవస్థఁ;
బైత్య దోషోదయంబునఁ బరుసనైన
జిహ్వికకుఁ బంచదారయుఁ జేఁదుగాదె? 82

ఆ. కదిసి నాతెఱంగు కార్యాంతరాసక్త
చిత్తుఁడైన పతికిఁ జెప్పవలవ;
దనవబోధనిద్ర యవమానముద్రకుఁ
బ్రథమకారణంబు పక్షిరాజ. 83

వ. కావున నవసరంబెఱింగి యాత్యంతికాసిద్ధి విలంబిసిద్ధులయందు
నీకు నెయ్యది శుభంబై తోఁచు నదియ చూచుకొనునది", యని
యప్పైదలి మదనోన్మాదంబునం జేసి లజ్జాభగ్నం బుజ్జగించి
కులకన్యాజనంబులకు నుచితంబులు గాని యతిప్రౌఢవచనంబులం
బలికిన, 84

ఉ. ఆ పరమేష్ఠివాహన కులాగ్రణి భీమతనూజ మన్మథా
జ్ఞాపరతంత్రతన్ నలవశంవదమానసఁగా నెఱింగి, చం
చూపుటమౌనముద్రఁ దలిఁజూచి వినిద్రవివేకశాలి యు
ద్యాపనచేసెఁ గన్నులఁగొనలందుఁ దొలంకఁగ మందహాసముల్. 85

హంస దమయంతికి ధైర్యము సెప్పుట

సీ. వినుమింతి; యా యర్థమును ఘటింపఁగఁజేయఁ
బుష్పనారాచుండు పూఁటకాఁపు;
సమరూపలావణ్య సౌందర్యమగు మిథు
నంబు గూర్పకపోఁడు నలినభవుఁడు;

నినుఁ జేరి నిషధనాథుని యాంద్రియములకు
నిజదేవభూయంబు నివ్వటిల్లుఁ;
గన్నులు చల్లఁగాఁ గనుఁగొందు నేను మి
మ్మిరువుర దేవి దేవరనుఁ బోలెఁ;

తే. నీవు మారాజుపైఁ గూర్మి విలుపుగలిగి
చిత్త మర సేయకున్నట్లు చెప్పి తిపుడు;
వినుము నీవును, నతని నెమ్మనమునందుఁ
గలుగు నీమీఁది ప్రేమంబు నలినవదన. 86

తే. వెలఁది, సంకల్పసోపాన వితతియందు
నతఁడు మూడఁగ సంచరిం తహరహంబు;
ధరణిపుఁడు దీర్ఘనిశ్వాసభరము నించు.
నద్భుతముగాదె మీచంద మరసిచూడ. 87

తే. హంసతూలికాతల్పంబు నందు మేను
సేర్చినప్పుడు నేత్ర రాజీవ యుగముఁ
జేరి చుంబించి మోహింపఁ జేయనతని.
నతివ, నిద్రయు నీవు నేమౌదురొక్కొ? 88

వ. బాలఁ యాలేఖ్యమయ భవన్మూర్తి సౌందర్య సందర్శనలాలసుండును, నశ్రుధారాధౌత దీర్ఘలోచనుండును, నిశ్వాస పరంపరాసంపాత పరిమ్లాన పాటలాధరుండుమఁ, బ్రవాళశయ్యా శరణ క్రమ శరీరుండును, మదన దాహ జ్వరారంభ కంపిత స్వాంతుండును నయి,విప్రలంభవేదనా వికారంబున నకాండ హాసంబును నకారణ భయంబును ననవసరసముత్థాన సంభ్రమంబును నలక్ష్యప్రేషణంబును నప్రతివచన వాగారంభణంబునుం గలిగి, యార్తి ధారా ప్రవాహంబున మూర్ఛాంధకార పంకంబున మునుంగుచు నున్న వాఁడు; భవత్ప్రాపకం బైన దోషంబునకు వెఱవఁడు, దాస్యంబు నకైన లజ్జింపఁడు. 89

చ. మదనుఁడు రెండుచేతులను మార్పడ నేయఁగఁ, దూపు లైదునుం
బది యయి, వేఱువేఱ పరిపాటి నవస్థలు సంఘటింపఁగాఁ,
దుదిదళ రాజానందు వెడదోఁచుచునున్నది యేను వచ్చుచోఁ;
నది చిగురాకుఁబోణి యట నంబరపుష్ప వికాస మయ్యెడిన్. 90

వ. మదనశర వేదనా దోదూయమాన మానసుండైన యతఁడు పుత్తేర
సీసమ్ము ఖంబునకు వచ్చితి: నీచిత్తంబులోని భావంబు నెఱింగితి.

తే. తరుణి, వైదర్భి, నీవెట్టి ధన్యవొక్కొ-
భావహావ విలాస విభ్రమ నిరూఢిఁ
గొముదీలక్ష్మి యప్పాలకడలిఁ బోలె,
నలరఁజేసితి నిషధరాజంత వాని: 92

వ. చంద్రుఁడునుఁ జంద్రికయుంబోలెఁ, బువ్వునుం దావియుంబోలె,
రసంబునుం భావంబునుంబోలె, నవినాభావసంబంధంబున నతం
డును నీవును ననోన్య ప్రేమానుబంధంబున ధన్యత్వంబు నొం
దుఁడు. పాణిద్వయంబు చేతం బల్లవితంబును, మందస్మితంబు
చేతం గోరకితంబును, శరీరసౌకుమార్యంబుచేతం బుష్పితంబును,
గుచభరంబుచేత ఫలితంబునునై న భవన్మూర్తి కల్పపాదపంబునకు
నృపతినందనుండు నందనోద్యానం బయ్యెడుం గాక, మఱియును.

తే. మహిత బంధాధ్య రతి కేళి మల్లయుద్ధ
సమయములయందు దివి మరు త్సముదయంబు
గుసుమ వర్షంబు మీమీఁదఁ గురియుఁగాక
వనజదళ నేత్ర, శృంగార వనములోన. 94

చ. నెలఁతుక యాన్నపాలునకు సీకుఁ బరస్పర సంగమంబునం
గలయఁగ డాసి మానస యుగంబు వికాసము నొందుఁ
బలుతునిదేహయష్టిఁ బ్రభవింపఁగఁ జేయ సమ
ర్మల పరమాణు యుగ్మకము మాడ్కిని దైవ

ఈ. గ్రీవాలంకృతి పట్ట సూత్ర లతికా శ్రీకార
దేవీ, యవ్రణ వంశ సంభవ గుణాన్వితఁ

డావిర్భూత రతిం ధను ర్లతిక గా నంగీకరించుఁ బలే!
పూవింటఁ నిషధాధినాథు గెలువం బూనంగ రాకుండుటఁ. 96

తే. తరుణీ, నత నాభి మంద లోదంచ నాభి
రామ రోమావళీ శ్యా విరాజమాన
సీదుతను వుండవిలు సేసి నెఱకు లేయు
రతివరుఁడు హారగుళికల రాజహంసు. 97

వ. అని పలికి, వీరె సఖులు వచ్చుచున్నవారు. మ్రంత రహస్యంబులు బయలు పడ కుండవలయు, నన్ను వీడు కొల్పు. పోయివచ్చెద." నని తదనుమతి వడసి గగనమార్గంబున నిషధాధిప రాజధానికి నభిముఖుండై చనియె నప్పుడు. 98

మ. మరు వాలారు శరంబులం దొరఁగు కమ్మంబేనెతోఁ గూడి య
య్యరవిందాక్షికిఁ బక్షిపుంగవ గవీ హ్యాయంగవీనంబు ని
ర్భరహర్షంబు నొనర్చె మున్ను రుచి సౌరభ్యంబులం బిమ్మటఁ
మురియం ద్రోయుచు నూర్చె నెమ్మనమునఁ మూర్ఛాసముచ్ఛ్రి
యముఁ. 99

తే. ప్రాణదాంతవుఁ డైన యప్పక్షిరాజు
నభ్రిమా ఖనం దొయ్య ననుచరింప,
న హంబ యవధి గాఁగ,
ై పురలె వైదర్భిచూడ్కి. 100

కాంతము హంన నలునకుఁ దెల్పుట

విక్షేప భేద సూచిత నిజ కార్యప్రయోజన
నుభావుండు దనరాక కెదురుచూచుచుం
వనాంతరంబున నశోకానోకహచ్ఛాయా
న నుపవిష్టుం డైన నిషధరాజుం గనుంగొని,
వృత్తాంతం బంతయు నెఱింగించిన, ముదిత
101

మ. సరసత్వంబు నిగూఢ కార్య ఘటనా చాతుర్య సంపత్తియుం
బురుషార్థైక పరాయణత్వమును నభ్యుత్థాన లీలా ధురం
ధరతా ప్రౌఢియునుం గృతజ్ఞతయు వాత్సల్యంబు సద్భావముల్
సరసీజాసనవాహనాన్వయవంతసా హంస. నీకందముల్. 102

క. పరవతి యగు దమయంతిని
ధరణీధవ కన్య నల్పతారుణ్య సఖీ
పరివార మెఱుఁగ కుండఁగ
బరిచిత నిమిషమునఁ జేయఁ బరులకు వసమే? 103

వ. అని గారవించి. 104

శా. ఏ మేమీ యని విన్నమాటయ వినుఁగా, వీక్షించు నెమ్మోము, సాం
ద్రామోదంబునఁ బక్షిముల్ నివురు హస్తాంభోజయుగ్మంబునఁగా,
భామారత్నమురూపసంపదఁ దగఁగా భావించు, నానంద మా
ధ్వీ మత్తుం డయి చొక్కుఁ జిత్తమునఁ బృథ్వీనాయకుం డెంత
యుఁగా. 105

వ. ఇవ్విధంబున నానందరసమగ్నుం డైన యన్నరేంద్రుం గనుం
గొని, విహంగ పుంగవుండు 'కార్యంబు సంఘటితం బయ్యె, నింక నాకుం బంకజాసనసకుం బరిచర్య సేయం బోవలయు.' నని పలికి, యతనిచేత సముచితప్రకారంబున వీడుకోలు వడసి, బ్రహ్మలోకంబునకుం జనియె నప్పుడు. 106

తే. నిషధభూవల్లభుం డాత్మ నిండియున్న
కౌతుకంబు ప్రకాశంబు గాక యుండ,
వనము వెలువడి, పరివార జనము గొలువ,
వచ్చెఁ గ్రమ్మఱ నాత్మ నివాసమునకు. 107

వ. వచ్చి విదర్భరాజకన్యావియోగసహ్యాలుం డగుచుఁ గాలంబు గడపు
చుండె. నంత నక్కడ, 108

దమయంతీ విరహకావము

చ. నల వసుధాకళత్రుని గుణంబె గుణంబుగ, సార సౌర భా
కలిత తదీయ కీర్తి కలికామయ మైన శరాసనంబునఁ,
విలసితసౌమనస్యపదవీరుచిరం బగు తద్విలాసముఁ
ములికిగఁ జేసి, మన్మథుఁడు ముద్దియ నేయఁ దొడంగె నెవ్వడీఁ.

తే. అతను తాపజ్వరంబు మైనలమి యుండఁ,
జపలలోచన ప్రియకథాసరసిఁ దేలె;
నా యపథ్యంబుననకదా యంతకంత
కలరుఁ బోఁకికి సంతాప మతిశయిలె. 110

తే. కమలనేత్ర కవస్థాన విముఖ మైన
చంచలత్వంబు మదిఁ బ్రకాశించు చుండె;
బాల యాలీల యభ్యసింపంగఁ బోలు
రమణ దూత పతంగ *శక్రంబుతోడ. 111

ఉ. బాలకుఁ జెక్కుటద్దముల పజ్జలఁ గోమల మందహాస రే
ఖాలవ మంకురింపదు, వికాసము చాలదు నెమ్మనంబునఁ,
వాలిక మించుఁ గన్గొనల వాకిట నల్లన సంచరింపనుం
జాలక చాలఁ గుంటువడెఁ జారు నిరీక్షణ ఖంజరీటముల్. 112

సీ. అతివ సమ్ముఖ వాస్తు వగు వస్తువును గాన
దాత్మ యంతర్ముఖం బొటఁడేసి:
నెలవ క్రొమ్మించులేఁ జెక్కుటద్దం బొయ్యఁ
బాణి పల్లవ శయ్యఁ బవ్వళించెఁ:
గోమలి నిట్టూర్పు క్రొవ్వేఁడి నెత్తావి
మొకరి తేంట్లును మూతి ముట్ట వెఱచెఁ:
దరుణిలోచన బాష్ప ధారాలవంబులు
ముత్యాల సరులతో ముద్దు గురిపెఁ:

---

* చంక్రమము

తే. జామ శర కాండ పాండిమ చ్ఛాయ నొందె;
బోటిమది కింపు గా దయ్యె నాట పాట;
మృగవిలోచన కంతంత మేను దన్నె:
నంత కంతకు సంతాప మతిశయిల్లె. 113

వ. ఉదిత మనోనురాగ దహ నోష్ణ భరంబున నా లతాంగికిఁ
హృదయమునందు జొబ్బిల వహించిన చందన కర్దమంబు బు
ద్బుదముల సీనెఁ; గల్పిత విభూషణ జాల మృణాళ వల్లరీ
వదనములం చమందగతి వారక పిచ్చిలఁ జొచ్చె ఫేనముల్. 114

మ. దశ లంతంతకు నెక్కఁగా, విరహ సంతా పాతిరేకంబునఁ
శశిబింబాననకుం దమస్వినకుఁ గార్శ్యం బొందె దేహం; బహ
ర్నిశముఁ సాంద్ర నిరంతర స్మృతి సమున్మేషంబునం గాంతకుం
దశ దిగ్భిత్తులయందుఁ గానఁబడియెం దద్రూప చిత్రావళుల్. 115

చెలికత్తెల ఉపచారములు

తే. చెలులు శిరోపచారముల్ సేయుపొంచెఁ
బ్రోవు లిడ్డ మృణాల కర్పూర వితతిఁ
గాంచి వైదర్భి మదిలోనఁ గళవళించె
జాల కాయాత చంద్రికా జాలమనుచు. 116

క. విస పన్నగ భూషణయును
బ్రిసవరజో భూతిమతియుఁ బాండిమ లక్ష్మీ
వసతియు నై చూపెను సతి
యసమాయుధునకుఁ వినాకియాటోపంబుఁ. 117

తే. మన్మథానల తాపంబు మాన్ప వేఁడి
దెందమునఁ జేర్పఁబూనిన కెందలిరులు
వెలఁది నిట్టూర్పుగాడ్పుల వెచ్చదాలి
బెరసి యరత్రోవయంద మర్మరవళి

సీ. చిగురుఁ దామరపాకు జివ్వంచుఁ జనుదోయి
మొనల క్రొవ్వేఁడిని ముణుఁగఁబాతె;
దరుణ రంభా గర్భ దళ తాళవ్యంతంబు
పైగాలి సోఁకినఁ బఱుకఁబాతె;
లలిత ముక్తాహార గుళికా కలాపంబు
ఘ్రాణానిలంబునఁ గందఁబాతె;
గర్ణపూర కలాప కహ్లార దళరాజి
యభ్రుధారల నురియంగఁబాతె;

తే. దర్ప మొలయ నాలీఢ పాదమున నిల్చి
మండలీకృత చాపుఁ డై మన్మథుండు
గనలి సవ్యాపసవ్య మార్గములఁ దొడిగి
పువ్వుఁదూపులు పుంఖానుపుంఖ మేయ. 119

వ. ఇవ్విధంబునం బ్రతిపచ్చంద్ర రేఖయుం బోలెఁ గళామాత్రావశేష యై విషమ శరళరాశీవిష విషవేదనాదోదూయమాన మానస యగుచు శిరశ్శైవాల పలాశ గుచ్ఛంబులను, సరస బిసకిసలయ చ్ఛేదంబులను, దుషార సలిల ధారాసేకంబులను, గర్పూర పరాగ పాళీ సముద్ధూళనంబులను, జందన చర్చా మచర్చికా షేళనంబు లను, జంద్రకాంత శిలా తల్పంబులను, గదళీ దళ పలాశ తాళ వృంత సంతానంబులను వాసరంబులు గడపుచు, నొక్క-నాఁడు విభావరీ సమయంబునఁ గేళీ సౌధ మణి చంద్రశాలా ప్రదేశంబున సఖీజనులు పరివేష్టించియుండ నిందుచందురుం జూచి వైదర్భి యుపాలంభగర్భంబుగా నిట్లనియె. 120

చంద్ర దూషణము

ఖ గలశాంబుధిఁ బుట్టె వినీల పాండుర
కవిషం బొకవేలుపు ప్రింగెఁ నెందతో
వించిన రెండవ యీ విషంబు ని
ముద్దియ, పాంథులపాప మెట్టిదో?

ద్వితీయాశ్వాసము

సీ. విరహిణీ వధ మహా దురిత పంక కళంక
కలుషితాత్మకుఁ డైన ఖలుఁడు వీఁడె;
కాలకూట కఠోర కల్పాంత వహ్నికిఁ
దోఁబుట్టు వైన ఘాతకుఁడు వీఁడె;
చండ దీధితి కర జ్వాల మండలములోఁ
బ్రోదిఁ బొందిన మహోగ్రుండు వీఁడె;
బాడబంబును దానుఁ బాథోధి కుక్షిలో
సరి పొత్తు మన్న దుర్జాతి వీఁడె;

తే. సైంహికేయ నికాత దంష్ట్రా విటంక
విష రస ప్రతిపాక భావితుఁడు వీఁడె;
గగన మను రుద్రభూమి నేకతమ తిరుగు
నదరు లుమిసెడి కొఱివిదయ్యంబు వీఁడె. 122

సీ. జనన కాలము నాఁడు జలరాశి కుక్షిలోఁ
దరిగొండ పొరివోవఁ దాఁకెనేని,
గ్రహణ వేళలయందు రాహు వాహారించి
తృప్తిమై గఱ్ఱునఁ ద్రేఁచెనేని,
విషమ నేత్రుఁడు చేతి విష మురగించుచోఁ
బ్రతిపాకముగఁ జేసి త్రావెనేని,
నపర పక్షము పేరి యపమృత్యు దేవత
యొకమాటుగా నామ ముడిపెనేని,

తే. కుంభసంభవుఁ డబ్ధితోఁ గూడఁ గ్రోలి
తజ్జలముతోడ వెడలింపఁ దలఁపఁడేని,
విరహిజను లింత పడుచుఁ దీనిచేతఁ
నక్కటా దైప మటు సేయ దయ్యెఁ గాక. 123

తే. ప్రాణసఖులార, వెన్నెలబయలి కిపుడు
మించుటద్దంబుఁ గోలయుఁ గొఁచు రండు;

చోరుఁ డల చంద్రుఁ డద్దంబు సొచ్చినపుడ
వంచనము లేక ప్రేయుఁడీ పొంచి యుండి. 124

తే. మనము గారానఁ బోషించి కనకపంజ
రమున నిడ్డ కేళీ చకోర వ్రజంబు
వీనివెన్నెలఁ దెగఁ గ్రోలుఁ గాని విడువుఁ,
దొక్కఁ-గ్రుక్కఁన కుంభజుఁ డుదధిఁ బోలె. 125

తే. శ్రవణ పూర తమాల పల్లవ చయంబు
మేపుదము వీనిలో నున్న మృగశిశువున:
కది ప్రవర్ధన మొందెనే ముదితలార,
మండలం బెల్లఁ దాన యై యుండుఁ గాని. 126

క. రాహు గ్రహ వదన గుహా
గే హాంత ర్ధ్వాంత పటల కేళీ రస కా
తూహల నవ ద్యోతం
బీ హరిణాంకుండు; వీని కేటికి వెఱవఁ: 127

వ. అని మఱియును. 128

మ. అవతంసంబవు పార్వతీపతికి; దు గ్ధాంభోధికిం గూర్మ ప
ట్టివి: బృందారకధేను కల్పతరువాటీ కౌస్తుభ శ్రీ సుధా
సవభుగ్వారణ సోదరుండవు: జగ చ్ఛ్లాఘ్యుండ వీ: విట్టి సి
కవునే ధర్మవు శోచ్యపాంథ జన సంహారంబు తారాధిపా: 129

క. చేయకుము చంద్రసుమన
స్సాయకునిం గూడి విరహి జన పీడనముఁ:
ప్రేయకు మందంద పయ
స్తోయధి వంశమున కపయశో డిండిమముఁ. 130

వ. అని బహుప్రకారంబుల, 131

తే. ఇవ్విధంబునఁ గ్రథకై కేంద్ర తనయ
మదన వేదన దోదూయమాన యగుచు,

బహువిధంబుల విధు దూతి పలుకు చుండెఁ,
దొడఁగి మధురంబుగా విధుంతుదునిఁ బొగడె. 132

చ. అనంతరంబ. 133

మన్మథ దూషణము

తే. అంతరిక్షంబునం దతి వ్యవహితుఁ డగు
నిందు నిందింపఁ గారణం బేమి నాకుఁ
నెమ్మనంబునయందు సన్నిహితుఁ డైన
కంతుఁ దాపాత్ము నిందింతుఁ గాక యనుచు. 134

చ. ననవిలుకాఁడ, మన్మథ, యనాథ వధూ వధ పాతకంబు నిఁ
గొని మునిఁగించెఁ గ్రూర హర కోప కటాక్ష శిఖి స్వరూప మై;
మనమున నీవు నిర్దయత మానవు; చూడఁగ నేముహూర్త మే
కను జనియించితో యకట లచ్చికి నమ్మధుకైటభారికిఁ? 135

తే. కామ, పరమేష్ఠి నీ మనఃక్రౌర్య మెఱిఁగి,
పుష్పములు నీకు నాయుధమ్ములుగఁ జేసె;
నవియు బహుళంబుగాఁ జేయ కైదె చేసె,
నింత కైనను బ్రతుకునే యిజ్జగంబు? 136

ఉ. రాక సుధాంశు మండలము రాకకు మాఱుమొగంబు సేయుచో;
దీకొని వచ్చు దండధర దిక్పవమాన మదక్షిణం బివుం
గాక వియోగికిం, గుసుమ కార్ముక శృంగము వంగఁ జేయు నీ
యీ కరపంకజాతము రతీశ్వర, దక్షిణ మైన నాఁటికిఁ. 137

సీ. భువనమోహన సముద్భవ మైన యఘమున
నశరీర భూతంబ వైతి మదన;
విరహ మాలిన్య దుర్విధుఁ గాని సోఁకవు,
కలిదోషమవె నీవు కాయజుండ;

ప్రాల్గల రతిదేవి భాగ్యసంపదఁ గదా
ప్రసవసాయక, చచ్చి బ్రతికి తీవు;
చాలదా యేలెదు సకల ప్రపంచంబు
పంచత్వ మొందియుఁ బంచబాణ!

తే. తమ్మి పూచూలి నీ యాగ్రహ మ్మెఱింగి,
లోక మవ్యాకులతఁ బొందుఁ గాక యనుచుఁ,
దక్కుఁ గల కైదువులు మాని దర్పకుండ,
విరులు నీ కాయుధమునొ గావించినాఁడు. 138

వ. అని పలికి, లీలోద్యానంబునందు సరస రసాల కోమల కిసల యా స్వాదన కషాయ కంఠ కలకంఠ కామినీ కుహూకార కోలాహల పంచమంబు వీతెంచిన, నప్పల్లవాధర యుల్లంబు జల్లన నొల్లంబోయి మూర్ఛిల్లిన. 139

దమయంతికి సఖుల శిరోపచారములు

ఉ. గొజ్జెఁగ నీరు సల్లె నొక కోమలి, ద్రిప్పె లతాంగి యొత్తు లా
మజ్జక తాలవృంత, మొక మానిని చందన కర్దమంబునఁ
మజ్జన మాచరించెఁ గుచ మండలి, నొక్కవధూటి యెంతయుం
బుజ్జవ మొప్పఁ బాదములఁ బుప్పొడి యొత్తె విదర్భకన్యకుఁ.

సీ. పద్మినీ, కన్నీరు పన్నీటఁదుడువుము;
రంభాదళంబు సారంగి, వీవు;
కల్పవల్లి, యెనర్పు కర్పూరతిలకంబు;
చక్రవాకి, యలందు చందనంబు;
వలిపెంపుఁ జెంగావి వలువఁ గప్పు చకోరి;
బిసకాండ హారంబు వెట్టు హరిణి;
కలకంఠి, చేర్పు చెంగలువ యొత్తు దలాడ;
కలికి, పైఁ జిలికించుఁ గమ్మఁదేనె;

తే. బాల శైవాల మంజరీ జాలకంబు
లిందుమతి, యొత్తు మణి చేతులందుఁ గదియ;
నప్పళింపు మందారిక, యదుగులందుఁ
జల్లఁగాఁ బుండరీక కింజల్క ధూళి. 141

దమయంతీ స్వయంవర ప్రకటనలు

వ. అని పలుకుచు సంభ్రమించు సఖీజనంబుల కలకలం బాలించి, యిది యేమి కోలాహలం బని, భీమభూపాలుండు దేవీసహితుండై యదుగఁ, దద్వయస్యా జనంబులు దా రెఱింగిన తెఱం గెల్లను విన్నవింప, నన్నరనాథుండు ముద్దుఁ గూఁతు మనోభిలాషంబు నకు ననుకూలంబుగా జగంబునం దెల్ల స్వయంవరంబుఁ జాటం బంచిన. 142

తే. సప్తసాగర పరివృత క్ష్మాతలమునఁ
జాటఁబడియెను వాదిత్ర సంయుతముగ
ధరణీ నాథ కుమార హృద్ధైర్యహారి
భోజకన్యా స్వయంవ రాభ్యుదయ మహము. 143

ఆశ్వాసాంతము

మ. నవ రత్నోపల దివ్య లింగ వరదాన ప్రీత దాక్షాయణీ
ధవ, కర్పూర వసంత రాయ, యనవద్య ద్వాదశీ వాసరో
త్సవ రుక్మాంగద, వేమభూతి మహాసామ్రాజ్య రక్షామణీ,
యవనాధీశ సభా నిరంకుశ వచో వ్యాపార పారంగతా. 144

క. ఆ చక్రవాళ శైల
క్ష్మాచక్ర మహా మహీశ కట కాస్థానీ
వాచాట చాటు కవి వా
గ్గోచర కీర్తిప్రతాప, కుల మణిదీపా. 145

పృథ్వి.

చతుర్ముఖ విలాసినీ కర విలాస పంకేరుహ
స్రు తామృత మధూళికా సురభి సార సారస్వతా.
వితీర్ణ మహిమార్ణవా. విభవ యోగ సంక్రందనా.
ప్రతాప గుణ భూషణా. పరిణతార్థ సంభాషణా. 146

గద్యము

ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర సకల విద్యాననాథ
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారవైద్య కావ్యంబునందు
ద్వితీయాశ్వాసము.

శృంగారనైషధము

తృతీయాశ్వాసము

[నారద, పర్వతు లింద్రుని జూడ వేఁగుట – నారదుఁడింద్రునికి దమయంతీ వ్యయంవరముఁ గూర్చి చెప్పుట – ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, వరుణుఁడు వ్యయంవరమునకుఁ దరలుట – ఐంగరు విమూవ మున వయనము – ఇంద్రాదులు మార్గమున నలుని గలియుట - ఇంద్రా దులు దమయంతి కడకుఁ దమ దూతగా నలుని బంపుట – వేల్పుల దూతగా నలుఁడు దమయంతి కడ కేఁగుట – తిరస్కరిణీ విద్యా మహిమ వలన నలుఁ డదృశ్యుఁడై అంతఃపురమునఁ బ్రవేశించుట - నలుఁడు దమయంతీ ప్రాసాదమునఁ బ్రవేశించుట – నలునకు దమయంతి వందర్శ నము – వేల్పుల దూతికలు దమయంతిని దర్శించుట - ఇంద్రదూతిక వాక్యోక్తి - ఇంద్రదూతికకు దమయంతి ప్రత్యుత్తరము – నలుఁడు దమ యంతి సోయగమున చికురాది వదనశాంతముగఁ బ్రస్తుతించుట - ఆశ్వాసాంతము.]

శ్రీహర్ష సుకవి కవితా
వ్యాహార కథా సుధా ర సాస్వాద సుఖ
శ్రీ హర్షోదయ నిత్య స
మాహిత మహితాంతరంగ మామిడిసింగా. 1

నారద, పర్వతు లింద్రుని జూడవేఁగుట

వ. ఆకర్ణింపు మాసమయంబున నిఖిల భువన వృత్తాంత వేదియు నశేషభాషా కుశలుండును సర్వ విజ్ఞాన నిధియుఁను సమస్తశాస్త్ర

ప్రవీణుండును సకల పురాణేతిహాస సంహితా రహస్య విజ్ఞాన విశారదుండును నగు నారదుండు బాలసఖుండైన పర్వతుండునుం దానును.

2

ఉ. పంబినవేడ్క-తో భిదుర పాణి సురాసుర మౌళి మాలికా
చుంబిత పాదపీఠ బల సూదనుఁ జూడఁగఁ గోరి నాక లో
కంబునకున్ జనంగ సమ కట్టెఁ బితామహ కూర్మ పట్టి హ
స్తాంబురు హాంగుళీ నఖ శిఖాంకుర కోటి విపంచి మీటుచున్. 3

చ. భువనగురుత్వవైభవము పూనిన నేనియుఁ బూనెఁ గాని పొం
దవుఁ జరియింప నారదున కక్రపదంబునఁ; బర్వతుండు దాఁ
దివురుట యెట్లు మింటఁ జనుదేరఁగఁ; యుక్తమ యవ్విధంబునుం
బ్రవితత పక్షపాత గతి భంగి మదిం దలఁపంగ వచ్చినన్. 4

తే. గగన వీథి విమాన మెక్కఁకయ చనిరి
యోగ విద్యా బలంబు చేయూఁత గాఁగఁ;
దపము గల్గంగ సాధనాంతరము లేల,
సకలకార్యంబులందును సంయములకుఁ 5

సీ. అంతరాంతరముల నాకాళచరకోటి
మోద్భటేతులు మస్తములఁ ఘటింపఁ,
దన కాంతి చంద్రికా ధవళ యయ్యును బేర్మి
నాదిత్య దీప్తుల నతకరింపఁ,
జదలేటి వీచిహస్తముల నిర్మలవారి
నంగ్రుల కర్ఘ్యపాద్యంబు లొసఁగ,
నావహ సంవహా ద్యనిల ఘట్టనముల
శతతంత్రీ మూర్ఛనా స్వరము లీన,

తే. గహన సంసార ఘోర సాగరము దాఁటి,
పరమ యోగీశ్వరుఁడు మోక్ష పదము నోలె
బహూళతర మైన యాకాళ పథము దాఁటి,
నాక భువనంబు సొ త్తెంచె నారదుండు. 6

వ. ఇట్లు నారద పర్వతులు నాక లోకంబునకుం జని, సర్వగీర్వాణులు గొల్వం బేరోలగం బున్న సుపర్వాధీశ్వరు నన్నిధికి నేతెంచి, యాశీర్వాదంబు చేసిరి; యతండును సుముఖోల్లాసంబున సముచితాసన విన్యాసంబు మొదలయిన యుపచారంబు లాచరించి, యిష్టగోష్ఠివినోదంబునఁ గొంతప్రొద్దు నడపి, ప్రసంగవశంబున.

తే. ఆనఘు, జగములఁ గల్గు వృత్తాంత మెల్లఁ
దెలియఁగా నీకుఁ గరతలామలక మగును;
గారణం బేమి నడిమి లోకముననుండి
నరపతులు రాదు మునువోలె నాకమునకుఁ 8

క. రా రిపు డిచ్చోటికి నసి
ధారా మార్గమున ధరణి ధవు లెవ్వారుఁ;
నారద, నృపవంశంబుల
పీరకరీరంబు లుద్భవింపవె ధరణీఁ. 9

ఉ. ఏలొకొ మాగృహంబునకు నిప్పుడు రారు మునీంద్ర, భద్ర కుం
డల సమాను లైన నరనాథ తనూజులు మోముఁదమ్ములఁ
వాలికపోటుగంట్లు చెలువంబు గవింపఁగఁ, బేరురంబులం
గ్రాలఁగ లీలమై దివిజ కాంతలు వైచినపుష్పమాలికల్. 10

చ. అతి నిశి తాసిధార సమ రాంగణ భూములఁ ద్రెళ్లి కోణిత
స్రుతిఁ గడుఁజొల్కనై యెగసి, సూర్యపథంబున నేఁగుదెంచుచో
గతిఁ గయికొంద్రు లాఘవముఁ, గాంతురు మాభువనంబుందుఁ దా
దృతిథి సమర్చనా ప్రభవ మైన గురుత్వముఁ బార్థివోత్తముల్. 11

క. అభిముఖులై యేలొకొ నా
సభ కిప్పుడు రారు నృపతి సత్తము లనఘాఃా
యభిశాప మొనర్పరుగా
త్రిభువనసంస్తుత్య, నాదు దెస నరనాథుల్ఃా 12

చ. కొలకొల మంచు నుండు సిత కోకనద ప్రభవ ప్రసూత, నా
కొలఁ విది తొంటినాఁ డతిథి కోటుల సందడి; నిప్పు డెంతయుం

బలపల నయ్యె బిందుగుఁ పల్మఱుఁ గైకొని రాక యుమ్మఁ, నా
కలిమి ని జోదరైక భృతి కార్య కదర్యతఁ జిన్నవోయెదుఁ.

చ. వదలక పూర్య పుణ్య విభవ వ్యయ హేతువు లౌట సంపదల్
మడిఁ దలఁపంగ నాపదలుఁ మాన్య సుహృ జ్జన బంధు కోటికిఁ
హృదనున మేలు సేఁత చతురానన సంభవ, శాస్త్ర పద్ధతిం
ద దుచితమైన శాంతికవిధానము, నిక్కఁ మెఱుంగ వచ్చినఁ.

వ. కావున నఘ మర్షణ ముక్కులం బోలు నీవాక్కుల మత్సంశ
యాఘం బపనయింపు మని సహస్రాక్షుండు నిజ చక్షు స్సహ
స్రంబు తన ముఖంబున నిల్పి యూరకున్న నారదుఁడు పాకశా
సను వినయ పరిపాకంబునకు మనంబునం బరితోషంబు నొం
దుచు ని ట్లనియె. 15

తే అతిథి బాంధవ సంభావ నాభిలాష
గర్భమగు నీదు వాక్య సందర్భమునకు
సంతసం బయ్యె సురరాజుఁ *సాధు సాధుఁ
సర్వకాలంబు నీవ యాజ్ఞగము లేలు. 16

వ. నాకభువనంబునకు రాజలోకంబు భూలోకంబు నుండి రాకుండుట
కుం గారణంబు వినుము, 17

వారదుఁ డింద్రునికిఁ దమయంతీ స్వయంవరముఁ గూర్చి తెలుపుట

మ. ఒకరత్నంబు విదర్భదేశమునయం దుద్భూత మై ప్రార్థివ
ప్రకరంబుఁ భ్రమియించుచున్నయది సౌభాగ్య ప్రభా నిత్య ల
క్ష్మికి సంకేత నివాస మై మదన నిష్ఠ్రింశంబు నా భీమ క
న్యక నాఁగా దమయంతి నాఁ బరఁగు పర్యాయాభిధానంబులఁ.

తే. ప్రతిముహూ ర్తంబు మదన సౌభాగ్య రేఖ
యౌవనముతోడఁ బెరుఁగు నా యలరుఁబోఁడి

---

* సాదు సాదు పార్వకాలంబు

ధరణీయం దొక్కఁ-రాజనందనునిమీఁద
నిలిపె నఁట బయ లోకుంద నెమ్మనంబు. 19

వ. పురాకృత సుకృత సంభవం బయిన భాగ్యంబునకుఁ దానకంబైన యమ్మానవేంద్రుం డెవ్వం డొకో యని యడుగఁ దలంచెదేని.

తే. అడుగఁ బూనిన మాట యేయెడకు నెక్కఁ,
నంతనుండియ మగిడింపు మమరరాజ!
ప్రశ్నమున కుద్గమన పరిశ్రాంతి వలదు,
తెలిసి యుత్తర మీ నాకు వలను లేమి. 21

వ. 'నీవు యోగీశ్వరుండవు: నీహృదయంబు పరమాణు దర్శన సమర్థంబు: మనంబులు నణుపరిమాణంబులు: గావున నక్కఁ-ంతా రత్నంబు మనం బెఱుంగవే?' యని యడిగెదేని. 22

చ. అలయక యోగిబుద్ధి పరమాణువుఁ గాంచినఁ గాంచుఁ గాక కే
వలము: ద దంతర స్థ మగు వస్తువు గానఁగ నెట్లు నేర్చు? న
న్నలిన దళాయతేక్షణ మనఃపరమాణువునందు హ్రీ దరీ
నిలయ హరీ కృతుం డతఁడు: నేరఁగ వచ్చునె వానిఁ గానఁగాఁ.

వ. అన్నీలవేణీ కుసుమబాణ బాణ పరంపరా శరవ్యం బైన తన హృదయంబు విరహ పరితాప పాండురంబు లైన యవయవంబులం బ్రకాశించుటం గనుంగొని, గురుజనంబు తద్భావ పరిజ్ఞానార్థంబు పంచాశ త్కోటి విస్తీర్ణంబైన భూమండలంబున స్వయంవర మహోత్సవంబు చాటం బంచిన. 24

ఉ. అంగదఁ ద ద్స్వయంవర మహామహ వైభవ హూతి కేలికిఁ
గ్రంగన ఘంటపైఁ గొడుపు వ్రాలుట యెన్నఁడొ. నాఁట
నుండియుఁ,
సంగరముం గరంబుగ మనంబున భావన *సేయ రైరి యా
మంగళ కార్యనిష్ఠ లయి మధ్యమ లోకమున న్మహీపతుల్. 25

---

* చేయరైరి, చేయుదుర్వధూ

తే. అఖిల మోహిని యైన య య్యలరుఁబోఁడి
శైశవము వీడుకొన్నది సందు గాఁగ.
ననుదినంబును రాజనందనుల మీఁద,
వేఁట లాడుచు నున్నాఁడు విషమశరుఁడు. 26

వ. అది కారణంబుగా రాజలోకం బీలోకంబునకు రాదు భూమండలం బున భండనంబు లేకుండుటంజేసి నావిలోచనంబు లుపవసించి యున్నయవి. యే నిప్పుడు వీనికి సుఖపారణంబుగా రణక్రీడాడం బరంబు రాక్షసులతో నీకు సంభవించునొకో యనునాస నిచ్చోటికిఁ జనుదెంచితి నని పలికిన. 27

ఉ. అమ్మఘవంతు డల్ల నగి యంబురుహాసన సూతి కిట్లనుఁ
సమ్మద మొప్పఁ: 'లేదు రణచర్చ దివంబున నాకు నెయ్యపుం
దమ్ముఁడు కైటభాంతకుఁడు దక్షితఁ బ్రెగ్గడ యై సమస్త భా
రమ్ము భరింపఁగాఁ ద్రిదశరాజ్యము నెమ్మదిఁ జేయు చుండుదుఁ.

తే. సాక్షిమాత్రంబుగాఁ గర స్థలమునందు
నెపుడు వజ్రాయుధంబు వహింతుఁ గాని,
యతనియాజ్ఞయ చాలు సంయమివరేణ్య.
త్రిదళ లోకాధిరాజ్యంబుఁ దీరపు నేయ.' 29

వ. అని పలికినం గలహభోజనుండు నిట్టూర్పు నిగిడించి యిట్లనియె

శా. పాతాళంబున నున్న యప్పుడు గదుం ద్రార్థింతు భూలోకమున,
జేతోవీథి ధరిత్రి నున్నపుడు కాంక్షింతుఁ సురావాసమున,
దై తేయాంతక, యొక్కచోట నిలువం దాత్పర్య మిబ్బంగి నా
కే తోయంబున లేక పోయెను సమిద్వీక్షితిలాషంబునఁ. 31

వ. నిన్నుం గనుంగొంటి; నాకాక కిదియ లాభంబు; నన్ను వీడు కొచ్చుము; మధ్యమలోకంబునకుం గ్రమ్మఱఁ బోయెద; దమ యంతి స్వయంవరోత్సవావసరంబున కుత్సర్యంబు పుట్టి జెట్టి

విరుదు లగు రాచపుట్టువులు దమలోనం బ్రతిఘటించి విల్చి శస్త్రా
స్త్రంబులం గదిసి మొత్తులాడిరేని చిత్తంబునం గుత్తుకబంటిగా
సమర సంరంభంబు భుజియింతుఁ గదా యని పలికి సముచిత
ప్రకారంబున నముచిసూదనుచేత ననుజ్ఞాతుం డై పర్వతుండు
నుం దానును నరిగెఁ దదనంతరంబ. 32

ఇంద్రుఁడు, అగ్ని, యముఁడు, వరుణుఁడు
దమయంతీ స్వయంవరమునకుఁ దరలుట

తే. దేవమునిమాట లమృతంపుఁ దేట లగుచు,
నధికతర మైన యాహ్లాద మాచరింప.
వేడ్క-పడె నెమ్మనంబులో విబుధరాజు
భోజ కన్యా స్వయంవరంబునకుఁ బోవ. 33

మ. పవి సంగంబునఁ దాప మొందిన శచీ ప్రాణేశు కెంగేలికిం
జివురుంగై దువుజోదు వైద్య ముపదేశించెఁ రహస్యంబుగా
నవ నీహార పయో మిళ న్మలయజ స్నానార్ద్రిపర్యంత మై
యివతాళించు విదర్భరాజ తనయా హృద్య స్తనద్వంద్వమున్. 34

వ. అప్పుడు 35

సీ. రంభ విస్రంభ సంరంభంబు దిగనాడె,
మానరోషము పూనె మంజుఘోష.
దఱుకొత్తె మదిఁ దిలోత్తమకు నుత్తలపాటు,
ప్రమ్లోచ ప్రమ్లాన భావ మొందె.
సుర్వశీ సౌభాగ్య గర్వంబు వారివోయె,
హరిణీ సంతాపాగ్ని కరణి యయ్యె.
వంతఁ బానుపుమీఁద వైచె మేను ఘృతాచి,
మేనక సమ్మాన మూన వయ్యె.

తే. నచ్చరలు దక్కఁ గలవార లలసి సొలసి
ప్రాణము ల్తీయ యుక్తిగా ననుమతించి,

రాత్మవల్లభుఁ డింద్రుఁ డయ్యవనినాథ
తనయ వరియింప ధరకుఁ బో దలచుఁ జెలిఁగి. 36

వ. ఇట్లు జంభారి విశ్వంభరాభువనంబునకుం బోవ సముకట్టి కట్టా
యితంబయ్యె. నతనితోడం గూడఁ బావక పరేతరాజ పాశపాణులు
పయనంబు లయిరి; అప్పు డప్సరందరాది బృందారక చతుష్ట
యంబు మున్నాడి ప్రోడలగు వేల్పుఁ జేడియలచేత దమయంతికిం
గానుకలుగా నిగూఢ ప్రకారంబున మందార కుసుమ దామంబులు
మొదలుగా దేవలోకంబునం గల వస్తువులు పంపిరి; యనంత
రంబ. 37

బంగరు విమానమున పయనము

ఆ. ఆ దిక్పాలురు దివ్య కాంచన విమానారూఢు లై సమ్మ దా
పాది వ్యోమ తరంగిణీ లహరికా పర్యంత వాతంబు ప్ర
స్వేదాంభఃపృషతంబులం గముపఁగా శీఘ్రుంబ యేతెంచి రా
హ్లాదం బొప్ప వసుంధరాస్థలి కమర్త్యవ్రాతముల్ గొల్వఁగన్. 38

వ. ఇట్లు గగనంబు డిగ్గి యమరులు సజల జలధర ధ్వాన గంభీరం
బై దూరంబుననుండి వీతెంచు నొక్కక్రమోత యాలకించి, యిది
యేమి ఘోషంబొకో యని యద్దిక్కుఁ గనుఁగొను నప్పుడు
నిస్వన శ్రుతి సహోప యాతం బైన రథంబునందు. 39

ఇంద్రాదులు మార్గమ్మున వలుని గలయుట

ఉ. కాంచిరి నిర్జరేశ్వరు లఖండిత రూప విలాస సంపదన్
వంచిత పంచబాణుఁ డగు వాని సమంచిత సార ధీరతం
గాంచనభూధరంబునకు గాదిలి నెచ్చెలి యైనవాని ని
ర్వంచిత దానశక్తి సురరత్నముఁ బోలెడు వాని నైషధున్. 40

వ. కాంచి వరుణుం డతని తరుణత్వంబునకు నిబిడంబగు జడభూయం
బును, లులాయధ్వజుం డతని రూపధేయంబునకు ధూమలత్వం
బును, వైశ్వానరుం డతని యైశ్వర్యంబునకుం బరితాపంబును,

సుత్రాముం డతని కామనీయకంబునకుం జూపోపమయును నిక్కం
బుగా వహించి. 41

మ. శ్రుతపూర్వం బగు విశ్వమోహన కళా శోభా విశేషంబు సం
మతి నూహింపఁగఁ జాయవాఱుటయుఁ, బ్రేమంబాత్మలోఁ గీలుకో
నితఁడే నైషధుఁడంచు నొండొరులతో నేకాంత మొయ్యోయ్యనా
శతమన్యు ప్రముఖామరుల్ మునుకుచుఁ జర్చించి
రుత్కంఠతోఁ. 42

వ. ఇట్లు విమర్శించుచుండ, 43

తే. విమలతర దివ్య గగనయానములమీఁద,
ధరణిఁ గొలువున్న యా దిగీశ్వరులఁ జూచి
యప్పు డాక్రాంత చిత్తుఁడై యధిప సుతుఁడు
చేరఁ జనుదెంచె నంతంత వేరు డిగ్గి. 44

వ. ఇవ్విధంబున రథంబు డిగ్గి మూర్తం బైన రామణీయక గు
ణాద్వయ వాదంబునుంబోని య మ్మేదినీ రమణుండు సుత్రా
మాది విబుధ రాజ చయంబునకు నభినాదనం బాచరించి ప్రాంజ
లియై పార్శ్వంబున నిలిచియుండె, నయ్యమృతాశు లతనిం
జూచి దమయంతీసురాళంబు లైన యాశయంబులతోఁ బరస్పర
ముఖావలోకనంబులు చేసిరి యప్పుడు వంచనా కపట నాటక
సూత్రధారుం డైన శునాసీరుం డా నృపకుమారున కిట్లనియె. 45

ఇంద్రాదులు దమయంతికడకుఁ దమ దూతగా నలుని బంపుట

సీ. అన్న, యెవ్వరివాఁడ వయ్యఁ నేమమె నీకు
నైషధుం డనుబుద్ధి నాకుఁ బొడమె;
గారాపుఁజెలికాఁడు వీరసేనుఁడు మాకు,
నాతని రేఖ నీ యందుఁ దోఁచె;

నేమికార్యముఁ గోరి యెటు పోవుచున్నాఁడ?
వెపుడు నీచారిత్ర మేము విందుఁ;
మెఱుఁగుదో నీవు మ మ్మిందఱు లెస్సగా?
నెఱుఁగ కుండిన నేమిఁ యెఱిఁగికొనుము;

తే. దండపాణి యితం, డనలుం డతండు,
వరుణుఁ డితఁ, డేను నిర్జరవల్లభుండఁ;
బిండితార్థంబు వినుఁ; మేల పెక్కుమాట?
లర్థు లై వచ్చితిమి మము నాదరింపు. 46

వ. ముహూర్తమాత్రంబున మార్గభేదం బపనయించి కార్య నివేదనం
బొనర్చెదమని పలికి, యభిధాకుశలుండైన య ద్విబుధ నాయకుం
డూరకుండిన. 47

తే. అర్థి యనుపేరు చెవి సోఁకినంతమాత్ర
జాదుకోఁ బులకించె నజ్జనవిభుండు,
ప్రావృషేణ్యపయోధర ప్రభవమైన
గాలి ననిచిన నీపవృక్షంబు వోలె. 48

వ. ఇట్లు సంతపిల్లి భూవల్లభుం డంతర్గతంబున. 49

క. త్రిదశులకును దుర్లభ మై
మదధీనం బయినయట్టి మంచి పదార్థం
బది యెట్టి దొకొ్కఁ? వేగమ
యొదవునొకో యడిగినపుడ యుచితంబునకుఁ? 50

తే. అడిగినప్పుడ యిత్తు నేఁ బ్రాణ మైన
నర్థిమాత్రంబునకు వేడ్క యతిశయిల్ల;
నట్టి యే నింద్రునంతవాఁ డాసపడిన;
నకట యే మిచ్చి పరితోష మందువాఁడ; 51

క. ప్రాణంబుకంటె భీమ
క్షోణీపతనూజమీఁదఁ గూర్మి గలదు; గీ

రాజాధీశ్వరుఁ దయ్యలి
వేఁడి మఁడిఁ గోరెనేని వేగమ యిత్తురా. 52

తే. ఎట్టి యొకొ పీరియభిలాష మెఱుఁగు భంగిఁ
యడుగకయ మున్న యీవి భాగ్యంబు గాదెఁ
వాంఛ నెఱిఁగియు నర్థారి వచన దైన్య
మాత్మ సహాయింపఁ జాలువాఁ డధముదాత. 53

చ. కటికతసంబు మాన్చి, చటు కాకు విడంబముఁ గూర్చి, లజ్జ సం
కటపడఁ జేసి, యట్టిఁ గడుఁ గాఱియపెట్టిన పాతకంబు న
క్కట తలఁగంగఁ జాలునొకొ కాలవిలంబము నాచరించి పి
ప్మటిఁ దదభీప్సితార్థము సమర్పణ సేయు ప్రదాత యెమ్మెయిరా?

చ. కమలము పంక సంకర విగర్హిత, మర్హము గాదు నిల్వఁగాఁ
గమఁటకు, నంచు, నెంతయును గొతుక మిం పెసలార, నర్థి దో
కమలము నిర్మలంబు నతిగాఢవివేకులు తద్విహార స
ద్మముగ నొనర్తు రప్రతిమ దాన కళా కఁనా ధురీణతఁ. 55

ఉ. దాన కళా కలాప సముదంచిత సార వివేక సంపదఁ
మానిత యాచమాన జన మానస వృత్త్యభిపూర్తి బుద్ధి యె
వ్వానికి లే దొకింతయును, వాఁ డొకరుండు ధరంబు ధాత్రికిం;
గానలు గావు; శైలములు గావు, పయోధులు గావు భారముల్. 56

తే. *తలఁప నధమర్ణుఁ డొకఁడు ప్రదానపాత్ర,
మిచట నొక్కటి గొని మీఁద నిచ్చుఁ గోటి;
సుకృత సంపదఁ బారలౌకిక కుసీద
మాసపడువారి కిదియ బేహార మరయ. 57

వ. అని ముహూర్తమాత్రంబు చింతించి యానిషధరాజు ప్రసన్న
ముఖుండై యా బర్హిర్ముఖుల కిట్లనియె. 58

---

* తలఁప నధమర్ణుఁ డొక్క ప్రధానపాత్ర

తే. జన్య జనకంబులకు భేద శంక లేదు:
దేహ మన్నజ; మింపు సందేహ మెద్ది:
మీర లమృతాళు: లమృతంబు మిమ్ము జూడ,
దృప్తిసంపద నొందె మ దీక్షణములు. 59

తే. ఏను జేసిన పుణ్యంబు లెట్టి వొక్కొ:
ఫలిత మయ్యెను మత్పూర్వ పరమ తపము:
లింత కల్యాణ కర మౌనె యాదినంబు:
కౌతుకం బార దర్శింప గంటి మిమ్ము. 60

చ. నలువు దలిర్ప సర్వసహన వ్రత జన్మము లైన కర్మముల్
ఫలితము లయ్యె గావలయు భాగ్యము పెంపున భూతధాత్రికిన్:
లలితము లైన పాదకమలంబుల నెర్చన మాచరింపగా
దలతురె వేల్పులార, ప్రమదంబున మీ, రటు గాక తక్కినన్:

వ. నాయందు మీ రపేక్షించిన ప్రయోజనం బానతిండు: ప్రాణం బైనను ప్రాణాధికంబైనను నది యెట్టిపదార్థం బైన నిచ్చెద: నని నిర్విశంకంబుగా బలికిన యుర్వీశ్వరునకు గీర్వాణవల్లభుం డిట్లనియె. 62

ఉ. "ఓ మిహికాంశు వంశ కల శోదధి కౌస్తుభరత్న, భూపతి
గ్రామణి, యస్మదీయ మగు కాంక్షితము న్ వినుఁ: భీమపుత్రిపై
గామన సేసి వచ్చితిమి: గమ్ము సహాయము మాకు: నిక్క పుం
ప్రేమయు భక్తియుం గృపయుఁ బెంపుగఁ జేయుము దూత
కృత్యము న్. 63

వ. భూమండలంబున రాజనందను లెందఱు లేరుఁ వారివలనం
ప్రయోజనంబేమిఁ దక్కిన గ్రహంబులు గ్రహరాజుం బోల
నేర్చునెఁ యగాధ గుణాంభోధి వగు నీవు సహాయంబుగా మాకు
సాధింపరాని కార్యంబు గలదే: యని పలికిన, 64

తే. బలనిమూదను కపటంపు భాషణములు
విని నృపాలుండు పలికెఁ దద్విధమ గాఁగఁ,

గుటిలబుద్ధుల గెలువంగఁ గుటిలమతియ
యర్హ మగుఁ గాని, నీతి గా దార్జవంబు. 65

వ. "అఖిల భూతాంతర్వర్తనంబుల నెఱింగెదు మీకు నెఱుంగంబడని యర్థంబునుం గలదెఁ యట్టి మీ రివ్విధంబున నానతిచ్చిన నేమి యనం గలదుఁ ఏ నయ్యంగనం గోరి వరియింపం బోవుచున్నాఁడ. నమ్మచ్చెకంటికిం గుంజెనతనం బెట్లు సేయనేర్తుఁ విరహ వేదనా దోదూయమాన మానసుండ నైన యేను మీ రహస్యం బెట్లు రక్షింపనోపుదుఁ మనోరథ పరంపరా సుధారసంబునఁ బరవశుండ నైన నాకు భావగోపనం బెట్లు సిద్ధించుఁ వివిధ రక్షిధి కృతపాలితంబు లైన రాజశుద్ధాంతభవన కక్ష్యాంతరము లేప్ర కారంబునం బ్రవేశింతుఁ బెద్దకాలంబుననుండియు నాయందు విను కలి దద్దయుం గలిగి యున్న యమ్మద్దియతో మీ ప్రసంగం బెబ్బంగిఁ జేయుదుఁ గాన హాస్యకారణం బగునిక్కార్యంబునకు నన్ను భారకుం జేయకుం"డని పలికిన. 66

క. మేలపు మైవడి నగవున
వేలుపులం దోడివారి వీక్షించి మహీ
పాలునితో ని ట్లనియెను
బాలోమీవల్లభుండు ప్రస్ఫుటధీతిఁ. 67

సీ. "ఈమాట లాడకు మిందు వంశ వతంస.
యాడి తప్పఁగ వచ్చు నయ్య నీకుఁ
క్షణ భంగురం బైన సంసారమునకుఁగా
ధర్మంబుఁ గీర్తియుఁ దగునె విడువఁ
నన్వయంబున కాది యగు చందరుఁడువోలె
నకటఁ కళంకి వే లయ్యె దీవుఁ
చిరకాలమున నుపార్జింపఁబడ్డ ప్రసిద్ధి
వేగిఁ బొందగఁ నుపేక్షింప వలదు.

తే. పరుస మైనచింతామణిఁ, బిసరమైన
కామధేనువు, ప్రాపైనకల్పకంబు

నడిగి వైఫల్యమును బొంద రర్థిజనులు;
మిన్నకయ పోదుమే యేము నిన్ను నడిగిఁ 68

చ. అసదృశ దాన వైభవ మహాగుణ ధన్యుని నిన్ను దేవతా
విసరము యాచకత్వమున వేడఁగ వచ్చుట కారణంబుగాఁ
బ్రసవ వికాసమాత్రమునఁ బాండురభావము నొందఁగాక యా
కసము యశోవిహీన మగు కల్పమహీరుహ పంచకంబుచేఁ. 69

ఉ. "అక్షరముల్ పఠించు సమయంబునఁ బాఠము సేయఁ డయ్యెనో?
1పీక్షిత వర్ణ మధ్యమున విస్మృతిఁబొందెనొ?" యంచు. నర్థు లా
శ్రీక్షి యొనర్తు రీక్రియ నభీష్ట ఫల ప్రతిపాదన క్రియా
దక్షుని నిన్నుఁ గూర్చిన యధర్మ 2నికారమున న్నకారముఁ. 70

శా. ఈ యర్థంబు ఘటింపవన్న నృప, నీ కెంతేని మే లయ్యెదుఁ;
ఏ యాశీర్వచనంబులం ద్రిజగతీ మధ్యంబున న్నీ యశ
శ్ఛాయా మండల మిందు కుంద కుముద స్వచ్ఛంబు సంధించు సం
ధాయుక్తిఁ 3శీతి పీత రోహిత హరి ద్వర్ణోపసంహారముఁ. 71

చ. వసుమతి వేయిపాదముల వానికిఁ బుటినచాయపటికిఁ
బటి
విసవిస గాదు కా లొకటి; నిత్యము తండ్రి సుతుండు వోలఁగాఁ
బొసఁగదెఁ దీని కుత్తరము వో యిది, నీ ప్రకట ప్రతాపముం
గసమస దాఁటఁ బోయి యతిశుంజిత నొందె సహస్రపాదుఁడుఁ."

వ. అని యప్పుడు. 73

తే. 'అధిప, మా కిది పురుషార్థ' మనియె వహ్ని;
'ప్రార్థనము చేకొను' మటంచుఁ బలికె జముఁడు;
'రాజ, యనోన్యపకార సంప్రభవ మైన
యశముఁ గైకొనవయ్య సీ:' వనియెఁ బాశి. 74

---

1. విక్షిత 2. వికారము 3. సిత

వేల్పులదూతగా నలుఁడు దమయంతి కడ కేఁగుట

వ. ఇత్తెఱంగునం జాటుగర్భంబు లైన వేల్పుల వాక్య సందర్భంబు లాకర్ణించి వైదర్భీకాముకుం డయ్యుఁను న య్యాదిగర్భేశ్వరుండు తద్దూత్యభారంబు ధరించె, రాజపుంగవు నంగీకారం బెఱింగి దేవత లతని కంతఃపుర ప్రవేశంబున కుచితంబుగాఁ దిరస్కరిణీ విద్య యుపదేశించి, 'పొమ్ము, కార్యసిద్ధి యయ్యెడు' మని వీడు కొల్పిన. 75

ఉ. ఆ పరమోపకార నిధి యప్పుడు వేల్పుల రాయబార మ
న్మోపు వహించి యా దివిజ ముఖ్యుల వీడ్కొని చిత్త వృత్తికిఁ
జూపునకుఁ శతాంగ రథ ఋద్ధికిఁ లక్ష్యముఁ జేసె భూతధా
త్రీ పతి రాజధాని జగతీ రమణీ మణిహారవల్లరిఁ. 76

తే. విరహభారంబుతోన యుర్వీధవుండు
ప్రబలమగు దేవకార్య భారము ధరించె
నౌర్వశిఖితోస జలరాశియంబుపూర
మౌర్వశేయుండు ధరియింపఁ దయ్యె నెట్లు? 77

మ. బలభిద్వహ్ని పరేతరాజవరుణుల్ పర్యుత్సుకత్వంబు సం
ధిలఁ గూర్చుఁదిరి యొండొరుంగదిపి యర్థింద్రప్రదేశంబున
న్నల నాశీక మృణాళ నాళ లతికా నవ్య ప్రణాళీ మిళ
ల్లల నాలాప కథా సు ధానుభవ లీలాలోల చేతస్కు లై. 78

తే. అమ్మహారథు రథము డాయంగ నరిగె.
సత్వరమున విదర్భరాజన్య వీడు,
సార మగు భాగ్యవంతు మనోరథంబు
కార్యసంసిద్ధి వోలె నస్ఖలిత లీల. 79

మ. దమయంతీ సుకుమార పాదకమల ద్వం ద్వార్పణా ధన్య కు
ట్టిమ హర్మ్యం బగు పట్టణం బపుడు గంటిఁ మంటి నం
చెంతయుం

బ్రమదం బంది, దిగీశకార్యఘటనా భారంబు చింతించి దీ
ర్ఘము నుష్ణంబునుగా నొనర్చె ధరణీకాంతుండు నిశ్వాసముల్.

నలుఁడు కుండిన నగరము ప్రవేశించుట

వ. ఇట్లు కుండిననగరంబు చేరంజనుదెంచి, యప్పురుష ప్రకాండుండు వలయునమాత్యాలం దగినవార ల నొక్క రమ్యప్రదేశంబున సైన్యంబు విడియ నియమించి, బ్యందారక సందేశ కార్యంబు నిర్వర్తింపం దలంచి, నసారథికంబగు రథంబు నచ్చోట నిలిపి, యొక్కరుండునుఁ బాదచారంబున నప్పురంబు ప్రవేశించె నప్పుడు. 81

శా. చూడం జూడఁగ దేవతావరమునం జోద్యంబుగా భూమిళృ
చ్చూడా రత్న మదృశ్యఁ డయ్యె నతఁ డచ్చో. నద్భుతం బంద న
వ్వాడం బౌరజనంబులెల్ల 'నితఁడెవ్వాఁడొక్కొ? నేత్రోత్సవం
బైడాయం జనుదెంచె, నంతటను మాయంబయ్యె!' నంచెంతయున్.

వ. ఇట్లంతర్హితుం డై రాజమార్గంబున నిరర్గళవేగంబునం జని యారాజ కుంజరుండు మద కుంజర ఘటా సుందరం బగు రాజ మందిరంబు డాసి. 83

తిరస్కరిణీ విద్యా మహిమవలన నలుఁడదృశ్యుఁడై అంతఃపురమునఁ బ్రవేశించుట

సీ. వంచనమై డాఁగి వర్తించు టిది యేమి
ప్రాభవం బని సిగ్గుపాటు నొందు:
నాయుధహస్తులై యాయితం బైయున్న
రక్షీవర్గముల తీవ్రతకు నవ్వు:
నది యెవ్వ రని ప్రతీహారు లెవ్వరి నన్నఁ,
దన్నుఁగాఁ దలఁచి *చిత్తమున నొదుఁగు:
నెదురుగాఁ జనుదెంచు నిందీవరాక్షుల
కొయ్యనఁ దెరు విచ్చి యోసరిల్లుఁ;

---

* చిత్రముగ

తే. దలఁచి తలఁచి యశీకవైదర్భీ గాంచుఁ;
గాంచి వేల్పుల ప్రియవాచికంబు నొడువు;
నొడివి తనమాట కచ్చెరువడు జనంబు
క్రందు సందడిఁ దెలివొందు రాజసుతుఁడు. 84

వ. ఇవ్విధంబున నేనుంగు మొగసాల గడిచి కక్ష్యాంతరంబులు ప్రవేశించి యంతఃపురంబు సొత్తెంచునప్పుడు. 85

చ. ప్రిదిలిన నీవిఁ గేల సవరించు తలోదరి నోర్తుఁ గాంచి, లోఁ
గదిరిన పాపభీతిఁబడిఁ గన్నులమోడ్పు, నొకళ్లొకళ్లకై
యెదురుగవచ్చివచ్చి యొక యద్దఱు ముద్దియ లొత్తి రవ్విభు
మదగజరాజకుంభముల మచ్చరికించు కుచద్వయంబులన్. 86

వ. మఱియు శుద్ధాంతభవనాంతరంబులఁ జరియించువాఁడు హృదయోత్కంఠాతిరేకంబున. 87

సీ. సమనుభూతానాది సర్గపరంపరా
క్రమకల్పిత సంసర్గమునను,
లలిత కేశీచిత్రఫల కాభివిలిఖిత
ప్రతిమా విలోక నాభ్యాసమునను,
యాస్వాదనీయ విహంగపుంగవ గవీ
హైయంగవీన పానాభిరతిను,
భువనైకమోహ నాద్భుత కంబిరారాతి
కాంబరీ లీలా విడంబమునను,

తే. వివిధ సంకల్ప కల్పనా వేశమునను
కన్నెక్రొక్కారు మెఱుఁగుదీఁగయునుబోలెఁ
బొలిచి యప్పుర యడఁగుపూఁబోణిమూర్తి
నక్కమారుండు నలుసిక్కులందుఁ గాంచు. 88

ఉ. సోరణ గండిమార్గమునఁ జొచ్చిన సన్నవిగాలి యొక్క యం
భోరుహపత్త్రినేత్ర నునుఁబొంకపుఁజన్నులమీఁది సన్నపుం

జీరచెఱంగు వాయగిలఁ జేసిన, విశ్వధరాతలేశ్వరుం
దోర యొనర్చెఁ బాపభయ మొంది నిజాననచంద్రబింబముఁ.

తే. ఇరులు గెలిచిన యంతఃపు రేందుముఖుల
కురులు మరుఁ డనువేటకాఁ డురులు నేసి
మరులు గొలుపంగ లేఁడయ్యె మనుజవిభుని
సరులు లేని దృక్కంజన శౌబికముల. 90

ఉ. 'కష్టపుఁబ్రత్యవాయ మిది గల్గుచు నున్నది మీఁన క్రియా
స్పష్ట విలోకనంబుల: నపాంగపుఁ జూ పనురాగ విక్రియా
పుష్టికరం: బబాహ్య గృహ భూమిఁ బ్రచారము సేయుచోట నా
దృష్టికి మార్గ మొండు గలదే' యని చింత వహించె రా జెదఁ.

తే. రాజ శుద్ధాంత భామినీ రత్న రాజి
దీము గావించి వలరా జధీశు నేసె:
నతనితాల్మికి నది పూజ యయ్యె, నట్ల,
యతనుతూణీరములు పుష్పంబు లౌనొ కావొ: 92

ఉ. చీటికిమాటి కేకపథసీమ మెలంగఁగఁ బాటు గామి శృం
గాటకపీఠి కేఁగెఁ బతి కాంతలసందడి కల్కి: యైన న
ప్పాట వసించి యుండుట యుపాయమె: నాలుగుత్రోవలందునుం
బాటలగంధు లొక్కతయఁ బై కొనివచ్చినఁ జిక్కుఁజిక్కుఁడో: 93

చ. ఉరవడి నేఁగుచోట నొక యుగ్మలి యొల్లెచెఱంగు మేదినీ
శ్వరుని భుజావిభూషణము వజ్రములం దవులంగఁబాతినఁ
వించెను సీవిబంధ, మది విస్మయ మందఁగఁ, దోడిభామినుల్
పరిహసనం బొనర్పఁ, బతి పాపభయంబునఁ గంప మొందఁగఁ.

చ. ఇరువురు నీలనీరజ నిభేక్షణ లించిన వేడ్కతోఁ బర
స్పర మెదిరించి కాంచనపు బంతులఁ దచ్చన వాటు లాడఁగా,
ధరణీపుఁ డద్ధమై చనుడుఁ, దచ్ఛుజదండముఁ దాఁకి మిట్టి వి
ట్టురవడిఁ జెండు గ్రమ్మఁటిన నుబ్బరబోయారి భామినీజనుల్. 95

సీ. చెలువారు క్రొమ్మించు నిలువు టద్దములలోఁ
బ్రతిబింబములు గానఁ బడిన కతన.
పికశామయం బైన సీమాంతరంబునఁ
బాదపద్మంబు లే ర్పడిన కతన,
నలవోకయునుబోలె నాకస్మికం బైన
యంగాంగ సంస్పర్శ మైన కతన,
దిక్పాలు రొసఁగిన దివ్యపుష్పంబుల
బహూలంబు లగు సౌరభముల కతన,

తే. విరహ విశ్రాంతి నొక్కొక్క వేళయందుఁ
గళవళపు వింత భాషలకతన. నప్పు
డెవ్వఁడో యొక్క మాయావి యేఁగుదెంచె
నంతిపురమున కని లోఁగి రబ్జముఖులు. 96

నలుఁడు దమయంతీ ప్రాసాదమున ప్రవేశించుట

వ. ఇవ్విధంబునం బరస్త్రీ పరాఙ్ముఖుండును జగన్మోహనాకారుండును నగు నా రాజకుమారుండు శుద్ధాంత కాంతా మధ్యంబున నిర్వి కారుం డయి చరించుచు, నుపకారికా భవనంబులు గడచి, యెద నెడం జంద్రకాంత వేదికా విటంకంబుల విశ్రమించుచుఁ, బ్రబోధ మోహ శబలితంబగు చిత్తంబుతో విరహ వేదనా భరంబునం దూఁగాడుచుం, బాదచారంబున ననతిదూరం బరిగి, యభ్రంకషం బును, బ్రతోళీ రత్న వేదికా మధ్యా ధ్యాసీన సిద్ధ గంధర్వాంగనా ప్రవర్తిత సంగీతకంబును, దార హార గుంభన వ్యాపార పారంగత శంభళీ నికాయంబును, బంచశర లేఖ లేఖన వియాత దూతి కానీత కేతకీ గర్భ పలాశంబును, గమల *కహ్లారబిస కిసలయ ప్రభూన నానా శిరోవ ద్రవ్యసమానయన సత్వర సంచారికా జనాసార సంకులంబును నగు దమయంతీ ప్రాసా 97
దంబు డాయం జనియె నచ్చట.

---

* కల్హార

ఉ. లేమ యొకర్తు వేడుక నళిక నళీ కరణంబు జాతిగా
బూమియ దాను బన్నుకొని పోకలఁ బోవుచు నుండఁగా, మృషా
భీమభవీభవంతి యయి బింబఫలాధర యోర్తు, పార్థివ
గ్రామణీ చూడ, దానిమెడ గ్రక్కున వైచె మధూక దామముగా. 98

తే. వ్రావె నొక్కఁ లతాంగి క్రొవ్వాఁడి గోర
వర్ణములు దోడుతో మషీ వర్ణములుగఁ
బసిఁడి గేదంగి తీకునఁ బ్రస్ఫుటముగ
మదనలేఖంబు నర్మ మర్మంబు మెఱయ. 99

తే. చంద్ర రజమున నొక పూర్ణచంద్రవదన
చంద్ర మండల తిలకంబు సఖికిఁ దీర్చెఁ
జంద్రశాలా శిలా ప్రదేశంబునందు
నావహిల్లంగ నపుడు చంద్రానవస్థ, 100

తే. *మహిళ. లావణ్యవార్ధిలో మదనుఁ దెక్కఁ
కప్పురపుజోగుఁ గంటిమి కంటి, మనుచు,
నర్మగర్భంబుగా నొక్కఁ నలినవదన
పొగడె సఖిచంటిమీఁది యొప్పుల నఖంబు. 101

ఉ. భావము పల్లవింప నొకపంకజలోచన వ్రావె నొక్కఁల
జ్జావతి మించు గుబ్బ వలిచన్నులపై మకరీకలాపముగా,
వావిరిఁ గమ్మ నీరు మృగనాభి రసంబున మేళవించి యే
కావళి నాకసింధువున కన్యయలీల ఘటించునట్లుగాఁ. 102

క. సారె యదె పొడువు మని యొక
సారె యొకతె యషకేళి సమయంబున ని
చ్చారతి నొకతెకుఁ జెప్పిన,
సారె కనకపంజరమున సాధ్వస మందెఁ. 103

ఉ. 'వీఁడె నలుండు విశ్వపృథివీ వల యైక విభుండు వచ్చుచు
న్నాఁడ'ని భీమభూమిపతినందన నూఅడిలంగఁ బల్కఁ పూఁ

---

* మహిత

బోడుల మాట నేర్చికొని ప్రోది ఱుకాంగన యట్ల పల్కినఁ.
జేడిది నన్ను నేక్రియ నెఱింగెనొకో యని యెంచె నాత్మలోఁ.

తే. అంబుజానన కొల్వ్యాకూటంబునందుఁ
గగనకలహంస శాబ కాకార మైన
విడియపుం బెట్టెఁ జూచి యయ్వీధవుండు
దలఁచెఁ దనకూర్మి దూతఁ జిత్తంబులోన. 105

వలునకు దమయంతీ సందర్శనము

వ. ఇట్లు కన్యాంతఃపురంబుఁ బ్రవేశించి దమయంతీ సభా భవన
ద్వారంబు సేరం జనుదెంచి యొక్క పసిండియరంగుమీఁదఁ
గూర్చుండె; నప్పు డబ్జాలికా రత్నంబు జనసీ ప్రయత్నంబునం
దత్సమీపంబున కరుగుటయును స్వయంవర కల్యాణ మహోత్స
వంబు సంపాదింపంబడుటయు శోభ నారంభ సంభ్రమంబులవలన
నెఱింగినవాఁడు గావున నయ్యంభోరుహాక్షి సమాగమంబు
నపేక్షించుచుండె, నప్పుడు. 106

తే. అనుఁగుఁదల్లికి వందనం బాచరించి,
వరుస నిలువేల్పులకు మ్రొక్కి, వలను మిగుల
బ్రాహ్మణులచేత దీవెనల్ వడసి, పుణ్య
ధామ లిచ్చు హేమాక్షితప్రతిఁ దాల్చి. 107

ఉ. తల్లి మనఃప్రసాద సహితంబుగ నిచ్చిన పుష్పదామమున్
బల్లవ పాటలం బయిన పాణి సరోజమునన్ ధరించి, యా
యల్లక తీవ్ర సంజ్వర భరాలస కోమల గాత్ర వల్లియై
యల్లన నేఁగుదెంచు కమలాననఁ జూచె విభుండు దవ్వులన్. 108

వ. ఇట్లు వీక్షించి నిషధాధ్యక్షుండు సాక్షాత్కరించిన మదన సామ్రాజ్య
లక్ష్మియుంబోని యా ధవళాక్షి సమక్షంబు చేరం జనియె
నప్పుడు. 109

ఉ. ఎంతయు డాయ నేఁగియు మహీశుఁ డెఱుంగఁగ నేరఁ డయ్యె వి
భ్రాంతి విదర్భరా డ్దుహితృ పంక్తుల లోన మృగాక్షి నప్పుఁ డ
య్యింతి యెఱుంగ దయ్యె దిగధీశ చతుష్టయ దత్త శాంబరీ
ధ్వాంత నిగూఢుఁ డైన వసుధాధవునిఁ నికటస్థలంబునఁ. 110

తే. అతివ విభ్రాంతి వీక్షితుం డైన నృపతి
కంఠమున వైచెఁ జేతిచెంగలువ దండ;
యది నిజంబుగ నికటస్థుఁ డయిన విభుని
యణుత సంలగ్న మయ్యె నత్యద్భుతముగ. 111

తే. వాసనా దృష్ట యగు కాంత వైచినట్టి
బొందు నిజ మయ్యె నని చోద్య మందె రాజు;
తాను వైచిన కహ్లార దామకంబు
మాయ మగుటయుఁ దరుణి విస్మయము నొందె. 112

తే. ఒక్కచో నుండియును బాసి యున్న భంగి
భ్రాంతి నన్యోన్య మీక్షించి పతియు సతియుఁ
జేరి మిథ్యా పరస్ప రాశ్లేష కలన
సత్య పరిరంభ ఖేలనాసక్తులైరి. 113

ఁ. అంభోజానన భూమిపాలకునిచే నాశ్లిష్ట యయ్యు న్మదిఁ
సంభావింప దతం డదృశ్యఁ డగుటఁ సత్యోపగూహాంబుగా;
స్తంభావిష్కృతి వైరసేనియును వైదర్భిఁ గ్రహింపంగఁ బ్ర
రంభంబుం దగఁ జేయ నించుకయు నేరం డయ్యె నీక్షించియుఁ.

చ. మొదల శరీర సంగమ సముద్గత సత్య మతి ప్రకాశతఁ.
బిదప నభీక సంవి దుపబృంహిత బాధతఁ, బొంది యిద్దఱుం
బదపడి యంతరంగములఁ బ్రత్యయ మొందర యించుకేనియుఁ
గదిసి యొకళ్లొకళ్ల నితి గౌఁగిటఁ జేర్చియునుం బ్రముగ్ధతఁ. 115

ఉ. ఆరతి టోటికిఁ నిభున కప్డు మనంబుల విభ్రలంభ శృం
గార మొకళ్లొకళ్ల యితి గౌఁగిటఁ బుట్టిన నిందువేడ్కచే

టోరన నారఁగూరి మతి పొంగె, ఘృతం బితిమాత్రఁ బోసినఁ
గూరికి గూర్కొయషిణము గొబ్బున మండిన దీపమో యనఁ.116

వ. ఇవ్విధంబున సంయోగ వియోగంబులవలన బోధ మోహంబులు వహించుచు, నవ్వితారోహ హృదయ నిర్విశేషం బగు సఖీజనంబు మెల్ల మెల్లనఁ దోడ్కొని పోవ, నిజ సభా భవనంబునకు నెట్ట కేలకుం జనియె; ధరాధీశ్వరుండును ధారావాహిక జ్ఞానప్రవాహంబునం దేలియాడుచు నంతనంతఁ గాంతారత్నంబుఁ గదియ నేతెంచె; నట్లు కొలువుకూటంబుఁ జొచ్చి యబ్బోటి హాటకపీఠం బలంకరించి సఖీ పరివార పరివృత యై తారకా గణ పరి వృత యగు చంద్రరేఖయుం బోలెఁ బొలుపారె; నాసమయంబున. 117

ఉ. భావముఁ జూడఁగోరి యొక పార్శ్వమునఁ దమయంతిఁ జేరి భా
తీవ్రరుఁడుండె కాంబరి ధరించియ భీమసుతావినోద సం
భావనకై సఖీజనులు పన్నినయాత్మ మనోజ్ఞ పుంస్త్వరూ
పావళిలో నికాకృతి బయల్పడకుండఁగ రత్నవేదికఁ. 118

వేల్పుల దూతికలు దమయంతిని దర్శించుట

వ. ఇవ్విధంబున నబ్బాల పేరోలగం బున్నసమయంబునందుఁ బ్రతీహారి యేతెంచి, యిం ద్రాగ్ని యమ వరుణులు పుత్తెంచిన దూతికలు మందిర ద్వారంబున నున్నవా రని విన్నపంబు చేసి, తదనుమతి వడసి, ప్రవేశింపఁ జేయుటయు; నాసందేశహారిణులు మందమంద గమనంబున నాత్రైలోక్య సుందరిం జేరంజనుదెంచి సముచిత సత్కారంబులు వడసి సఖీనిర్దిష్టంబు లగు మణిమయాసనంబులందుఁ గూర్చుండి; రాసంచారికాచతుష్టయంబునందు విస్పష్ట మధురాలాపయు నర్మోక్తి నిపుణయు నింగితాకార చేష్టా వివేక విశారదయునుం బుంవత్ర్ప గల్భయు నగు జంభా గారాపు శంభీ హస్తాంభోరుహంబులు మోడ్చి యిట్లనియె. 119

ఇంద్ర దూతిక హితోక్తి

సీ. "అవధారు దేవి, దివ్యకిరీట కోటి సం
దానిత వికచ మందార దామ
సందోహ మకరంద బిందు ధారా ధౌత
సందీప్త చరణారవిందుఁ డైన
సంక్రందనుండు నా స్వామి; న న్నాయింద్రు
గారాబు సంచారిఁ గా నెఱుంగు;
పాలింద్ల కొత్తుగాఁ బరిరంభణము సేసి
యడిగె నీసేమ మ య్యమర విభుఁడు;

తే. పారిజాతక మాల్యం బుపాయనముగ
నముచి దమనుండు పు త్తెంచి నాఁడు, నీకుఁ;
గైకొనుము దీని."- నని యిచ్చె నాకవనిత
పూర్ణ చంద్ర ని భాస్య క ప్పూవుదండ. 120

వ. ఇట్లు కనక కదళీ పలాళ గర్భగతం బై నిర్భ రామోద మధురం
బగు దివ్యదామం బయ్యాదిగర్భేశ్వరికి సమర్పించి యిట్లనియె. 121

ఉ. "చంచలనేత్ర, దివ్య లిపి సంతతి భూజనముల్ పఠింప లే
రంచును మానేఁ గాని, నఖ రాగ్రమునన్ లిఖియించి నీకుఁ బు
త్తెంచుఁ జుమీ మహేంద్రుఁడు మదీయ కరంబున దేవతా వనీ
కాంచన కేశకీ కుసుమ గర్భ దళంబునఁ గార్యపద్ధతుల్. 122

తే. తెఱవ, యిన్నాళ్లు నడుగఁ బు త్తేఁడు నిన్ను,
నెరయ నిది తప్పుగాదెఁ; సంవరణ వేళఁ
గట్టు మమరేంద్రు కంఠంబుఁ గప్పురంపుఁ
బలుకు లెడఁబెట్టి కట్టిన యలరుదండ. 123

చ. భువనములందు నెల్లఁ గడుఁ బూజ్యము నాకము, నాకభూమిలో
[illegible]లు ప్రాభవాధికులు, దివ్యకదంబములోఁ బులోమజా
[illegible]డు శ్రేణ్యుఁ డానముచిదర్పహరుండు దృఢానురాగుఁ డై
[illegible]న్వరింప మది నువ్విళులూ రెడు, నెట్టిధన్యవో; 124

శా. ఏ లోకంబునకై మహా క్రతుశతం బేకాగ్రతం జేసినాఁ,
డా లోకంబు నలంకరించుటకు ని న్నర్థించె జంభారి; నీ
వా లేఖర్షభు నాజ్ఞ పేయఁ దగదే యబ్జాక్షి మైకోలుమై?
నా లస్యంబునఁ బోలె నైన నొకమా ఱల్లార్పు భూవల్లరిన్. 125

సీ. నందనోద్యాన మందారక చ్ఛాయల
విశ్రమింపఁగ నీకు వేడ్కగాదె?
మందాకినీ పాండు మహిత సైకతములఁ
గ్రీడ సల్పఁగ నీకుఁ బ్రియము గాదె?
దుగ్ధాబ్ధికన్యక *తోడికోడలు గాఁగ
నొరిమమై నుంట నీ కొవ్వు గాదె?
మధుకైటభారాతి మఱఁది రమ్మని పిల్చి
పని గొంట నీకుఁ బ్రాభవము గాదె?

తే. మూఁడుసంధ్యల నీచేత మ్రొక్కఁ గొందు
రెవ్వ రిటఁ దొల్లి, యీవేల్పు లెల్ల నీకు
నర్థి మ్రొక్కంగ మునికి భాగ్యంబు గాదె?
యేల సందేహ మమరేంద్రు నేలికొనుము. 126

ఉ. అద్దివిజాధినాయకుని యానతి సేయుము; చిత్తవృత్తి నొం
దెద్దియునుం దలంపకు; మహీన పరాక్రమ నీతిశాలి నీ
ముద్దు మఱంది కుట్టి హరి మోసలఁ గార్యభరంబు దీర్పఁగా,
గద్దియమీఁద నుండి త్రిజగంబులు నేలికొనంగ నొల్లదే?" 127

వ. అనిన విని యక్కన్నియ మిన్నకుండె; నప్పుడా పేరోలగంబున
నున్న బోటి కత్తియ 'లిదియుత్తమకార్యం' బనువారును, 'నీ
ప్రయోజనంబునకు విచారింపం బనిలే' దనువారును, 'దీనికిం
దగిన యుత్తరం బంగీకారంబ' యను వారును నై, తమ
లోన గుజగుజలం బోవుచుండిరి; యనంతరంబ మందస్మిత
సుందరవదనారవింద యగు భీమనందన హస్తారవిందంబులు

---

* కోటికోడలు....నుండ పీఠ్యగాది.

మోడ్చి. సంక్రందనుం దలంచి వందనం బాచరించి. త త్సందేశ
హారిణిం గనుంగొని యి ట్లనియె. 128

ఇంద్ర దూతికకు దమయంతి ప్రత్యుత్తరము

తే. వేదములు నాల్గు వేవేల విధుల౯ బొగడ,
మనము వొగడెడువార మే యనిమిషేంద్రు?
వేఁడికొనియెద౯ జికురాకు౯బోఁడి నిన్ను,
హరి గుణ స్తుతి సాహసిక్యంబు మాను. 129

సీ. స్రుతి నుతింపఁగ నీవు నుతియించెదే యింద్రు?
నతివ, యీసాహసిక్యంబు మాను:
సకలాత్మసాక్షికి శతమన్యునకు వేఱు
చెప్పంగ వలయునే చిత్తవృత్తి?
హరియాజ్ఞ లక్షించి యక్ష రోచ్చార పా
రుష్య భారమున కోరుచునె జిహ్వ?
సంక్రందనుని దివ్య సందేశవాక్యంబు
ధరియింతు మౌళి బూదండ౯ బోలె.

తే. రాజు నాఁగ విజ్ఞాన సంప్రభువుఁ డైన
జిష్ణునకు నేను బరిచర్య సేయగలను,
మున్నె నలునకు న న్నిచ్చు కొన్నదాన,
నింక నొరునకు నెబ్బంగి నిత్తుఁ జెపుమా. 130

తే. నలుని వరియింపఁ గోరెడు నాకు నిప్పు
డింద్రుపలుకు లయుక్తంబు లింపు గావు:
కామసుఖములు నిర్వాణ కామ మతికిఁ
గరము రుచియింపకునికి యుక్తంబుగాదె. 131

మ. ఇల వర్షంబులలోన భారతము భూయిష్ఠంబు నాల్గాశ్రమం
బులలోనఁ గృహమేధి యాశ్రమమునుం బోలెం: బయోజాక్షి, యి

చ్చలఁ గావించెద భర్తృ భక్తి గరిమఁ శర్మోర్మి కిర్మీర వి
ర్మల ధర్మాగమ మర్మ నర్మ సఖ సమ్యక్కర్మ కాండంబులఁ.

ఉ. శర్మమె కాని, య వ్విబుధ సద్మమునందుఁ దలంచి చూడఁగా
ధర్మము సేయ లే; దిచట ధర్మము సేయఁగ, నిర్వికంకతఁ
శర్మము నొందనుం, గలదు; శర్మము ధర్మముఁ గాంచు టొప్పునో,
శర్మముఁ గాంచుటొప్పునొ, విచారము సేయుము నెమ్మనంబునఁ.

క. ఇందుండి యూర్ధ్వ గతియును
నందుండి యధోగతియును నవసానమునఁ
బొందును సజ్జను; డిందును
నందును గల వాసి చూడుమా దెందమునఁ. 134

ఉ. ఆతత మైన కర్మగతి నాయువు పీడ్కొను నప్పు డాత్మలోఁ
గౌతుక మావహించునది గావున నాక సుఖం బపథ్య; మా
పాత సుఖోన్ముఖుం డయిన పంచజనుండు భజించు దానిఁ గా
మాతురతాతిరేకమున; నార్యుల కింపవుఁ దత్ప్రకారముల్. 135

వ. అని పలికి యింద్ర దూతికా వాక్యంబులకు మనసు వెట్టిన టోటి
కత్తియలతలం పెఱింగి వారివదనంబులు వీక్షించి యిట్లనియె. 136

తే. మీకలం పే నెఱింగుదు, మిన్నకుండుఁ
డంబుజాననలార, యాయాస ముడిగి;
యే ననాది సంచారిణి యైన యాత్మ
హేతు పంక్తికి విధికి నధీన బుద్ధి. 137

క. నియతి యచేతన; మఖిలము.
నియతిపరాధీన; మిట్టినిజ మెఱిఁగినచో
నియతివళు న్నియమించుట
నియతి గుఱిచి గర్వాసేఁత నిష్ఫల మరయఁ. 138

క. లోకంబున నాకీటం
బాకైటభవైరి యొల్ల యాత్మలకు నధీ

ష్టాకాంక్షి యొక్కచందమ
యీకీలెఱిఁగంగ వలదె హృదయములోనఁ: 139

తే. కొన్నిజీవులు చిదిపి తా ల్గొతీకి బ్రతుకు:
కొన్ని నను సోఁగ వెన్నెలల్ గ్రోలి పొదలు:
భిన్నరుచు లైనవానికిఁ బ్రీతి సరియ:
తగవు గా దిందులో నేకతరవిగర్హ్యా. 140

తే. అగ్రమార్గ జాగ్ర న్నిథృ తాప దంధు
బంధు సంరక్షణము పాడి బాంధవులకు:
నైనకార్యంబు గాని కార్యంబు దెలిసి,
యాడుఁడా: యేను మీమాట కడ్డ మాడ. 141

వ. ఆని సఖుల నెల్ల నివారించి పురుహూత దూతికం గనుంగొని మతీయ విట్లనియె. 142

ఉ. స్వర్పతి చిత్తవృత్తి గలుషత్వము నొందునొ య న్నయంబు నా కేర్పడ లేదు, విన్మ్ర దివిజేశ్వర దూతిక, సప్తతంతు భా గార్పణ మాచరించి కర మాదరణంబున నేను రాజ కం దర్పుఁడు నైషధాధిపుఁడుఁ దన్ను నుపాప్తి యొనర్పఁ జాలుట్ట.

చ. తన హృద యాధినాయకునిఁ దక్కఁగఁ దక్కొరు సన్నుతింపఁగా వినుట సతీవ్రతంబునకు విగ్రహ: మిట్టిది ధర్మశాస్త్ర వా సన: యటు గాన, నో దివిజ శంభరి, యిం కితఁ బట్టి నీకు మీ యనిమిషరాజుపాదముల యాన సుమీ మతి యేమి వల్కినఁ.

వ. అని తెగనాడి యచ్చేడియ సముచిత ప్రకారంబున విదౌజసుని దూతికను వీడు కొల్పె, నగ్నియమవరుణుల సంచారికలునుఁ దమ తమకు నదియ యుత్తరంబుగాఁ గైకొని య య్యుత్తమాంగనం దగిన తెఱంగున నామంత్రణంబు చేసి చనిరి, యంతర్హితుండైన ధరణీకాంతుం డావృత్తాంతంబంతయు నెఱింగి సంతోష భరితాంత: కరణుండై యక్కాంతారత్నంబునుం గనుంగొనియె, నప్పుడు.

నలుఁడు దమయంతి సోయగమును చికురాదిపద
నభాంతముగఁ బ్రస్తుతించుట

తే. ముదిత క్రొమ్మేని కాంతిలో మునిఁగె మొదల.
నంత నానంద రస వార్ధియందుఁ దేలెఁ.
బిదప సమ్మోద బాష్పాంబు బిందు ధార
యందు నవగాహనము చేసె నధిప దృష్టి. 146

తే. మానవతి మూర్తి యాపాదమస్తకముగఁ
దివుట వీక్షించి నిషధ పృథ్వీ కళత్రుఁ
డపుడు బ్రహ్మాద్వయ ప్రమో దాతిశాయి
మస్మ థాద్వైత సుఖ వార్ధి మగ్నుఁ డయ్యె. 147

చ. సుదతి ముఖేందు మండలము సొంపున రాగ ర సాంబురా శి య
భ్యుదయముఁ బొంది యెంతయును నుబ్బున వేల నతిక్రమిం
చుచుఁ.
మదిఁ గడు భీతిఁ బొందిన క్రమంబున భూవరు దృష్టి సేరె న
మ్మదగజరాజయాన కుచ మండల తుంగ మహీధ్రశృంగముఁ.

చ. మగువ ముఖేందువం దమృత మధ్యమునఁ ముసుఁగంగఁ
బాతియో,
మగువ కుచద్వయంబు నడుమం బడి రాయడి దందసిల్లి యో,
మగువ గభీర నాభి బిల మార్గముఁ దూతీ పరిభ్రమించియో,
సొగపున రాజనందనుని చూపులు నిల్చెఁ దదంతరంబులఁ. 149

ఉ. కాంత మెఱుంగుఁ జన్నులకుఁ గ్రమ్మఱ క్రమ్మఱ వచ్చుచుండె నం
గాంతర సన్నివేశములకై యటు లేఁగియు నేఁగలేక భూ
కాంతునిదృష్టి: దిగ్భ్రమము గైకొనఁబోలి బలే తదీయ ప
ర్యంతమునం దలందిన కురంగమదం బను చిమ్మచీఁకటిఁ 150

క. రమణీనితంబ చక్ర
భ్రమణంబునఁ జిట్టఁ దిరిగి పడఁబాతియొ భూ

రమణుని చూపు పరిష్వం
గ మొనర్చెఁ దదూరు కదళికా స్తంభములఁ. 151

ఉ. 'నేత్రమ నేను, జీరయను నేత్రమ: చీరకు నాశ్రయింపఁగాఁ
దాత్రత గల్గె, నాకు నిటఁ దాత్రత లే,' దని నామసామ్యవై
చిత్రి కతంబునఁ బలిమిఁ జేకొనినట్టులు రాజుదృష్టి యా
క్షత్త్రియకన్య చారు కటి చక్రము నూరు యుగంబు దూకొనెఁ. 152

వ. ఇత్తెఱంగున సఖీ పరివార పరివృత యగు నక్కాంతం గనుం
గొని, యంతర్గతంబున. 153

క. *వితత ప్రతి ప్రతీకా
ద్భుత రూప విలాస విభవ భూషిత యగు నీ
రతిబోఁటి తేటపఱుచుఁ
జతురానన హస్త శిల్ప చాతుర్యంబుఁ. 154

తే. యౌవ నాంభోధ రోద్భూత హావ భావ
వారి ధా రాభిపూర్ణ శృంగార సరసి
యబ్జభవ సృష్టివిద్యా రహస్య భూమి
నిఖిలలావణ్యసీమ యీ సీరజాక్షి. 155

తే. సాటి జంబేటి జంబాల జాలమునకుఁ,
బాటి నూత్న హరిద్రా విభంగమునకుఁ,
దరము సౌదామనీ దామ ధామమునకుఁ,
గరముఁ బొలుపొందు దీని యంగముల కాంతి. 156

ఉ. చంచలనేత్ర మేని నునుఁజాయకు సాటి యొనర్పఁగాఁ దగుఁ
గాంచన కేతకీ కుసుమ గర్భ దళంబులు ధూళి బ్రుంగవే;
నంచిత భీతి వీ సరసిజాక్షి తనుద్యుతి కోడి గాదె సే
వించెను వారిదుర్గ మరవింద వరాటక చక్రవాళముల్. 157

---

* వితకాప్రతి; వితకాప్రతిమాకారా

తే. ఇంద్రుఁ డింతికి రక్షగా నిడఁగఁబోలు
నాభరణ వజ్రమూర్తి వజ్రాయుధంబు;
నతఁడ యంతటఁ బోక బాణాసనంబు
నిఖిల మణిదీప్తి యనుపేర నిలుపఁబోలు. 158

తే. నెమలి పింఛంబుతోడ నీ రమణి వేణి
చెలిమి సేయుటఁ బగ గొంట దెలియ నరిది;
యందుఁ బువ్వులఁ బూజించి నట్టి తెఱఁగు
నర్ధచంద్ర ప్రహార చిహ్నములుఁ గలిమి. 159

తే. అలక తిమిరాభిదృశ్య ఫా లార్ధచంద్ర
మెలఁత యది కృష్ణపక్షమీ త్రియామ;
దీని ప్రాపున నేల సాధింపకుండు
విషమబాణుండు త్రిజగతీ విజయ సిద్ధి; 160

తే. హరుని కోపాగ్నిఁ బొగచూరి మరుని చాప
మసిత కేసర పరివేషమైననాఁడు
హృదయమోహన శక్తి నీయిందువదన
యంచిత భ్రూలతా రేఖ కైనయుపమ. 161

తే. సాయకంబులు మూఁటి ము జ్జగము గెలువఁ
బాలు పెట్టి. శేషించిన బాణయుగళి
మదనుఁ డేత ద్దృగంభోజ పదమునందు
గౌరవం బొప్పఁ బట్టంబు గట్టఁబోలు. 162

శే. అతివ ముష్టి ప్రతిగ్రహా ర్హావలగ్న.
సందియము లేదు. వలరాజు చాపయష్టి;
యట్లు గాకున్నఁ గురియంగ నెట్లు నేర్చుఁ
బ్రకృతి కాత కటాక్ష నారాచ వృష్టి; 163

తే. చల దింద్రనీల గోళా
మల కోమల తార తార మండలములు ప

*క్ష్మలము లుపాంత శ్వేతం
బులు చపలము లౌర మెఱుఁగుఁ బోఁడి నయనముల్. 164

మ. దళ దిందీవర కాంతిఁ బించష దళత్వ క్పాటనానంత రో
జ్జ్వల రంభా తరు గర్భ సంపుట లస చ్ఛాయా కలాపంబుతోఁ
గలయం గూర్చి చతుర్ముఖుం డొనరించెం గాఁబోలు నాకర్ణ శ
ష్కులి కాపాంగక మైన యీ చిగురుటాకుంబోఁడి నేత్రద్వయిన్.

చ కలువలనుం జకోరములఁ గారుమెఱుంగుల గండుమీల వె
న్నెలలను దమ్మిఁదేకులను నిర్మల మౌక్తిక రత్న శక్తులం
దలఁచి పయోజగర్భుఁడు సుధా రస ధారలు రెంటిలో విసం
బులుఁ జిలికించి చేసెనొకొ పొల్పొసలారఁగ దీనినేత్రముల్. 166

తే. శ్రవణ పుట కూప వినిపాత సాధ్వసమున
నిగిడి యవ్వలి కటు పోక నిల్చెఁగాక,
యధిక చపల స్వభావంబు లైన యట్టి
దీవికన్నులు దలచుట్టుఁ దిరిగి రావె! 167

క. కేదారములో శిర
ప్రాదుర్భావమునఁ జచ్చి పడపిన యురు పు
ణ్యోదయమునఁనొకొ యీ భా
తోదరికిం గన్ను లగుచు నున్నవి దమ్ముల్. 168

తే. త్రిభువన వ్యస్త సాయక త్రితయుఁ డైన
మరుని తిలపుష్ప తూణ మీ మగువ ముక్కు
మానిత శ్వాస నవ సౌర భానుమేయ
పుష్పమయ బాణయుగభిపూర్ణ మగుట. 169

సీ. నిబిడ శైశవ యౌవనీయ సంధ్యాభో,
యానన చంద్ర బిం బామృతంబు,
లప నామృతాంశు బాల ప్రభా జాలంబు,
బంధుజీవ లతాంత బాంధవంబు,

---

* క్ష్మలములు ప్రాంత, ప్రాంత

పరిపక్వ బింబికా ఫల విడంబన ముద్ర.
విద్రుమ ద్రుమ లతా వినిమయంబు.
మదన నారాచ కోమల హ్రైంగుళ చ్ఛాయ
యస్మ న్మనోనురా గాంకురంబు,

తే. మహిత లావణ్య గుణ జాయమాన బహుళ
మాధురీ చిత్ర శోభా సమన్వితంబు,
ప్రార్థనా కల్పపాదప ప్రాజ్యఫలము.
తియ్య పూఁదేవియలక్రోవి దీనిమోవి. 170

ఉ. భాసురమధ్యరేఖ కిరు పక్కెయలందును మోవి కించి దు
చ్ఛ్వాసము నొంది యున్నయది చంద్ర నిభాస్యకు; నే నొకప్డు ని
ద్రా సమయంబులం గలల రాకల నీకలకంఠీ గూడి వ
క్త్రీసవ మాని యాని దళ నాంకుర మొ త్తఁ గదా ర సోద్ధతిఁ. 171

ఉ. ఈ గజరాజగామిని మ దేత దయోగ భర ప్రభూత మూ
ర్ఛా గత ఖేద రాత్రి సమ యావధి భూత విభాత సంధ్య. కా
లాగరు చిత్ర కాంధతమ సాంశ సమన్విత. జంభవైరి కా
ష్ఠాగత రాగ కర్తి. ప్రకట ద్విజ సేవిత యౌట చిత్రమేఁ 172

ఉ. ఈ యెలదీఁగఁబోణి కృప యేర్పడఁగాఁ దనలేఁతనవ్వుతో
వేయవ పా లపాంగముల వెంటఁ బ్రసాదము చేసిన. న్నికా
నాయకుఁ డెంతయుం బ్రియమునం గయికోఁ దొకొ నాల్గుదిక్కులం
బ్రాయపుఁ జంద్రికల్ వడసి పాఱఁగ వైచుచు నప్పదార్థముఁ; 173

తే. దాడిమీ పక్వ ఫల బీజ తతుల గెలిచి.
దంత కురువింద పంక్తి యీతరుణి కమరు.
సాంధ్యశీతాంశు మండల స్యందమాన
నవ సుధారస బిందు బృందంబు వోలె. 174

తే. మాటి కుద్వేగ రా గాది మార్జనమున
నతివిశుద్ధంబు లయిన దంతాంకురములు

విమల ముక్తావళీ సమానములు దాల్చి
వీ సరోజాక్షి ముఖ పద్మ కేసరములు. 175

తే. వర శిరీష ప్రసూన కేసర శిఖాగ్ర
పేలవంబుగ మేను గల్పించి ధాత,
కలిత సుకుమార సర్గ ప్రకర్షఁ దగుచు,
నిలిపె మార్దవ మీయింతిపలుకులందు. 176

ఉ. పచ్చని వృక్షవాటికల పండుల భిక్ష భుజించి నిచ్చలుఁ
వచ్చి పఠింపఁ బోలుఁ బ్రతివారము *గోకిల బ్రహ్మచారి పెం
పచ్చుపడంగ నీ సరసిజాక్షి ముఖద్విజరాజు నొద్ద వా
విచ్చి లస త్ప్రసూన శర వేద రహస్యము లైన పల్కులఁ. 177

శే. దీని కంఠంబునందు వాగ్దేవి యుండి,
వీణ మొరయించుచున్నది వీను లలర,
నదియ ముఖమున వాగ్భావ మాశ్రయించి,
యమృత ధారా ప్రవాహ రూపముగ నిల్చె. 178

శే. అబ్జగర్భుండు సుషమా సమాప్తియందు
నెత్తి చూడంగఁ బోలు నీ యింతివదన;
మంగుళీ యంత్రణ క్రియా భంగి నమరెఁ,
జిబుకమునయందు నా నిమ్న సీమ సంధి. 179

క. కమ లాధిరాజ్య పదవీ
నమధిష్ఠిత మీవధూటి చారు ముఖాంభో
జము; మఱి యటు గాదే నే
నిమిత్తమున వేవ సేయు నేత్రాంబుజముల్? 180

చ. కమలము తండ్రి యైన యుదకంబుఁ, గళానిధి మిత్రి యైన య
ద్దమును, నహర్నిశంబు నుపధావన సేసి వహించెనో సుమీ
క్రమమున నీ వధూమణి ముఖ ప్రతిబింబ విలాస సంపదఁ
నముచిత లీల యాచితక చారు విభూషణ రాజి కైవడిఁ. 181

---

* కోయిల బ్రహ్మచారి

సీ. రాహా దంష్ట్రాంకుర క్రకచ ఘాతంబుల
నొక్కొక్కపరి నొప్పి నొంద కున్నఁ,
బరివేష మిష మైన పాశ బంధంబున
బహువారములు గట్టువడక యున్నఁ,
బ్రతిమాసమును గుహూ రాత్రి వేళయందు
నత్యంత నాశంబు నంద కున్న,
బలవత్కళంక కజ్జల పంకసంకర
స్ఫూర్తి మాలిన్యంబుఁ బొరయ కున్నఁ

తే. గాక, సరివోలఁజాలునే కమలవైరి
యనధిగతదోషమైన యీ యతివ మొగము,
మధుర బిం బాధ రోష్ఠంబు మాఱు గాఁగ
నమృత పూరంబు గలిగిన యంతమాత్రఁ 182

సీ. సకల కా ల్రోపు నిష్యంద ధారా సార
నవ సుధా రస వాద్రుణాళు లొక్కొ,
రతి పంచబాణ దైవత యుగ్మ పూజ నా
వసర నై వేద్య పూపంబు లొక్కొ,
ధన్వరే ఖాంచి తైత ద్రూ జ్యకా వేణు
శాఖా శిఖా త్వగంశంబు లొక్కొ,
బలభేది ముఖ చతు ర్భర్ష్మాముఖప మన
స్సారంగ బంధ పాశంబు లొక్కొ,

తే. యధిక దీర్ఘ కటాక్ష బాణాగ్ర కషణ
శాణ చక్ర ప్రసార మసార తరళ
ధర్మ తాటంక నేపథ్య ధాసురములు
దీని వీనులు శ్రీకార మానదములు. 183

తే. పదియు నెనిమిది విద్య లీ పద్మనయన
శ్రవణముల రెంట నర్ధ మర్ధము గ్రహించె,
నంత రుత్కర్ణ గంభీర హారి లేఖ
యది గదా వీనులందుఁ దొమ్మిదవ లెక్క 118

తే. అవటు శోభిత మాణవ కాభిరామ
యంచి తోర్ధ్వక కాలింగ్య కాతిహృద్య
యమ్మ తైక నిదాన శో భాస్పదంబు
కంబు విబ్బోకవతి దీని కంఠలక్ష్మి. 185

క. కవితా గాన ప్రియవా
గ్వివరణ సీమా విభాగ ఓది రేఖలు నా
ధవకాక్షి కంఠసీమం
బ్రవిమల రేఖాత్రయంబు ప్రస్ఫుట మయ్యెన్. 186

క. కాంతా బాహా ద్వం ద్వా
త్యంత పరాజయ సమాగ్ర కాంభో దుర్గా
భ్యంతరము లైన విసముల
కంత ర్నిర్వ్యథన కలన మది యెట్లొక్కొ? 187

క. తరుణీ యతి లలిత పర్వ
స్మర పంచశరీ సమాన మహనీయ నఖాం
కుర మృదు లాంగుళి విలస
త్కరపంకజ యుగళి దీనిఁ దరమె నుతింపన్? 188

తే. జలరుహానన దోర్లీల గెలువఁబోలుఁ
గేలిమైని మృణాళికా కిసలయములఁ;
గాక యివి యేల మిన్న కీకరణి మునుఁగు;
కీర్తి యను పేరి బహుళ దుష్కృ్తి యందు. 189

సీ. గంధవారణ కుంభ గౌరవ స్ఫురణంబు
కనక కుంభములకుఁ గల్గెనేని,
లికుచ కోమల కాంతి లీలావిశేషంబు
చక్రవాకములందు జరిగెనేని,

మాలూర సౌభాగ్య మహిమానుభావంబు
దాడిమీ ఫలములఁ దగిలెనేని,
నసక లోస్మిలిత ప్రసవ గుచ్ఛ చ్ఛాయ
యబ్జకోరకముల కబ్బెనేని.

తే. గాని, సరిసేయఁ గారాదు వానిఁ దార
హార నిర్ఝర సలిల ధా రావధౌత
కాంచనాచల శృంగ భాగంబు లగుచు
రాజితము లైన దీని వక్షోజములకు. 190

తే. నలువ సన్నంబుగా దీని నడుము గీసి
యౌవనమునకు నిచ్చె నాయంశమెల్ల:
నది యుపాదానముగఁ గదా యిది సృజించె
నున్నతము లైన యేతత్పయోధరముల. 191

చ. అరయ ననంగ రాజ్య విభ వాభ్యుదయంబు ప్రకార మిట్ల పో:
కర మస దైన యా సుదతికౌను వశీకృతయంబుచే నిరం
తర మయి యాక్రమింపఁబడె: దానికిఁ దో డొకపొ త్తునం బయో
ధరములు రాయుచున్నయవి దర్ప విజృంభణ లీల యేర్పడన్. 192

తే. ప్రబల వక్షోజ హేమ కుంభములు సూచి,
లలిత రోమావళీ రజ్జు లతికఁ జూచి,
నాభి కూపంబుఁ జూచి నానయన యుగము
తృష్ణ వహియించుచున్నది దీనియందు. 193

తే. నాభి యుత్పాటితాలాన నవ్యబిలము,
రోమవల్లరి శృంఖలాదామకంబు,
కామ మదవారణమున కీకంబుకంతి
వలఁద చనుదోయి గురు వజ్ర వాస్తు భూమి. 194

తే. ప్రతిఫలించు ప్రవేణీకా భార రచిత
మల్లికలు రాజతాక్షర మాలికలుగ,

శంబ రారాతి విజయ శాసన సువర్ణ
పట్టికయుఁ బోలె నొప్పు ని ప్పణఁతిపీఁపు 195

క. తన జనకుఁడు గారి సుద
ర్శన చక్రమునను జయించె జగ మని, మరుఁ డీ
వసిత యదర్శన కటి తట
ఘన చక్రంబున జయింపఁగాఁ దలఁచెఁ జుమీ 196

శా. ఏదే నొక్కమనోహరాంగకముచే నీయిందుబింబాస్య హే
లాదర్పంబునఁ బిప్పలచ్ఛదము గెల్వంగాఁ దలంచెం జుమీ:
లేదే నన్య మహీజ పత్త్రిములు వోలెం గాక యేలా భయ
ప్రాదుర్భావమునం జలించు నది నిర్వాత ప్రదేశంబునన్: 197

తే. చిగురుఁబోణి భ్రూవల్లరి చిత్రరేఖ:
యింతి నాస తిలోత్తమ: యింత నిజము:
చెలువ యూరు కాండ ద్వయీ సృష్టి రంభ,
మానినీమణి మధురోక్తి మంజుఘోష. 198

తే. ఊరు కాండ ద్వయమున నీ యుత్పలాక్షి
సమద వారణ రాజ హస్తంబు గెలిచె:
నదియె కారణముగఁ గదా యధికలజ్జఁ
బొంది ముడిఁగించు నది యాస్యపుష్కరంబు. 199

తే. వనిత నానా ర దాహ్లాది వదనకమల,
నీలకుంతల కుచశైల శీలి భృగువు:
చామ శ్రీ మహాభారత సర్గ యోగ్య
కారణ వ్యాస కలి తోరు గౌర మహిమ. 200

చ. సుదతి మనంబునం దలఁచి చూడఁ, జతుర్ధి యౌ నరుంధతీ
మదనపురంధ్రి దైత్యరిపు మానవతీ నవమాతృకా జన
త్రిదశవరేణ్య భామలకు దివ్య మహా మహి మానుభావ సం
పద నటు గాక గుల్మపరిపాటి కదృశ్యత సంఘటిల్లునేఁ 201

సీ. పల్లవంబులు డీని పద కాంతి లవము లై
పల్లవ శబ్ది లాభంబుఁ బొందె,
పవడంబుమీఁది కోపముననో యీకాంత
పాదంబు లత్యంత పాటలములు,
క్షుద్ర పార్ష్ణులు గానఁ జూ దీనియంఘ్రులు
గరి యూథ పతి యాన గరిమ గెలిచెఁ,
దోయజ భ్రాంతినో యీయాంతి యడుగుల
నలువొప్పఁ బాయకున్నయది లక్ష్మి,

తే. తరుణి పదములయది యలక్తక రసంబొ?
కాక త్రైలోక్య భామా నికాయ మౌళి
భాగ విన్యాస సం లగ్న బహుళ నూత్న
చారు సీమంత సీమ సిందూర రజమొ? 202

తే. శిర కాలంబునందు నిశ్శేష మైన
జలజ సస్యంబు సృజియింప వలచి బ్రహ్మ
యాచరింపఁదె యీకాంత యాస్యహస్త
పాద సౌభాగ్యములయందుఁ బంచశిఖి. 203

క. వినుత యళిః పాదాంగు
ష్ఠ నఖాస్యము లనెడి పూర్ణచంద్ర చతుష్కం
బును ధరియించుట నొకొ యీ
వనిత చతుష్షష్టి కళల వాసన కెక్కెఁ. 204

చ. అని చికురాదియుం బద నఖాంతముగాఁ జిగురాకుఁబోఁడి నె
మ్మనమున సంస్తుతించి, యసమాన విలాస కళా వినిర్జి తా
తనఁ దను నవ్యధూమణికిఁ దత్సమయంబునఁ జూప వేఁడి యె
య్యున దిగఁ దాఁచె భూపతి దిశాధిప కల్పిత యైన కాంబరిఁ. 205

ఆశ్వాసాంతము

ఉ. భానుసమాన, మానగుణబంధుర, బంధు రమా నిదాన, దా
నానుకృతాంబువాహ ధన దాంబుదవాహన కామదేను సం

తానక కర్ణ,కర్ణసుఖదాయి వచో రచనా ధురీణ, రీ
ఱానత రాజ, రాజ మకు టాంఘ్రి సరోరుహ భావి తాత్మకా.206

క. కమలభవ వంశ పావన,
విపులాంతఃకరణ, బాహా విక్రమ కేళీ
యమళార్జున మదభంజన,
సమరార్జున, నిరభిసంధి సౌజన్య నిధీ. 207

స్రగ్విణీ:

తల్ల మాంబా సుతా, ధైర్య హేమాచలా,
పల్లవాదిత్య సౌభాగ్య భా గ్యోదయా,
పల్లవోష్ఠి కుచ ప్రాంత భాగ ద్వయీ
గల్లపాళీ లస త్కామ ముద్రాంకురా: 208

గ ద్య ము

ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర నకల విద్యానినాథ
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారవైద్య కావ్యంబునందు
దృతీయాశ్వాసము.



శృంగారనైషధము

చతుర్థాశ్వాసము

[నలుఁడు దమయంతికిఁ సాక్షాత్కరించుట– నలునకు దమయంతి వినయ వాక్యములు – నలుఁడు దమయంతి కింద్రాదుల సందేశమును దెల్పుట – ఇంద్రుని విరహతాపమును నలుఁడు దమయంతికిఁ దెల్పుట – దమయంతికై ●గ్నిదేవుని విరహతాపము – దమయంతి యెడ వరుణుని ●మర్కి – దమయంతికి నలుఁడు వేల్పుల సందేశము వివరించుట – దమయంతి నలుని వంశాదికముల నడుగుట – వేల్పులలో నొకని వరింపు మని నలుఁడు దమయంతివి గోరుట - నలుని దక్క అన్యుల వరింపనని దమయంతి ప్రతిజ్ఞ – దమయంతి దుఃఖించుట – నలుఁడు దమయంతికి తన వామాదికముల వెల్లడించుట – దూత్య వైఫల్యమునకు నలుఁడు చింతిలుట - దమయంతికి మారుగ నలునితో నామె చెలికత్తె వలుకుట – నలదమయంతులు లోలోనఁ జింతిల్లుట – హంస సాంత్వనములఁ బల్కుట - నలుని చిత్తశుద్ధికి దేవతలు హర్షించుట – స్వయంవరాగతుల అభివర్ణనము – వాసుకి, కర్కోటకుల యాగమనము - భీమ భూవతి నరస్వతిని ప్రార్థించుట - వరస్వతి సాక్షాత్కారము – ఆశ్వాసాంతము.]

శ్రీమ చ్చర ణాంభోరుహ
చామీకర కటక ఘటిత సమ దారాతి
స్తోమ, దయా రఘురామ, ర
మా మందిర లస దపాంగ, మామిడిసింగా. 1

నలుఁడు దమయంతికిఁ సాక్షాత్కరించుట

వ. అవధరింపు మివ్విధంబున విబుధమాయాంధకారంబు దూరం బగుటయుం, గట్టెదుర నా జగజెట్టి జవనిక వాయం దట్టినం బొడ సూపు బహూపు తెఱంగున, జలధర తిరోధానంబు వాసినం బ్రకాశించు నా హిమధామునిఁ బగిది, నవిద్యావరణంబు విరిసినం దోఁచు పరమాత్మునిఁ ప్రకారంబున, దోహద పలాలజాలంబు ప్రీలినం బ్రేక్షణీయం బగు పుఁడ్రేఁకు కాండంబు భంగిఁ, బర మాద్భు తాస్త నిమేష ముద్రుండును నిర్జి్రదరోమ ప్రరో హుండును నిశ్చలాంగుండును, వైశాఖ స్థాన కలితుండును, నిర్వి కారుండును నై, భీమ భూపాల పుత్త్రికకు నేత్రవిషయీ భావంబు భజియించెఁ: నప్పుడప్పుడమితేనిం గనుంగొని సంభ్రమంబును, భయంబును, లజ్జయు మనంబునం బెనంగొనంగ నంగనాజనుఁ డు సమయ సముత్థాన ఝళఝళాయమాన మణి తులాకోటి వాచాటీభవ త్సభాభవ నాభీందంబుగా నందఱుం బ్రత్యుత్థానంబు సేసిరి; ధీరో దాత్త గావున నయ్యాదిగర్భేశ్వరి సమున్నత కనకాసనంబున ము న్నున్న యునికిన యుండి యనిర్వచనీయం బైన యానందంబు డెందంబున ననుభవించుచు, 'నెవ్వండఁ వెందుండి యేతెంచిఁ తెట్లు వచ్చితిఁ' వని యడుగనుండి, మరలఁ, జంద్రుండో, యుపేంద్రుండో, కంతుండో, జయంతుండో యని సందియం బందుచు, మొదల హంసంబు సరసబిసినీపలాశంబు మీఁదఁ జరణ నఖాగ్రంబున లిఖియించి చూపినం జూచిన చిత్ర రూపంబుతో రూపంబు సంవదించుటం జేసి యీతండు నిషధరా జని యెఱిం గియు, ఋద్ధాంత సదన ప్రవేశంబు దుర్లభంబు గావున మిగుల విశ్వసింపక, నిమేష నిస్పృహంబు లైన విలోచనంబుల సాద్భు తంబును సకౌతుకంబును సానురాగంబునుం గా విలోకించుచు. 2

తే. అతివ మి థ్యావలోక నాభ్యాస కలన
నిజముగా రాజుఁ జూచియు నెమ్మనమునఁ

దాల్పవయ్యెను శాలీనతా భరంబు;
తథ్య మిథ్యా వివిక్తి ముగ్ధలకుఁ గలదె. 3

ఉ. కేవల సాధ్వసంబున సభీజను లూరక యుండఁగా, మనో
భావ పిధాన యత్న పరిపాటి నసాదర ముద్రచేఁ దిరో
భావము నొందఁ జేసి ముఖ పద్మ మొకించుక వ్రాల్చి, పల్కఁ నా
నా విధ చిత్ర వాక్య రచనాచణ భీమతనూజ నేర్పునన్. 4

నలునకు దమయంతి వినయ వాక్యములు

సీ. "ప్రణత మౌళి మణి ప్రభా నికాయంబుతోఁ
దానీయమున నర్ఘ్య పాద్య మీగి,
యత్యంత మధుర వాక్య ప్రపంచములతో
శర్క రాదుల మధుపర్క మీగి,
ప్రవిమలం బైన సద్భావ వైభవముతోఁ
బృథుల కాంచన రత్నపీఠ మీగి,
పరమ సేవా విధా విరచి తాంజలితోడఁ
బ్రముదితం బగు మనఃపద్మ మీగి,

తే. యాతిథేయుల కభిన వాయాతుఁ డైన
యతిథి తమయింటి కేతెంచు నపుడు సేయు
నర్తిక్ర యాచార విధి కలా సరణీ యంద్రు
ధర్మశాస్త్రోపనిష దర్థ మర్మ విదులు. 5

తే. అనఘ, యిదె హేమ రత్న సింహాసనంబు:
ఇచ్చ గలదేని గూర్చుండు మిందు వచ్చి:
కాక కార్యాంత రాసక్తి కారణముగ,
నేఁగఁ దలఁచినవాఁడవో యెచటి కైన: 6

తే. నవ శీర్ష సుమంబుల నవకమునకు
నన్నదమ్ములఁ బోని నీ యడుగుఁ దమ్ము
లెంత దూరంబు నడపింప నిచ్చగించె
నొక్కొ నిర్దయ మైన నీ యుల్ల మిపుడు: 7

సీ. ఏదేశమున నుండి యెచ్చోటి కేఁగెదుఁ
సంకేత మెయ్యది సంజ్ఞ నీకుఁ
రక్షాధికృత జన వ్రాత పాలిత మైన
శుద్ధాంత మెబ్భంగిఁ జొచ్చి తిపుదుఁ
ఫల మేమి యొక్కొ యీపటు సాహసమునకు,
మముఁ గృతార్థలఁ జేయు క్రమము దక్కొఁ
నాభీల దౌవారి కాంధంకరణి యైన
శక్తి నీ కేవిద్య సంభవించెఁ

తే. నైలుఁడవొ, యైలబిలు కూర్మి యాత్మజుఁడవొ,
పంచబాణుండవో, దేవపతి సుతుఁడవొ,
చంద్రుఁడవొ, యింకఁ బెక్కు భాషణము లేలఁ
నిజము దప్పక చెప్పుము నిషధపతివొఁ 8

క. అరయ నీ యుదయమునకుఁ
గారణమై యే కులంబు గాంభీర్యమునఁ
దారాపతిఁ గన్నపయఃపారావారంబుతోడఁ బ్రతిఘటియించెఁ. 9

తే. మానవుఁడ వైతివేని యమ్మహి కృతార్థ;
విబుధలోకంబ లోకంబు వేల్ప వేని;
భువనముల కెల్ల మీఁ దధోభువన మీవు
భుజగరాజాన్వయమునందుఁ బుట్టి తేని. 10

ఉ. వానిఁ బ్రశంస సేయఁ దగు, వాఁడు కృతార్థతముండు, వానిచే
నీనిఖిలంబు పావన, మహీన కృపా విభవం బెలర్ప నె
వ్వాని గృహాంగణంబునకు వచ్చెది త్రోవ రజంబులందు నీ
మానిత పాద యుగ్మక మమర్చుఁ బ్రఫుల్ల సరోజ దామముఁ. 11

వ. గుణాద్భుతం బైన పదార్థంబు వర్ణింప కునికి యసహ్య శల్యం
బైన వాగ్జన్మ వైఫల్యంబు; ధూర్జటి జటా కిరీ టాలంకారం
బైన శశాంకుని సౌకుమార్యంబును, నమృతంబునకు నుత్ప త్తి

స్థానం బగు పయోనిధానంబు గాంభీర్యంబును, విశ్వ విశ్వంభ రాంభోజ కర్ణికాయమానం బగు సువర్ణాహార్యంబు ధైర్యంబును, విభ్రమ భ్రూలతా భంగ లీలా విజిత సుమనస్సాయక విలాస రేఖాసారంబై నిర్వికారం బైన యాకారంబును నెవ్వరియందునుం గలదె, యేము కృతార్థల మైతిమి: మాజన్మంబులు సఫలంబు లయ్యె: మావిలోచనంబులు భాగ్యంబులు నేసె: వీనులు భవ దుదంత శ్రవణ కుతూహలాధీనంబు లయి యున్నయవి: వాగ మృతంబు వానికిం బ్రసాదింపు." మనుటయు. 12

ఉ. అంకిలి లేక యప్పు డరు ణాధర పల్లవ నిర్గతంబు లై
పంకరుహాయతాక్షి నునుఁబల్కులు తేనియ లొల్కుచుఁ శ్రవో
లంకృతులై నృపాలుమది లగ్నము లయ్యె వినోదలీలకై
మంకెనపూవుఁజాపమున మన్మథుఁ డేసినతూపులో యనఁ. 13

వ. అనంతరంబ దమయంతీశాసనంబున సఖీజనంబు కనకాసనంబు వెట్టిన. 14

ఆ. అవ్వరాసనంబునందు నాసీనుఁ డై
యర్కుఁ డుదయ శిఖరియందుఁ బోలెఁ,
గొనియె నిషధరాజు వనజాత ముఖులచే
నాతిథేయ మయిన యర్ఘ్యపూజ. 15

వ. ఇట్లు సంభావితుం డై, యంభోరుహాక్షులు తన్ను వీక్షించుచు సంజాత కౌతుకంబున వింజ మాఁ కిడిన భంగి నూర కుండ, నప్సుణ్యశ్లోకుండు ప్రావృషేణ్య పయోధర ధ్వాన గంభీరం బైన యెలుంగున దమయంతి నుద్దేశించి. 16

వలుఁడు దమయంతి కింద్రాదుల నందేశమును దెల్పుట

సీ. ఏను దిక్పతుల యాస్థానంబునందుండి
యరుగుదెంచితి వీకు నతిథినగుచుఁ,
బ్రాణంబులను బోలె నంతరంగమునందుఁ
దత్కార్యభరమును దాల్చినాఁడఁ;

జరితార్థముగఁ జేయఁ జను నాదు దూత్యంబు,
నాతిథ్య సత్కార మదియ నాకుఁ;
గాల యాపన సేయఁ గాదు నిశ్చయము పైఁ
గర్తవ్య మగునట్టి కార్యమునకు;

తే. నుల్ల మిప్పు డేకాగ్రమై యున్నయదియొ?
యవనరం బౌనె దేవ రహస్యమునకు?
వింతవారలు లేరు గా యింత నంత?
నువిద, మనవారలే కదా యున్నవారు? 17

క. నాకౌకఃప్రవరులు ని
న్నాకాంక్షించిన ప్రయోజ నాంశము దిరమై
యాకర్ణింపుము చెప్పెద
నాకర్ణపుటాయతాక్షి, యవధానమునన్. 18

వ. పాకశాసన పావక పరేతరాజ పాశపాణులు పుత్తేరం బని పూని వచ్చితిఁ, జిత్తగించి యక్కార్యంబు వినుఁ; మప్పరమపురుషులు పరిషన్మధ్యంబునం బంకజాసను తనూభవునివలనం ద్రిభువన మోహనంబు లైన నీరూప లావణ్య విలాస విభ్రమాది గుణంబులు విని, వినుకలి వలవంత నెంతయుఁ జలించి, పంచేషు పరిచుంబిత ధైర్య విత్తంబు లగు తమచిత్తంబులం గల వృత్తాంతంబు లంతయు దెలియం జెప్పి, రిప్పు డయ్యాపతు లాశాపాశంబులఁ గట్టు వడినారు; వారియందును సంక్రందనుండు. 19

ఇంద్రుని విరహతాపమును నలుఁడు దమయంతికిఁ దెల్పుట

తే. నంద నోద్యాన వీథికాంతరములందుఁ
బూర్ణచంద్రాస్య విహరింపఁ బోవ వెఱచుఁ
గల్ప తరు పల్లవంబులు గమిచి మేసి
కోకిలం బెప్డు గూయునో కొసరి యనుచు. 20

తే. పరమ మగు కోటి కెక్కొ నో పద్మనయన
నవనవం బైన నీ జవ్వనంబుతోన,
యసమబాణుని చాపంబునందు గుణము
భామ, నీయందు సుత్రాము ప్రేమ గుణము. 21

ఉ. ఆరసి చూచి తాపమునయందును రూపమునందుఁ బూర్ణిమా
తారక రాజుగాఁ దలఁచి, తన్వి, భవ ద్విర హాతురుండు జం
భారి నిగుడ్చు భ్రాంతి నుదయావసరంబుల నొద్ద నుండి రో
షారుణ మైన లోచన సహస్రము బాల సహస్రభానుపైఁ. 22

తే మూఁడు కన్నుల వేల్పుతో మోహరించి
నేఁడు దేహంబు లేక యున్నాఁడు దాను,
వేయి కన్నుల వేల్పుతో విగ్రహించి
వనిత, యిం కేమి గా నున్నవాఁడొ మరుఁడుఁ 23

వ. చిలుకలు కూయునో చెవులు చిల్లులు వోవఁగ నంచు నెన్నఁడుఁ
*వెలలఁడు నంద నోపవన వీథులకై; యటు మౌళి భాగ ని
ర్మల శశిరేఖ మీఁదియపరాధమునఁ గజదైత్యశాసనుం
గొలువఁడు పాకశాసనుఁడు గోమలి, నీపయి కూర్మి పెంపునఁ. 24

తే. స్మర శలీముఖ కుసుమ కేసర పరాగ
ధూళి పాళిక చుఱుకించెఁ దూర్పుదిక్కు,
ఇంతి, వేగన్నులను గానఁ దీంద్రుఁ దీపుడు;
నీవిలాసంబు పెంపు వర్ణింపఁ దరమె? 25

తే. విరహ తాప ప్రశాంతికై విబుధ పతికి
నార్ద్ర పర్యంక విధికిఁ గా నపచయింపఁ
బరులలేములు వాపంగఁ బాలుపడిన
యమరతరువుల కొదవేఁ బుష్పములలేమి. 26

---

* వెలుఁడు, వెడలఁడు

మ. వినువైదర్భి భవద్వియోగ దవ థూద్వేగంబు వారించుచుఁ
దినముల్ పుచ్చుచు నున్నవాఁడు విబుధాధీశుండు మందాకినీ
కనకాంభోరుహ నాళ కల్పిత న వాకల్పంబులం జారు నం
దన మందార తరు ప్రవాళమయ చింతారత్న తల్పంబులఁ. 27

ఉ. పుష్ప ధనుర్లతా మధుప పుంజ గుణ క్వణనం బొనర్చి వా
స్తోష్పతి కర్ణముల్ మనసిజుండు చెవుద్పడఁ జేసె నక్కటా!
గీష్పతి యేమి చెప్ప నిటఁ గ్రింద బలారికిఁ గామ విక్రియా
దుష్పథ వృత్తికిఁ మనసు దూర్పమికై బహునీతికాస్త్రముల్. 28

తే. చెలువ జంభారి యాసకుఁ గొలఁది యేది?
తా సహస్రాక్షుఁ డై యుండి దైన్యవృత్తి
నభిలషించుచు నున్నవాఁ డాత్మలోనఁ
జంచలం బైన నీ కటాక్షించలంబు. 29

దమయంతికై అగ్నిదేవుని విరహతాపము

క. ఏ వేల్పు సోమపీథులు
సేవింతురు, ముఖ్యతనువు శివునకు నే వే.
ల్పే వేల్పు వెలుఁగులకు గని,
యా వేలుపు నిను వరింప నాకాంక్షించెఁ. 30

ఉ. స్థాణువి లోచనాంచలము దాపుగఁ దీవ్రత రార్చులఁ నిజ
ప్రాణముఁ గొన్ననాఁటి పగ యాత్మఁ దలంచియొ, నీకటాక్ష దృ
క్కోణము ప్రాపున న్మరుఁడు గోల్కొని పంత మెలర్పఁగాఁ
గొనెఁ
బాణ ద కార్ధ పాతమునఁ దావకు థూరి మనోభిమానముఁ. 31

తే. ఉవిద, సోమ రసం బన్న నోకిలించు,
నడిచిపడు నాజ్య హోమ మం త్రాహుతులకు,
నిచ్చ సేయఁడు మనములో నిధ్మములకుఁ,
బావకుండు నేఁ డెల్లి నీపై విరాళి. 32

తే. తరుణి, యాత్మ ప్రతాప సంతప్తఁ జేసి
పుష్పనారాచఁ డగ్నికి బుద్ధి సెప్పె,
'నాత్మవ త్సర్వ భూతాని' యనెడు నీతి
నన్య తాపంబు శిఖి మానునట్లుగాఁగ. 33

క కుసుమాయుధ బాణంబులఁ
గసుగంది భవ ద్వియోగ కలుషత నర్చా
వసరంబుల నర్చకు లిడు
కుసుమములకు వెఱచు వహ్ని కువలయనేత్రా. 34

దమయంతికై యమని విరహవేదన

ఉ. బాలిక, నీవు హేతువుగ భానుకులాభరణంబు దక్షిణం
బేలెడు రాజు ధర్మముల కెల్లను గందువ ధర్మరాజు *లో
దాలి మనోభవాగ్నిఁ దనతాలిమి నాహుతిగాఁ గ్రమంబునఁ
వేలుచుచున్నవాఁ డభినివిష్ట సు ఖైక ఫలాభికాంక్షి యై. 35

క. చండ జ్వర జర్జరమును
బాండురమును నై న మేను బాలిక, తాల్చెఁ
దండధరుఁ డిపుడు సుమనఃకాం డౌజఃకీర్తి భార కలితుఁడ పోలెఁ. 36

దమయంతియెడ వరుణుని అనురక్తి

క. బిసరుహలోచన, సంధ్యా
ఘుసృణ సమాలంభ కర్మ కుతు కారంభ
వ్యసన సముజ్జృంభిత యగు
దెస నేలెడురాజు నిను మదిం గామించెఁ, 37

క. మదిరాక్షీ జలధి నశ్వా
వద నోత్థిత మైన హవ్యవాహము పోలెఁ

---

* లోఁదేలు

హృదయ స్థాన స్థిత మగు
మదనానల మబ్ధిరాజుమద మణఁగించెఁ. 38

తే. తరుణీ. తద్భుజ మధ్య మధ్యఁబునందు
నవ మృణాళక దండ ఖండంబు మెఱయుఁ
ద న్మనో మగ్న మదనాస్త్ర తతులచేత
నఖిలంబి శతచ్ఛిద్ర మైన ఫంగి. 39

వ. ఈచందంబునం ద్రిలోకతిలకు లగు నా దిశా వల్లభులు భవ దాయల్లకథరం బనువెల్లి మునుంగంబాఱుచు నెల్లి నీ స్వయం వర మహోత్సవం బని విని తపన సంకాశంబు లైన విమా నంబు లెక్కి, యేతదర్థంబున నిజ కుద్దాంత కాంతాజనంబు విరహ సంతాప భాజనంబుగా, నీత నిస్త్రింశ సీకాశం బగు నాకాశంబు డిగ్గి పాదార్పణానుగ్రహంబున మహీమండలంబు గృతార్థంబుగా, నిప్పుడిప్పురంబున కసతిదూరంబున నున్నవారు; యవ్మచ్ఛాగతుండైన నన్నుం గనుంగొని నామనంబున సందే కాక్షిరంబులు వ్రాసి జంగమ లేఖంబు గావించి నీ సకాశంబు నకుం బుత్తెంచిరి: కుసుమశర భిల్ల శర శల్య విశ ల్యౌషధీ వల్లి వగు నిన్నుం బరిష్వంగంబు సేయను, ననంగ లీలాలహరీ తుషారం బగు నీశరీరంబుసోఁకున నంతరంగ పరితాపం బపన యింపను, నిష్పీత పీతా దర్పంబులగు నీయంగంబు లపాం గంబులకు లేపం బొనర్పను, బ్రసవనారాచ శరాస నాతివిభ్రమ భ్రూ విలాసం బగు నీముఖ శ్రీసముల్లాసంబునకు ముల్లసిల్లను, సుమనఃకోదండ చండాల సంస్పృష్టి దోషదూషితు లగు తమ్ము నీకటాక్ష విక్షేప సాంద్ర చంద్రాత పాలోకంబుల నభిషేకింపను, భవ చ్చరణ కమల సేవాహిత మహత్త్వంబున మద నాప మృత్యు దేవతవలన నిజప్రాణంబులకుఁ బరిత్రాణంబు గావిం పనుం, దలంచుచున్నవారు: కుశలప్రశ్నపూర్వకంబుగా నా గీర్వా ణులు నీకుం జెప్పుమనిన పలుకులు గొన్ని గలవు వాని నాక ర్ణింపుము. 40

దమయంతికి వలుఁడు వేల్పుల సందేశము వినిపించుట

క. ఆదిత్యుల మగు మాకును
నీ దోర్లతికాయుగంబు నిర్భర సుఖ వ
ర్షోదయ కారణ మై సం
పాదించుం గాక తరుణి, పరిమేషంబుల్. 41

శా. ఔదాసీన్యము నుజ్జగించి విను వాక్యం బిస్మదీయంబు; మి
థ్యా దోషం బొకి యింత లేమి కఖిలాంతర్యామి త్రైలోక్య మ
ర్యాదా స్థాపకుఁ డంగజుండు గుతీ; యీ యర్థంబు నిక్కంబు;నీ
పాదాంభోజ రజ: ప్రసాదములు మా ప్రాణంబు లబ్జాననా. 42

శా. మా దివ్యత్వము సీకు నిత్తు మని సంధావింప సి గ్గయ్యెదీ;
వై దర్భీ. భవదీయ రూప విభ వైశ్వర్యంబు మాభూమియం
దేదీ; దీనికిఁ బ్రత్యయం బిడియ పో, యే మెల్లనుం గూడి నీ
పాదాంభోజము లాశ్రయించెడము తాత్పర్యంబు సందిల్లఁగన్. 43

మహాస్రగ్ధర

త్వ దరాళ భ్రూలతా ద్వంద్వమున మదనుఁ డో తన్వి, ధన్వి త్వ
మొందెం;
ద్వ దుదంచ న్మందహా సోదయము వనిత, కందర్పు జైత్రాస్త్రుఁ
జేసెం;
ద్వ దపాంగాలో:న శీతరుణి, మరుని మత్స్యధ్వజుంగా నొనర్చెం;
ద్వ ధధీనం బెల్ల సామర్థ్యము రతిపతికిం దామ్రబింబాధరోష్ఠి! 44

శా. నీ లావణ్య పయోధి యంఁ దలరుఁ నేత్రాబ్జముల్, నీ మనో
జ్ఞాలాపంబులయందుఁ గర్ణములు, నీ యాలింగన ప్రక్రియా
కేలిఁ మేనులు, నీ ముఖాస్వాదన సక్తి న్నాలుకల్, మాకు, నో
బాలా, స్వప్నసమాగమంబుల నికా పర్యంత యామంబులఁ. 45

వ. అని బృందారక చతుష్టయంబు సీతోఁ జెప్పు మనెం గావున. 46

క. సుర సార్థ వాచిక ప్ర
కృరిపాటి విశద రసన పత్త్రీంద్ర నగు న
న్నరవిందపత్త్ర లోచన
చరితార్థునిఁ జేయు కార్యసాఫల్యమునఁ. 47

చ. అమరపతి న్వరించెదవొ, *హవ్యవహాం జరణంబు ద్రొక్కెదో
శమనునిఁ జెట్ట వట్టెదవొ, సాగరవల్లభుఁ బెండ్లి యాడెదో,
ప్రమదము గౌతుకంబు ననురాగము పెంపును సొంపు మీఱఁగాఁ
గమలదళాక్షి, యొక్కరునిఁ గై కొనుమా, యనుమాన మేటికిఁ?

దమయంతి నలుని వంశాదికముల నడుగుట

వ. అనిన విని యయ్యంబుజాక్షి యక్షీభ్రువ విక్షేప విభ్రమంబున
ననాదరంబు దెల్పుచు నలవోకగా దిగీశ సందేశం బాకర్ణించి,
యా రాజ కుమారున కిట్లనియె. 48

తే. ప్రశ్న మొక్కటి, యొక్కటి ప్రతివచనము:
యుక్తి యనుకూలమై యుండ దుభయమునకు:
నేను నీ వంశ నామంబు లెవ్వి యనిన,
నెవ్వరినొ ప్రస్తుతించితి వింతటడవు. 50

క. ఒకచోటఁ బ్రకాశించియు,
నొకచోట నిగూఢ యగుచు నొదవించెం గౌ
తుక లక్ష్మి నీసరస్వతి
ప్రకటయు, గూఢయును నగుసరస్వతి వోలెఁ. 51

తే. అధికతరు లైనఁ గాని దిశాధిపతులు,
కౌతుకము నాకు నీవంశకథలయందె,
దప్పి గొన్నట్టి వారి కా దప్పి దీఱి
సలిలపూరంబు హితవొ? యాజ్యంబు హితవొ? 52

---

* హవ్యవహున్వరణం బొవర్చెదో

వ. ఏను జేసినప్రశ్నంబునకు నుత్తరంబు నీమీఁద నపై యున్నయ
ది; యిప్పుడైన నాబుణంబుఁ దీర్చుకొనుము; భవాదృశం బైన
నాయకరత్నంబు నేవంశంబు భరించెఁ నేవర్ణంబులు నీ పుణ్యనా
మంబునకుం బ్రకాశకంబులైనయవిఁ యని పరిమితంబుగాఁ
బలికి కుండినవరేంద్రనందన యూరకుండుటయు; నన్నిషధమం
దలాధీశ్వరుండు. 53

వేల్పులలో నొకని వరింపుమని నలుఁడు దమయంతిని గోరుట

ఉ. తామరసాక్షి, వంశకథ దవ్వుల నుండఁగ నిమ్ము; చెప్పఁగా;
దేమిటి కన్న, నైజ మగు హీనత గల్గినఁ జెప్పు టొచ్చెఁ; ము
ద్దామత గల్గె నేని యుచితం బయి యుండదు చెప్పికొంట, నేఁ
డీ మెయిఁ బ్రేష్యభావము వహించి నికృష్టత నేఁగుదెంచుటఁ. 54

తే. ఇంతమాత్రంబు చెప్పెద నెఱిఁగికొనుము,
నృపతికన్యవు గడు మానసీయ వగుట,
మైత్రి కలసేయఁ దగఁ; దేను మనుజవిభుఁడ,
రాజ వంశ కరీరుండ రాజవదన. 55

ఉ. పే రడుగం దలఁచెదవొ? భీమతనూభవ, యూవిచారముం
దూరము సేయు; మెవ్వరికి దోసము లేఁ దనపేరు చెప్పుఁ; టా
చార పరంపరాస్థితికి శాస్త్రము మూలము; శాస్త్ర మోది శా
చార వివేక హీనుఁ డగు జాల్మని మెత్తురె పండితోత్తముల్? 56

వ. అదియునుం గాక, 57

క. కువలయనేత్ర, సమక్ష
వ్యవహారంబునకు యుష్మ దస్మ త్ప్రదముల్
శ్రవణ శ్రావణయోగ్యము
లవుచుండఁగఁ బేరు చెప్ప నడుగఁగ నేలా? 58

సీ. అని. కారదం బైన వనమయూరము వోలె
నహి తాప కారకుం డతఁడు వలుక,
రాజహంసియుఁ బోలె రమణీలలామంబు
పదములం దనురాగ ముదయ మొంద,
సమయోచితంబుగా సారస్య మొప్పారఁ
బలికె నిట్లని మహీపాలతోడ,
నన్వయం బెఱిఁగించి యభిధాన మెఱిఁగింప
కువికి మ మ్మాదరించిన తెఱంగెఁ

తే. యనఘ, మము నీవు వంచింప నిపుడు నిన్నుఁ
బేరు వెట్టిన నీ కనాచార మేని,
మాకు నాయంబె నీతోడ మాటలాడఁ 59

తే. అన్యపురుషులతోడ నెయ్యంపు గోష్ఠి,
యధిప, మముబోఁటి [1]రాజకన్యకల కగునెఁ
యది కు లాభ లాచార న హాస నాస
హాతి సాహస కౌతూహ లావసథము. 60

క. తగవే కులకన్యలకును
మగవారలతోడ రూప మహనీయులతో
మిగులంగఁ దడవు లోపలి
నగఱులలో మాటలాడ నయత త్త్వనిధీఁ 61

వ. అనిన విని, [2]ప్రతిబంధిరచనాచాతుర్యంబును మనంబునం దఖి
నందించుచుఁ బ్రత్యుత్తరంబు వే ఱొండు వెదకి పొడగాన లేక
యా లోకోత్తర చరిత్రుండు విదర్భరాజ పుత్త్రిం గనుంగొని
నేత్రాంచలంబుల నలంతి నవ్వు దొలంకాడ నిట్లనియె. 62

---

1. రాజకన్యలకుఁ దగువె 2. ప్రతిబంధీ, ప్రతిబంధ

సీ. వామాక్షి, మాక్షీక స్వాదు పేశల మైన
పలు కేల యొరులపైఁ బాఱవైవఁగా
జంచద్రసామృత స్నాన పూతం బైన
దృగ్విలాసముఁ జేర్చు దివిజులందు,
సఫలంబు సేయు మత్సమధి కాయాసంబు
నేను జెప్పిన కార్య మిచ్చగించి:
దేవతాపతి భక్తిఁ దిరముగా మది నిల్పి
ప్రకట కల్యాణ వైభవము నొందు:

తే. వెలఁది నామీఁదఁ గడుఁ గృపా విలసనంబు
నాటి చూచిన చూపు మన్ననయ చాలు:
నాకుఁగా నుద్ధరింపుము నాకవిభుల:
హస్తములు మోడ్చి వేఁడెద నాదరమున. 63

తే. ఇందుబింబాస్య, నారాక కెదురు సూచు
నయనములు వేయి విరియించి నాకభర్త:
యుదిలకొనుచున్నవా రార్తి నున్న.ముగురుఁ:
గాల యాపన సేయఁగాఁ గాదు నీకు. 64

వ. హరిహయుఁ డేమి [1]యయ్యెనొ కదా మదనానల తాప వేదనఁగా
వరుణుఁడు విప్రయోగమున వాడఁడె యింతకుఁ దంతపాణి దా
విరహ భరంబున న్మిగుల వేఁగఁడె నొవ్వఁడెఁ వీతిహోత్రుఁడుం
బరిసర కేళీ కానన సమాగత మంద సమీరణంబులఁగా 65

వ. అనిన విదర్భరాజకన్యక యా రాజకుమారున కిట్లనియె. 66

తే. [2]అలఁతి నవ్వు ప్రగల్భతాహంకరణము,
కాదు కా దంటి వాచా విగర్హణంబు
పలుక కుంట తిరస్కార కలన ముద్ర,
కానఁ బ్రత్యుత్తరం బిచ్చుదాన నీకు. 67

---

1. యయ్యె వాకొయా 2. కలికినవ్వు ప్రగల్భతాకారణంబు

సీ. అమ రాంగనా సంగ మాభోగితు డైన
హరి కేల మానుషీ పరిచయంబుఁ
యారకూట కలాప మవ్హా మే కలవానిఁ
కే నర్హానే నిర్జరేశ్వరునకుఁ
కామింతునే యేను నై మాని కాధీశుఁ
హ స్తిఁ గామించునే హరిణ రమణిఁ
నఖిలలో కాధీశుఁ దమరేంద్రుఁ డెక్కడఁ
నే నెక్కడ వరాటి నెన్ని చూడఁ

తే. నలవతివ్రత యైన యేఁ దలఁప నొరునిఁ
దివిరి నిందించి యేఁ బ్రస్తుతించి యేని;
నలిన బిస సూత్రమును బురంధ్రుల తలంపు
సమము, త్రెయ్యును లవ చావలమున నైన. 68

చ. అటు దగునే సురేశ్వరునియంతటివాఁ డఖిలాప్సరోంగనా
వితుఁ డొకమర్త్యభామినికి వేడుక నేయుచు నున్నవాఁడుఁ వి
స్ఫుట బహూరత్న భూషణ విభూషితు లయ్యెడు రాచవారికిఁ
గటకటఁ యారకూట కటకంబు రుచించునొ కాక యొక్కెడఁ 69

నలుని దక్క అన్యుల వరింపనని దమయంతి ప్రతిజ్ఞ

మ. వినుమీ నాదుప్రతిజ్ఞ తత్పరత నుర్వీనాథ, యే నైషధేం
ద్రు నవశ్యంబు వరింతుఁ నా ధరణీనాథుం డాత్మ నన్నొల్లఁడే,
ననుమానింపక యిత్తు నవ్విభునకుం ప్రాణంబు సద్భక్తిమై
నన లోద్భంధన వారిమజ్జన విధా వ్యాపార పారీణతఁ. 70

తే. అనుచుఁ దీక్షంబుగా భీమతనయ పలుక,
నెలుఁగు వినువేడ్కఁ గోయిల నెగిచినట్లు,
విబుధరాజ ప్రసంగంబు విస్తరించి,
మఱియుఁ బలికింవఁ దలఁచి యమ్మనుజవిభుఁడు. 71

వ. వెండియు దమయంతి నుద్దేశించి. 72

క. నిఱుపేదయింటి కేటికిఁ
బఱతెంచు నిధానఁ మట్లు పఱతెంచెవ యే
నిఱుపేద యభాగ్యతఁ దలఁ
పిఱియుఁగ నిడుఁగాక, చొరఁగ నిచ్చునె దానిఁ. 73

సీ. ముగ్ధత్వమునఁ జంద్రముఖి పరాఙ్ముఖి వయ్యె
దేల. భాగ్యంబు వి న్నెదురుకొనఁగఁ
నమృతాంధసుల నొల్ల నను మానవియుఁ గల్గెఁ
నీలాగు గంటి మే కాలగతులఁ
యాగాది దుర్లభం బైన దేవత్వంబు
నీ కొల్లఁబా టయ్యె నేఁడు సూడ,
రసయోగమున సువర్ణత్వ మొందుట మేలొ?
యానము దాఁదాన యై యునికి మేలొ?

తే. యకటకటఁ సర్వగీర్వాణ మకుట ఘటిత
మణిగణ విభాసమాన కోమల ప దాబ్జ
సురగణాధీశు నొల్లక నరుని నొకని
నభిలషించెడు నిన్నేమి యనఁగఁ గలదు. 74

సీ రజ్జువల్లరిమీఁదఁ ద్రిణయంబు గల దేని,
యంతరిక్షం బేలు హరి వరించుఁ
నగ్ని కాహుతి గాఁగ నాత్మఁ గోరెద వేని,
జాతవేదుని యదృష్టము ఫలించుఁ
సలిలప్రవేశంబు వమ్మతించెద వేని,
నంబుధీశ్వరుఁడు పుణ్యంబు సేయుఁ
నెవ్వంగిఁ ద్రాణ ముపేక్షించి తేనియు,
వైవస్వతుని కబ్బు వాంఛితంబుఁ

తే. ఘట్టకుటికాప్రభాతంబు క్రమము వంది
దమసహోదరి నీకు నయ్యమరవరుల

నొల్ల ననియును దుదిఁ బొంద కుండరాదు,
సమ్మతింపుము నామాట చలము మాని. 75

తే. ఒల్ల ననుమాట కర్థ మో యుత్పలాక్షి,
వలతు ననుమాట గాదు గా వక్రరీతిఁ
విధి నిషేధరూపంబు భావించి యున్న,
విధియ యగు వ్యంగ్య వాసనా విలసనమున. 76

వ. ఇవ్విధం బగునేని. 77

సీ. వెలఁది, యైరావత ద్విప కుంభ కుచకుంభ
సంహార హరి దధీశ్వరుని వలతొ?
జలజాక్షి, నిఖిల తేజస్వి లోకములకు
నగ్రగణ్యం డైన యనలు వలతొ?
తరుణి, లోకాలోక ధర్మ సంస్థాపన
ప్రాగల్భ్య నిధి ధర్మరాజు వలతొ?
పల్లవాధర, విధి ప్రథమ సర్గాధ్యక్షు
నప్త పాథోనిధి స్వామి వలతొ?

తే. నైభవం బిచ్చగించి, పావనతఁ గోరి,
ధర్మశీలత యర్థించి, నిర్మలత్వ
మాసపడి, వీరి నలువుర యందు నొకని
వేఁడుమా చూచెదను నీ వివేకశక్తి. 78

తే. అని నృపాలుండు వలుక, హస్తాంక సుప్త
కోమలైక కపోల యై యామృగాక్షి
వినియొ నొకరీతి, నొక భంగి వినని దయ్యె,
వలచియును నొల్లకయును దద్వాక్యసరణి. 79

వ. చింతాక్రాంత యయి యొక్కింతతడవు తల వంచుకొని విచారించి పదం పడి నిట్టూర్పు నిగిడించి యాయిందువదన యారాజకం దర్పునిం గనుంగొని సవిషాదంబుగా నిట్లనియె. 80

ఉ. నీచరితంబు చూడ నతిశిష్టుర మయ్యెడుఁ లోకపాల దు
ర్వాచిక సూచి కాంకుర పరంపరఁ దూర్చెదు మాటిమాటికిఁ
నాచెవులందుఁ నీకుఁ దగునా యిటు సేయఁగఁ దప్ప నంటిఁ బా
ధాచరణంబు నైజమ గదా తలపోయఁ గృతాంత దూతకుఁ. 81

సీ. ఇదె యెల్లి కల్యాణ మేతెంచుచున్నది.
యీ యవాచిక వార్త లిపుడు మానుఁ
వర్ణింపు నిషధభూవరుని నోపితి వేని.
యీదోష మఖిలంబు నెడలుఁగానిఁ
యుండు నీ విచ్చోట నూఱట నేఁ డెల్లి.
సురల కిప్డేమి వేగిరము వచ్చెఁ
నలుని రూపచ్ఛాయ దిలకించె నీయందు.
హంస సూపినచిత్ర మాత్మఁ దలఁపఁ

తే. హస్తములు మోడ్చి వేఁడెద ననఘ. నిన్నుఁ
మాను మిటఁ బట్టి యే నీకు మాన్య నేని.
పాకశాసన ముఖ్య దిక్పాల వర్య
పాణిపీడన కార్య సంప్రార్థనంబు. 82

క. ఈరీతి నాతలోదరి
సారతర సుధా ర సౌరస ప్రసవ ర సా
సార సరసోక్తి సరణీ మ
హారాజకుమారునకు నుపాయన మొసఁగెఁ. 83

ఉ. మైత్రియుఁ బ్రేమయు న్మనసు మచ్చికయు న్మెఱయ. న్వరాట రా
ట్పుత్రిక వల్కినఁ. న్నిషధభూపతి దైవత కార్య కల్పనా
సూత్రము దప్ప నీ. కెలమి సొంపు మదిం దలకొల్పి. చిత్రవా
క్చిత్రశిఖండినందనుఁడు చేడియ నల్లనఁ జూచి యిట్లనుఁ. 84

సీ. హరి కల్పవృక్షంబుఁ బ్రార్థించి వినుఁ గోరి
దివికి రావించిన, దిక్కు గలదెఁ
సర్వకామద మైన సత్తతంతువున ని,
న్నగ్ని గైకొనిన, వే మనఁగఁ గలదుఁ
తనయొద్ద మన్న వాతాపితాపనునిచే
నిను నార్కొ వరముగాఁ గొనిన, నెట్లుఁ
కాంక్షించి యడిగినఁ, గామధేమవు నిన్నుఁ
ద్యాగంబుగా వీదె యంబుపతికిఁ

తే. గాన విను మేను జెప్పిన క్రమము లెస్సఁ
యతివ, వరియింపు వేల్పాలయందు నొకవిఁ
భక్తి దివిజుల చిత్తంబుఁ బట్ట కు ఁ,
నంతరాయంబు వుట్టుఁ గార్యముల కెల్ల. 85

వ. అని పలికిన నప్రతివిధానం బైన ప్రియావాప్తివిఘాతంబున
హృదయంబు గలంగిన. 86

దమయంతి దుఃఖించుట

సీ. ప్రవిమ లాక్షీ నభోనభ స్యాంబుదములకు
నవ వృష్టి ధార లై యవతరిల్లి,
యాకర్ణ దీర్ఘ నే త్రాంభోరుహములకుఁ
గమవీయ నాళ భావము భజించి,
కలిత కజ్జలిత ముక్తా హార లతలలో
హరినీల రత్న నాయకతఁ దాల్చి,
లలిత వక్షోజ కుట్మల చుంబినంబున
మధుప దంపతుల సామ్యంబు వడసి

తే. వేఁడి యశ్రులు నిగుడంగ, వెక్కి-వెక్కి,
యేడ్వఁ దొడఁగె లతాంగి పృథ్వీశుమ్రోల
మృదుల పరివేద నాక్ష రోన్మిశ్ర మధుర
కంఠ కాకు వికార కాకలిక యలర. 87

వ. ఇట్లు గద్గదికా నిరుద్ధ కంఠనాళ యై యబ్బాల యశ్రుకణంబులు కొనగోళ్లఁ మీటుచుం దల వాంచి యేడ్చుచున్నం గనుంగొని, దివి జోపకార కార్య ప్రయోజన సంస్తంభితం బైన విప్రలంభ వేదనా భరం బప్పు డుద్దీపితంబై భరింపం గొలంది గాక విశ్వం భరావల్లభుండు మనంబున సంక్షోభించి విభ్రాంతుండై, తన్నునుం దన వచ్చిన కార్యంబునుం దన్నుఁ బుత్తెంచిన వేల్పులను మఱచి, యవస్థా వశంబున ముచితానుచిత వివేకంబు దప్పుటయు, భావనా విరూఢంబులైన ప్రియా విలాపంబులుగా వితర్కించుచు నిట్లనియె. 88

నలుఁడు దమయంతికి తన వామాదికముల వెలడించుట

క. ఏమిటి కేడ్చెదఁ వానన
తామరసం బెత్తిచూడు తరుణీ నన్నుం
గోమల కటాక్షి వీక్షా
దామకమున వీరసేన తనయుని నలునిఁ. 89

తే. కాంత యశ్రు బిందు చ్యుతి కైతవమునఁ
దివిరి బిందు చ్యుతక కేలిఁ దవిలె దీవు.
సారెసారెకు సాము సంసారమును స
సారముగఁ జేయుచు మసారసార నయన. 90

వ. చెలువ, చెక్కుటద్దంబునం జేయిడి యేల చింతించెదఁ వేటికిం బల్లవపాటలం బైన యధరంబు మీఁట లెగయ వేఁడి నిట్టూర్పు గాడ్పులు నిగిడించెదఁ వేకతంబున గద్గదిక నొందెదఁ వే కారణంబున నశ్రుకణంబు లురుల నేడ్చెదఁ వీ సంతాపంబునకు నేది హేతువుఁ దప్ప నాదం గదాఁ యాత్మ నిహ్నవం బపరాధం. బొక్కొఁ శుద్ధాంతప్రవేశంబు దోసంబొఁ దేవదూత్యంబు ప్రత్యవాయంబొఁ చెప్పుము; సేవకులకుం దప్పుగలదేఁ కలదేనియుం గిరీట మాణిక్య మయూఖ పుంజంబులఁ జరణ కంజంబుల వివాఁహించెద, ననుగ్రహింపుము; కృపాదృష్టి దానంబునకు బద్ధముష్టివి

గాకుము: వదనంబు వికసించుం గాక: హృదయంబు ప్రస
న్నంబు గావలయు: స్నిగ్ధ భాగంబుల మందహాస లవంబులు
గందఱించుం గావుత: భ్రూ ల తాంచలంబులు లీలా చంచలంబు
లయ్యెడు: నపాంగప్రాంగణంబులం దరంగితంబు లగు కలికి
చూపులు నాపయిం బొలయింపుము: బాష్ప ధారా వృష్టి వ్యపా
యంబున దర హసిత చంద్రికాలోకంబు ప్రకాశింపందగు:
మధుర వచో మృతంబు చెవులకుం జవి చూపు: మాలింగనం
బపేక్షించెదఁ: గుచంబులకుం బరిచర్యసేయ నిమ్ము: జొంబ
నంబు దయ సేయుము: పయోధ రోత్సేధ శిఖరికూటంబున న
ఖాంకురాంక నవ శశాంక రే ఖాభ్యుదయంబు ఘటియింపఁజేయ
ననుమతింపు. మని మన్మథోన్మాదంబునం బలికి యా రాజ
మన్మథుండు. 91

తే. కొంత తడ వివ్విధంబున భ్రాంతిఁ బొంది.
యంత సంప్రాప్త సంస్కారుఁ డగుచు. నాతఁ
డమర కార్యంబు విచ్ఛిన్న మగుటఁ దలఁచి.
యంతరంగంబులోన ని ట్లనుచు నుండె. 92

దూత్యవైఫల్యమునకు నలుఁడు చింతించుట

క. ఏ మని తలఁతు రొకో సు
భ్రామ ప్రముఖు లగు సుర లెదఁ నిఖి లాంత
ర్యాములు దమకార్యం బే
సీమెయి విభ్రాంతిఁ బొంది యిటు చెఱుచుటకుఁ? 93

క. పేరు ప్రమాద వశంబునఁ
బేరుకొనుట కల్ల యయ్యెఁ: బ్బుందారక కా
ర్యారం భోదయమున కది
యారూఢం బైన విఘ్న మై ఫలియించెఁ. 94

ఉ. అదిఁ బరోపకార పరులై చరియించిన యట్టి యాంజనే
యాదులఁ బోల నైతిఁ: నిపు డక్కటఁ: దైవత కార్య సిద్ధి వి

చ్చేదము నొందెఁ నేమి యని చెప్పుదు నింక నమర్త్య పంక్తిఁకు
న్మామలు సంఘటింపఁగ సమర్థు లె యెందును రాయబారముల్ఁ 95

తే. వగవ నేటికిఁ నే మన వచ్చు నిపుడుఁ
చేతనా హానిఁ గార్యంబు చిన్నవోయెఁ;
జేతనా హాని దైవంబు *చేత వచ్చెఁ;
దైవగతి దాఁట వచ్చునే దేవతలకుఁ 96

తే. అని విచారించుచుండె నయ్యవనినాథుఁ;
దంతకయ మున్న నలునిఁగా నతని నెఱిఁగి,
యెదురు గద్దియ డిగ్గి, పృథ్వీశతనయ
యవనికాంతరమున నోల మాస గొనియె. 97

క. ఆనంద బాష్పధారల
వానకుఁ, బులకముల యుద్భవమునకుఁ, దగ న
మ్మానిని గదంబ లతికకుఁ
దా నెచ్చెలి గాఁగ నుండెఁ ద దవసరమునఁ. 98

దమయంతికి మారుగ నలునితో వామె చెలికత్తె పలుకుట

వ. ఇత్తెఱంగున నమ్మెఱంగుఁబోణి తెరమఱుంగున నుండియు
లజ్జా వశంబునఁ బలుక నేరక సమయోచితంబు లగు భాషణం
బులు చెలిక త్తియకుం గఱపి పుత్తేర, నబ్బోటి నిషధ రాజుం జేరి
యిట్లనియె. 99

తే. అర్థి సాధారణమునకు నభయ మిత్తు
వజ్ర పాతంబు ఘోరమై వచ్చినపుడు;
నతను పూఁదూపులకు భయం బంది యున్న
నాకు నభయంబు గృప సేయ నీకు బరువెఁ 100

ఆ. ఆత్మ కాండకారుఁ డగువసంతునకు నె
య్యంపుఁ జూట్ట మైన యంగభవుని

---

* చేఁత

నిందుమదిఁ దలంపు చండాల జాతిగా:
వానికై యభీతి దాన మొసఁగు. 101

మ. అనుమ సారథు సార పారజీకి నెయ్యంపుం జెలిం బోసి తి
య్యని వాక్యంబున బోటి భీమసుత మా తై యేర్పడం బల్కినఁ.
మన మాహ్లాదముఁ బొందుచుండఁగను భూనాథుండు గంభీరతఁ
వినఁ డయ్యెఁ సురరాజ కార్య ఘటనా విఘ్నంబు వాటిల్లుటఁ. 102

వ. చెలిక త్తెయుం గ్రమ్మఱి దమయంతీసమీపంబునకు వచ్చె నప్పుడు.

నలదమయంతులు లోలోనఁ జింతిల్లుట

ఉ. 'నిక్కపుదూత గాని ధరణీపతి ముందట నేమి యంటినో
పెక్కులు మాట లేఁ' ననుచు భీమతనూభవ నెమ్మనంబునఁ
గ్రుక్కుచునుండెఁ; నైషధుఁడుమం గడుఁ జింత వహించె విన్న నై.
'యక్కట! దేవకార్య మిటు లాఱడిపోవునె!' యంచు
నాత్మలోఁ. 104

హంసాగమవము

ఉ. ఆసమయంబునం గనక హంసము హంసపథంబు డిగ్గి. యు
ద్భాసిత కాంతి నల్దెసలఁ బర్వఁగ నచ్చటి కేఁగుదెంచె. జిం
తా వసుపేతు లై విగత ధైర్యత వివ్వెఱఁ గంది యున్న యా
రాసుత. రాజకన్య ననురాగ మెలర్పఁగ నుద్ధరింపఁగఁ. 105

వ. ఏఁగుదెంచి పూర్వ పరిచయంబున నుర్వీకాంతునిచేతను దమ
యంతి చేతను సంతోష సంభ్రమ సహితంబుగా నుపలాలనంబు
వడసి యమ్మరాళంబు నలున కి ట్లనియె. 106

హంస సాంత్వనముల బల్కుట

కా. నీ యంతఃకరణంబు నిర్మలము: వర్ణింపంగ శక్యంబె నీ
భూయస్త్వంబుఁ జగత్ప్రసిద్ధములు నీ పుణ్యప్రభావంబు; లే

లా యీలాగునఁ జింత నొందెదవుఁ కార్యావ్యాప్తి యోఁగా దచేఁ
యా యింద్రాదులు నీ నిజం బెఱుఁగరే యబ్జారివంశాగ్రణీఁ 107

వ. అని వైదర్భిం గనుంగొని.

తే అమ్మ దమయంతి, యంతరంగమ్ములోన
మాను నందియ; మీతండు మగఁడు నీకు;
నాఁడె దా నానతిచ్చినవాఁడు బ్రహ్మ;
త ద్వచనమున కన్యధాత్వంబు గలదెఁ 109

వ. అని యయ్యాద్దఱ నుద్దేశించి 'దంపతులకు మేలు గావలయు; నుత్తరకర్మంబవిఘ్నం బగుం గాక; నాకును నరసిజాసను ప్రసాదంబున సకల భూతాంతర్వర్తనంబులు దెలివిపడి యుండు; నిప్పుడు చింతాభరంబులం గలంగిన మీ యంతరంగంబుల విషాదం బపనయింప వచ్చితిఁ; బోయి వచ్చెద' నని సముచిత ప్రకారంబున నయ్యిరువురచేత ననుజ్ఞాతుం డై పతంగ పుంగ వుండరిగెఁ, దదనంతరంబ.

క. కనక మరాళం బిక్రియ
నునుకంపను బుద్ధి వెప్పి యరిగిన వెనుకన్
మనమునఁ జింతాభరములు
జనపతికి, విలాసవతికిఁ జయ్యనఁ బాసెన్. 111

నలుని చిత్తశుద్ధికి దేవతలు హర్షించుట

వ. అప్పుడు నృపాలుండు హేమ మరాళ సాంత్వ నాలాప బలంబున నెట్టకేలకు మనంబునం జేవ దెచ్చుకొని దిక్పాలురం దలంచి నమస్కరించి యిట్లనియె.

ఉ. భావములో నదంభ యగు భక్తికి సంతస మందుఁ దొందెఁ; నొం
డే విధియింపుఁ దివ్పుడ కడీందిగ దండము, దప్పు గల్గి నేఁ
నీవిరహానలంనబుకు నిం కిట నేమియు నోర్వ లేఁ జుఁడీ,
దేవతలార, మన్మథుని తీవ్రశరంబులు గాఁడి పాఱుఁగన్. 113

వ. అనంతరంబ తిరస్కరిణీ తిరోహిత యై యుండి య క్కుండి
నేంద్రనందన రాజనందనున కి ట్లనియె: 114

ఉ. ఓ రజనీక రాన్వయ పయోధి నిశాకర. యేఁ బ్రతివ్రత
గూరిమి మీఱ నొక్కరునిఁ గోరి వరింపఁగ, నున్నవారి కె
వ్వారికి నెగ్గుగాఁ దలఁప వచ్చునెఁ నిన్ను వరింతు నెల్లి బ్యం
దారకులు గ నృపాలురను దక్కినవారును జూచుచుండగ. 115

తే. ఎల్లలోకధర్మంబులు నెఱిఁగి యుండి
యేల సేయుదు రమరేంద్రు లీరసంబుఁ
వాది వారికి వందనం బాచరించి,
తదనుమతి నిన్ను వరియింతుఁ దథ్య మిదియ. 116

మ. అను చనోన్యము పెద్దయేనిఁ దడ వేకాంతంబున న్వారు వో
యిన పోక ల్విను చంతరిక్ష గతులై యింతంతటం గాన రా
క నిగూఢాకృతి నున్నదేవతలు దక్కాలంబున రాజ నం
దను నంతర్హితుఁ జేసి, చేరి రతఁడుం దారు న్నిజస్థానము. 117

తే. నలుని దూతత్వ మిబ్భంగిఁ దెలియఁ జూచి,
త న్మన ఖ్యుద్ధి కొంది రాత్మల ముదంబుఁ,
దమ్ము నక్కాంత వరియింపఁ దలఁపు లేమి,
ఖేద మందుచు నుండి రిం ద్రాది సురులు. 118

స్వయంవరాగతుల యభివర్ణనము

వ. అనంతరంబ కామరూపం బగు నా సుక్రా మాది చతుష్టయం
బుపాయాంతరంబున దమయంతి వరియింపం దలంచి, వంచనా
నైపుణ్యంబున నలరూపంబులు ధరించి, స్వయంవరకాలంబు
ప్రతీక్షించు చుండిరి: నిషధరాజును భోజరాజాధికార పురుష
నిర్దిష్టం బైన రమ్య స్థలంబున సపరివారుం డై బృందార కాను
మతి వడసి వసియించె: నయ్యవసరంబున. 119

మ. చతురంగ ధ్వజినీ సమేతు లగుచుఁ శస్త్రాస్త్ర విద్యా నివుల్
రతిరాజ ప్రతిమాన మూర్తులు శరద్రా కేందు బింబాననుల్
చతు రంభోధి పరీత విశ్వ వసుధా చక్రంబునం గల్గు రా
సుత లెల్లం జనుదెంచి రవ్విభవముం జూడంగ నొక్కుమ్మడిఁ.

తే. రాజవంశజుఁ డై యుండి రానివాఁడు,
కామబాణంబులకు గుణీ గానివాఁడు,
సప్త సాగర మధ్య భూ చక్రమునను
నృప కుమారుండు లేఁడు పన్నిదమునకును. 121

క. కొందఱు తరుణీ వరింపం,
గొందఱు బలిమిని హరింపఁ, గొందఱు సూడఁ,
గొందఱు భూషింపను, నృప
నందను లేతెంచి రుబ్బున న్మహామునకుఁ. 122

తే. తిలలు పై నెత్తి చల్లిన దిగువఁ బడని
యంత సందడి పెంద్రోవలందుఁ గలిగె,
నఖిల దేశంబులందుండి యవనిపతులు
పైఠ వాలోకమునకును వచ్చుచుండ. 123

క. తఱి చగు పెనుసందడిలో
నిఱుకటమునఁ బద్మనృపతి యీవగ్రహముం
దొఱఁగుట యభీప్సితార్థం
బబచేతికి వచ్చినట్ల యని వెత కుడుచుఁ. 124

తే. వెనుక ముందటి సమ్మర్దమునఁ గరంబు
దందసిలి మధ్యమున నున్న ధరణివిభుఁడు
యంత్ర సిద్ధార్థ భావంబు నలమికొనియుఁ,
దను నసిద్ధార్థుఁ గా నాత్మఁ దలఁచుచుండు. 125

వాసుకి, కర్కోటకుల యాగమనము

ఉ. కోటి భుజంగపుంగవులు గొల్వఁగ, వందిజనంబు ముందటం
జాటువు లాగ్గడింప, ఫణ సంభృత రత్న దిశా విభాపి యై,
పీటిజనంబు లెల్ల దను విస్మయ మొంది కనుంగొనంగఁ, గ
ర్కోటకుఁ డేఁగుదెంచె మద ఘూర్ణిత పాటల నేత్ర పద్మఁ డై .126

మ. ప్రమ థాధీశ భుజాంతర స్థల ఘన ప్రాలంబహారం బద
భ్ర మనోజ్ఞాకృతి వచ్చె వాసుకి ఫణా పర్యంత మాణిక్య మం
జు మయూ ఖాంకుర పుంజ మంజుల వభస్కుఁడై భుజం గాంగనా
సముదాయం బిరువంకఁ బాడఁగ యశ స్సంగీత గాథావళుల్ .127

వ. ఇం ద్రాగ్ని యమ వరుణు లేతెంచిరి; తక్కిన దిక్పాలురు
రాఁ జొందు గా దయ్యె రాక్షసునకు. 128

సీ. రాజు నొజ్జల మంత్రరక్షిబలంబున
రాఁ జొందు గా దయ్యె రాక్షసునకు.
దమయంతితోడి నేత్రస్పర్ధ కతమున.
నిజవాహనము రామి నిలిచె గాలి.
తనరూపు కైలాసదర్పణంబునఁ జూచి
ప్రీదఁ గుబేరుఁ డిల్వేడలఁ దయ్యె.
నర్ధనారీశ్వరుం డగుట సీకానుండు
సామేని యంకిలిఁ జాఁగ కుండెఁ,

తే. దాను వహియించు ధాత్రి కెవ్వానిఁ బెట్టి
వచ్చు నటు గాన శేషుండు వచ్చు టుడిగె.
ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగము వేల్పు
దగవు గా దని రాఁ దయ్యెఁ దాత వేల్పు. 129

తే. ఇట్లు త్రైలోక్య వాసులు నేఁగుదెంచి
రమ్మహోత్సవమునకు నయ్యవసరమునఁ
బ్రసవసాయక నారాచ వక్షి జాల
మహిత వాతూల తూలాయమాను లగుచు. 130

వ. అప్పుడు కనకమయ రమ్య హర్మ్య నివేశంబులం గ్రథకై శి
కాధీశ్వరుండు విడియింప నభిన వాద్యాగతు లగు మూఁడు
లోకంబుల రాజులును విడిసిరి; యా రాజ సమాజంబు గుండిన
నగరంబునందుఁ, బుండరీకాక్షు జఠరంబునందు భువనత్రయం
బును, గుంభసంభవు హస్తాంభోరుహంబునందు నంభోధి
చతుష్టయంబును, బంచాక్షరంబునందుఁ బరమేశ్వరుండునుం
బోలె, నసంబాధం బై యుండె; నానా విచిత్ర చిత్రంబు లగు
పుర భవన భిత్తిభాగంబులతోడి ప్రతిస్పర్ధంబోలె నాకాశభాగంబు
మూర్ధాభిషిక్త మకుట రత్న ప్రభాభారంబులచేతఁ గిర్మీరితం
బయ్యె. నమ్మహోత్సవాడంబరం బవలోకింప నంబరంబునఁ బీతాం
బర త్ర్యంబకులు దేవతా కదంబంబులు గొలువఁ గొల్వుండిరి;
కందళిత హృదయారవిందం బైన సనక సనందనాది యోగీంద్ర
బృందంబును మందపాల బిక దాల్భ్య శైభ్యక భరద్వాజ
గౌతమ ప్రభృతి మహర్షిసందోహంబును దగిన నెలవులనుండి
విలోకించుచుండె; సముత్తుంగ మంగళ మృదు మృదంగ
వినాద భంగీతరంగిత సంగీత ప్రసంగంబై విబుధ వారాంగనా
జనంబు నభోరంగంబునఁ బ్రవర్తించె; వెండియు; 131

వ. మగువలు భూమిపాలురకు మాటికి మాటికి వైచు కుంచెల
న్నెగసిన ఘుమారు తౌఘములు, నిర్భర సౌరభ సంప్రదాయ మిం
పుగ వధివాసధూపములఁ బ్రోది యొనర్చు నిచ్చె నర్చనల్
గగనమున న్మహోత్సవముఁ గన్గొన వచ్చిన దేవవంశ్తికిఁ. 132

తే. అల్లనల్లనపీచె మంచాంతరములఁ
జంచ దవసీంద్ర చయ చంద్ర చంద నాను
లేప నైపథ్య కుసుమ మాలా పరాగ
గంధ వహ మైన చల్లని గంధవహము. 133

సీ. పైపై మహోశ్చర్య పర్యుత్సుకంబు లై
తనమీఁద నృపుల నేత్రములు వ్రాల,
నలినాప్త సన్నిధి నక్షత్రములు వోలె
రాజులు దనమ్రోలఁ ద్రిభలఁ దొఱఁగ,
నఖిల లోక మనోజ్ఞ యై యెప్పు తన మూర్తి
చిత్తసంభవు నైన సిగ్గుపఱుపఁ,
దన ప్రాభవము దేవతాకోటి నైనను
బాణిపద్ములు మోడ్పంగఁ జేయ.

తే. వలపు మిగులఁ, బతింవరా వరణ యోగ్య
రమ్య శృంగార కలితుఁడై రాజవీథి
నల్ల నేతెంచి యొక్క సింహాసనంబు
నధివసించెను నలుఁడు మంచాగ్రభూమి. 134

తే. కదిసి పరిపాటి మణిమంచకములమీఁద,
రాకుమారకు లై యున్న నాకవిభులు
నలుని యమకంబులై యున్కిఁ దెలియఁ జూచి,
తారు నవ్వేళ నల రూప ధారు లైరి. 135

ఉ. ఈసకలంబునం గల మహీపతి వర్గము నున్న నుండ సీ,
యానభ యొప్పె నప్డు విషదాధిపుచేతఁ జతుర్దిగీశచే;
వాసవ లోక దివ్య వనవాటిక సర్వనగాధ్య యయ్యె ను
ద్భాసిత లక్ష్మి నొందున కదా యల కల్పక పంచకంబుచేఁ. 136

వ. ఇవ్విధంబున సుమేరు భూధర కూట సన్నిభంబు లగు హాటక మంచకంబుల మీఁదఁ, గరోత్కటక వాసుకి ప్రభృతు లగు పాతాళ భువనవాసులును, మేధాతిథి ప్రధాను లగు వసుధా లోక వాస్తవ్యులును, బాకశాసన పరేత రాజ ముఖ్యు లగు త్రివిష్టప నిలయులును సుఖోపవిష్టులై యుండుటఁ గనుంగొని, సంతుష్టాంతరంగుండై, భీమభూపతి తనదెందంబులోన 'నీయున్న యందఱు బృందారక సంకీర్తనీయ చరిత్రులు, వీరి కుల శీల వృత్త విభవంబు లెఱింగి

వర్ణించి దమయంతికిం జూపిచెప్పం. త్రైలోక్యజనని నిత్యప్రగల్భవాచాల భగవతి భారతీదేవి చక్కం దక్కినవారు నేర.' రని విచారించి. యమ్మహాదేవి నిట్లని ప్రస్తుతించె. 137

భీమభూపతి సరస్వతిని ప్రార్థించుట

దండకము

జయ జయ జనయాత్రి. కల్యాణ సంధాత్రి. గాన్ధర్వ విద్యా కళాకణనాళాం. త్రివేదీవళీం సార సాహిత్య సౌహిత్య నిర్వర్తిత ప్రోల్లస ద్భక్తరజ్జా. మనేకాభిచార క్రియా హోమ ధూమావళీ మేచ కాథర్వ ణామ్నాయ రోమావళీం. కల్ప శిక్షా రాకల్పసాక్షి చ్ఛరిత్రాం నిరుక్త ప్రియోక్తిం. భుజ ద్వంద్వతా మళ్నువానేన సంశోభితాం ఛన్దసా జాతివృత్త ప్రభేద ప్రభిన్నేన. విద్యామయీం త్వాం భజే:

భగవతి. గుణదీర్ఘ భా వోద్భవాం సంతతిం సందధానం మహాశబ్ది నిష్పాదకవ్యాక్రియా శాస్త్ర కాఙ్చీకలాపం కటీమణ్డలే బిభ్రతీం. జ్యోతిషా హారదణేన తారోదయ స్ఫూర్తి విద్యోతమానేన విభ్రాజితా. మాత్మపక్షీనురా గాన్వితాభ్యా ముభాభ్యాంచ పూర్వోత్తరాభ్యాం మహా దర్శనాభ్యాం ప్రతిష్ఠాపితోష్ఠ ప్రవాళాం. పర బ్రహ్మ కర్మార్థ భేదాద్విధాయ ద్విధా స్వం శరీరం ప్రతిష్ఠాం పరాం ప్రాప్తయా చారు మీమాంసయా మాంసతే నోరుయుగ్మేన సమ్యక్పరాచ్ఛాద నం లాలయన్తీం. ముహుః పత్త్రిదానే గుణాన్వితపూగాస కృత్ఖణ్డనప్రౌఢి మాఢౌకమా నేన దన్తాత్మనా తర్కితత్రేణికామ ప్యభిఖ్యాం ముఖేఖ్యాపయన్తీం. ధ్రువం దేవి వన్దేతమాంత్యా మహమ్.

ద్రుహిణ గృహిణీ. మత్స్య పద్మాది సం లక్షితం పాణిపద్మం త్వదీయం పురాణమ్. శిర స్తావకం నిర్మలం ధర్మశాస్త్రమ్. దలాభ్యాం భ్రువా వోంక్రియా మన్త్రిరాజస్య. తద్బిన్దునా చిత్రకం

ఫాలభాగే తదర్ధేన్దునా తే విరిఞ్చి ర్విపఞ్చి కల క్వాణనా కోణ
చాపం ప్రణిన్యే స్వయమ్.

భవతు మమ సదా శుభం భారతి. త్వత్ప్రసాదా దసాధారణా
త్సత్కృపాధారభూతం ప్రభూతమ్. నమ స్సోమ సిద్ధా న్త కాన్తాన
నాయై. నమ శ్శూన్య వాదాత్మమధ్యాన్వితాయై. నువిజ్ఞాన సామ స్త్య
హృత్పద్మజాయై. నమస్తేఽస్తుసాకారతా సిద్ధిభూమ్నే. నమస్తే
ఽస్తు కైవల్య కల్యాణ సీమ్నే. నమస్సర్వ గీర్వాణ చూడామణి
శ్రేణి శోణ ప్రభా జాల బాలాతప స్మేర పాదామ్బు జాయై. నమస్తే
శరణ్యే. నమస్తే వరేణ్యే. నమ శ్శర్మదాయై. నమోనర్మదాయై.
నమశ్శాశ్వతాయై. నమో విశ్రుతాయై. నమ శ్శారదాయై. నమస్తే
నమస్తే నమః. 138

వ. అని ప్రస్తుతించిన. 139

సరస్వతీ సాక్షాత్కారము

మ. జగతీనాథుని ముందట న్నిలిచె సాక్షాత్కారముం బొంది యా
జగదేక స్తవనీయ శారద శరచ్చం ద్రాత పాలోకము
న్నగవుం దేటయు దివ్య దేహ రుచియుఁ సమ్మోహనం బొంది చె
ల్వగు చుండఁ గరుణా పరాయణత నయ్యాస్థాన మధ్యంబునఁ.

ఆశ్వాసాంతము

శా. లాటీ చిత్త సరో మరాళ, కుకురీ లావణ్య లోలాత్మ, క
ర్ణాటీ నృత్య కళా విలోకన సమారంభ ప్రియంభావుకా,
ఖోటీ నేత్ర చకోర చంద్ర, మగధీ పుష్పా స్త్రి, చోళీ కుచా
ఘాట స్థాపిత మన్మథాంక కుహళీ గాఢాంకపాళి ప్రియా. 141

క. మందార మంజరీ మక
రంద సుధా మాధురీ ధురా ధుర్య వచ

స్పందర్ప. రూప రేఖా
కందర్పా, పాండ్యరాజ గజ పంచాస్యా. 142

మాలిని.

హర చరణ సరోజ ధ్యాన విష్ఠాగరిష్ఠా.
ధరణీ భర దిధీ ర్షాధుక్ర తాహార్య వర్యా.
తరుణ కమల నేత్రా. తల్లమాంబా సుపుత్త్రి.
విరహిత మద శంకా. వీరనారాయణాంకా. 143

గద్యము

ఇది శ్రీమత్కమలనాభపౌత్త్ర మారయామాత్య పుత్త్ర వకుల విద్యానవాథ
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారవైషధ కావ్యంబునందు
చతుర్థాశ్వాసము.

శృంగారనైషధము

పంచమాశ్వాసము

[స్వయంవర మండపమునకు దమయంతి యాగమనము – రాజులకు దమయంతి సౌందర్యము విస్మయము గొల్పుట - నరన్వతి దమయంతికి వరణీయు లొక్కొక్కరి ఘనతను వర్ణించి చెప్పుట - దేవతలు – వాసుకి – పుష్కర ద్వీపాధిపతి – శాక ద్వీపాధిపతి హవ్యుఁడు – క్రౌంచ ద్వీపాధిపతి – కుశద్వీపాధిపతి – శాల్మలి ద్వీపాధిపతి – ప్లక్ష ద్వీపాధిపతి – జంబూద్వీప రాజులు – ఉజ్జయినీపతి – గౌడ దేశాధిపతి – మథురాధిపతి – కాశీరాజు – అయోధ్యాధీశుఁడు – పాండ్యభూపాలుఁడు – కళింగ రాజు – వేపాళ భూవిభుఁడు – కామరూపాధిపతి – ఉత్కల దేశాధీశుఁడు – కీకటాధీశ్వరుడు – ఐదుగురు నలుల అద్భుతాభి వర్ణనము – దమయంతి వలువి గుర్తించుట – ఆశ్వాసాంతము.]

శ్రీ పా దాంభోరుహ సం
స్థాపిత మణీ మకుట కటక ఝళఝుళ నిన దా
టోప వికంపిత విమత
క్ష్మాపాల కు లాంతరంగ, మామిడిసింగా. 1

వ. ఆకర్ణింపుము. 2

తే. అట్లు సాహిత్యకరించిన యఖిల జనని,
భారతీ దేవిఁ జూచి భూపాలకుండు
న మ్మహాస్థానమున నున్న యఖిల జనులుఁ,
జేతు లెత్తి ప్రణామముల్ చేసి రర్థి. 3

స్వయంవర మండపమునకు దమయంతి యాగమనము

వ. అప్పుడు భోజరాజు తత్కాల వేద్యంబు లగు శకున స్వరాదుల
యానుకూల్యం బెఱింగి నిజతనూజ నమ్మహాదేవికి నప్పగించు
వాడై యంతఃపుర పరిచారికా జనంబుల నియోగించిన. 4

సీ. అఖిల దిగ్దేశ రా జాకర్షణ క్రియా
మహనీయతర సిద్ధ మంత్ర విద్య,
యాకార రేఖా సమభ్యుత్థి తానన్య
సాధార ణాశ్చర్య జలధి వేల,
నేపథ్య హీర ప్రభా పూర నిర్మల
వారి ణింబిత నిజ స్వచ్ఛ కాంతి,
సంకల్పభవ దూత సదృశ క ర్ణాకల్ప
కహ్లార సౌర భాగత మదాళి,

తే. బహు విరోధి మణి ప్రభా పల్ల వాగ్ర
మల్లి సంగ్రామ ఖురళికా మండలాయ
మాన నానా పరిష్కార మహిత గాత్రి,
మనుజపతి పుత్రి యాస్థానమునకు వచ్చె. 5

తే. అతివ పీతావదా తారు ణాపిత మణి
దీప్తి కల్పిత దేహోపదేహ యగుచు
సార గోరోచనా గంధసార ఘుస్మృణ
మృగమ దాలేప పునరుక్తి మేలుకొలిపె. 6

సీ. కర్పూర కస్తూరికా ప్రవాహంబులు
ప్రవహింప లోచన ప్రాంగణములఁ,
గించి ద్దిగంబరీకృత రద ద్యుతి పెంపు
పలుకుబోటికి నైన భ్రాంతి గాఁగ,

భూషా మణీ వ్యాజమున నంగకంబుల
జనుల చూపులు వినిశ్చలత నిలువ,
మహనీయ లావణ్య మధువు నెమ్మనముల
నాకంఠముగఁ గ్రోల నవనిభుజులు,

తే. నలుఁ బ్రసూన చాపంబున గెలువ లేని
యంగభవునకు శక్ర చాణాసనంబు
బహు విభూషణ రత్న శోభా మిషమునఁ
దాను గల్పించు చంద మందంబు నొంద. 7

మహాస్రగ్ధర

చతురత్వం బొప్పఁగా నప్సరస లుభయ పార్శ్వంబులఁ
బాడుచుఁ రాఁ,
జతురంత శ్రైష్ఠ్వర యాన స్థ యయి తరుణీ యాస్థానముం
జొచ్చి వచ్చెఁ
శతప త్త్రిక్షీ క రా ట్టో చ్చలిత ధవళరు క్చామరాళీ మరాళీ
కృత లీలా లాస్య కేళీ కిసలయిత కలా ఖేలనం బొప్పు మీఱఁ. 8

రాజులకు దమయంతి సౌందర్యము విస్మయము గొల్పుట

సీ. దవ్వుదవ్వులఁ గన్ను తనివి వోవఁగఁ జూచి,
పర మాద్భుతం బాత్మఁ బాదుకొల్పి,
సక లాంగకంబులు జాదుకోఁ బులకించి,
చే యొకించుక యెత్తి చిట్ట మిడిచి,
కదియ నాసా శిఖాగ్రమునఁ దర్జని మోపి,
మూర్ధంబు గంపితంబుగ నొనర్చి
కరతెప్ప లొరయంగఁ గనుదమ్ము లర మోడ్చి,
బొమదోయి యొక్కింత పొడవు సేసి,

తే. లలన సౌందర్య రేఖా విలాసమునకు
నిచ్చ మెచ్చని రా జొక్కఁ డేని నరిది

య మ్మహాస్థానమున నున్న యఖిల వార్ధి
వలయి తాశేష మేది నీశ్వరులయందు. 9

వ. ఇట్లు రాజులు పరమాశ్చర్యంబు నొందుచు నంతర్గతంబున. 10

తే. తరుణీ వదనంబు సాక్షి త్సుధాకరుండు.
లలి నభంబు శశాంకుండు లాక్షణీకుఁడు:
ముఖ్య మగు కామ చాపంబు భ్రుదిత బొమలు.
పువ్వు గుణమాత్ర వృత్తి సద్భుద్ధిఁ దలఁప. 11

చ. మడవక ముష్టి యోగ్య మగు మధ్యముతో నెలవంకయైన య
ప్పుడఁతుక భ్రూ లతా ధనువు పట్టి మనోభవుఁ డింత నుండియుఁ
విడుచున కాని మానఁ; డీది నిక్కము, షట్పద కీట జుష్ట మై
యుడుగక కమ్మధూళి నుపి యొల్కుచు నున్న పురాణచాపముఁ. 12

తే. మగువ తాటంక యుగ్మంబు మన్మథునకు
లక్ష్య యుగ్మంబు గాఁబోలు లలిఁ దలంపఁ,
గడఁగి సవ్యాపసవ్య మార్గణము లేయ
నైన రంధ్రంబు గాదె త దంతరంబు. 13

క. రతి పంచబాణ జాయా
పతి కేళీ సౌధ యుగళ పర్యంత సమం
చిత కాంచన కలశము లీ
శతపత్త్రిదళాయ తాక్షి చారు స్తనముల్. 14

క. ఈసుదతి శిరీష కుసుమ
కేసర సుకుమార; దీనిఁ గృత మతి నెవ్వ్మోఁ
జేసె నొకో నలువ కుశా
గ్ర్యాస కఠోరంబు లైన హస్తాగ్రములఁ: 15

క. చనుఁగవ ఘనమో? జఘనము
ఘనమో? యని నడిమి చక్కఁ గమిచి విధి గరం

బునఁ దూఁచె దీనిఁ: గా. కి
ట్లనువుపడునె వఱలపేర నంగుళులయెడల్; 16

వరస్వతి దమయంతికి వరక్రియలొక్కొక్కరి
ప్రవతను వర్ణించి చెప్పుట

వ. అని ప్రస్తుతించుచుండ ఘంటాపథంబున నేఁగుదెంచి యమ్మచ్చె
కంటి తండ్రి పంపునఁ జతుర్దంత యానంబు డిగ్గి భారతీదేవికిం
ప్రణామంబు నేసిన. 17

క. ఆశ్చర్యము లైన యనే
కాశీర్వాదంబు లొసఁగి యఖిలేశ్వరి లో
కేశ కుటుంబిని కారద
యా శశిబింబాస్య మ్రోల నక్షత లిడియెన్. 18

వ. ఇట్లు దీవించి చతు రంతయానం బెక్కఁ ననుజ్ఞ ప్రసాదించి. 19

తే. అవనిపతికన్య చ తురంతయానమునకు
దక్షిణపు టొక్కఁనం దుండి దయ దలిర్పఁ
బలికె సన కాది యోగీంద్ర భావ్యమాన
చరణ పంకజ యైన యా సరసిజాక్షి. 20

దేవతలు

ఉ. తొయ్యలి పీరె వేలుపులు తూర్పున ముప్పదిమూఁడుకోటు; లీ
యయ్యల వేఱువేఱ గొనియాడఁగఁ బట్టు సహస్రవర్షముల్;
నెయ్య మెలర్ప నిం దొకనినిఁ వరియింపఁ దలంచి తేని యా
దయ్యమునెత్తికోలు తుది దాఁకుట గాదె సరోజలోచనా. 21

క. సంతాన వాటికలును
జింతామణి వేదికలును సిద్ధ రస ధునీ
సంతానంబులు పీరికిఁ
గాంతా, విశ్రాంతి కౌతుక స్థానంబుల్. 22

క. అనిమిషత నిన్నుఁ జూడఁగ
నినుఁడి యగుఁ గాక యొకని కీ వేల్పులలో
వినుఁ మమృతాస్వాదనమును
నినుమడి యగుఁ గాక యధర మీ వొసఁగంగఁ. 23

వ. అనినవిని యబ్బాల కేలుదోయి మొగిడ్చి పాలంబునం గీలుకొలిపి వేలుపులకు వందనం బాచరించె. నప్పుడు బిరికా ధరస్థు లగు పురుషులు సమాసన్న నాయక ముఖ విషా దానుమేయం బగు దమయంతి మనో విరాగం బెఱింగి. ప్రావృషేణ్య పయోవాహం బులు రాజహంసావలిం బల్వలాంతరంబులవలనం బాపి మానస సరోవరంబునుం బోలె మాంజిష్ఠ మంజిమ విగాహి పదోష్ఠలక్ష్మి యగు నయ్యంగన భుజంగ పుంగవుఁ గదియం గొనివచ్చిరిఁ; కంజభవు భామయు నప్పద్మదళాక్షికిం బిన్నగాధ్యక్షునిం జూపి యిట్లనియె. 24

వాసుకి

క. పరిరంభ లగ్న గిరిజా
సురుచిర కుచ ఘుస్మణ పట్ట సూ త్రాంకముతోఁ
దరలాక్షి. వీఁడు చంద్రా
భరణు నఖిత బ్రహ్మసూత్రపదవి భజించెఁ. 25

తే. పాణి కంకణ మై యోగపట్ట మయ్యె
గంధ గజ యాన. కోటీర బంధ మయ్యె
వింటికిని నారి యై పెక్కు విధములందు
భూత భర్త భజించు నీ భుజగ విభుఁడు. 26

తే. హర జటా జూట చంద్ర రేఖామృతంబు.
నబల. నీ దగు దంతచ్ఛ దామృతంబు.
సమముగా రెండు జిహ్వలఁ జవులు సూచి.
నేర్చుఁటో వీఁడు చవి వాసి నిశ్చయింప. 27

ఉ. భావజకేళి వైభవము పట్టున నీ చిగురాకు మోవి యా
శీవిష నాయకుం డీతఁడు సేవ యొనర్చు టనర్థకారి గా
దో వనజాక్షి; య య్యమృత మున్నది నీయధరంబులోన; నే
లా వెఱవఁగా సుధారసమునందు విషంబు పరిస్ఫురించునే? 28

చ. ఫణ ఫలకంబు విచ్చి కడుఁ బ్రన్నని మే నెగయంగఁ జేయుచు
న్మణిమయ పీఠ మధ్యమున నాల్కలు గ్రోయుచు నున్నవాసుకిఁ
ఫణీ కుల సార్వభౌముఁ గని భామిని మైఁ బులకించె, భావుకుల్
ప్రణయ వికారమో భయముభంగియొ యంచు మదిం
దలంపఁగఁ. 29

తే. తమ్ము వరియింప కునికి దీర్ఘమ్ము రోఁజు
నహాలఁ గ్రేడించి నడచిరి యానధరులు
దీర్ఘ నిశ్వాస ధారా ప్రతీప పవన
వికట హాహా నినా దావళకున శంక. 30

తే. ప్రకట మందాక్ష సంకుచ త్పణము లైన
యురగముల యొడ్డుఁ బాపి య య్యుత్పలాక్షి
యానధుర్యులు గదియించి రవని భుజులఁ,
గాల మఱీఁ దమ్మిఁ బాపి చెంగలువఁబోలె. 31

పుష్కరద్వీపాధిపతి

వ. అప్పుడు పలుకుబోటి వరాటరాజకన్యకం గనుంగొని. 32

ఉ. ధీరతఁ బుష్కరాదు లగు దీవుల నన్నిటనుండి వచ్చియు
న్నా రిదె శీతభాను దిననాయక వంశజు లైన రాజ బృం
దారకు. లీ మ్మహారథులఁ దప్పక యిందటఁ జూడవమ్మ, శృం
గార ర సైక సర్గ రసిక ద్వ్యణు కోదరి, యాదరంబునఁ. 33

తే. తరుణి, నిస్తంద్ర పుష్కర దళ నిభాక్షి,
పుష్కరద్వీప మేలు నీ భూభుజుండు

నిర్మల స్వాదు సలి లాంబునిధి విహార
మతివ. యీతండు సీవును నాచరింపు. 34

క. భౌమ మగు నాకభువనము
భామిని. సావర్తభావభవ దద్భుత నా
భీ మండల. యీన్యప సు
త్రాముఁడు పాలించు దీవి ప్రథిత విభూతిఁ. 35

శా. అం దుండుఁ హిమ వారి శీతల తల న్యగ్రోధ వీథిఁ శతా
నందుం డంబుజ దివ్య మందిరములోనం గర్ణికా పీఠికఁ:
సందర్శింపఁగ వచ్చి యున్న నిను నా సర్వేశుఁ దీక్షించి యా
నందంబు న్మది నొందుఁ గాక నిజ నానా శిల్ప వైచిత్రికిఁ. 36

క. అవటమహీరుహం బొ
దీవికి ఫల పత్త్రి చిత్ర దీప్తి స్ఫురణఁ
భూవల్లభ వర నందన.
భావింపఁగఁ బించె గొడుగు భంగి భజించుఁ. 37

వ. అని పలికి భ్రూవల్లరీ వేల్లన వికారంబు చూచి యప్పల్లవాధర
యతని నొల్లమి యెఱింగి యద్దివ్యాంగనా తిలకంబు. 38

తే. 'లలన, పొద మవ్వలికి' నంచుఁ బలాకుటయును,
బుష్కర ద్వీప పతి యాస్య పుష్కరమునఁ
ద దనవాప్తిజ ఘన పరితాప వహ్ని
చిహ్న మగు కార్ష్ణ్య ధూమ మీక్షింపఁబడియె. 39

శాకద్వీపాధిపతి హవ్యుఁడు

క. రాజాంత రాభిముఖ మా
రాజముఖి విమానవాహ రయమునఁ జనుదుఁ,
రాజీవ గర్భ గేహిని
భోజ కులాభరణ మైన పొలఁతుకతోడఁ. 40

వ. ఒక్కరాజుం జూపి యిట్లనియె.

క. ఏ కాతపవారణముగ
కాక ద్వీపాంతరంబు సర్వముఁ బుణ్య
శ్లోకుఁ డీతఁడు పాలించు ని
కాకర ముఖి. హవ్యుఁ డంద్రు జనపతి నితనిఁ. 42

క. రమణీ రమణీయ తను కా
వమ కాతను నతను కీర్తివై భవు నితనిఁ
గమల గమలాక్షుఁ బోలెఁ
బ్రమదం బొరఁగ వరింపు పరికించి తగఁ. 43

తే. వీనిఁ గుల శీల శాలి కాలీనతా న
తంబు నానన చంద్ర బింబంబు నెత్తి .
బాల వీక్షింపు మేచ కోత్పల పలాశ
మాలికలఁ బోలు లలిత దృగ్జాలకముల. 44

సీ. అతి నిర్జరేశ్వరం బై యనశ్వర మైన
యైశ్వర్యమున రాజ్య మనుభవింపు.
చంచ చ్చకచ్చద చ్ఛా యాశ్రయం బగు
కాకవృక్షము వీడఁ జలుపు క్రీడ,
పాల మున్నీటిలో ఫణి రాజ శయ్యపైఁ
బవ్వళించిన కార్ముకపాణిఁ గొలువు.
పొడుపు గుబ్బలి మీఁదఁ బూర్ణిమా రాత్రులం
దొనరింపు చంద్రాత పోత్సవంబు,

తే. లలఘు సైనిక సంఖ్య సం ఖ్యాగ్ర విజిత
దాన వానీకుఁ డైన యీ ధరణీవిభుని
లలిత సౌభాగ్య రేఖా కళా విలాస
శక్తి భక్తిత మత్స్య లాంఛనునిఁ గూడి. 45

ఉ. వావిరి దుగ్ధ వారిధి యవశ్యము నీ విలస త్క-టాక్ష వీ
క్షా వికటాయతంబు ననిశంబు నొసర్చు నుండుఁ గాక వే
లా వన వాటికా తరు పలాశ తతి ప్రతిబింబ చుంబి నా
నా విధ నిర్మ లోర్మి నటన స్ఫుట చారిమ చాపలంబులన్. 46

తే. అమృత మధురంబు లగు గాడ్పు లాని యూని
బొజ్జఁ బెంచిన వెనుఁ బాఁప పెజ్జ మీఁదఁ
బద్మ లోచన, యీ మహీపాలుఁ డేలు
పాలమున్నీటిలో శౌరి పవ్వళించు. 47

తే. లలిత కాశ్మీరభవ సమాలంభ కర్మ
పాటలం బైన నీ ముఖాబ్జంబుతోడ
నొరయుఁగాక భవ త్కీ యోగ్య మైన
పొడుపు గుబ్బలిఁ బొడతెంచు పూర్ణవిధుఁడు. 48

క. లీలా చంక్రమ వేళల
బాలా, నీ చరణ లాక్ష ప్రథమాద్రి శిలా
జాలములఁ గృతక గైరిక
బాలాతప శంక లనుపుపఱచుం గాతన్. 49

వ. ఆని పలికి, యవ్వాజ్మయదేవత యప్పుడు గంధవాహాలంబోని
• విమాన వాహాల లబ్ధ గుణ ప్రసిద్ధి యగు నా లలనా లలామం
బరిమళ లక్ష్మినింబోలెఁ బ్రజేశాంతరంబునకుం దోడ్తేర నియ
మించి, హేమోపమేయ తను కాంతియుం, గురువింద సకాంతి
దంతియు నగు నయ్యింతి కిట్లనియె. 50

క్రౌంచద్వీపాధిపతి

క. మహిళాలలామ, బాహా
బహువార నివారి తారి పార్థివ నితనిన్
జహదజహ ల్లజ్జా సం
గ్రహ దృగ్జాలములఁ జూడు క్రౌంచాధిపతిన్. 51

తే. మంద లాకార వేష్ట నాఖండ వితత
పాండు దధి మండ పాథోధి మండితంబు
పరఁతి, యేత ద్భుజా దండ పాలితంబు
క్రౌంచ మనుదీవి సుగుణ సంఘముల నీవి. 52

క. దర్భ దళ పూజనంబుల
గర్భ జని క్లేశ ముడుపు కరుణాభరణుఁ
నిర్భరమతి సేవింపు వి
దర్భాధిప తనయ, యచటి తరు ణేందు ధరుఁ. 53

తే. అబల, పా దార్భ ణానుగ్రహమున నిన్నుఁ
బ్రార్థనముసేయఁ గలదు క్రౌంచాచలంబు
పటుతర స్కంద బాణ సంపాత వివర
కలిత నిర్గమ కలహంస కలకలముల. 54

క. ఘటియింపు మచట హాటక
ఘట కోటి వతంసకములుగా ధూర్జటికిఁ
గుటి లాలక, కలధౌత
స్ఫటిక శిలామయము లయిన ప్రాసాదంబుల్. 55

చ. పొలఁతి, లలి న్మలిమ్లుచుల పోలిక నీ రతి కేళి జన్మ ని
ర్మలతర ఘర్మ బిందుమయ మౌక్తిక మండనముల్ హరించుఁగా
కలసగతిఁ జల ద్ధది ర సాంబుధి తుంగ తరంగ మాలికా
వలి పృషత చ్ఛటా చమర వాల కరంబిత మారు తౌఘముల్. 56

తే. జాలపాద వేషమున వేశంత జాల
లంఘ నాభ్యాస భవ మైన లాఘవమున
సాగరంబులు దాఁటి దిక్సమితిఁ గడచుఁ,
గమలలోచన, యీ రాజువిమల యశము. 57

వ. అనిన విని యా గంధగజగామిని నిజ హృద యానుబంధం బ
వ్యసుంధ రాధిపునియందు సంధింప దయ్యెఁ నది దై వ వశం;
బప్పు డంసావతంస శిబికాంకులగు పురుషు లప్పురుష ప్రకాండుని

సమీపంబువలన రత్నాకరంబువలనం దుషార మయూఖ లేఖ
లేఖానుజీవి పురుషులుంబోలెఁగాని చని, గిరీశ ప్రభావుం డగు
నొక మహానుభావుం గదియించిరి; తత్సమయంబున నఖిల జగ
దంచిత పాదపద్మ యగు నప్పద్మసంభవుగేహిని యవ్వరా
రోహ కిట్లనియె. 58

కుశద్వీపాధిపతి

చ. నవ విదళత్కుశేశయ సనాథ శయ ద్వయ, యి వ్వసుంధరా
ధవుఁడు కుశాంకితం బగు ప్రధానపు దీవి కధీశుఁ; డీతనిఁ
దివుటఁ బరిగ్రహించి, సముదీర్ణ వసంత సమాగమంబులం
దువిద, యనుగ్రహింపుము ఘృతోదధి తీర వనీ విహారముల్.

మ. పటు వాతూల తరంగ డోలన చల త్ప త్త్రాసి ధారా పరి
ప్రతటి తాంభోధర గర్భ నిస్సృత పయ స్ప్రోత శ్ఛటా సేచన
స్ఫుట సంవర్ధిత మత్ర చుంబి శిఖ రాభోగం బతిస్వచ్ఛ మ
చ్చట సీకుం గనుపండువయ్యెడుఁ గుశ స్తంబంబు బింబాధరా. 60

శా. ఆనందంబునఁ బొందు మిందు నిభ వక్త్రి, మందర క్షోణిభృ
న్నానా కందర మంది రాంగణములఁ యాదోధి మా థానుసం
ధాన ప్రోత్థిత సింధురా ద్దుహిత్మ పాద న్యాస సంభావనా
పూనఃపున్య పవిత్ర కాంచన శిలా పర్యంత భాగంబులఁ. 61

తే. కనక కేతక దళ గోత్ర గాత్ర యష్టి,
వ్యాళ తను ఘృష్టి కృత వలీ వలయ మగుట
మహిత సోపానమును బోని మందరాద్రి
యింపుఁ బుట్టించుఁ గాత మీ యిద్దఱికును. 62

తే. ప్రకట ఫణి వేష్టి ఘృష్టి మార్గములు డిగ్గి,
మలఁక లై పాఱు నిర్ఝ రామల జలంబు
పాఁప తరి త్రాడు పెనఁగొన్న భావ మొంద,
మగువ సీ కింపుఁ బుట్టించు మందరాద్రి. 63

ఉ. నీ వదనంబుచేత రజనీపతి, నీ చనుదోయిచేత నై
రావణ కుంభ యుగ్మము, సురద్రుమ పంచక కోమల ప్రవా
ళావలి నీక రాంఘ్రి యుగ ళాధర పల్లవ రాగ లక్ష్మిచే,
భావన సేయుఁ బో మథన పర్వత మింతి, భవత్ప్రసంగతిఁ. 64

వ. అనిన విని య క్కలహంస గమన మీమాంస ళిరక రావతం
సునింబోలె నవ్వివులాంసుని భజియింప నాసింప దయ్యె. నవ్వై
దర్భి తలంపెఱింగి యా చతుర్భుజుని కోడలు గను నన్న సేయ,
జన్యజనం బక్కన్య నన్య రాజన్యసమీపంబు నొందించెఁ; నప్పుడు
భారతీదేవి దమయంతి కి ట్లనియె. 65

శాల్మలిద్వీపాధిపతి

తే. చపల లోచన, వైరి నిష్కృప కృపాణ
పాణి ప్రత్యగ్ర ఫాణిత ప్రతిమ వాణి
వీఁ దధీశుండు శాల్మలద్వీపమునకు
లలిత మధు వార్ధి కాంచీ కలాపమునకు. 66

క. ఆసవ జలనిధి నాయకు
వాసవ సన్నిభు విశుద్ధ వంశజు నితసఁ
వాసికి నవ తిల సుమనో
నాసికి యెదిరింప వశమె నరనాథులకుఁ. 67

ఉ. ఈసున నేక హేలన మహీసురుఁ దొక్కరుఁ దొక్కవార్ధి యా
పోసన మెత్తుచో దిగులు పుట్టి పయోనిధి పంచకంబు సం
క్షానము నొందునప్డు మొగతప్పని యంబునిధాన మెద్ది, యం
దానవ పాన కేలిఁ గొనియాడు మితండును నీవు నెమ్మదిఁ. 68

క. ఏలా లతా గృహంబుల
బాలా, విహరింపు మీన్యపాలనితోడఁ
హేలా రసమయ సాగర
వేలా వనముల నిదాఘ వేలా దినముల్. 69

వ. కాల్మలి గుల్మ లాంఛితం బైన య మ్మహా ద్వీపంబునకు దీపం
బనుం బోలె నోషధీ లతా జ్వాలా కలాప దీపిత నభఃక్రోడం
బను జూతా మిళ జ్జలద కజ్జలంబును నగు ద్రోణాచలంబు నీకు
విహార స్థానం బగుం గాక సరస సారస కోళ మ్మద్వి, యీతని
నుద్వాహమ్ము గమ్ము. 70

ప్లక్షద్వీపాధిపతి

ఉ. నావుడు లోచ నాంతముల నవ్వి విదర్భ తనూజ: దాన ను
ద్భావిత యయ్యె నాన్యపతిపై ననురాగము లేమి, యప్డు వా
గ్దేవి విమాన వాహక తతిన్ నడపించెను వేఱు యొక్క పృ
థ్వీవరుఁ డున్నపట్టునకు, వేడుక యుల్లమునం దలిర్పఁగన్. 71

వ. ఇట్లు నడిపించి కాశ్మీర పంక నిభ లగ్న జనానురాగుండును
శ్రీఖండ లేప నైపథ్యమయ దిగ్విజయ కీర్తి రాజి రాజ ద్భుజుం
డును నగు న మ్మహీభుజునిం జూపి. 72

క. వీక్షింపు సరోజేక్షణ,
యిక్షు ర సోంభోధి జల పరీతం బగు నా
ప్లక్ష ద్వీపంబున క
ధ్యక్షుం డీ రాజు. చెలి సహస్రాక్షునకున్. 73

ఉ. పొంపిరి వోవు భక్తి నిరు పూఁటలు రాత్రులు శీతభాను ద
ర్శింపక యూరగింపఁడు: విశిష్టత వీఁడు భుజింపఁగాక వం
చింపక యింతమండియును జేడియ, నీవద నేందు బింబమున్
సొం పెసలారఁగాఁ దనకుఁ జూడఁగ నబ్బుట దర్శరాత్రులన్. 74

వ. ఇక్షు ర సోదధి వేలా వన విహారంబును బ్లక్ష శాఖా ప్రపేంఖోళన
క్రీడావినోదంబును విపాశా పులిన వేదికా ప్రదేశ పర్యటనంబును
మనంబున కింపు పుట్టింపంగలయవి; యితనిఁ బరిగ్రహింపుల
మనిన; నా సరోజాక్షి వైరాగ్య రూక్షంబు లగు నీక్షణంబు
నతని వీక్షించె; వాణీ గుణోదయ తృణీకృతపాణి వీణా

నిక్వాణ యగు వాణీ య స్నిలవేణీ తలం పెఱింగి. యంస
స్థలస్థిత నమాన విమాన దండు లగు పురుషప్రకాండులం
బదండు పదండని నడిపించి. జంబూ ద్వీప భూపాల లోకంబు
గదియాంచి. 75

జంబూద్వీపరాజులు

ఉ. నేరెటిదీవి యేలు ధరణీవర ముఖ్యులు వీరె. కంచె యు
న్నారు మనోరథంబులు మనంబులఁ బాయక సంచరింపఁగా.
సీరజపత్త్రినేత్ర. యొకనిఁ వరియాంపుము వీరిలోన. ధై
ర్యారి వరించు నిందిర క్రియఁ బరినందిత చిత్తవృత్తి వై. 76

క. సుందరి, జంబూద్వీపము
నందలి భూపాల సముదయంబును గంచే
పొం దొప్ప ధరణీ వ్రాలిన
కందర్ప *జగంబువోలెఁ గడు నొప్పారుఁ. 77

తే. దీవు లాఱును తనుఁ జుట్టు దిరిగి కొలువ,
దీవులకు రాజు నేరెటి దీవి యొప్పు.
మేరు కైలాస గిరులు బంగారు గొడుగు
ధవళతర చామరంబు నై తనకు నమర. 78

ఉ. ఓ వనితాలలామ, లవ ణోదధి చక్ర పరీత మైన యా
దీవికి రాజజంబువు ప్రదీపిత లాంఛన; మన్నగంబు శా
ఖావలి వ్రేలి యాడెడు మహా ఫలముల్ గని, వారణంబు లౌఁ
గా వని, పండెముల్ సఱవఁ గాఁ దమకింతురు సిద్ధ దంపతుల్. 79

వ. కంబుకంఠి, జగ దలంకారం బగు జాంబూనదంబు తనకు
జంఘాల జాలంబుగా జాంబవ ద్రవ భవం బై సుధా మధు రాంబు
పూరం బగు జంబూ సరిత్ప్రవాహంబు జంబూద్వీపంబునందుఁ
ద్రవహించు; నీ ద్వీపంబున నంతరాంతరంబుల నెంతయుం

---

* చయంబువోలె

బ్రపిద్ధు లగు వసుధాకాంతులు ని న్నంతరంగంబులం గోరి వీరె సభాభ్యంతరంబున నున్నవారు; విమత యౌవత మౌళి వసంత తమాల మాలి కోస్మీల స్నీలతమ తమఃప్రకర తస్కర భాస్కరు లగు వీరియం దొక్కరునియందు నీదెందంబు కందళితానందం బయ్యె నేని, వానిఁ జూపు. మాభూపాలకుని కుల బ లాచార శూరతా వివేక వైభవంబు లభివర్ణించెద. ననిన; న బ్జాల శాలీ నతా వళంవద యై వద నారవిందంబు వంచి యూరకుండె; న ట్లున్నం గాంచి విరించి పట్టపుదేవి బుజ్జగించి యా లజ్జావతికి నుజ్జయినీ వల్లభుం జూపి యిట్లనియె. 80

ఉజయినీవర్ణన

జ

తే. సవిధ లీలా వసీ స్థాయి శంభు మౌళి
చంద్రికా ధౌత కలధౌత సౌధ జాల
యుజ్జయిని రాజధాని యో యుత్పలాక్షి,
భావ సంభవ నిభున కీ భూవిభునకు. 81

ఉ. తామరసాక్షి, శంకరుఁడు తత్పురి నాత్మకిరీట చంద్ర రే
ఖామృత వృష్టి మన్మథ నవాంకురముల్ సృజియించుఁ గామినీ
కామున భావ సీమముల కందువ పట్టులఁ నిట్టివాఁ డచో;
యేమిటికిఁ దహించె నిట లేక్షణ వహ్నిఁ దదీయ దేహమున్?82

తే. వెలఁది వీఁ డేలు నుజ్జని పీటియందు
వెఱతు రలుగంగ సతు లాత్మవిభులతోడ
బాహ్య వన వీథికా స్థాయి భర్గ మౌళి
బాల హరిణాంక కోమల ప్రభల యాజ్ఞ. 83

ఉ. యాచక కోటి యీతని యుదారత పేర్మి సమృద్ధి నొంది యా
శ్చాచరణంబు వీడుకొన, నాత్మల ముచ్చటఁ బొంది, దేవతా
నై చికియుఁ సురద్రుమము నై జ గుణ వ్యసనంబులం బియ
స్పేచన లీలఁ బల్లవ భుజి క్రియఁ దీర్చు మిథఃప్రసంగతిఁ. 84

శా. క్షోణీనాథుఁ డీతండు దాన గుణ విస్ఫూర్తిం బ్రవర్తిల్లఁ గా,
మాణిక్యాచల మెట్లు గైకొనియెనో మా కద్భుతం బయ్యెఁ గ
ల్యాణీ, నిర్వ్యయ రత్న సంప దుద యోదగ్రత్వముఁ యాచక
శ్రేణీ వర్జన దుర్యశో నిబిడిత ప్రీ డావనప్రౌఢ్యముఁ. 85

వ. దమయంతి, శాంతి దాం త్యాది గుణ సంతానంబులకు విశ్రాంతి
ధామం బైన యీ యవంతిపతియందు నీ యంతరంగం బనురాగ
వంతం బయ్యెనేని, శిప్రానదీ సలిల కేళియు, మహాకాళ స్థిత
వృషభ ధ్వజ భజనంబును, విశాలానగరీ సౌధ సింహాస నాధిరో
హణంబును నీకు సంభవింపఁగలయది,—యని పలికి పలుకుం
దొయ్యలి యూరకుండెఁ; గుండి నావనిపురందర ప్రియనందన
యును దూష్ణిం భావంబున నవ్వికళ్వంభరా భర్తమీఁదఁ గటాక్ష
వీక్షణం బావర్తింపదయ్యెఁ నప్పుడు. 86

తే. మాళవాధీశ మకు టాగ్ర మణులయందు
భీమ నందన రూపంబు బెరసి యునికిఁ,
ద ద్విరక్తి పరీక్షించి, తారు దార
యరిగి రవలకుఁ జతురంత యాన ధరులు, 87

తే. గోతి గాంగేయ పీత వక్షోజ కుంభ
యభ్రవాహినియును బోలె నరుగుదెంచె
యాన ధర వర్గ సగర పౌత్త్రీనువృత్తి
భూవ రాంతర మను మర్త్యభువనమునకు. 88

వ. అప్పుడు మత్స్యాలాంఛన చాప రేఖా నీరాజిత భ్రూ విలాస యగు
నా రాజ కన్యక తోడ వాగ్దేవి యిట్లనియె. 89

గౌడదేశాధిపతి

క. ప్రీడావతి, యీ భూపతి
గౌడ విదేశుండు; వీఁడు కమనీయ రతి
క్రీడా రహస్య కోవిద
చూడామణి; తెప్ప లెత్తి చూడుము వీనిఁ. 90

ఉ. పంకజనేత్ర, వీని పరిపాండుర కీర్తి భరంబుచేఁ గురం
గాంక రుచుల్ దృఢీకృతము లైనవి; నిక్కువ; మట్లు గానినాఁ,
డంకము డాసి యున్నె యమ్మృతాస్పద మైన త దంతరంబునఁ
రంకు వసంకుచ త్పక్షిణయర క్తిఁ దదంకుర చర్వ ణార్థ మై॥ 91

తే. కువలయ శ్యాముఁడైన యీ యవని విభుని
యితీయకౌఁగిటిలో నుండు హేమ గౌరి
కుసుమ బాణాసనుని సేన కొప్పులోనఁ
దవిలి యెప్పారు సంపెంగ దండవోలె. 92

చ. లలన, యితండు సమ్మో మిళ ద్రిపు కుంజర కుంభ మౌ క్తిక
చ్ఛలమున వైరి లక్ష్మి వలి చన్నులమీఁద నిజ ప్రతాప సం
కలన సముత్థితంబు లగు ఘర్మకణంబులఁ బాయ మీటు ని
ర్మల నిజ ఖాత హేతి నఖరంబున నాజి విహార భూములఁ. 93

తే. అతివ, యాజాను దీర్ఘ బాహా ప్రతాప
సమధిగత ది గ్విభాగుఁడీ జనవిభుండు,
స ప్తతంతు యశః పట వ్యా ప్త నిఖిల
భువనుఁ డీతనిచరిత మద్భుతకరంబు. 94

వ. అనిన విని య య్యరవిం దాస్య యౌదాస్య నంపి దవలంబిత
శూన్య ముద్రా ముద్రితం బైన చూపునం జూచి యాభూపాలునిం
బ్రతిషేధించె; నాక న్నెఱింగి ద్రుహిణ గృహిణి విమాన వాహ
వ్యాహంబునకుం గనుసన్న సేసి వే ఱొక్కరునిం జేరం బోవ
నియమించి, యారాజన్యం జూపి విదర్భ రాజ కన్యక కిట్లనియె. 95

మథురాధిపతి

సీ. తెఱవ, ప్రత్యర్థి పార్థివ సార్థ పాథోధి
సమ్మాథ మందర క్ష్మిధరంబు
పృథుఁ డను న్నృపతి యీ పృథ్వీశ్వరుం; డేలు
మథుర, నాకము జంభ మథను పగిది;

నశ్మశ్రు వైన యీయన ము భాజ్జంబుతో
నంక గర్భం డైన యమృత కరుఁడు
నరివోవఁ జాలఁడు చారు కాంతి స్ఫూర్తి.
నటు సూడు మితని బాహారణులను.

తే. వైరి ధరణీశ మశక సంహారమునకు
శాత్రవ కశత్ర నేత్రాంబు జన్మమునకుఁ
గారణం బైన ధూమ రేఖయును బోని
ఘన శరాసన గుణ కి ణాంకము ధరించు. 96

చ. అలికుల వేణి, కాళీయ మహా హ్రద మఁ కమనీయ నాభితో
జల నిధి నేమి భామినికిఁ జక్కఁని మేచక రోమ రాజి నా
నలిఁ బ్రవహించు చున్న యమునానదియందు నితండు సీవునుం
జలుపుదు గాక గ్రీష్మ దివసంబులయందుఁ బయో విహారముల్.97

క. గోవర్ధ నాద్రి తటములఁ
బ్రావృ ట్కాలముల విపిన బర్హి ణ నటన
ప్రాపీణ్యము వీక్షింపుం
దీవును నితండు వేడ్క లింపెసలారఁ. 98

ఉ. పూవుల భూరి సౌరభము పూని భరంపడి యేఁగుదెంచు భృం
దా వన సంచరిష్ణుఁడు సదాగతి పాంథుఁడు దప్పి పెంపునఁ
ద్రావఁగలాఁడు బాలుని విధంబునఁ జిత్రక గంధసార పం
కావిల మైనమం గువలయాక్షి, భవ ద్రతి ఘర్మ తోయముఁ.99

క. పాటించి యితని వేఁడిన
చాటు కపీశ్వరుల హ స్త జలజంబులకుఁ
హాటక దీనారములు వ
రాటక సంఘాటములు వరాచేంద్ర సుతా. 100

తే. అనిన, వినియును వ్రాల్చెఁ బక్ష్మాంచలములు
బాల: తద్భావ మెఱిఁగి వా గ్భామ యపుడు

మఱియు నొక మానవేంద్రు సమక్షమునకు
నిందు బిం బాస్యఁ దోతెంచి యిట్టు లనియె. 101

కాశీరాజు

వ. మత్తకాశిని యితండు కాశీరా. జితని రాజధాని ముక్తిక్షేత్రం బగు వారకాసి. యితని కుల దైవతం బఖిల భువనస్థుండగు ధూర్జటి. యితని విహార దీర్ఘిక త్రిలోక సంతాప నిర్వాపణి యగు గీర్వాణ తటిని. యితని సత్త్రిశాల విశాలాక్షి కేలి భవనం. బితని భుజా స్తంభ దంభోళి రిపు నృపాల బాలా నయనాంబు వృష్టి ధారా సమేధితంబు. 102

చ. సకియ. యితండు నీ వలాఁద చన్నుల క్రేవల నొత్తుఁ గాకఁ గిం
కుక ముకుశాభిరామ్యములు సుంకము పట్టు న శాంకు రాంకముల్
ప్రకుపిత శాంకరీ చరణ పంకజ కుంకుమ పంక సంకర
ప్రకట నిరంక శంకర కపర్ద శశాంక కళాంక కారముల్. 103

తే. అతివ. సంగ్రామ రంగ సంగత విరోధి
నృప శిరోధి శిరా కాండ నివహ మండి
చండ భుజ దండ మండిత మండలాగ్ర
జాగ్ర దుగ్ర ప్రతాపుఁ డీ జనవిభుండు. 104

క. దళ శత దృ గర్వ గర్వ
ప్రళమన హేలా ధురీణ పటు వేగ నిరం
కుళ సైన్య తురగ రింఖా
విశకలిత దిగంత ధరణి వీఁడు లతాంగీ. 105

వ. అని వర్ణించుచుండ. దమయంతి నిజ మహోత్స వాగ శానేక లోక శోభావ లోకన కుతూహలంబునం బరాకు వహించి యుండెఁ: నవ్విధం బక్కాశీ రాజునకుం గ్లేశావహం బయ్యెఁ: సరస్వతీదేవియు వేఱొక్క నర దేవోత్తముం జూపి యిట్లనియె. 106

అయోధ్యాధీశుఁడు

తే. ఈనృపాలుఁ డయోధ్యా పురీశ్వరుండు
పేరు ద్యుతుపర్ణుఁ డాకర్ణ చారునయన,
పీని వరియింపు సముదీర్ణ విధ సువర్ణ
కేతకీ గర్భ పర్ణాతి పీతవర్ణ. 107

ఉ. వారి విహారవేఁ డెలువా, చెలువారెడు పీ చనుంగవ
సారపుఁ దారహారముల చందముఁ గైకొనుఁ గావుతం జమ
త్కారము క్రొత్త యై మెఱయఁ దత్తట సీమ పరిత్రుటి త్సదా
సారవ సార వోర్మి భవ సార వ రాంబు పృష త్కదంబముల్. 108

తే. ఇతని తాత భగీరథు డతుల మహిమ
నవనిఁ బ్రవహింపఁ గాఁ జేసె నభ్రగంగ,
నితఁడు త్రైలోక్యమునఁ బ్రవహింపఁ జేసెఁ
గీరభాషిజి. వర ధర్మ కీర్తి గంగ. 109

చ. కవి వచనంబు లీతని యగాధ యశఃకల హాంబురాశిలో
లవములు వోలె డిందు; విమలం బగు పీని గుణ ప్రతానము
దివిరి ది గంత సంపుట తతిఁ బుధమండలి లెక్కఁ ద్రాయఁ, దా
నవము భజించు వైరి నరనాథ యశఃఘటికా కలాపముల్. 110

కా. అంభోజానన, పీని నెట్లు నుతి సేయ న్వచ్చుఁ నేత త్తనూ
సంభూతం బగు రోమ సంఘము మహా సత్త్వాంకుర శ్రేణి య
స్తం భాటోప విజృంభమాణ రిపు దో స్తంభోరు కుంభీన సా
రంభ స్తంభన మంత్ర మీతని కఠోర ఖ్యాతి యాలంబునఁ. 111

కా. గంభీర ప్రతిపక్ష రా దపగయఃకాళిందియుఁ బీని దో
స్తంభోద్భూత యగో భ్ర గంగయు ననిఁ సంశ్లేషముఁ బొం
దుఁ; నా
సంభేదంబునఁ గ్రుంకి కాంచును మహా క్షత్త్రింబు రంభా పరీ
రంభానంద నికేత నందన విహార ప్రౌఢి విస్రంభముల్. 112

గ. తాదృగ్విధి విరించి వాసర కరత్వంబుం బ్రతిష్ఠించుచుఁ
యాదోధిఁ దన సీద బాదబముగా నాకాశ సంవ్యా ప్యరి
ష్మిదార స్థిర కీర్తి తారకముఁగా మాయించు చేత శ్శ్రీతా
పాదిత్యుండు వెలుంగుఁ బద్మముఖి వాచాగోచర ప్రక్రియఁ.

క. అన వినియు వినయట్లు
జ్జనినాథ తనూజ యున్న చందముఁ గని. య
మ్మను వం శాగ్రణి యవలకుఁ
జన ననుమతిఁ జేసె నలువ సతి వాహ తతిఁ. 114

వ. ఇట్లనుమతించి. 115

పాండ్యభూపాలుఁడు

ఉ. అక్కడ నొక్క భూపతి ననంగుని కంచెను రూప సంపదం
జక్కని వానిఁ జూపి సరసత్వముమై మధుర స్వ రామృత
న్యక్కృత మత్తకోకిల సనాతని తామరచూలిదేవి యా
క్రక్కస జవ్వనిం గరము గారవ మొప్పుఁగఁ జూచి యిట్లనుఁ. 116

తే. పాండ్య భూపాలుఁ డీతండు పద్మనయన.
యితని వీక్షింపు నిజ కటా క్షేక్షణముల:
మానశాలిని. శాలీనతా నత మగు
నాన నాంభోజమెత్తుమీ యుత్తరమున 117

ఉ. ఈ సక లావనీతలము నెక్కటిఁ దాన పరిభ్రమించి య
భ్యాస పరంపరా పరత నభ్రమునఁ విహరింపఁ గోరియో!
లాపిక కీర్తి విభ్రమ కలా గరిమ న్నటియించుచుండు నీ
రాసుతు వంశరత్నముఁ దిరంబుగఁ జెంది యమంద లీలలఁ.

తే. ఇతని రిపు రాజ రాజి యేఁచేఁటి వరుస
నడవు లడవులు దప్పక యరిగి యరిగిఁ.
యరుగు బహు కాల భూన్యత నడవు లైన
యాత్మ నగరంబులకు యదృ చ్ఛానువృత్తి. 118

స్రగ్ధర.

ఆలోకాలోక మేది న్యమల మలయ జోదార విస్ఫారకీ ర్తి
ఖే లాకూపార పా రాఖిల జన వినుతా ఖీణ చావ ప్రతాపు
ద్దాలా, వీక్షింపు వీనిం బిద యుగ యుగప త్ఫాతి భూపాతి భూయ
ర్ఫూచార శ్రోన్మదు పత్నీ సులభ పరిచ యాస్తోక నంద న్నఖేందు.

కా. భం గాకీ ర్తి మఖీ మలీమసతమ ప్రత్యర్థి పృథ్వీపతి
త్వంగ త్తిందుక కాననాంతరములఁ వ ర్తిల్లు నత్యుల్లస
ద్భంగిఁ వీని ప్రతాప వహ్ని జగ దుత్సంగంబునఁ దత్స్ఫులిం
గాంగారంబులు భానుఁడుఁ శిఖియు జంభారాతి దంభోళియుఁ.

కా. ఏణీలోచన, యేత దుగ్ర సమర ప్రే ఙ్ఖోపన ప్రమూమర
శ్రేణీ మధ్య చరుండు వైన్యుఁడు గిరి ఙ్ఖేపార్థ మై కై కొనుం
బాణిం జాపము, వీని దంతిబలముల్ పై పై ననిఁ జంగమ
ఙ్ఖోణీధ్రంబులు వోలె ధాత్రి యెడఁ గైకొంచుఁ విజృంభింపఁగఁ.

కా. ఆ దైత్యాంతకు వఙ్ఖీమఁ గృహము భూన్య త్త్వైక దోష స్ఫు టా
సీద న్మర్కటకీట జాత కృతక శ్వే తాతపత్రీ భవ
త్తాదృ జ్నిర్మల కౌస్తు భాభరణ రత్న స్ఫూర్తి గాఁ బాసి యా
హ్లాదం బొప్ప వసించు శ్రీ యితని బాహామధ్యసౌధస్థలిఁ. 123

మ. ఘన సిందూర విముగ్ధ మూర్ధము ధృత స్కంధావధి క్ష్యామికం
బును బాథోధర మార్గ గాహియును నై పూఁబోణీ యా రాజనం
దను గంధ ద్విప మాజిలోఁ జరమ సంధ్యా కాలముం బోలె న
ర్థి నిరోధించు విరోధి బాహుజ భుజా తేజ స్సహస్రాంశులఁ.

క. కీ ర్తిధనుఁ డైన యీతని
మా ర్తుర కని కరుగ నరిది మగువ బెడం గై
మా ర్తండ మండలంబున
గ ర్తమయం బైన త్రోవ గానఁగ వచ్చుఁ. 125

చ. ఎదిరిచి సమ్ముఖం బయిన యింతటిలోనన, యేమి చిత్రమో:
కదన ముఖంబునందు విముఖత్వముఁ గైకొను, నర్క దీప్తిచే

నదరులు వాఱుచుఁ బెడిద మైన యదఃకరవాల ధారచే
విదళిత మై శిరోధివడ వీని విరోధి మహీశుఁ డుద్ధతిఁ. 126

వ. అనియె. నప్పుడు సమీపంబున డాపి యున్న యంతఃపుర దాసి యౌదాసీన్య గర్భం బైన వైదర్భి తలం పెఱింగి వే ఱొక్క-దెస చూపి, 'యక్క, యిటు గనుంగొనుము. సౌధాగ్రంబునందు నటియించు కేతన పటాంచలంబునం జలంబు గొని యొక్క-కాకి గాహనమునకై కాకా రవంబుతోడం గా లూఁదఁ దలంచి యనువుగాక చీకాకువడుచున్నయది;' యనుచు నప్రస్తుతభాషణం బులం బరిహాసంబు వుట్టించిన. 127

తే. దాసి చేసిన య ప్పరిహాసమునకు
హాస పరిపాండురం బైన యక్కొఱవున
నాన్యపాలు ముఖ మ్లాని గానఁబడియె.
నలుపు గానఁగఁ బడుఁగదా తెలుపులోన. 128

129

వ. అప్పుడు.

క. ఆ రాజుపట్టు వాసి మ
హారాజిక సిద్ధ సుర సమర్చిత చర ణాం
భోరుహ భారతి యొక్క మ
హారాజు సమీపమునకు నల్లనఁ జనియెఁ. 130

కళింగరాజు

వ. చని మహేంద్రగిరి యేలు న న్న రేంద్రునిం జూపి దమయంతి కిట నియె.

131

చ. నరనుత నిమ్మహేంద్రగిరి నాథు వరింవుము; రూప సంపదఁ
దొరయు నితండు నీకు; నొక దోసమునుం గల దప్పురంబునఁ
గరిమఁ గళింగజంబు లగు గంధ గజంబుల కుంభ రాజితోఁ
గరకరి పుట్టఁగాఁ గలదు కామిని నీ వలి చన్నుదోయికిఁ. 132

చ. గజపతి నచ్చె నంచు నొక గంధగజంబు గుతీంచి యొక్కఁ డ
క్కఁజపడి పల్కఁన న్వేఱుచి కానన భూమికి వీటిఁ బాఱి శా
రి జడత నిద్రలోఁ గలవరింప. నిజో క్తియ నేర్చి కీరము
ల్గిజపతి వచ్చె నా విని కలంగుచు రీతని శత్రు లండునఁ. 133

తే. వీని రిపు కాంత పతిఁ బాసి కానలోనఁ.
జెంచుఁబూఁబోఁడులును దానుఁ జెలిమి చేసి
చెప్పుఁ దమ దేశవా ర్తలు చెప్పుచోటఁ.
'జిల్లనై యుండు మాభూమి చంద్రుఁ' డనుచు. 134

మహాప్రగ్ధర

రతిఁ గ్రీడా హంస మోహ గ్రహిల శిఖ శృక ప్రార్థితోన్నిద్రతారా
పతియై దుఃఖించు; సద్యఃప్రసృమరనిజ దృగ్బాష్ప ధారాగతేందు
ప్రతిబింబప్రాప్త లాభ ప్రముదిత సుతయై రంజిలుఁ రాత్రు లేతత్
ప్రతిపక్ష క్షోణిపాల ప్రమద గిరి దరీ ప్రాంత కాంతార భూమిఁ.

ఉ. యజ్ఞలదేవతాస్థటిక హర్మ్యము శేషుఁడు, ముజ్జగంబులుఁ
మజ్జన మాచరించుఁ బలమాయును నెందు, యదీయ వాఃకణం
బజ్జలజారిఃయట్టి విమ లాద్భుత కీర్తి మహోబ్ధి పూర్తముఁ
సజ్జన వర్ణనీయము నొనర్చె నితండు వసుంధరా స్థలిఁ. 136

శా. ఆమో దాక్రు ధరంబు వెల్లిగొన నె ట్లాలించుఁ గర్ణంబులఁ?
రోమాంచంబు వహించు నేకరణి నీ రో మాంకురం బైనమైఁ?
భూమీ చక్రము పూని యెట్లు దల లూఁపుం బన్నగస్వామి యు
*ద్గ్రామ ప్రౌఢిని పీనకీర్తి ఫణభృ త్కాంతా మణుల్ పాడఁగఁ? 137

ఆ. అనిన, నల్లి నవ్వె నబ్జాయతాక్షియు,
నది విర క్తి యగుట నాత్మ నెఱిఁగి,
యాన వాహ నమితి నవలోక సంజ్ఞ న
వ్వలికి జరుగఁ బనిచె వా గ్వధూటి. 138

---

* దిగ్గ్రామప్రౌఢి

వేపాళభూవిభుఁడు

వ. అచ్చోటి వేఱొకరాజుం జూపి యారాజవదనకు రాజీవభవునిదేవి యిటనియె. 139

తే. ఇతఁడు నేపాళ భూపాలుఁ డిగురుఁబోఁడి,
వీని వీక్షింపు కడకంటి వీక్షణమునఁ;
బడఁతి, యేత త్ప్రితా పాగ్నిఁ బడియె నేఁ, బ
తంగు డంగీకరించుఁ బతంగవృత్తి. 140

తే. త్రిభయ పౌలస్త్య వాస్తైక యోగ్యములను
నుభయ సంధ్యా ప్ర భాలంక్రి యోజ్జ్వలములు
నైన ది గ్భాగములయందు వీని కీర్తి
పద్మలోచన, స్మృత్యంబు పరిధవించు. 141

మ. శరది ప్రౌద్ధృతి రింజినీ ఘటన మాశబ్ది గ్ర హాకృష్టి యం
బర వీథీ గతి లక్ష్య భేద మవనీ పాతంబు లక్షింప రా
కరి వక్ష స్థ్సల రంధ్ర పం క్త్యానమితం బౌ నాజిరంగంబులం
దరవిం దానన, వీని బాణ నికరం బత్యద్భుత ప్రౌఢిమన్. 142

మహాప్రగ్ధర

పతిత ప్రత్యర్థి పృథ్వీపతి ముఖ కమ లోపాశ్రయ మ్లాని భృంగ
ప్రతిబిం బాంకంబు లేక త్పద నఖ విధు బింబంబు; లీరాజు దాల్చ్చిన్
బ్రతివీర ప్రాణ వాత ప్రకర నవ సుధా పాన పీనంబు నత్య
ద్భుత శౌర్యాడంబరంబున్ భుజ భుజగ యుగంబున్ మహాసంగ
రోర్వి న్. 143

మ. హరిదంత ద్వీప దంత కుంతముల కన్యాదేశ, మాశీవి షా
ధర బో త్తంస సుధాంశు రేఖకు ననుప్రాసంబు, కైలాస భూ
ధర కూటి స్ఫటి కోపల ప్రతతి కధ్యాహార మిమ్మేదినీ
శ్వర దేవేంద్రుని సాంద్ర నిర్మల యశో జాలంబు లీలావతీ.

సీ. ఇతని హేతి శతఘ్ని నెద్భుంగి నెదిరించు
నర వీర శతము సంగరములందుఁ
లక్ష భేదన కళా దక్షు నీతని నెటు
లహిత యోధుల లక్ష లాక్రమించుఁ
నీక్షణ జిత పద్మ నితని నేక్రమమున
విమత పద్మము లంగవింపఁ జాలుఁ
సర్వ పర చ్ఛిదా శక్తు నీతని నెవ్వి
ధంబున రిపు పరార్ధము జయించుఁ

తే. గాన సంఖ్యాప గమన మొక్కటియ దిక్కు.
వీని పగఱకు మాటలు వేయు నేలఁ
కార్తికీ తిథి యామినీ కాల పూర్ణ
చంద్ర మండల సంకాశ చారు వదన. 145

కామరూపాధిపతి

తే. అనుచు నిబ్భంగి నొత్తి చెప్పినను, వినియు
నుత్తరము లేక యూరక యున్నఁ జూచి,
యన్య రాజన్య గుఱి సేసి యరిగె వాణి
యాన ధుర్య వ్రజంబు తో నరుగుదేర. 146

వ. ఇవ్విధంబునం గామ రూపాధికుం డైన కామరూ పాధిపుం డేరం
జని వాగధిదేవత యవ్వనితా వతంసంబున కి ట్లనియె. 147

తే. ఇతఁడు ప్రాగ్జ్యోతి షాధీశుఁ డిందు వదన,
వీర చూ డావతంసంబు వీనిఁ జూడు
మలన వలితంబు ప్రీడా భరాకులంబుఁ
జంచలము నైన వీదు నే త్రాంచలమున. 148

కా. క్రూ రాసి త్రుటి తారి వారణ ఘటా కుం భాస్థి కూట స్థలీ
రారాజ న్నవ మౌ క్తి కోత్కర కి రారంభ క్ర మోజ్జృంభి యై

యీ రాజన్య కరంబు పోరులఁ గరం బేపారు పత్క్రి మీ
జారోపం బొనరించు భంగి హయ రిం ఖాగ్ర క్షత క్షోణులఁ.

స్రగ్ధర.

రాజీవాక్షీ, ప్రహార స్రవ దసృ గసుహృ త్ప్రాణంబు వంశాళి నేత
త్తేజో ధూమ ధ్వజంబుల్ దిరిగి తిరిగి రోధించు దుస్సాధ లీలఁ
రాజావ ర్తోప లాంఖ ప్రతిమ త దుదిత ప్రాజ్య ధూమంబుగా రా
రాజ న్నాసీర వాజి వ్రజ ఖుర జ రజో రాజి హో రాజి భూమిఁ.

ఉత్కల దేశాధీశుఁడు

వ. అనియె, నా సమయంబున సమీప వర్తిని యగు రాంబూల కరంకవాహిని దమ సహోదరి భావం బెఱింగి, భారతీదేవి నుద్దేశించి 'యోదేవి, యీ వసుధా వల్లభుని మీఁద నిప్పల్లవాధరకు మల్లంబు పల్లవింపదు; వచన పరిశ్రమంబు వలదు వాఁడె యుత్క్రమ దేశాధీశ్వరుం డమ్మహేశ్వరు గుణకలాపంబు లభివర్ణింపుఁ; మనుటయు. 151

క. భారతి రతీశ కల్పని
నా రాజ కుమారుఁ గదియ నరిగి, గభీ రో
దార మృదు మధుర భాషల
నా రమణీ మణికి నిట్టు లనియెం ప్రీతిఁ. 152

క. ఇతఁ డుత్క్రమదేశాధిపుఁ;
డతివ, విలోకింపు మితని నానమ్ర రిపు
క్షితిపతి కిరీట కోటీ
శతమఖ మణీ మధుప చుంబి చర ణాంబుజునిఁ. 153

మ. చెమరించుం దుహిన చ్ఛటా చ్ఛలమునఁ శీతాంశు బింబంబు. రే
గుముదం బెన్నఁడు నిద్రవో. దెపుడు నీ కొప్పుం ప్రవేశించు మ
ల్లి మతల్లి నవమాలికా కుసుమముల్. లీలావతీ. వీని దు
ర్దమ దోర్దండ యశః ప్రకాండ విభ వారంభంబు జృంభించినఁ.

ప్రగ్ధర

పైపై దుక్కార ధట్టా ప్రఖర ఖుర పుటీ పాత విక్షుద్యమాన
క్ష్మాపృ ష్టోత్థిష్ట దంధం కరణ రణ రజ స్కాంద ధా రాంధ
కారం
బాపూర్ణం బైన మో రాహవ ముఖముల నబ్జాక్షీ, యీ రాజు
బాహా
టోపం బీక్షింప రాకుండుటకు మఱిగుచుండుం దివి జేవ
పంక్తుల్. 155

మ. ఆసమాన స్థిర దాన వైభవ కళా హంకార సింహాస నా
గ్ర సమాసీనుఁడు వీఁ డొకండు కలుగంగా నర్థి యాచ్ఞా రస
వ్యస నాభావ బహూ భవ త్ఫల భర వ్యాజఁబున న్నమ్ర మై
యెస నంక్రందన కాఖి డెందమున యం దెక్కించు మందాక్షముల్.

మ. కలుచం గోళ బిలంబు వెల్వడి యదఃఖడ్గాహి పై వచ్చుచో
జలనం బించుక లేక యీతని రిపు క్ష్మాపాల సంఘాత మో
చెలఁ హస్తాంబురు హాంగుళీమయ మహా సి ద్ధౌషధీ పల్ల వాం
చలము ల్మోపి భజించు జాంగుళికతన్ సంగ్రామ రంగంబులన్.

కీకటాధీశ్వరుఁడు

వ. అని పలికి పలుకుటోటి వరాటరాజకన్యకం గనుంగొని, యప్పు
డయ్యింతి యంతరంగంబు నిరంతర స్మరణ సరణీ ధారావాహి
జ్ఞాన ధారాసమారూఢనిషధ పరివృఢం బగుటి నెఱింగియు నెఱుం
గని చందంబున భావించుచుం, బ్రస్తావోచిత ప్రకారంబునం
జతురంత యాన ధరులం బిదండు పదంద్రని యుత్కలాధీశ్వరుం
గడచి, యసమ సమర విస్ఫుర చమూమదాంధ గంధ సింధుర
ఘటా వమథు శీక రాసార వీహార సమయ కంపి తారాతి హృదయ
కమలుండును మదవ దరిచూడా కురువింద కందళ కిరణ సం
దోహ సందీపిత చరణారవిందుండును గరళ కరాళ కరవాల
ధారా నిక్రృత్త గళద్రక్త రిపు సుభట న టారబ్ధ నా ట్యాద్భు

తాలోక హృష్ట త్రివిష్టప నివాసుండును నగు నొక్క రాసుతుం
జూపి, దేవి, యితండు కీకటాధీశ్వరుం డిమ్మహీపతిపుంగవు
నపాంగ రంగ స్థల లాస్య లంపటంబు లగు కటాక్ష వీక్షణం
బుల నిరీక్షింపుము. 158

ప్రగ్ధర

లీలం గట్టించెఁ బెక్కు ల్నెలవులఁ జెఱువు ల్వీఁడు సాంద్ర ద్రు మాళీ

వ్యాళీ ధ్వోపాంత శాంత వ్యథ పథిక జన స్వాంతముల్ కీర్తిలక్ష్మీ
మూ లాంబుల్ నీల నీలాంబుజ దళ దళ నా మోద మేదస్వి పాథఃక్రే
లీ లోల ద్వి జాలీ కృత మధుర కల క్రేంక్రియా సంకులంబుల్.

మహాప్రగ్ధర

మహిళా సీమంత ముక్తా మణి, యితని యళో మండలీ పూర్ణ రాకా
తుహినాంశుల్ దాడిమై వత్తురు వడిఁ దనపై దొమ్మిగా నంచుఁ జుమ్మీ
మహిగోళ చ్ఛాయ మాయా మయ గణిత కళా మాత్ర లక్ష్యంగ కుండె
గ్రహపీఠిక దుర్గపీఠిం బ్రభచెడి యొదుఁగుఁ రాహురాహా త్తుఁ దోటఁ. 160

మహాప్రగ్ధర

తరుణీ, దామోదరీ యోదర కుహర దరీ స్థాన మీ విశ్వ ధాత్రీ
శ్వరు కీర్తుల్ నించి పాఱఁ, జటుల గతి జగ జ్జాలముల్ దేలి యాడఁ,
మురజి న్నాభి ప్రణాళీ ముఖమున ధవ ళాంభోజ మఁ పేరుగాఁ దా
నెరవై, తత్పూర మంత ర్నిబిడ మయి, బహిర్నిర్గమంబుఁ భజించెఁ. 161

వ. అనిన వినియు ననాదర ముద్రా ముద్రితం బైన హృదయంబుతో
నవ్వీద్రు మాధర గీకటాధీశ్వరుం గటాక్షింప కుండిన. 162

ఐదుగురు వలుల అద్భుతాభివర్ణనము

ఉ. వేసట లేక భీమ పృథివీపతి నందన యాన నాంబు జో
ల్లాస విరక్తి ముద్ర పదిలంబుగఁ గన్గొని, యా దినాంత సం
ధ్యా సమ యాధిదేవత పితామహు పట్టపుదేవి గీకటుం
బాసి చనం దలంచె మఱి పంచనఖీ మణి మంచ పీఠికన్. 163

వ. అప్పుడు సరస్వతీ దేవి నిర్దేశంబున యానధుర్యులు రాజ నమా
ణంబువలనం బాపి భోజరాజకన్యకను నిషధరాజ పంచకంబుమం
గడియించుటఁ బరిమళంబులు నంద నోద్యాన తరు షండంబుల
వలనం బాపి మధుప మాలికం గల్ప పాదప పంచకంబును గది
యించిన చందంబు దోఁచె ననంతరంబు నలాకృతిధరు లయిన
యా లోకపాలురం జూపి క్రమంబున. 164

తే. వాణి యిట్లను నక్కీర వాణి కెలమి
గూఢ శబ్దార్థ సంశ్లేషరూఢి మెఱయ
నిర్జ రాధీశ్వరులకును నిషధ పతికి
వర్ణనా వాక్య రచన నన్వయము గలుగ. 165

చ. అతివ, యవవ్యపాయుని, ననల్ప విలోచన పంకజాతుఁ, బ్రీ
తిత నిజ వీరపేనుని, వినిర్జిత సర్వ మహీభృ దావళీ
హత మదవ ద్విరోధి బలు, నాత్మ చమూ చర వార ణానన
స్రుత మద గంధి యుద్ధమహిఁ జూడుము వీని మహి
న్మహేంద్రునిన్. 166

సీ. భాస్వర రూప సంపన్నుఁ డుద్గతిమంతుఁ,
డధికప్రతాప సమన్వితుండు,
హేతి సంభూత ప్రభూత భూతి యుతుండు,
శుచి, ధనంజయుఁడు, విస్ఫూర్తి కాలి,

నానా మహా సమి న్మధ్య ప్రదీప్తుండు,
సతతంబు విబుధ సంతతికి ముఖము,
లాలిత బాల ప్రవాళ తామ్ర కరుండు,
తనకు శౌత్రవ సముత్కరము తృణము,

తే. తామరస పత్త్రి నేత్ర, యీతం డనలుఁడు,
లావు గలవాఁడు లోకపాలకులలోన,
బహాతర స్నేహ రుచి మహాబల సహాయ
సంప దుద్దాముఁ; డెలమి పీఠింపు మితని. 167

తే. పర భయంకర పటు గద ప్రహరణుండు,
దండ నిపుణుండు, సమవర్తి, ధర్మరాజు,
మిత్త్రి నందనుఁ, డంభోజనేత్ర, చూడు
మితని దక్షిణనాయకు నింపు మిగుల. 168

క. ధవళాక్షి, చూడు మీతని
భువ నాధీశ్వరు నపార భూరి గభీర
త్వ విశేష నిధి నదీనునిఁ
బ్రవిమల తర వారి నధిక బల సత్త్వాఢ్యుఁ. 169

వ. అని యాఖండలు గుఱించియు, నగ్ని నుద్దేశించియు, నంతకు లక్షించియు, నంబుపతిం గూర్చియుఁ, బ్రిభువ నార్చిత చర ణార వింద యగు నరవిందభవుదేవి తదీయ మాయారూపంబులకు ననురూపంబుగాఁ బ్రత్యేకంబ యుభయార్థ వచన సామర్థ్యంబు లగు వర్ణనా వాక్యంబులం బ్రబోధించిన, విదర్భాత్రీపతి పుత్త్రి నేత్ర శ్రోత్రంబులం జూచియు వినియు, నితం డీతండని నిర్ణ యింప నేరక, డెందంబు డో లాందోళనంబు నొంద, విధి పజ్జను నిషేధంబు త్రోవనుం బోవ నిలంపున నిలింప నిషధరాజులను నలువుర విస్మయ స్మేరంబు లగు విలోకనంబుల నవలోకించు నది, క్రమంబున భారతి నుద్దేశించి నైసర్గిక విలాస భాసమానుం డును నసమాన రూప రేఖా విడంబిత శంబ రారాతియు నగు నిషధ భూపతిం జూచెఁ; నప్పుడు. 170

క. శారద మధు రాలాప వి
శారద యింద్రాగ్ని శమన సలిలేశ నుతి
ద్వారమున నిషధపతిఁ గై
వారం బొనరింపఁ దొడఁగె వాచాస్రోధిన్. 171

తే. నలిననేత్ర. ప్రత్యర్థి దానవ శ తాహి
తాత్మ చేష్టా గరిష్ఠత నరసి చూడ.
నితఁడు జీమూతవాహనుఁ; డింత నిక్క-;
మింపు పొంపరివోవ వీక్షింపు మితని. 172

వ. మఱియు నితండు హంతవహుండునుం బోలె బహు విగాధ మధువ
దధ్వ రాజ్యాభిషేక వికస్వర తేజో విరాజితుండు సీతానమూర్తి
భేదంబును, దండధరుండునుం బోలెఁ బర ప్రాణోత్క్రాంతి
దాన సమర్థ శక్తి సంపన్నుండును నంజ్ఞానంద కరుండును,
వరుణుండునుం బోలెఁ బ్రతికూలవాత ప్రచారచటుల వాహినీ
సహస్ర సంసేవితుండును ప్రచేతసుండు, నితనిం గనుంగొను,
మిప్పురుష పంచకంబునందు నీకుం గన్నిచ్చకు వచ్చు నతని
వరియింపు, మని పలికి పలుకుందొయ్యలి యూరకుండె; నప్పుడు
మాయా నిషధరాజ కాయచ్ఛాయాంతర్వర్తు లగు విబుధ చక్ర
వర్తుల నలువుర నతిక్రమించి పంచమకోటి యగు నలుని
యందుఁ బురాకృత పరిపాక వాసనా వశంబుననో, పరమ పాతి
వ్రత్యగుణ గౌరవంబుననో, జాత్యంతర సంగతి గ్రహణంబుననో
యక్కు-రంగ లోచనచూపు నెలవుకొనియె. వెండియు. 173

క. ద్వాపర మపుడు విదర్భ
క్ష్మాపాల తనూజ మనసు గలఁగించెఁ; గలి
ద్వాపరములు నల దమయం
తీ పరిణయమునకు సమ్మతింపనివె కదా। 174

చ. స్మర దవలేపత్ర నిషధభూపతు లేవురు కారణంబుగాఁ
బరువడి నొయ్యనొయ్యఁ యుగప త్పరిమోహయమాన బాణుఁ డై,

మరుఁడు విదర్భరాజసుత మానసముం గలఁగింపఁ బూనుచున్.
శరముల సంఖ్యకున్ ఫలము సమ్మతిఁ గాంచి నటింప కుండునే?

వ. వెలయఁగఁ బంచనై షధి విభేదము నేర్పుమపంగ లేక. యా
కులత వహించి. 'యాట్టితతీఁ గూరిమి నెచ్చెలి యొద్ద నుండెనేఁ
దెలియఁగఁ జూపి చెప్పున కటే' యని. డెందమునం దలంచె నిం
పలర నరాళ కేళి యమరాలయ హేమ మరాళ పుంగవున్. 176

వ. శంకా లతా వితానం బనేక నలావలంబి యగుచుం బ్రబ్బినం
గదు నిబ్బరంబగు విభ్రమంబున నా విదర్భసుతా సుభ్రూ లలా
మంబు నెమ్మనంబున నిట్లని వితర్కించు. 177

సీ. ద్వివిధ చంద్రమతి ప్రతీతియో? కా కతి
స్వచ్ఛ పదా ర్థోపసర్పణంబో?
యంగుళీ ముఖ పీడి తాక్షి విక్రియ యొక్కొ?
మకరాంకు కాంబరీ మహిమ యొక్కొ?
విరహకా లోద్భ్రాంతి విభవానువృ త్తియో?
రూపింప నలు విశ్వరూప మొక్కొ?
గణుతింప వేల్పుల కపట నాటక మొక్కొ?
భారతీ పరిహాస భంగి యొక్కొ?

తే. కాక యీయేపురంబు నొక్కరుఁడు నలుఁడొ?
మారుఁ డొక్కఁడొ? యొకఁడు పురూరవుండొ?
వరున నున్న యీ చక్కనివా రిరువురు
దేవతా వైద్య యుగ్మంబొ? తెలియ రాదు. 178

తే. విబుధవరు లేనిఁ బ్రణమిల్లి వేఁడుకొందు
నలునిఁ వా రేల యిత్తురు నాకు నతని
మదన శోషణ బాణ సంపాత పీత
ఘన కృపా సింధు గహ్వా రాకార మతులుఁ 179

క. మంచక మధ్య స్థిత మ
ద్వంచక పంచకమునందు వరుసమెయిఁ బరీ
క్షించెద నే నొక్కించుక
పంచజన సుపర్వ లక్ష్య పర్వ శ్రేణిఁ. 180

వ. అనుచు నేవురం గలయం గనుంగొని, యందు. 181

దమయంతి వలుని గుర్తించుట

మ. ధరణిం బొందని కోమ లాంఘ్రి కమలద్వంద్వంబులుఁ, ఘర్మ శీ
కర *యుక్తంబులు గాని ఫాలములు, వక్షోఽక్షోణులం బత్తి కే
సరముల్ గందని పూవుదండలు, నిమేష వ్యాప్యఁ గైకోని దృ
క్సరసీజంబులు నల్వురందుఁ గనియెం గాంతాలలామం బొగిఁ.

వ. కని, యైదవవాఁడు నిషధరా జగుట యెఱింగి, 'దేవతా ప్రసాదంబు లేక యేకార్యంబు ఫలింప నేరదు; ప్రదక్షిణ ప్రక్రమ ణాలవాల విలేప ధూ పావరణాంబు సేకంబుల ననేకంబు లగు ఫలంబు లీఁ జాలుటంజేసి వేల్పులు కల్పద్రుమ కాననంబులు, సుపర్వులకుం జేయు నమస్య సర్వార్థ సిద్ధి సంధానసమస్య, విబుధ సేవ యభి లాభీష్ట ప్రదాన సురభి' యనుచు సభా జనంబెల్ల విస్మయం బంది కనుంగొనుచుండ, దివిజ సభాజనంబునకుం బ్రారంభించి, వైశద్యహృద్యంబు లగు ప్రస్తుతి ప్రసూన స్తబకంబుల నింద్రాది దేవ చతుష్టయంబు సంతుష్టి నొందించి, తత్ప్రసాద లబ్ధం బైన బుద్ధి విభవంబున నమర్త్య విలక్షణంబు లగుధరణీ క్షోద సంస్పర్శ నంబును ప్రస్వేద బిందు నిష్యందనంబును గుసుమమాల్య మ్లాని యాది గాఁగల చిహ్నంబులను సందేహంబు వాసి, మనంబునకుం జూపునకును సంవాదంబు సమకూఱినం, గందర్పమందాక్షంబు లకు వశంవద యై, చంచలం బగు కటాక్షంవలం బతనిమూర్తిఁ బాయనుం డాయనుం జాలక యట్టాడ, ననంతరంబ. 183

---

* పిక్తంబులు

ఉ. భావములోని కీలు పరిపాటిఁ బరిస్ఫుటతఁ విలాసముఁ
బ్రోవఁగ, వేడ్కతో నిషధభూపతికై యెడయాడు దృష్టి ల
జ్జావతి యెట్టకేల కొక చందమున న్మగిడించి చేర్చె వా
గ్దేవి ము కేందు బింబమునఁ దియ్యము నెయ్యమునుం
దలిర్పఁగఁ. 184

వ. భారతీదేవియు నయ్యంగన యింగితం బెఱింగి, తదీయ హస్తంబు నిజ హస్తంబునం గీలు కొలిపి, యుల్లంబు పల్లవింప నిలింప నిషధరాజులం గనుంగొని, కనుంగొనల నలంతి నవ్వాలయ నిట్లను:- నింద్రాగ్నియమవరుణులు కరుణా తరంగితంబు లగు నంతరంగంబులతో నీయింతి ననుగ్రహింపవలయు. 185

ఉ. ఎట్టు వరించు సాధ్వి మిము విందఱఁ దేవ చతుష్టయంబునం
దె ట్టొకనిం దగంగ వరియించి తదన్యుల ధిక్కరించి వే
ర్వేట్టఁగ నేర్చుఁ గావున వరించి కృతార్థతఁ బొందుఁగాక మీ
యట్టి మహానుభావు భవదంశ సముద్భవు నైషధాధిపున్. 186

వ. అనిన విని లోకపాల చతుష్టయంబు కమలవిష్టర భామినీ నిర్దే
శంబును నిషధదే శాధీశ చిత్త శుద్ధి పరీక్షణంబును దమయంతీ
పరమపాతివ్రత్య గుణ గౌరవంబును గారణంబుగా మనంబులం
బ్రసాదంబు వహించి, నలాకార మాయా కంచుకంబులు దిగఁ
ద్రోచి, భీమోద్భవా సాత్త్విక భావావలోక నాపేక్షంబోలెఁ జక్షు
స్సహస్రంబుతో సహస్రాక్షుండును. గామాంధ గర్వనిర్వాపణ
దీపికాచక్రవాళంబునుంబోని కీలాలంబుతోఁ గీలియును, సద్యో
నిర్వాణ మదనాగ్ని ధూమంబుం బోని ధూ మ్ర దేహ చ్ఛాయా
మండలంబుతో దండధరుండును, నిరవకాశం బైన యాకా
పాశంబునుం బోని పాశంబుతోడం బాశపాణీయు, నిజ రూపం
బులు గైకొని, రప్పుడు కందర్ప దర్పాపహార పారీణం బైన
వీరసేన తనయు మనోహరాకారంబు మాని వైమానికులు దమ

నిక్కంపు రూపులు చేపట్టుట సామ్రాజ్యంబు విడిచి భిక్షటనంబు పాటించిన విధంబునను. యౌవనంబుఁ బరిత్యజించి వార్ధకం బంగీకరించిన భంగినిం దోఁచెఁ; బేరోలగం బున్న భూపాల వర్గంబు గనుంగొనుచుండ రూపాంతర పరిగ్రహం బొనర్చి యింద్రాదు లింద్రజాల విద్యావిదుల వందంబు నొందిరి. యనం తరంబ. 187

తే. క్షీర నీర విభేదంబు చేసినట్టి
హంసియును బోలె హంసవాహనుని దేవి
లీల దిక్పాల నిషధ భూపాల వరుల
భేద మేర్పడఁ జేసి. సంప్రీతి యొసఁగ. 188

వ. దమయంతి కి ట్లనియె. 189

తే. వీరె యాఖండలాదులు విబుధవరులు;
వాఁడె నిషధాధినాథుండు వనజవదన;
భక్తి సొంపార వీరికిఁ బ్రణతిసేయు;
మింపు పెంపారఁగా వరియింపు మితని. 190

వ. అని యోంకార భద్రపీఠి కాలంకారంబగు పంకజాసనుని రాజీ నియోగింపం. గంకణ ఝణఝణత్కారం బంకురింప నాళకాంక వదన వేల్పులకుం గేలుదోయి యెత్తి నమస్కరించె. 191

ఆశ్వాసాంతము

శా. సౌంద ర్యాపర మత్స్య లాంఛన. కళా సర్వజ్ఞ. యర్థి మా
కందారామ వసంత. సంతత మహా కారుణ్య పాథోనిధీ.
మందార ద్రుమ మంజరీ మధు ఝరీ మాధుర్య మాధుర్య వా
క్సంద ర్భాస్వదమాన మానస కవిగ్రామా. బుధగ్రామణీ. 192

క. వీరావతార. రక్షణ
నారాయణరూప. రాయ నారాయణ. కం

పంచమాశ్వాసము 171

శీరవ విక్రమ. వితరణ
పారాయణ, యుభయ వంశ పావన చరితా. 183

మాలిని.

అవన గుణ విహారా యంగనా చిత్తచోరా.
భువన భరిత కీర్తి. పుణ్య కల్యాణ మూర్తి.
కవి కువలయ చంద్రా. గౌరవ శ్రీ మహేంద్రా.
యవితథ పటు కోపా. యప్రతీప ప్రతాపా. 184

గద్యము

ఇది శ్రీమత్కమలవారశోత్ర మూరయామాత్యపుత్ర నకల విద్వానవార
శ్రీవాత ప్రణీతంబైన శృంగారవైమధ కావ్యంబునందు
పంచమాశ్వాసము.

శృంగారనైషధము

షష్ఠాశ్వాసము

[దమయంతి నలుని మెడ నలరుదండ వేయుట - నలదమయంతు లకు వేల్పులు వరము లిచ్చుట - నలునకు భారతి చింతామణి మంత్ర మువదేశించుట - భారతి దమయంతికి కామరూపిణి విద్య ప్రసాదించుట - నలుఁడు తన శిబిరమున కరుగుట - దమయంతివి బెండ్లికూతు(జేయుట - నలువి బెండ్లికొడుకు సేయుట - నలుఁడు వివాహ మండపమున కేఁగుట - నల దమయంతుల కల్యాణము - నలునకు మామగా రొసఁగిన కట్న ములు - బువ్వపు బంతులాట - ఆశ్వాసాంతము.]

శ్రీగురు శంకర మౌని ద
యా గౌరవ నిత్య వర్ధితాన్వయ కరుణా
సాగర విజయ ర మైక స
మాగమ లీ లానుషంగ మామిడిసింగా. 1

దమయంతి వలుని మెడ వలరుదండ వేయుట

వ. చిత్తగింపుము. 2

ఉ. మావితలీల నల్లన విమానము డిగ్గి, వినూత్న రత్న సో
పాన పరంపరా సరణి భారతి హస్తము గేల నూఁది, పం
చానన మధ్య కాంచనమయం బగు మంచక మెక్కి, చేర్చె న
మ్మానవ నాథు కంఠమున మంగళ నవ్య మధూక దామమున్. 3

వ. ఇట్లు దమయంతీ కరార్పితం బై దూర్వాంకు రాలంకృతంబును,

మకరాంకపాళ సంకాశంబును, మధుప ఝంకార సంకుంబులను,
నుదారతారకానిక రాకారంబును నై. 4

తే. ధారుణీపతి నిద్దంపుఁ బేరురమున
నమరెఁ బ్రతిబింబమును దాను నలరుదంద
బాహ్యమునఁ గొంత కొంత యభ్యంతరమునఁ
గీలుకొని యున్న మదనబాణాళివోలె. 5

క. తెఱవ పులకాంకురంబులు
గిఱికొన నవ్వేళఁ జూడ్కి_కి ముదం బొసఁగెఁ
గఱుకుఁ బువు మొగ్గ తూపులు
గిఱికొన్న మనోజ ఖరళికిం ప్రతినిధి యై. 6

చ. ధరణీపు చక్రి కల్పెదురఁ దామరసాక్షికిఁ జేష్ట నష్టతం
బొరసె, మనోనురాగ పరిపూర్తి నొకించుక సేపు నిర్భర
స్మర శరపుంఖ సంఘటిత షట్చరణ ప్రమదా గరు చ్ఛటా
స్ఫుర దని లావతారమున బోరనఁ దా మొదలెత్తె నో యనఁ. 7

ఉ. ఆ హరిణాక్షి యిద్ధ యలరారెడు పువ్వులదండ జాత కౌ
తూహలతఁ స్పృశించునెడఁ దోఁచెఁ గరంబున ఘర్మ బిందు సం
దోహము తేనిఁ కవ్విధము దోఁపఁగఁజేసె నెఱఁ భవిష్య దు
ద్వాహ మహోత్సవంబునకు దర్పకుఁ డిచ్చిన హస్త తోయముఁ. 8

ఉ. చిత్తజు పువ్వుఁదూపుల రచించిన తుమ్మెద తెక్కఁగాలిచే
నత్తఱి నేకువత్తి యగు నంగన దూలినఁ దూలెఁ గాక, య
త్యుత్తమ ధీరతా గుణసమున్నతి మేరు మహీధరంబు భూ
భృత్తిలకుండు నైషధుఁడు బిట్టు చలించెఁగదా తదాహతిఁ. 9

క. బిట్టు ఘనస్తంభంబునఁ
గట్టువడె న్నిషధరాజు కామునిచేతఁ,
బిట్టు ఘనస్తంభంబునఁ
గట్టుపడం దగును రాజు గజరాజువలెఁ. 10

వ. ఇవ్విధంబున. 11

వలదమయంతులకు వేల్పులు వరము లిచ్చుట

తే. పెద్దకాలంబునకు మనోభీప్సితంబు
సఫల మగుటయు నత్యంత సమ్మదమున
సొంపు దళుకొ త్త నున్న యా దంపతులకుఁ
గరుణ దీవన లిచ్చె నిర్జర గణంబు. 12

వ. వెండియు నిషధమండలాధీశ్వరుండు దమకుం జేసిన దూతకృత్యం బునంగానంబడిన చి త్తశుద్ధి కారణంబుగా నమ్మహీపతికి నమర పతి ప్రత్యక్షం బై న యాకారంబుతో యాగంబులయందు హవి ర్భాగంబు భుజియించువాఁడయ్యె: హుతవహాం దీచ్ఛానురూపం బునం బ్రభవింప ననుమతించె: ధర్మం డక్షియ ప్రహరణంబు లును ధర్మైక నిరత బుద్ధియు నొసంగె: వరుణుండు దలఁచిన చోటం జలంబులు సంభవింపను ధరియించిన పుష్పంబులు వాడ కుండను ననుగ్రహించె: నప్పుడు భారతీదేవి నానా భువన సమూగ కానేక భూవర వర్ణనా ప్రసం గోచితం బై న మానుషాకారంబు మాని, వీణా పు స్తకపాణియు రోహిణీరమణ చూడామణీయును గుం దేందు తుషారహార ధవళంబును నగు దివ్య రూపంబు ధరి యించె: నందఱు దమయంతి నుద్దేశించి. 13

ఉ. ఆదిమ శ క్తియైన తుహినాచల రాజ తనూజ వోలె ము
ల్లైదువ వై. నిజేశ్వరుని యర్ధశరీరము పాలుగొమ్ము: నీ
పాద సరోరుహంబు లతిభ క్తి భజింతురు గాక యెప్డు బ్ర
హ్మాదిక దేవతా సదృశు లై న మహా మహిమాఢ్య లీశ్వరుల్. 14

మ. అని వైదర్భీ ప్రసాద గర్భ మధుర వ్యాహార సందర్భ సం
జని తానందను జేసి, నెయ్యమున నా శక్రాదిబృందారకుల్
వనితారత్నముచేతఁ గైకొనిరి సేవా హ స్త పద్మాంజలుల్
ఘన రత్నాంచిత హేమ కంకణ ఝణ త్కారంబు తోరంబుగా.

వలువకు భారతి చింతామణి మంత్ర ముపదేశించుట

వ. అనంతరంబి నిషధ మహీకాంతునిం గనుంగొని సరస్వతీదేవి యిట్లనియె. 16

ఉ. నేమముతోడ విశ్వ ధరణీ భువ నాధిప, సంతతంబుఁ జిం
తామణి మంత్రరాజము ప్రధానము మంత్ర కదంబకంబులోఁ;
మామక మ మ్మహామనువు మానిత భంగి భజింపు మీవు చిం
తామణి కామధేను విబుధద్రుమ సన్నిభ మాత్రి కాశికిఁ. 17

మ. సకలం బై హిమరు క్కగా భరణ మై, సవ్యాపన వ్యార్థ యు
గ్మక రూపం బయి, శైవమై గతకళంకం బై, శివం బై యుపా
సక చింతామణి యై ప్రసిద్ధ భగవ చ్ఛబ్దాభిధే యార్థ మై
యొకమంత్రంబు మదీయ మొప్పుఁ; నది నీ కుర్వీశ, యే నిచ్చితిఁ.

వ. ఇది చింతామణి మంత్రం బేతదుద్ధార ప్రకారంబు రహస్యంబుగా నిప్పు డుపదేశించితి; గురు పరంపరా సంప్రదాయ క్రమంబున సకీలకంబుగా సిద్ధసారస్వత సంసిద్ధి కారణం బై న యి మ్మహా విద్య నెఱింగికొనుము. 19

క. ఆచార పరత మేకువ
లేచి పఠింపుము కుమార లేఖర్షభ! యీ
శ్రీ చింతామణిమంత్రము
ప్రాచికి నభిముఖుఁడవై శుభం బొరఁగూడుఁ. 20

శా. సర్వాంగీణ ర సామృత స్తిమిత వాచా పీచి వాచస్పతుల్
గ ర్వోన్నద్ధ విరోధి రా డుదధి వా గ్గాంభీర్య కుంభోద్భవుల్
స్వ ర్వామా సదృ శాంగనా జన మన స్సంచాల పంచాస్త్రి లం
తర్వాణుల్ నృప, యస్మదీయ మగు చింతారత్న విద్యాధరుల్. 21

సీ. కబరికా భరము పైఁ గన్నె గేదంగిపూ
తేకుతోఁ గూడ రేఫేనిఁ జెరివి,
లలిత కస్తూరికా తిలక మధ్యంబున
సొబ గొందు ముత్యాల చుక్క నిలిపి,

కుదురు నిండిన మించు గుబ్బ చన్నులమీఁద
జిలుఁగు దువ్వలువ గంచెలయుఁ దొడిగి.
యచ్చ వెన్నెలచాయ నవఘళింపఁగఁ జాలు
నిద్దంపు వెలిపట్టు నెఱిక గట్టి.

తే. యంచకొదమలఁ బూన్చిన యరద మెక్కి.
యుపనిషద్వీథి విహరించు చున్ననన్ను
మహిత చింతామణీ దివ్య మంత్ర మూర్తిఁ.
దలఁప సారస్వతం బయత్నమునఁ గలుగు. 22

క. ఎంత జడుఁడైనఁ గానీ
చింతామణీ మంత్ర రాజ సేవా పరుఁడ
ద్దాంతంబునఁ గవితా పి
ద్ధాంత రహస్యోపనిష దుపాధ్యాయుఁ డగుఁ. 23

క. వైదర్భివోలెఁ గవితా
వైదర్భి నరేంద్ర నీకు వశ మయ్యెడు సూ
ర్యోదయవేళ జపింపు కృ
తాదరమున నస్మదీయ మగు మంత్రంబున్. 24

సీ. కలియుగంబునయందుఁ గాశ్మీరభూమిలో
మత్పీఠమున ధరామరుఁడు వుట్టి
శ్రీహరుఁ డనఁగ శేషాహియంశంబున:
నతఁడు మామల్లడే వ్యాఖ్య యైన
తన భార్యయందుఁ జింతామణీ మంత్ర చిం
తన ఫలంబుగ నొక్క తనయుఁ గాంచుఁ:
గల్పించు నతని కాకాళవాగ్దేవి తా
శ్రీహర్షుఁ డనియెడు చిహ్ననంబు:

తే. వాని కీరేడు విద్యలు వచ్చియుండు,
వాఁడు బండన కారుఁడు, వాఁడు సుకవి,

కావ్య ముఖమున వానిచేఁ గలుగు నీకు
నిర్మలం బైన సత్కీర్తి నిషధరాజ. 25

క. నిను దమయంతిని ద్యుతుప
ర్ణునిఁ గరోటికుని నెవ్వరు దలంతురు మే
ల్కానునప్పు డుషఃకాలం
బున నృప, కలికల్మషములు వొందవు వారిఁ. 26

భారతి దమయంతికి కామరూపిణి విద్య ప్రసాదించుట

వ. హరియునుం బోలెఁ గలి కలుష హారి గుణ సంకీర్తనుండవు పుణ్యశ్లోకుండవు నగుము: పోయి వచ్చెదను, పునర్దర్శనం బయ్యెడు:—నని పలికి యద్దేవి దమయంతిం జూచి దేవతలుం దానును మఱియును. 27

సీ. సకల పుణ్యాంగనా జన శిరోమణి వైన
నీకు పాతివ్రత్య నియతిఁ జేసి
సాధింపరాని యాశాస్యంబు గలుగునే:
యెన, దేవతల మెనటి మాకుఁ
బ్రత్యక్ష మై మనోరథ మీక పోరాదు
మర్త్యుల: కటు గాన మగువ, వినుము:
నీదు పాతివ్రత్య నియమంబునకుఁ దప్పు
ఘటిఁదు శస్మం బివుఁ గాత మపుడ:

తే. కామ రూపుల మగు మమ్ముఁ గాంచి నీవు
డెందమునఁ జాల నాశ్చర్య మంది తిపుడు:
నిక్క. మిది యాదిగాఁగ నో నీరజాక్షి,
కామరూపిణీ వగుము మా కరుణఁజేసి. 28

వ. అని పలికి పలుకుబోటియు హరి కృపీటభవ శమన శంబరపతులు నంబిరంబునకు జొంబూనద విమానారూఢులై యెగసిరి. సమయ సముత్థానంబునం గ్రందుకొను రాజనందనుల యందియలమొర

పంబులతోడ గెడబెరసి దేవ దుందుభి ధ్వానంబు రోదసీ కుహరం బునం దీటుకపె: విద్యాధర హస్తముక్తం బైన పుష్పవర్షంబు హర్షోత్కర్షంబు నాపాదించె: నప్పుడు కల్యాణ విభవ లక్ష్మీ ప్రతిష్ఠాసమానుండగు నిషధరాజు నిజ శిబిర ప్రతిష్ఠాసమానుం డయ్యె: దమయంతియుఁ గన్యాసహస్రంబు గొల్వ నాత్మమందిర మునకుంజనియె: ననంతరంబ. 28

మ. తమ యంశం బగు మేదినీ రమణునిఁ ధాత్రిఁ విసర్జించి యా యమ్మృతాశుల్ గడు విన్నపై చనిరి ముక్తాంశత్వ ఖేదంబునఁ: మమతా సంపద యెట్టిదో యెడనెడఁ వక్రాన నాంభోజ యై దమయంతిం గనుఁగొంచు నేఁగె విన తాంతర్వాణీ శ్రీవాణియుఁ.

నలుఁడు తన శిబిరమున కరుగుట

ఉ. మంచక వాటికా శిబిర మధ్యమునందు ధనార్థికోటిపైఁ గాంచన వర్షముల్ గురిసెఁ గంఠ విలోల మధూక మాలి కో దంచితుఁ డోషధీపతి కులాగ్రణి వందిజనంబులో వి శే షించి విదర్భజా స్తవన శీలుర మిక్కిలి గారవించుచుఁ. 31

వ. అప్పుడు గొంద ఱసూయా పరాయణు లైన రాజు లా రాజకుమా రుం జూచి చూపోపక 'యత్యుచ్చ్రియః పతనహేతు' వనెడువారు, 'నతి సర్వత్రగర్హిత', మ్మనెడువారును, 'కాముకస్య కుతో లజ్జా' యనువారును, 'సంగమో విప్రయోగాన్త' యనువారును నై యుండి: రప్పుడు. 32

ఉ. నైషధుఁ డంతరంగమున నవ్వుచు నుండు విరోధు లాడు దు ర్భాషణముల్ వినిఁ వినినిభంగి: న దట్టిదఁ విద్విష న్మృషా దోష గుణాధిరోపణ మదోషతఁ దెల్పుచు నుండుఁ గానఁ, ద ద్దూషణ మెప్డు విన్నఁ బరితోషముఁ బొందు మనీషి యాత్మలోఁ.

క. క్రించు లగు రాజ తనయులు
వంచింపక యాడు దురపవాదోక్తుల లోఁ

గొంచు నృపాలుని మ్రోలనుఁ
బంచ మహాశబ్దములును బహళము లయ్యెఁ. 34

వ. ఇవ్విధంబున నిషధరాజు శిబిరంబు ప్రవేశించెఁ; నట విదర్భ మహీ
వల్ల భుండును. 35

సీ. కార్తాంతికులఁ బిల్చి, కర్పూర సమ్మిశ్ర
తాంబూల దాన పూర్వంబుగాఁగ
జాంబూన దాంబర స్రక్చందనంబులఁ
బూజించి, భూపాలపుంగవుండు
'సర్వ లక్షణ కళా సంపూర్ణ మై యుద
యాస్త నిర్దోష మై యతిశయిల్లు
శోభనాంశము మీరు శోధించి చెప్పుఁడా:'
యని పల్క: వారును నట్టిలగ్న

తే. మరసి చేపట్టి 'యాసన్న మయ్యె దేవ
కుభముహూర్తంబు: గాల సంశుద్ధి లెస్స:
పిలువఁ బింపుము వేవేగ పెండ్లికొడుకు'
ననిన, 'నట్లనె కా' కంచు నాప్తజనుల. 36

వ. కుమారునిం దోడ్తేర నియమించె; నట మున్న కన్యాంతఃపురం
బున. 37

దమయంతిని బెండ్లికూఁతు(జేయుట

తే. కువలయాక్షులు ముక్యాల చవికలోన
జలక మార్చిరి నిజ కు లాచార సరణిఁ
బిసిఁది పీఠంబుపై నుంచి పద్మనయనఁ
జెలువ మగు గన్నెరాకమ్ము సేతి కిచ్చి. 38

తే. గంధజల పూరితఁబు లై కమలముఖుల
కరములం దున్న పణి హేమ కలశములకుఁ

జెలువ మగు భీమకన్య చన్నులకు నోడి
దాస్యమున సీళ్ళు మోచు చందంబు గలిగె. 39

తే. చెలువ నిర్వృత్త సలి లాభిషేచనయును,
జంద్రికా పాండు పరిధాన శాలినియును,
నగుచు వర్షా శరత్తుల యంతరమున
నొప్పు సంధ్యాధిదేవత కుద్ది యయ్యె. 40

క. సమధిక చామర విర్జయ
సముపార్జిత విమలకీర్తి శౌక్తిక ముక్తా
సముదయ శంక ఘటించెఁ
గమలానన చికుర వారికణ కోరకముల్. 41

క. నునుతాఁత మెఱుఁగు వెట్టిన
*కనక ప్రతిమయును బోలెఁ గన్నియ యొప్పెఁ
దను వగు తడి యొత్తు మణుం
గున నొయ్యన మేనితడి యిగుర్పఁగ నొత్తఁ. 42

ఉ. వాసనఁ గేతకీ దళము వంకఁ గళంకము లేని పెఁడి య
భ్యాసము చేసెనేని యగు నప్పు సమానము గంధసార చ
ర్చా సురభీకృతం బగుచుఁ గారు తటి ల్లతికా మతల్లికా
భాసుర వర్ణ మైన నరపాల తనూభవ దేహయష్టితోఁ. 43

వ. తదనంతరంబ కనక వేదికాంతరంబునం బసిండిపీఠంబున నునిచి ప్రతి ప్రతీకంబును బ్రతికర్మ నిర్మాణ కర్మఠం బైన సైరంధ్రికా జనం బప్పురంధ్రీ రత్నంబుం బ్రయత్నంబున నలంకరింపం దొణంగెఁ; నం దొక ముద్దియ మదనాంధకార పటారంభణ తంతు సంతతి యగు కుంతల మంజరికిఁ నధివాస ధూపధూమం బొసంగెఁ; నొక్క యలివేణి పెన్నెఱి వేణిపై నెగయుచున్న ధూప ధూ మాంకురంబు గనుంగొని కుటిల కచ చ్ఛటాభ్రాంతిం

---

* కనకశలాకయును

గొనగోళ్ళ దువ్వంబోయానఁ జెలులు నవ్విరి: యొక్క యిందు వదన గళింద కన్యకా భంగ భంగురం బైన నెఱితుఱుమునం జెంగలువలు దుఱిమె: నొక్క కుటి లాలక లలాట పట్టంబునం గేశాంబుద విద్యు ద్దండంబుగా బసిండి పట్టంబు గట్టె: నొక్క వరవర్ణిని చూర్ణాలకంబులను నీల కజ్జలంబులకు దీపధ్వాలంబుగా మనశ్శిలా చిత్రకంబు నొసలఁ హత్తించె: నొక్క తన్వంగి యనంగ లీలా వశంబున నపాంగ ప్రాంగణంబులకు నిగుడు కసీనికా నీలమణులకుం గిరణ కందళికలను సందేహంబు నాపా దింపం జాలునట్లుగా నీలాంజనరేఖలు వాలారుంగలికి కన్నుల కొలుకుల వెడలం దీర్చె. నొక్క బోటి తాటంక మణి మహఃకలాపంబు లను మరు పలాశ కుసుమ చాపంబులకుఁ దూపులుం బోలె నిందీవ రావతంసంబులు చెవులం బొందుపఱిచె: నొక్క విలాసిని నాసా తిలప్రసూనంబునం బ్రసూనశర గుళికాశరంబునుం బోని ముక్తా ఫల కలాపంబుఁ దాపించె: నొక్క వితంబిని యధరబింబంబున యావకం బమర్చె: నొక్క కలకంఠ కంఠి కంఠ కందలికయందుఁ గంటసరి దొడిగె: నొక్క యెలనాఁగ వక్షో భాగంబునం బద్మరాగ పదకంబుఁ బదిలపఱిచె: నొక్కలేమ హేమమయ వినూత్న రత్న మేఖలా దామంబు జఘన సీమం బునం గట్టె: నొక్క పూఁబోఁడి పైఁడి యందియలు చరణార విందంబులం దమర్చె: నొక్కమత్తకాశిని యడుగునెత్తమ్ములం గ్రొత్తలత్తుక హత్తించె: మఱియు సాంగోపాంగంబుగాఁ బ్రత్యంగంబు నంగనలు ముత్యాల జల్లి చెందిరంపుఁ జేరు చక్క చిన్నిపూఁతేకులు బాలికలు మకరికా పత్త్రి భంగంబులు హారంబులుం గేయూరంబులుం గంకణంబులు మట్టియలు వీర మద్దియలు పాయవట్టంబు లాదిగాఁ గల యలంకారంబుల నలంక రించిరి; యివ్విభూషణంబులచేత భాగ్యంబుచేత నీతియు ధర్మంబు చేత విభూతియు వితరణంబుచేత ప్రఖ్యాతియుం బోలె నన్నాతి యతిశయిల్లె: నయ్యవసరంబున. 44

ఉ. అంతర మెట్టిదో యని నిజాస్యముతోఁ బ్రతి వెట్టి రోహిణీ
కాంతుఁ బరీక్ష సేయుటకుఁ గా నటు పట్టినభంగి, లీల న
య్యింతి ధరించె భూషణము లెల్ల వహించినయంతమీఁద శు
ద్ధాంత వధూటి యొక్కతె ప్రియంబున నిచ్చిన మించు టద్దముఁ.

తే. నవ చతుర్విధ శృంగార మవధరించి,
య మ్మహాదేవి విప్ర పు ణ్యాంగనలకు
సకల పూజలు వేడ్కతో సరగఁ జేసి,
మోదుఁ గేలెత్తి ఫాలంబు మోపి మ్రొక్కె. 46

ఉ. అంతర మొప్ప శోభన సమాగత బాంధవ భూమిపాల శు
ద్ధాంత నితంబినీ నివహ మప్డు ప్రణామ మొనర్చె భీమ భూ
కాంతుని కూర్మి కన్యకకుఁ గౌతుక భూషణ భూషితాంగి క
ళ్యంత రుణక్రియా రవణ హాటక నూపుర పారిహార్య మై. 47

నలుని బెండ్లికొడుకు సేయుట

వ. అటఁ గుమారుండును మంగ ళాభిషే కానంతరంబ యాకల్ప
కల్పనా శిల్ప పారగ లగు ప్రౌఢాంగనా జనంబులవలన వివా
హోచితం బగు శృంగారం బంగీకరించె; నప్పుడు. 48

తే. అభిన వోచిత కాలవ్యం కానిలమున
నల్లనల్లనఁ దడి యార్చి యతివ యోర్తు
ధరుణీ నాయకుని కేళ ధారమునకు
నగరు ధూ పాధివాసనం బాచరించె. 49

ఉ. వెన్నెల కుప్పసం బిడిన వింత విలాసము వాసి కెక్కఁగాఁ
గిన్నరకంఠి యోర్తు మరుకీర్తియుఁ బోని పటీరపంకము
వ్వెన్నను వొప్పఁగా నలఁదె నిద్దపుఁ జాయ మెఱుంగునం బదా
ర్వన్నెపసిండితోడ నొరవచ్చు నృపాలుని యంగకంబులఁ. 50

చ. *లలిత కలాపి కోమల కలాప కలాప క లాపలాప పే
శల మృదు కేక మంజరులు సన్నపు గోళ్లను జిక్కు వాపి, చెం
గలువలు జాజులుం గలయఁ గమ్మని పువ్వుల సేస కొప్పు దా
పలి కొరుగంగఁ బెట్టె నొక భామిని నైషధ భూమిభర్తకున్. 51

ఉ. రాజనిభాస్య యో ర్తు నవ రత్న కిరీటము సంఘటించె ని
ర్వ్యాజ మనోజ్ఞ మైన మహివల్లభు మూర్ధమునందు; నప్పు డా
రా జను కల్పశాఖి కది రత్నమయం బగు పువ్వుగు త్తి పే
రో జ వహించి కన్నులకు నుత్సవముం బొనరించె నెంతయున్. 52

మ. పడియా ర్వన్నె పసిండి పట్ట మవనీ పాలావతంసంబు నె
న్నుదుటం గట్టె లతాంగి యో ర్తు కడ పీనుల్లోఁక నే ర్పొప్పఁగా;
నది లీలా పరివేష చక్రవల యార్ధాకారతం బొందె న
ప్పదసీ యానన చంద్ర మండలము చంద్రాధిక్యముం బొందుటన్. 53

శా. భామా యోజిత కుండ లాభరణము ల్భామావలంబంబులై
భూమీవల్లభ సూను ప్రేలుచెవులం బొల్పారె గండ స్థలీ
సీమాంతఃప్రతిబింబ మండల యుగ శ్రీ సంవిభాగంబుతోఁ
గామ స్యందన హేమ చక్ర యుగ యుగ్మంబున్ విడంబించుచున్. 54

ఉ. ఇందునిభాస్య యో ర్తు గదియించెఁ గుమారుని పేరురంబునం
గందక యాణి పాజియును గల్గిన తోరపుఁ దార హారమున్
జిందిలిపాటు లేక యదసీయ ముఖేందు వినిర్గళ త్సుధా
తుందిల బిందు బృందములు తోయముఁ గైకొని యుండెనో
యనన్. 55

తే. తరుణ సైరంధ్రికా ప్రయత్నమునఁ జేసి
యతని ప్రేళ్లు సముద్రంబు లయ్యె నపుడు.
ఘన సమూహంబు కమ లాభికాంక్షఁ జేసి
తద్వితీర్ణి కి జను టన్వితంబు గాఁగ. 56

---

* లలిత కలావ కోమల కలాపి కలావ కలావనవ్య

క. అలవరిచె నృపతికరముల
నలికుంతల యొకతె కంకణాభరణంబుల్
నల హస్త కల్పకములకు
వలయము లవి యాలవాలవలయము లయ్యెన్. 57

మ. భుజ దండంబున నొక్కభామ దొడిగెన్ భూభర్తకున్ భూరి ది
గ్విజ యారంభ విజృంభ ణార్జిత మహా కీర్తి ప్రతాప ప్రభా
వ్రజ కం కావహ మాత్మ వజ్రమణి రుగ్వ్యాపార దుర్వారమున్
ద్రి జగ ల్లోచన పర్వ దాన కలనా ధీరంబు గేయూరమున్. 58

వ. ఆట్లు శృంగారం బంగీకరించిన. 59

ఉ. ఔచితి గావున న్నిలువు టద్దమునందు ని జాస్య బింబమున్
జూచెనె కాని, మున్న యతిశోభన రూప విలాస పుష్ప నా
రాచుఁడు రా జలంక్రతి విరామమునందు ని జాభిరామ్యమున్
జూచినవాఁడు భూషణ విశుద్ధ మహా మణి మండలంబునన్. 60

తే. రాజు దొడిగిన ది వ్యాభరణ చయంబు
నెల్లవారును రతిఁ జూచు టేమి చెప్ప!
నొరిమ నొందింటిఁ జూచు నాభరణములను
విమల హరినీల మణి విభా వీక్షణముల. 61

నలుఁడు వివాహ మండపంబున కేఁగుట

వ. అనంతరంబ వార్ష్ణేయ నియంత్రకం బైన రథం బెక్కి య
మ్మహారథుండు జిష్ణుండును గిరీటియు విజయుండు నగుటంజేసి
ధనంజయుం డనం బొలిచి రాజమార్గంబునం జనునప్పుడు పౌరాం
గనలయందు. 62

తే. తమ్ములము పేయుచో నొక్క తలిరుఁబోఁడి,
రాకుమారునిఁ జూచు పరాకుకతన
మడిచి తాంబూలపత్త్రింబు మాఱుగాఁగఁ,
గబుచెఁ గెంగేలి నది కేలి కమలదళము. 63

మ. జవరా లో ర్తు ప్రి యోపనాయక భుజా సంశ్లేష లీలా సుఖ
వ్యవసాయంబు సమాజ సంకటమునం బ్రార్థించి కైకొంచు. భూ
ధవ దేవేంద్రునిఁ జూచె హేమ కలశ ద్వైరాజ్య సంప త్తి నై
భవ కుంభ తుక్చ కుంభ పీఠిఁ బులకప్రారంభ మేపారఁగన్. 64

తే. ఒక్క తరలాక్షి యప్సరో యువతివోలెఁ
జూచెఁ గనుతెప్ప వెట్టిక రాచవాని.
రాజసంబున వలరాచ రాచవాఁడు
తేఁటి తెక్కల గతి యమ్ముఁ దీడుకొనఁగ. 65

తే. ఎల్లచిగురాకుఁ బోండ్లకు నెంత వేడ్క
యంత వేడుక దనలోన నతిశయిల్ల.
నొక్క గుబ్బల కొమరాలు చక్క వచ్చి.
కనియె నొడలెల్ల గన్ను లై మనుజవిభుని. 66

మ. జిలుగుం బయ్యెద జీరువాఁ యెడలఁగా, శృంగార పత్త్రాంకురం
బులతో నొక్క చకోరలోచన కుచంబుల్ పూర్ణ కల్యాణ మం
గళ కుంభంబులు నూత్న పల్లవ విభంగ శ్రీ సమేతంబు లై
న లిం జె న్నెసలారె నైషధ మహీ నా థావలోకంబునఁగా. 67

సీ. కలికి చూపులు రత్న కలికా కలాపంబు,
గుబ్బ చన్నులు హేమ కుంభ వితతి,
మొగిఁగుఁ జెక్కులు క్రొత్త మించు టద్దంబులు,
పాణి యుగ్మంబులు పల్లవములు,
వెలఁది మంద స్మితంబులు కమ్మఁబువ్వులు,
పలుకులు వల్లకీ కలకలములు,
పరిపాట లోష్ఠ బింబములు *తేనియతొల్, తనుకాంతి యోల గందంపుఁ బసుపు,

---

* జుంటియతేవె

తే. గాఁగ, సౌభాగ్య వివిధ మంగళ పదార్థ
వర్గములు గ్రంత నడచు భావంబు దోఁచెఁ,
బౌర కాంతలు రాజ కుమార దర్శ
నోత్సవంబున కేతెంచు చున్న యపుడు. 68

స్రగ్ధర.

ఈతండే పాడి జాణం; డితఁడె మగలరా; మీతఁడే ధీరుఁ, డంచుం,
జేతో మోదంబునం జూచిరి పుర యువతుల్ చిత్త సంజాత
మూర్తిన్
జ్యోతి ష్టోమాది యజ్ఞ శ్రుత ఫల నిఖిల క్షోణీ సామ్రాజ్య లక్ష్మీ
పాతివ్ర త్యైక దీక్ష పణితు నిషధ భూపాలు దిక్పాల మిత్రున్. 69

వ. అప్పుడు పౌరాంగనలు దమలోన, 70

మ. తనకుం దాన పురంద రాది దివి జేంద్ర వ్రాతముం దెచ్చి వి
ల్చిన, సంప్రీతి వరాట కన్యక వరించెం గావునన్, ఫాల లో
చన కోపానల దగ్ధ మన్మథ మహా సామ్రాజ్య కంఠీర వా
సన మెక్కుం దగు వీఁ డకుంఠిత విలాస ప్రౌఢ భావంబునన్. 71

సీ. సుద్యుమ్నుఁ డను రాజు సుదతి యై యెవ్వానిఁ
బ్రథమ సీమంత గర్భమునఁ గాంచె,
గ్రహరాజు గారపు రాజీవాసం బైన
గంధర్వి యెవ్వారిఁ గన్నతల్లి,
యిన్నూఱు మున్నూఱు నేనూఱు గన్నులు
గలవేలు పెవ్వాని గన్నతండ్రి,
రజ తాచలం బేలు రాజు పట్టపుదేవి
గోరి యెవ్వనిఁ గాంచె గొడ్డు సీఁగి,

తే. యా పురూరవుఁ డా దస్రు లాజయంతుఁ
డా పులస్త్యుఁ మనుమఁ డీ యధిపుతోడ
సాటి యగుదురె నిఖిల విశ్వంబులోన
భావ సమ్మోహ నాతిసౌభాగ్య రేఖ. 72

మ. సమ యోత్కంఠిత కంఠ లోల వరణ ప్రగ్భాషణుండైన యా
దమయంతీ వరుఁ జూచి యద్దివికి సుక్షామునుండు వోకుంట పం
తము: నిర్లజ్జతఁ బోయినం దను నిరర్థ ప్రార్థనుఁ దొంటి నె
య్యమునం జేరఁగ నేల యిచ్చుకచి యా క్ష్మాంతఃపురోద్దేశముఁ

మ. విబుధేం ద్రావరణ ప్రసాదిత శచీ విక్రాణి కాకీర్ణచ
స్తబక వ్రాతములుఁ దిగీశ పురుషార్థ ప్రక్రమో పార్జిత
ప్రబల ఖ్యాతియుఁ బూఁటకాఁపులు సుఁడీ ఁ దావించి చూడంగ ని
య్యబలారత్న నృపాలరత్నముల నిత్యైశ్వర్య సంపత్తికిఁ. 74

శా. చేసెం గావలయుఁ విరించి నిఖిల స్త్రీపుంస సంయోజనా
భ్యాసప్రౌఢి ప్రకాశ మొందఁ గదు లీయ్యం బైన సంసర్గ మిఁ
ట్లాసంసార పురంధ్రి పూరుష మిథో హర్షోదయ ప్రేమలఁ
బోసెం గావలయుఁ మరుండు హృదయాంభోజంబుల స్వీరికిఁ.

శా. వైదర్భీ బహుజన్మ *నిర్మల తపో వర్ధిష్ణు తల్లోచన
స్వాదు ప్రౌఢ విలాసుఁ దీవసుమతీ చక్రేశ పుష్పాయుధుం
డాదిత్యాలయ సార్వభౌమ సుకృ తాహంకార దుష్ప్రాప భై
మీ దాంపత్యమునం జిరాయు వయి నెమ్మిం బొందుఁగా
కెంతయుఁ. 76

శా. సంబంధంబిటు గూడునే రమణీకిఁ, క్ష్మాభర్తకుఁ, నేత్ర ప
ర్వం బై యుండె స్వయంవరం: బసిత గౌర స్మేర దృగ్రోచులఁ
బింబోష్ఠి నివహం బమోఘ కుతుక ప్రేమంబులఁ వీరి మా
ఘం బాడించె నఘాతి ఘాతి యమునా గం గొఘ యోగంబునఁ.

తే. దివిజపతిఁ బొందెనేని రెండవశచి యగు:
ధరణిపతిఁ బొంద దమయంతితనము చెడదు:
తివిరి శచి యౌట దమయంతి యవుటఁ బోల:
దింతి యాతారతమ్య మె ట్లెఱిఁగె నొక్కొ: 78

---

* విర్మిత....లోచనా స్వాద

శా. స్వారాజ ప్రము ఖామర ప్రవరులఁ వర్జించి లజ్జా పరీ
హారంబుం బొనరించె రాజులకు; సంప్రార్థించి తా దేవ స
త్కారం బై యితని న్వరించిన వివేకప్రౌఢిఁ దద్దేవతా
హ్రీ రో షాపయశ: ప్రమార్జన మొనర్చెఁ భైమి: మేలెంతయున్.

వ. అనుచు పీచందంబునం గ్రందుకొని యిందీవరాక్షులు దెందంబు లానంద జలధిం దేలియాడం గొనియాడుచు సందర్శనోత్సవం బనుభవింపం. గుమార బృందారకుండు కురువింద కందళీ సందోహ సుందర కరుం డగుటను హృదయానందుం డగుటను, బొడము చందురునిం దొరయుచుఁ బురందర హరిత్ప్రీడా మందిరం బగు నుదయగిరి కందరంబును బోని కనక స్యందనంబు పై, హరిద్రా భంగ రంగంబుల భంగింప నంగలించు నఖిలాంగ కంబులం దొడిగిన మంగళాభరణంబులం గీలింపంబడిన యింద్రనీ లంబుల మెఱుంగుల చెఱంగులు పొరాంగ నాపాంగ దృక్తరంగం బుల నాలింగనంబు సేయం; గంకణ ఝణఝణత్కారంబు తోరం బుగాఁ బంకజాక్షులు వీచు వీచోపులం బొడము సన్న కరువలి పొలపంబుల నున్నంబులై యున్న కురులు పొలుపార, మంద గమనంబున వంది సందోహ సంకీర్తనంబును మాగధ మధుర గానంబును బాఠక పఠన రవంబును మనంబు రంజింపంజేయ, ముందఱం జను మూర్ధాభిషిక్తుల మణికిరీటంబు లను నడదివియల తోడం గూడి గంధతైల ధారాభిషేక ప్రదీపితంబులగు కరదీపికా సహస్రంబులు నాసీర గత తుక్కార ఖర ఖుర ఘట్టనంబులం బుట్టిన ధరణీ పరాగంబున దట్టంబైన సంధ్యాంధకారంబు దూరంబు సేయం, గరి ఘటా గైర్జవేయక ఘంటికా టంకార రవంబులం బ్రోది సేయుచుఁ బుంఖానుపుంఖంబుగా శంఖ కాహళ భేరీ మృదంగ వేణువీణా నినాదంబులు రోదసీ కటాహంబు నుద్ఘటింపం, బట కృష్ట పట పతాకాభిరామంబును సముత్తంభిత రంభా స్తంభ సంభారంబునుఁ, గర్పూరపాంసు విరచిత రంగ వల్లీ మతల్లికా వేల్లిత ప్రాంగణంబును, గస్తూరీ కర్దమాలిప్త వితర్దికా ద్వీత యోపశోభితంబును, బుణ్యాంగనా కరకిసల

యావలంబిత చూతపల్లవ లా జాక్షి కాది గోధన పదార్థ సార్థం
బును, నైన రాజమందిరంబు చేరం జనుదెంచు నప్పుడు. 80

ఉ. చేరెను లగ్నవేళ యతిశీఘ్రము ర మ్మని విన్నవింపఁ బు
త్తేరఁగ నంతనంతఁ జనుదెంతురు కుంతల గౌడ చోళ గాం
ధార ము ఖావసీశులు విదర్భనరేంద్రునియాజ్ఞఁ బాద సం
చారమునఁ గళాంక కుల సంభవు పాలికి భక్తి నమ్రులై. 81

సీ. యామ వేదండ కర్ణానిల స్ఫాలన
విలసిత భ్రూ వల్లి వేల్లనముగఁ,
దోరణ మాలికా హీ రాంకురచ్ఛాయ
వెలఁది లేఁజిఱునవ్వు మొలక గాఁగఁ,
బ్రోది రంభా స్తంభముల మోసు టాకులు
లలిఁ బచ్చపట్టుఁజేలంబు గాఁగ,
పీతెంచు మృదు వేణు వీణా నినాదంబు
కలికి తియ్యని మున్న పలుకు గాఁగ,

తే. బేరఁటాండ్రురు హస్త పం కేరుహములఁ
బూఁచి యెత్తిన కనకంపుఁ బూజె గుంద
లున్నత స్తనములు గాఁగ నొప్పు మిగిలెఁ
దరుణీయనుటోలె నృపగృహద్వారభూమి. 82

ఉ. శంబరవైరి మూర్తి జలజ ద్విష దన్వయ చక్రవర్తి ర
మ్యం బగు మంద యానమున నర్థిమెయిం జనుదెంచెఁ గేతు చీ
నాంబర వల్లి వేల్లన విహార తరంగిత వారివాహ మా
ర్గం బగు రాజమందిరము ప్రాంగణ భూమికి సమ్మదంబునఁ. 83

తే. ఎదురుగా నేఁగుదెంచుచో నింద్రమయ్యెఁ
బెండ్లి యిరువంకపుట్టంపుఁ బెద్దఁకును
నాభిము ఖ్యోచితీ సమ్యగర్ఘా ర్ఘా
భాష ణాలింగ నాది సంభావనముల. 84

మ. దమయంతీ ప్రియ సోదరుండు దముఁ డాద్వారప్రదేశంబు నె
య్యమునం గాల్నడ నేఁగుదెంచెఁ బరిచర్యా యుక్తి గారాపు వి
య్యముఁ దోడ్కొం చరుగంగఁ గంచుక పరీహారంబునం దార హా
రము దోరంబుగఁ బేరురంబున విహార క్రీడ వాటింపఁగన్. 85

తే. సైన్యముల నెల్ల వెలి నుండఁజాటఁ బనిచి,
వలయు పడవాళ్ల రాకుమారులను దొరల
నిషధనాయకుఁ గొలిచి రా నియతి చేసె
నపుడు మొగసాలఁ గ్రథకైశికావనిపుఁడు. 86

వ. అనంతరంబ యభ్యంతర కన్యా విభాగంబున నరదంబు డిగ్గి' పుణ్యాంగనా విహిత నీరాజ నాది మంగళోపచారుం డై, గారాపు వియ్యంపు ముంజేయి కరతలంబున నవలంబించి, యల్లనల్లన నడచి, బంధుజన పరంపరా పరివేష్టితంబై పురోహిత బ్రాహ్మణ సహితం బై పురంధ్రీ నికురుంబ సంబాధ భరితంబియాన వివాహ మండపంబు చేరం జనుదెంచి, దూరంబున నెదురుగా వచ్చు భీమ భూపాలునకు నభివాదనంబు వేసి, యతం డనుప సమున్నత కన కాసనంబున నాసీనుం డై. 87

నలదమయంతుల కల్యాణము

ఉ. పారణ చేసె రాజు మధుపర్కపుఁ దేనియ మామ భీమ ధా
త్రీరమణుండు మంత్ర సముదీరణ పూర్వముగాఁగ నీయఁ; ద
ద్వారణ భోజభూపతి సుతా మధు రాధర చుంబన క్రియా
పారణకు న్నిదాన మయి భావము నువ్విళ్ళు లూఁ జేయఁగన్. 88

చ. సకల ధ రాధినాథునకుఁ జంద్రనిభాస్యకుఁ గేలుఁ దామరల్
ప్రకటము గాఁగఁ గట్టువడెఁ బావన కౌతుక సూత్రరక్షచే;
నొకటి పరోపఘాతకర, మొక్కటి పంకజ కాంతి తస్కరం,
బొకమరి యేల కట్టువడ కుండు మహీపతి యాజ్ఞ గల్గినన్: 89

తే. నృపతిచేతికి మీఁదుగా నెలఁతచేయి
గీలుకొనఁ జేసె నొక పేరఁటాల పడఁతి;

యదియుఁ బుణ్యాహ వాచ నావా ప్తి యయ్యె
భావి యగు నంబుజాక్షి పుంభావమునకు. 90

వ. అనంతరంబ. 91

వలువకు మామగా రొనఁగిన కట్నములు

ఉ. వాసికి నెక్కుఁకూర్మి జనవల్లభుఁ డిచ్చెను వైరసేని క
ట్టాసన వంద్య దుర్గ తన కర్థి వరంబుగ నిచ్చె నెద్ది, య
క్కాసర రక్తబీజ మధు కైటభ కుంభ నికుంభ చండ ముం
డాసుర కంత ఖండన విహార మహోగ్రము మండలాగ్రముఁ. 92

క. సంతోషంబున ధరణీ
కాంతుం డల్లునకు నిచ్చె గారా మారం
జింతామణీ దామకముఁ
జింతిత కామ ప్రదాన శిక్షీమముఁ. 93

తే. జముని నాలుకతో నెక సక్కెఁ మాడఁ
దమకపడు క్రొత్త పైఁడి మోళము కటారి
భీమ విభుఁ డిచ్చె గారాపుఁ బెద్ద పెండ్లి
కొడుకుఁ గుట్టికు నైషధ క్షోణిపతికి. 94

తే. వీర మాహేశ్వ రాచార పారగునకుఁ
దనకు శశిమౌళి యొసఁగిన కనకరథముఁ
గామగమనంబు నైషధ క్ష్మాధవునకు
మామ యిచ్చెను మా యని మహి నుతింప. 95

క. అల్లునికి నిచ్చె ధాత్రీ
వల్లభుఁ డనురక్తి నమర వల్లభు హరికో
ల్లాస మాదం జాలెడు
తెల్లని యొక కత్తలాని తేజీ హయముఁ. 96

తే. ప్రథమ జామాత కిచ్చె భూపాలతిలకుఁ
డగ్ని శోభంబు లైన దివ్యాంబరములు

సౌహృదంబు ఘటింప వైశ్వానరుండు
దనకు నెయ్యవి పుత్తెంచెఁ దాను మొదల. 97

తే. మలఁచి యేకాండముగ నొక్క మానికమున
వేడ్క నెద్దాని నిర్మించె విశ్వకర్మ,
యట్టి దేవేంద్ర దత్త మహార్ఘ నూత్న
పీటికా పేటి మామ భూవిభున కొసఁగె. 98

మ. పవ నాహార విషంబు సోఁకదు య దౌపమ్యంబునం గేకిఁ, గే
కి విలాసంబునఁ దాండ వారభటి సంక్రీడించుట ష్వ్ర మ
థ్యవహారించెఁ గపాలి, యన్న, మతి యేలా చెప్పఁ దచ్ఛక్తిఁయ
న్నవ గారుత్మత భుక్తి పాత్ర యొనఁగె న్రా జాత్మజా భర్తకు. 99

చ. గరిమ వరాటరాజు దన గాదిలి యల్లున కిచ్చె మోటికా
కరటి పటీ పటీర గణికా మణి కాంచన ముఖ్య వస్తువుల్
పరిణయ దక్షిణార్థ మయి: ప్రౌఢిమ మీఱఁగ నప్పదార్థముల్
సరిఁ బరిపాటి నెన్నఁగ నశక్యము గీష్పతియంతవానికిఁ. 100

సీ. భక్తిఁ బ్రదక్షిణప్రక్రమంబులఁ జేసి
రాహుముక్షణికి నుపాసనంబు,
నంతక గ్రంథి కళ్యాణ క్రి యాచార
మాచరించిరి మంద హాస మెసఁగ,
నష్టైత్తి చూచిరి యాకాశ మంద లా
స్థాన రత్నంబు నొత్తానసాదిఁ,
ద్రైలోక్య పతిదేవతా ఫాలతిలకంబుఁ
దివిరి యరుంధతీదేవిఁ గనిరి,

తే. బ్రాహ్మ ణోత్తమ పుణ్య పురంద్రి వర్గ
మంగ శీ ర్వచో యుక్త మహిత శోభ
నాక్ష తారోపణంబుల నాదరించి
రంబుజాక్షీయు నిషధదేశాధిపతియు. 101

ఉ. కంకణ నిక్వణంబు మొగ కట్టఁగఁ, గా నసి యాడ, రత్న తా
టంక విభూషణంబులు వడంకఁ, గుచంబులు రాయిడింపఁగాఁ,
బంకజనేత్ర, గౌతముని పంపున లాజలు దోయలించి ధూ
మాంకునియందు వేల్చె దరహాసము తెప్పలఁ దొంగలింపఁగన్.

సీ. చెక్కు టద్దములపైఁ జెలులాడునప్పుడు
కస్తూరికా పత్త్రికములఁ బోలె,
శ్రవణపాశములలోఁ జాఁగి పాఱెడునప్పు
లలిత తమాల పల్లవముఁ బోలెఁ,
గలికి కన్నులలోనఁ బొలుపారునప్పుడు
నవ లీల నీలాంజనంబుఁ బోలె,
ఫాలభాగంబుపైఁ బఱతెంచునప్పుడు
కమనీయ చూర్ణాలకములఁ బోలె,

తే. నప్పు డావర్జ తాజ్య ధా రాభిఘార
పరిమిళ ల్లాజ నవ శమీ పల్ల వాగ్ర
హుత హుతాశన జిహ్వా సమత్థ మగుచు
హోమ ధూమంబు బాలపై నొయ్యఁ బొలసి. 103

ఉ. కాంచన ముద్రికా మణి నికాయ కరాళ వల న్మయూఖ రే
ఖాంచల చక్ర చుంబిత న ఖాంకుర మైన నృపాలు చెట్టఁ బ
ట్టించెఁ బ్రమోద సంపద ఘటిల్లఁగ నొక్క పురంధ్రి, నవ్య రో
మాంచము గ్రొత్త లేఁజెమరు నయ్యెరుగేలను సంభవింపఁగన్.

వ. ఇట్లు పాణిగ్రహణం బొనర్చి పురంధ్రీ జన విలోకనార్థంబు
సహస్ర రంధ్రీ కృతంబుగాఁ జేయంబడిన కౌతుకాగారంబుఁ
బ్రవేశించి. 105

తే. దశశతాక్షుండు దొడుగు గుండనపుఁ బైఁది
కంకటముఁ బోని వే జాలకముల యింటి
మధ్య భాగంబునందు శ్రీ మంచ మెక్కి
రంబుజాక్షియు నిషధదే శాధిపతియు. 106

వ. ఆనంతరంబ భోజకులాభరణంబు లగు దమ దమను లిరువంక
పెండ్లి చుట్టంబులకు భోజనంబులు వెట్టం గట్టడ చేసి రప్పుడు.

బువ్వపు బంతులాట

సీ. పట్టాంశుకములపైఁ బన్నీరు ప్రోక్షించి
చేయార్చి చేపట్లు సేయువారు.
మక్కఁజించిన తావు మంజిళ్ల పెందెర
లాంగరంబులఁ బట్టి యొత్తువారు.
నగరు ధూపము వెట్టి యభ్యంతరం బైన
గగ నావకాళంబుఁ బొగపువారు.
వెండి యెడ్డెనల పై వెలచి తెచ్చిన పైఁడి
పళ్లెంబు లాయత్తపఱచువారు.

తే. రంకు మృగ రోమ కృత నూత్న రత్నకంబ
ళాది నానావి ధార్ఘ్యా సనములు
పెట్టువారును, నై రిందువింబవదన
లభయ బాంధవ భోజ నోద్యోగ వేళ. 108

క. వ్రయ్యవడకుండ నాడిరి
వియ్యపు మేలంబు లభయ విధ బాంధవులుఁ
నెయ్యంబునఁ దియ్యంబున
నొయ్యనఁ జతురాక్షిరాధి కోక్తిప్రౌఢిఁ. 109

సీ. సర్వతోముఖ పిపాసకుఁ దప్పి పడియెదు.
కామ మోదనము నిక్కముగ వలయుఁ:
సీముఖంబున మాకు నెఱయంగ సుఖ మబ్బుఁ.
గాంచుఁ గావుత నిన్నుఁ గమలయోని:
యనులోమమున లెస్స పనిఁ జేసికొం టిప్డు.
భగవ దారాధన ప్రాప్తి నిధివి:
విద్వజ్జనులు నిన్ను విషయించి వత్తురు.
కల మధురములు నీ గళరవములు:

తే. అనుచు నెయ్యంపు వియ్యంబు లల్లనల్ల
సరస నర్మోక్తిఁ జాతుర్య సౌష్ఠవమున
గోష్ఠి సలిపిరి దమలోనఁ గొంతప్రొద్దు
భోజ నాదర పర్యంత భూములందు. 110

చ. లలస యొకర్తు వగ్గు కృకలాసముఁ జేరఁగఁ దెచ్చి, వంచనఁ
నలినకుఁ గుంచె వట్టు నెల నాగ పద ద్వయ మధ్యమంబునఁ
నిలిపినఁ, గాలి ప్రాఁకి నది వీవియ సీమకుఁ, దోడిభామినుల్
గలకల నవ్వ నూడ్చె నది గట్టిన పుట్ట ముపాయ శూన్యతఁ. 111

చ అలి కుల వేణి యోర్తొకని హస్తముల న్ముఖ మజ్జ నాంబువుల్
గలఁతియ యెత్తి పోయ, నవి గార్చుచు నుండె నతండు దోయిటఁ
నెలకొని దాని క్రొమ్మొఱఁగు నిద్దపుఁ జెక్కులు ముద్దు వెట్టుకోఁ
గెళవులవారి చూపు గిలిగిళ్లు మొఱంగఁగ వేఱఁ గోరుచుఁ. 112

ఉ. అవ్వలి దిక్కు మోమయి ప్రియంబున నొండులతోడ ముచ్చటల్
ద్రవ్వుచు నొక్క కోమలి పరాకున నుండఁగ, ధూర్తుఁ డొక్కరుం
డివ్వల వచ్చి వంచన మెయిఁ నును మించ మొఱంగు టద్దముఁ
నవ్వుచుఁ బట్టె దాని చరణంబులకు న్నడు మైన మేదినిఁ. 113

తే. 'ఓమె యేమె యిదే మేమె లేమ. యేమె
మేఘ పుష్పంబుఁ దేఁ' వంచు మేల మాడ;
'మేమె మేమెలు దఱు చయ్యె మేలు మేలు,
మేఁక మేఁక' నసభవారు మిగుల నగిరి. 114

ఉ. లాలనఁ గ్రొత్త బెబ్బులి కభాసము వెట్టిరి యాసనంబుగా
గోలయు సాధు వైన యొక కోమటికిఁ నిషధేంద్రు బచ్చుకుఁ
మేలపు మైవడిఁ దమ సమీపపు ధూర్తులు త త్పురస్థ్సలాం
గూలత యవ్వణీకు-సకుఁ గోళ విజృంభణ శంక సేయఁగఁ. 115

తే. పెడమరలి చూచె నొక చంద్రబింబ వదన
వేడ్క- దఱు కొత్త నొక రాజ విట కుమారుఁ,

బెడమరలి యేనె వాని నప్పు డమరుండు
సానఁ బెట్టిన మోహ నాస్త్రమ్ముఁ దొడిగి. 116

ఉ. ఇంచిన భక్తి నొక్క తరళేక్షణ నైషధభూమిభర్త ము
న్నించు వరూథినీ పతికి నేరుపు మీఱఁగ వట్టివేళ్ల గా
వించిన తాళవృంతమున వీచుచు నుండెఁ, జెమర్చుచుండె నా
చంచల నేత్ర కొమ్మొఱఁగుఁ జన్నుల బింకముఁ జూచి యాతఁడున్. 117

వ. ఇట్లు హస్తపాద ప్రక్షాళన గండూష ముఖ మజ్జనంబు లాచరించి
బంధువులు తమతమ నిర్దిష్టంబు లగు నర్హాసనంబులఁ గూర్చుండి
చతుర్విధాహారంబులు భుజియింపం దొణంగి రప్పుడు. 118

మ. నివస ద్భాష్ప ముఖండి తాఖిలము నిర్ణిక్తం బసంత్యక్త మా
ర్ద్రవ మనోన్యమనంగతం బహృత సారస్యంబు గౌరం బగౌ
రవ మామోదన మోదనం బమృత పర్యాయంబు సంబంధి బాం
ధవ భూపాల సుతుల్ భుజించిరి వయో దర్పానురూపంబుగన్. 119

సీ. గోధూమసేవికాగుచ్ఛంబు లల్లార్చి
ఖండ శర్కరలతోఁ గలపి కలపి.
గుజ్జుగాఁ గాఁచిన గోక్షీర పూరంబు
జమలి మండెఁగలపైఁ జల్లి చల్లి.
మిరియంబుతోఁ గూడ మేళవించిన తేనెఁ
దోరంపు లడ్వాలు దోఁచి తోఁచి.
పలుచఁగా వండిన వలిపెంపుఁ జాఁపట్లు
పెసరపప్పులతోడఁ బెనఁచి పెనఁచి.

తే. గోవజవ్యాదిఁ గస్తూరిఁ గొఱఁత పఱచు.
వెన్నపడిదెంబు జొబ్బిల విఱ్ఱిచి విఱ్ఱిచి:
వారయాత్రికు లనుమోదవంతు లగుచు.
వలచి భుజియించి రొగిఁ బిండివంటకములు. 120

చ. తరుణులు చంచలా లతలు, తక్కర ఖాండ వికాయ మంబు దో
క్కరములు, పాలుఁ దేనెలు ఘృతంబులు వాన, లఖండ ఖండ శ

ర్కరలను ద్రాక్షపండ్లు వడగండ్లును. కోరన భుక్తి వేళ దొ
ల్కరి సమయంబు; పేరెలమిఁ గైకొన కుందునె భోక్తృ
నస్యముల్. 121

తే. పచ్చ తా మానికంబుల పళ్లెరములఁ
బచ్చ గందని కూర లేర్పడమిఁ జూచి
పెట్ట రని పెండ్లి పెద్దలా పెడము వెట్టఁ,
బెట్టుటకు నంగనలకును బట్టెఁ దడవు. 122

క. అరుదుగ నపు దొక్కొక యెడ
మరకత మణి పాత్ర గగన మండల మయ్యెఁ.
జిరువడముల పాసెము శశ
ధరుఁ డయ్యెం. జుక్క లయ్యె ద్రాక్షఫలంబుల్. 123

సీ. అమృత ర సోపమం బైన కమ్మని యాన
వాల పాయసము జంబాల మయ్యె.
మంచు లప్పల మించు మండెంగ మడుపులు
పొరలి తెట్టువ గట్టు నురువు లయ్యెఁ.
గప్పురంబుల యొప్పుఁ దప్పు వట్టఁగఁ జాలు
ఖండ శర్కరలు సైకతము లయ్యె.
గరుడ పచ్చల చాయఁ గల పచ్చ గందని
కూరలు సైవ లాంకురము లయ్యె.

తే. నొలుపుఁ బప్పుల తీరంబు బొరలఁబడఁగ,
బూరియలు లడ్డువంబులు పొరలి పాఱ,
విమల శాల్యోదనంబుపై వెల్లి సూపు
నాజ్య ధారా ప్రవాహ సాహస్రములకు. 124

ఉ. ఆదరణంబుతో నటిన వాజ్య విపాండుర ఖండ శర్కరా
క్షోద సమన్వితంబుగ విశుద్ధ హిరణ్మయ భాజనంబులం
బైదలు లర్థిమై నిడఁగ బంధుజను ల్భుజియించి రన్నపూ
ర్ణాదర హాస చంద్ర కిరణంబులఁ బోలెడు పాయసాన్నముల్. 125

తే. ఆరగించి రసాధార బానుర క్తి
వారయాత్రికులును బెద్దవరుసవారు
దివుడి శశి లాంఛన క్రవ్య తేమనంబు,
నసమశర కేతన వ్యంజ నామృతంబు. 126

క. సేవించి రొకటి దొలఁగం,
ద్రోవక జంబీర రసముతో నూనియతో
నావం బెట్టిన కిటి వ
ర్ధ్రి వలయము లమృత మధుర రస ఖండంబుల్. 127

క. ఆమిష మనామిషముగ న
నామిష మామిషముగాఁ గుహక మార్గ కళా
సామర్థ్యంబునఁ జేసిన
తేమనములు మనములం బ్రతిష్ఠించె రుచుల్. 128

చ. అనమ సుధా రస హ్రదమునందలి రొంపు లనంగ, మంచునం
బిసికిన పంచదార లనఁ, బేరిన మీఁగడతో మనంబులం
బసి గొనఁ జేయు వాహరిపు బిష్కయణీ దధి పిండ ఖండముల్
మెసవిరి కంఠదఘ్నముగ మిక్కిలి వేడుక వారయాత్రికుల్. 129

తే. మిసిమి గల పుల్ల పెరుఁగుతో మిళితములుగ
నావపచ్చళ్లు చవి చూచి రాదరమునఁ
జూఱ్ఱు మని మూర్ధములు దాఁకి యొట్టఁదనముఁ
బొగలు వెడలింప నాసికాపుటములందు. 130

చ. అవికయుఁ బట్టుఁబుట్టముచెఱంగు మఱుంగయా యున్కిఁజేసి గౌ
రవ పరిమాణముం దెలియ రామికి ముచ్చిరుచున్న యొక్క ప
ల్లవునకుఁ జూపె నొక్కతె విలాసముతోఁ దన తోరపుం జనుం
గవ పొడ వింత పొ మ్మనిన కైవడిఁ బానక హేమ కుంభముల్.

ఉ. ఎట్టి వివీతుఁడో యొకరుఁ, డేణ విలోచన బంతి వట్టి మా
ర్వేట్టఁగ, దాని వక్త్ర శశిబింబముఁ జూడఁగ నోడి, తాల్మిమై

బట్టముఁ గట్టెఁ దచ్చరణ పద్మ యు గాంతర చంద్రమ శ్శిలా
కుట్టిమ భూమి భాగమునకుం దన మంజుల దృష్టి పాతముఁ. 132

చ. ఒసపరి జాణఁ దొక్కఁ దొక యుగ్మలి చేరువ మాఱువెట్టఁగాఁ
బిసని కురంగికా పలల ఫాలి ని జాధర పల్లవంబుపైఁ
బిసి గొని చేరఁ బట్టి మునిపండుల నొయ్యన నప్పళింపఁగా
ముసిముసినవ్వు నవ్వె నది మో మొకయించుక యోర పేయుచుఁ. 133

క. చలివాలు నవ్వు, లడ్డువ
ములు చన్నులు, పనసతొలలు మోవులు, మండెం
గలు చీరలాగ, భుజిక్రియ
వలపించెం బెండ్లివారి వనితయుఁ బోలెఁ. 134

తే. పద్మ కోశాభినయ హస్త పల్లవంబుఁ
జూపె నొక మచ్చెకంటికి సొబగుఁ దొకఁడు;
అంత యోగిర మడిగెనో యంత లేసి
కొమరుఁబాలిండ్ల నడిగెనో రమణి నతఁడుఁ 135

తే. చూచె నొకఁడు వయో వశ స్తోక వికచ
కుచ సమున్మేష యగు నొక్క కువలయాక్షి,
నుభయ దోర్మూల కూలంక షోరు కఠిన
లలిత వక్షోజ సరిలేమ లజ్జఁ బొంద. 136

తే. ఉష్ణ శీ తాన్న కబళంబు లొకఁడు సూపఁ,
బవలొ రాత్రియొ గెడగూడ నవసర మని,
దాని కుత్తర మొక లతా తన్వి యిచ్చె
నధరబింబంబు విభీచి సంధ్యాగమ మని. 137

ఉ. నాన దొఱంగి, చుంబన మొనర్చుచె కాదొకఁ దొక్క చంద్ర బిం
బానన మోముఁ జంద్రుఁ జష కాంతర బింబితునిం, బునఃపునఃపానక పాన కర్మము నెపంబునఁజేసి త దోష్ఠ పల్లవం
బానుచు నాచరించెను సమంచిత సీత్కృత చూత్కృతంబులఁ

ఆ. పంచదార బొరపి భక్షింపగా నెత్త
భావదుష్ట మనుచు బావ నగిన,
దొలగబెట్టె రోషకిలకించితంబుతో
గొమ్మనరటిపండ్లు గూర్మిమఱది. 139

వ. ఇవ్విధంబున శుచియు, మృష్టంబును, బథ్యంబును నగు భోజ నంబు సేసి పెండ్లిదొరలు సుగంధోదకంబులం జేతులు దొడసి వార్చి ముఖవాసనంబు గైకొని, కర్పూర తాంబూలంబులు పరి గ్రహించి, దమదమనుల ప్రియోక్తులకు హర్షించుచు నిజ నివా సంబుల కరిగి రప్పుడు. 140

చ. కలికి వరాటరా జపుడు గప్పుర వీడెము వెట్టె నవ్వుచు
న్నలు నడపంబు వానికి ఫణాధర వల్లి దశాంతరంబున
బలితపు దేలు మైనమున బిన్న: యతం దది సూచి భీతి ద
మ్మిల మిల వైచినన్నగిరి మూగిన రాజకుమారు లందఱున్. 141

మ. మృదు మృ ష్టాన్నము శీఘ్రప్రకారమున నెమ్మి న్వారు ముహ్రూద్దు గొ
న్ని 'దినంబు ల్భుజియించు చుండిరి సము న్నిద్రానురాగంబుతో
బదియాఱేడుల పువ్వుబోండ్ల నునుపుం బాలిండ్ల కాఠిన్య సం
పదతో రాత్రులు మల్లుసాము మదనోన్మాదంబునం జేయుచున్. 142

వ. నిషధమహీవల్లభుండును దమయంతీ పరిణయ మహోత్సవం బివ్విధంబున ననుభవించి దివస చతుష్ట యానంతరంబున. 143

ఆశ్వాసాంతము

శా. నారీ చిత్త సరో మరాళ, నయ చాణక్య, విరిం చాన్వయ
క్షీరాంభోధి సుధామయూఖ, కవితా సిద్ధాంత సర్వజ్ఞ, జం
భారాతి ద్విప హస్త కాండ నిభ బాహా ఖడ్గ ధారా పయో
ధారా కాంత విరోధి భూధవ మహోదగ్ర ప్రతా పానలా! 144

క. అరి వీర బిసవ శంకర,
శర బాగత రక్షణాను సంధాన ధురం

షష్ఠాశ్వాసము

ధర, సచివ గంధ సింధుర,
ధరణీ ధర బైక దక్ష దక్షిణహస్తా। 145

మాలిని.

ధరణి ధర దిధీ ర్షాధఃకృత స్తబ్ధరోమ
ద్విరద కమఠ రాజో ర్వీద్ర దర్వీకరేంద్రా,
హర చరణ రిరంసా వ్యంజి తానంద సాంద్రా.
పరిహృత మతి తంద్రా, భాగ్య సంప న్మహేంద్రా. 146

గ ద్య ము

శ్రీమత్కమలనాభపౌత్ర్ర మారయామాత్య పుత్ర్ర వకల విద్యానవాథ
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారనైషధ కావ్యంబునందు,
షష్ఠాశ్వాసము.



శృంగారనైషధము

నవమాశ్వాసము

[నలుఁడు దమయంతికిఁ నిజరాజధానికిఁ దరలిపోపుట - తండ్రి కూఁతువకు బుద్ధులు సెప్పి పంపుట - నల దమయంతుల న్వనగర ప్రవేశము - ఇంద్రాదులు మరలి న్వర్గమునకుఁ దరలుట - మన్మథుఁ డింద్రాదుల కెదురువచ్చుట – క్రోధుఁ డెదురు వచ్చుట – లోభుఁ డెదురగుట- మోహుఁ డెదురగుట - కలిరాజు నసైన్యముగ నెదురు వచ్చుట, కలి బట్లి వివరీత వాదములు - ఆర్షమత విరననము - స్వైరవిహార ప్రబోధము - కలిబట్లి వాచాలతకు వేల్పులు కోవగించుట - కలి బట్లు వేల్పుల క్షమాభిక్ష యర్థించుట – కలి పురుమని భీకరాకృతి - కలి వేల్పులఁగవి దమయంతీ న్వయంవరమునకుఁ బోవచున్నట్లు తెల్పుట - దమయంతి వలువి వరించెవని వేల్పులు కలికిఁ దెల్పుట - కలి కినికి దమయంతి వెత్తుకొని వత్తునమట - వేల్పులు నలుని బొగడి, కలివి వారించుట - కలి పురుమవి ప్రతిజ్ఞ - విషధ దేశమునఁ గలి వింత వర్తనము - కామ క్రోధ లోభ మోహములమ గలి వేర్వేరు పనులకు నియోగించుట - మాతవ దంవతుల గృహప్రవేశము - నలుని విహారసౌధ వర్ణనము - విద్యుద్దీప వైచిత్రి - వల దమయంతుల రహఃకేళి - ఆశ్వాసాంతము.]

శ్రీరెడ్డి వేమ విశ్వ
స్మారమణ కృపావిశేష సమధిగతైశ్వ
ర్యారూఢ విభవశృంగా,
మారారి పదాబ్జ భృంగ, మామిడిసింగాఃl

నలుఁడు దమయంతితో నిజరాజధానికిఁ దరలిపోవుట

తే. పయనమై స్వ పురోహిత ప్రవరుఁడైన
గౌతముండు ప్రస్థాన సంగతికిఁ దగిన
మంగళాచార మొనరింప, మహీవరుండు
శిబిరమెత్తఁ బడాళ్లకుఁ జెప్పఁ బనిచె. 3

ఉ. పుట్టిననాటఁగోలె నొకప్రొద్దు నిజాంక తలంబుఁ బాయ కు
న్నట్టి యనుంగుఁ గూఁతు దమయంతిఁ గడుంగడు దూరమన్పుచో
నిట్టి విషాదమాత్మ నుదయింపదు కూరిమి యల్లు నంపుచో
నెట్టి విషాద మాత్మనుదయించెనొ మామకు నత్తగారికిఁ. 4

ఉ. అక్షయ రాజ్య వైభవ ర మానుభ వాభినవ ప్రభా సహా
స్రాక్షుఁడు గుండి నాధిపతి యాత్మ సుతా రమణు న్వినీతతా
లక్షగుణీభవద్గుణ కలాపుని నైషధునిఁ వరాట దే
శ క్షితి మండ లావధిగ సమ్మతి నంపె సుత ద్వయంబుతోఁ. 5

తే. ఆత్మమండల మవధిగా ననుచరించి
యవనినాథుఁడు జామాత ననిపిమరలె,
నాప్రతీరంబు గంధవాహంబు ననిచి
మరలి పోవు తటాకంబుతరఁగవోలె. 6

తండ్రి కూఁతునకు బుద్ధులు సెప్పి పంపుట

వ అప్పుడు నిజ వియోగ జనిత క్లేశంబునం గన్నుల బాష్పాంబు
కణంబు లురలఁ బ్రణామంబుసేసి తలవాంచియున్న కూఁతుం
గౌఁగిలించుకొని గద్గద స్వరంబునఁ దండ్రి యిట్లనియె: 7

మ. గురువన్నఁ, ధనమన్నఁ బుణ్య మనినఁ, గోత్రోదయంబన్న, దే
వరయన్నఁ, మనమన్నఁ, దుష్టి యనినఁ వాత్సల్య
మన్నఁ, నిజే

శ్వరుఁ దన్నం, బరమోపకార మనినఁ, సర్వంబు నన్నం, దలో
దరి, వీకుఁ నిషధాధినాథుఁడె సుమీ తథ్యంబుగాఁ జెప్పితిఁ. 8

సీ. పాటించి కొలువుము భవనదేవతములఁ,
సవతులఁ గొనియాడు సఖులఁ బోలె,
నారాధనముసేయు మత్తమామల నెప్డుఁ,
బరిజనంబులమీఁదఁ గరుణ గలుగు,
మలుగకు కోపించినపుడు నాథుని తోడ,
మదిలోన నుబ్బకు మన్ననలకుఁ,
దోడి కోడంత్రతో గూడి మాడి చరింపు,
దాసీజనముఁ ద్రోవు తల్లికరణి,

తే. బ్రాహ్మణులయందు గురులందు బంధులందు
భక్తి విశ్వాస సౌహార్ద పరత నెరపు,
భవ్యపతిదేవతాచార పరమపుణ్య
ధర్మమేమఱి కుండుమీ తల్లికాన! 9

వ. అని బుజ్జగించి బుద్ధులు చెప్పి కూఁతుఁ బీఁక్కొనియె. దమ
దమనులుం జెలియలి ననునయించి. 10

ఉ. సంకుమదంబుఁ గస్తురియుఁ జాదుఁ బటీరముఁ గప్పురంబునుం
గుంకుమపువ్వునుం బునుఁగు గొజ్జెఁగ నీరు ననేక భారువుల్
కంకణ కంఠికా కటక కాంచి ము ఖాభరణ వ్రజంబుతోఁ
గొంకక తోడఁ బుట్టువులు గూరిమి చెల్లెలి కిచ్చి రిద్దఱుఁ. 11

సీ. కదళికా చంపక క్రముక పాటల చూత
కంకేళివాటికా సంకులములు;
అఖీణ బహుళపుంద్రేఖు రా జా న్నా ది
భూరిసస్య సమృద్ధి భూషణములు,

కమల నీలాంభోజ కహ్లార కుము దాఢ్య
కుంభ త్తటా కోపశోభితములు.
వివి ధాపణ స్థలీ విన్యస్త ర త్నా ది
బహు పదార్థ వ్రాత బంధురములు.

తే. గ్రామములు నూఱు క్రథకైశికంబులోనఁ
బసుపు కిచ్చిరి భీమభూపాల సుతులు,
దండ్రియాజ్ఞ సహోదరధర్మమొప్ప
ననుఁగు సయిదోడు దమయంతి ననుపునపుడు. 12

తే. ఉభయ వంశ లలామ యయ్యుత్పలాక్షి
యత్తవారింటి కరిగెడు నవసరమున
మాతృ జనక సఖీజన భ్రాతృ విరహ
మధిపతిప్రేమ జలరాశి కౌర్వమయ్యె. 13

వ. ఇవ్విధంబున సంబంధి బంధు జనంబుల నముచిత ప్రకారంబుల
వీడ్కొలిపి కతిపయ ప్రయాణంబుల: 14

సీ. ప్రణిధి లో కానీత పరితోష వా ర్తాభి
నంది తామాత్య బృందారకంబు,
రాజవీథీమహా ప్రాసాద శిఖ రాగ్ర
కీలి తాలంకార కేతనంబు:
గ్రథకైశి కాధీశ క న్యావలోకన
వ్యగ్ర పౌర వధూసమూకులంబుఁ,
గస్తూరికాలేప కర్పూర రంగవ
ల్ల్యభిరామ మందిర ప్రాంగణంబు,

తే. సారసార మసా రాశ్మ తోర ణాంక
చూర్ణకుంతలమాలికా శోభమాన
గోపురశ్రీ లలామంబుఁ గూర్మిపురము
డాయ నేతెంచె నిషధభూనాయకుండు. 15

తే. కలయ నేతెంచి నైషధ క్ష్మావరుండు
దివుటఁ బురఁజక్ష్మి పైఁ ద్రావు దృష్టిఁ దివిచె.
నాత్మనొక్కఁచుకయుఁ బరా కయ్యె నేనిఁ,
ద్రాణవల్లభ డ న్నేమి యనునొ యనుచు. 16

చ. ఎదురుగ నేఁగుదెంచిరి మహీపతికిం బురివారు సర్వసం
పదలు ప్రమోదవైభవ శుభస్థితియు న్నెరయుంగ. మిండ తు
మ్మెద పదుపు ల్మదోదయము మిక్కిలి వేడుకయుఁ మనంబులం
బొరలఁగఁ గ్రొత్త యామనికిఁ బొచ్చెము లే కెదు రేఁగు చాడ్పునఁ. 17

వ. ఇట్లు మంత్రి పురోహితామాత్య దండనాథ ప్రధానంబుగాఁ బొర
జనసమూహంబు దన్నెదుర్కొన సముచిత ప్రకారంబున— 18

నలదమయంతుల న్వనగర ప్రవేశము

శా. ఏ మో గ్రొత్త యపూర్వవార్త వినుచేమో చెప్పుచుఁ, దండనా
థామాత్యాదులు పాదచారమున సేవాసక్తిమైఁ గొల్చిరా,
భూమీశాగ్రణి పొచ్చెఁ బట్టణము సంపూర్ణానురాగంబుతో
భామానేత్ర చకోర చుంబిత ముఖ ప్రాలేయరు గ్బింబుఁడై. 19

క. సకలధరాధీశ్వరుపైఁ
బ్రకటముగాఁ జల్లిరపుడు పౌరపురంధ్రుల్
సుకుమార బాహువల్లీ
ముకుళకుల సకుల్యలాజ ముక్తాఫలముల్. 20

మ. దమయంతీ వదనావలోకన సముత్కంఠావల ద్భామినీ
సముదాయానస చంద్రబింబ పరిష త్సాన్నిధ్య యోగంబునఁ
సముపేతార్థములయ్యె సౌధమణి భాస్వచ్చంద్రశాలావితా
నము లుర్వీపతినందనుండు పురఘంటా వీథి నేతెంచుచోఁ. 21

తే. ధరణీనా థాన నేందు సుధారసంబు
సౌధజాల మృణాళికా జాలకముల

నుత్పలాక్ష్మి కటాక్ష నీలోత్పలములు
ప్రేమమున దప్పి వోవంగఁ బీల్చికొనియె. 22

వ. అప్పుడు— 23

సీ. నిరుపమాన స్వయంవర మహోత్సవమును,
మధుపర్క సత్కార మంగళంబుఁ,
గమనీయతర కర గ్రహణ హోమంబును
విహరణాగార ప్రవేశవిధియు,
నుభయబంధు భుజిక్రి యోపచారంబును
ప్రాస్థానిక స్వస్తి భాషణంబు,
హరణార్థ సంభార హారికాకృతియును,
నగరసంవేశ నానందకళయు,

తే. ననెడు వృత్తాంతముల నొప్పు నధిప చరిత
మాది మధ్యావసానంబు లవధరించి
యమరముఖ్యులు గురియించి రలరువాన
యన్ని దినములు దారున్కియచ్చు పడఁగ. 24

తే. వికచపౌరాంగనాపాంగ వీక్షణములు
హర్షి తామరకృత పుష్పవర్షములును
గురియ, నృపపీథి నరిగి భూవరుఁడు సొచ్చె
నీరజాక్షీ సమేతుఁడై నిజగృహంబు. 25

ఇంద్రాదులు మరలి స్వర్గమునకుఁ దరలుట

వ. అట విబుధులు వృథాప్రయోజనంబైన వసుధా ధావన ప్రయాస
ఖేదం బనుభవించి పయోధి పాథస్తరంగంబులుం బోలె వచ్చిన
త్రోవయ పట్టి మరలి, రప్పుడు— 26

తే. స్ఫటిక భూమీధ్రముల మీఁదఁ బ్రతిఫలించు
నర్క బింబంబులును బోలె నమరవరులు

గనకరథముల మీఁద నాకాశవీథిఁ
జారునై సర్గిక ప్రభా సౌష్ఠవమున. 27

వ. చనునప్పుఁడు. 28

మ. మెఱుఁగుండీఁగల చాయఁ గేతనము గ్రొమ్మిం చారు పీతద్యుతిం
గొఱలం, జక్ర విఘట్టనంబునఁ బరిష్ణుణంబులై మేఘముల్
పఱియ ల్వాఱఁగ, గింకిణుల్మ్రోరయఁగా బాఱె న్నభోవీథి న
త్తఱి జంభాంతకుతేరు మాతలి కళా త్రస్తాశ్వవేగంబునన్. 29

తే. మాటిమాటికి నాకాశమండలమున
నవల నివలఁ బయోవాహ నివహమునకు
నమరనాథ రథాలంబియైన ధనువు
భాసురస్ఫూర్తి విభ్రమాభరణమయ్యె. 30

క. ధళధళమని జలములలో
బలరిపు వజ్రాయుధంబు ప్రతిబింబింపం
గెలఁకుల దందడిఁ దిరిగెడు
జలధరముల కపుడు కులిశసంగతి గలిగెన్. 31

తే. వర్ణితంబైన సావర్ణి వంశమునకుఁ
బట్టు గొడుగైన యంభోజ బాంధవునకుఁ
గూడనేతెంచు గా రాపుఁ గొడుకుచేతి
దండ మవ్వేళ నాలంబ దండ మయ్యె. 32

ఆ. అధికదూరమగుట నాకాశలక్ష్మికిఁ
గరపాశమగుచుఁ గరము వొలిచె
దివ్య భవ్య కాంతి దేదీప్యమానమై
పాశపాణి పాణి పాశపల్లి. 33

తే. పరివహ స్కంధ మూరు తాస్థాలనమున
పీతిహోత్రుండు నర్తించు విధము చూచి

భీమనందన నీతఁడు పెండ్లియాడఁ
బోలానని యభ్రచరకోటి బుద్ధిఁ దలఁచె. 34

క. క్షోణీవల్లభు ముద్దుఁ గన్నె నునుఁ బల్కుల్ గ్రోలుకో లేమి నిర్వా
ణానందము లైన వీనులకుఁ దత్పాత్రీయంబు గంధర్వ రా
ట్వీణా నాద మొకింత సమ్మదము గావింపంగ నింద్రాది గీ
ర్వాణాధీశ చతుష్టయం బరిగెఁ దారాపీథి దూరంబునన్. 35

ఉ. చిత్తములోనఁ బాయక వసించిన భోజన్యపాల కన్య న
త్యుత్తమ రాజుఁ గూర్చి సుర లూటటఁ బొందిరి యెంతయేనియుం,
జిత్తములోనఁ బాయక వసించిన నిర్మల తత్త్వ విద్య న
త్యుత్తమ శిష్యుఁ గూర్చి గురుఁడూటటఁ బొందిన యట్టి లాగునన్.

సీ. పక్షులు చరియించు పదవి నుల్లంఘించి,
ఘనములు దిరుగు మార్గంబు గడచి,
విద్యాధరశ్రేణి విహరించు పథమెక్కి,
కరువలి యేఁగెడు కక్ష్య సొచ్చి,
గ్రహరాజు వాతెడు ఘంటాపథము దాఁటి,
చుక్కలు వొడతెంచు చక్కవెడలి,
చదలేటు ప్రవహించు చాయ యుత్తరియించి,
ధ్రువమండలంబు పెంద్రోవ నడచి,

తే. యూర్ధ్వలోకంబునకుఁ బోవు చున్నవారు
భీమభూపాల సుతమీఁది ప్రేమభరము
వీడియును వీడకాత్మ భావించువారు
వాసవుం డాది యైన గీర్వాణవరులు. 37

మన్మథుఁ డింద్రాదుల కెదురువచ్చుట

మహాప్రగ్ధర.

కని రంతంత స్నిగ్ధో మార్గమున ఘన తమ స్కాంద సందేహ సంపా
దన లీలా జాగరూ కాతను వికట తనూ ధామ ధూమాయితంబున్

వనరా శ్యంత స్తరంగ ధ్వని సమధిక దుర్వార కోలాహలంబుఁ
జన సందోహంబు భూషా చ్ఛవి ధగధగి తాశా కటా
హోదరంబుఁ. 38

తే. ఇరులు గవియుచు నేరాళ మెట్టయెదుర
నల్లసల్లన నేతెంచె నల్లమంది
గరిమ నాకాళచరుల కాకాళ వీథి,
గదలి యెదురుగ వచ్చె నో కాక యనఁగ. 39

వ. ఆ జన సమూహంబు ముందఱ. 40

సీ. రతిదేవి నెవ్వీఁగు రారాపుఁ జన్నులు
గదకన్నులకు నింపు గడలుకొలుప,
గుడు సైన పూవింటఁ గూడి కమ్మని తూపు
కటకాముఖపుఁగేలఁ గరము మెఱయఁ,
గటి మండలంబుపైఁ గనకంపుఁ జెఱఁగుల
జిలుఁగుఁ బచ్చని పట్టుఁజేల మమర,
నాళీక పాద విన్యాసంబు శృంగార
వీ రాద్భుతములకు విందు సేయఁ,

తే. జిన్ని చిగురాకుఁ జేర్కొలఁ జేతఁ బట్టి
పేరుటామని రాచిల్క తేరు నడుప,
నుక్కడీఁ దయి యేతెంచె నుక్కు మిగిలి
కలికి గారాపుఁ జెలికాఁడు కలికి మరుఁడు. 41

ఉ. చీఁకటితప్పునం బరుల చేడియలఁ రమియింప దూతికా
లోకము మాట తీపులకు లోఁబడి భీత్యభిమాన లజ్జలఁ
బోకడఁ బెట్టి ప్రాణమొక పోకకుఁ గై కొన కుండు సాహసుల్
పైకొని చేరి త న్నుభయ పార్శ్వములందును భక్తిఁ గొల్చి రాఁ.

తే. బుద్ధ దేవ పరిస్పర్ధఁ బోలెఁ దాల్చె.
లోకజి ద్భావ మెవ్వాఁడు లోకమెఱుఁగ;

సీశ్వరుని మీఁదఁ దగిలిన యీర్ష్యఁ బోలె.
నతనుఁడై యేలె నెవ్వఁడీ యఖిల జగము. 43

వ. అ మ్మదనుండు త్రిభువనైక వీరుండు నాసీర గతుండై నభో మండలమున, గండుమీను పడగ పొలుపారఁ జిగురు జగజంపు గొడుగు వీడ వాడని వనమాల వక్షస్థ్సలంబునం గ్రాల, రతి యును దానును నేతెంచిన. 44

తే. నలునిఁ జూచిన పిదప మన్మథుని జూడ,
నాకనిలయుల నయసంబు లోఁకిలించె;
న య్యరోచక మమర వైద్య ద్వయంబు;
దీర్ఘజాలునొ చాలదో, తెలియరాదు. 45

క్రోధుఁ డెదురువచ్చుట

సీ. కటెట్టి సెరల దీర్ఘ విలోచనంబుల
కడల నగ్ని స్ఫులింగంబు లారల,
జృంభించి మిగులంగఁ జేవురించిన మేనఁ
బ్రస్వేద జలముఁ గంపంబుఁ బొడమఁ,
గుటిల మై చిమ్మ చీఁకటి సంఘటించుచు
నిటల భాగమున భ్రూకుటి నటింప,
నత్యంత గాఢ దం తాగ్ర పీడనమునఁ
దొట్ట వాతెఱి నెత్తు రుట్టి పడఁగఁ,

తే. గటము లద్రువంగ, మీసాలు గ త్తరిల్లఁ,
గంఠ కుహరంబునందు హుంకార మెసఁగ,
నింగి నేలయుఁ దాటింప నంగలించు
పగిది నేతెంచెఁ గ్రోధంబు గగన పీఠి. 46

స్రగ్ధర.

ఆక్రో శాక్రోశ ఘోషం బయి వికట కతో రాట్టహా సోద్భ టం బై
వక్ర భ్రూవల్లరీ సంవలన భయద మై స్ఫార నిశ్వాస ధారా

చక్రంబై రక్త రూ షీకిణ మయి విగత క్షాంతి యై నిర్దయం బై
యాక్రోధం బభ్రవీథిగా హతగతి నమృతాహారులగా ధిక్కరించెగా

ఉ. ఈసున బుష్పసాయకుని యేటునకుం గడుదూరమైన దు
ర్వాసుని నెమ్మనంబునఁ దిరంబుగ మన్నెము దన్ని రాజ్య సిం
హాసన మెక్కకుండఁ దను నాఁగిన క్రోధముఁ జూచి భీతిమై
వాసవుఁ డొయ్య నొయ్య నఱ వ్రాలిచె తెప్పలు వేయుఁగన్నులన్.

తే. మండు నఁట దాను హృదయ మర్మములఁ దవిలి,
గన్నుఁగవ నంధకారంబు గవయు చెట్లు;
రాగమొనరించు నఁట తా విర కి యెట్లు?
తన ప్రభావంబు గ్రోధంబు తాన యెఱుఁగు. 49

మ. భ్రుకుటీ కాల భుజంగరాజ తరుణీ పూత్కార శం కావ హా
ధిక నిశ్వాస సమీరణ ధ్వనులు సంతీక్ష్ణాగ్ర దం తావళీ
శకలీ భూత ని జాధ రోష్ఠ రుధిర స్రావ ప్రతిద్వంద్వి ర
క్త కటాక్షిల్ దన పారి పార్శ్వికులుగా, దర్పంపుఁ బెంపేర్పడన్.

వ. ఇట్లేతెంచె. ననంతరంబ. 51

లోభుఁ డెదురగుట

తే. హస్తములు విస్తరించుచు, నఱ పలుకుచుఁ,
గంత గద్గదికా వ్యక్త కాకు వికృతి
రాలుపడఁ బిండ్లిగుల్చుచు దీలుపాటుఁ
బ్రకట దైన్యంబుఁ దోఁప లోభంబు వచ్చె. 52

సీ. కడుపు మండించు నాఁకటి చిచ్చు నెగ దాఁ కి
గవర నై యున్న కన్గవలవారు,
భోగించు వారలఁ బుల్కపుల్కనఁజూచి
మెల్లన గ్రుక్కిళ్లు మ్రింగువారు,

కుక్షింభరిత్వంబు కొలఁది కగ్గలముగాఁ
గూఁ డెంతవెట్టినఁ గుడుచువారు.
ప్రాణగొడ్డము లైన పరమ సాహసములఁ
బిరుల సొమ్ముల కాస పడెడువారు.

తే. పామునకు బలివెట్టని ప్రతినవారు
ఈఁగ కెన్నఁడు నే నిలి యాడనివారు.
ధనము గాఁపున్న దయ్యాలఁ దఱుమువారు
బలసి లోభంబు నిరువంకఁ గొలుచువారు. 53

మ. కమియం, బాపము లొండు రెండు వరుసఁ గల్పింపఁగాఁ జాలు కా
మముఁ గ్రోధంబును నిచ్చ మెచ్చక యహంభావంబుతో నుండుఁ
బం
చ మహాపాతక సంగ్ర హైక ఘటనా చాతుర్య ధుర్యంబు లో
భము, లోభంబుగదా గుణ ద్విరద రాట్పంచాస్య మూహింపఁగఁ.

సీ. ఇన్ని యింద్రియములు నెవ్వానికి గృహంబు.
లట విశేషంబు జిహ్వించలంబు.
సంప్రార్థనా దీన చాటూక్తి యెవ్వాని
కాజన్మ సంసిద్ధ మైన మతము,
పాత్రహస్తముల పైఁ బడు దాన జల వృష్టి
వారించు నెవ్వాఁ డవగ్రహ మయి.
అన్య విత్తాపేక్ష యాత్మ విత్తాపరి
త్యాగ మెవ్వని యంతరంగ గుణము.

తే. జార చో రాది ధూర్తవిహార భూమి.
ద్రైన్య కార్పణ్య జలరాశి ధవళకరుఁడు

కలి మహారాజు నెచ్చెలికాఁడు, లోభుఁ,
డతఁడు సురలకు జోహారు వనుచు మ్రొక్కె. 55

వ. అనంతరంబ. 56

మోహుఁ డెదురగుట

మ. తనకుం బట్టపు రాణివాస మగు మిథ్యాదృష్టిచే నేతఁ గీ
ల్కొనహ త్తించి. విరించి ముఖ్య దివిష తోఁటి న్విడంబించుచుఁ,
ఘన మార్గంబున నేఁగుదెంచెను మహాకాయంబు మోహంబు మో
హన వి ద్యాగమ సంప్రదాయ ఘటనా వ్యాపార మేపారఁగన్. 57

తే. బాలు, రాత్మకుటుంబి జంబాల మగ్ను,
లనధిగత శాస్త్రి, లనధీతు, లలస మతులుఁ
దన్ను సేవింప మోహంబు దప్పుఁద్రోవ
నల్లనల్లన సురల డాయంగవచ్చె. 58

సీ. జ్ఞాన ప్రదీపికా ఝంఝూ సమీరంబు,
కామ లోభ క్రోధ కారణంబు,
సంసార కప చేంద్ర జాల విద్యా పింఛ,
యామ్నాయ పద కంటి కాంకురంబు,
శూన్య వా దారణ్య కుండాల కలభంబు,
కుమత సిద్ధాంత విభ్రమ గృహంబు,
బహుళ ఘట్టకుటీ ప్రభాత తిగ్మమరీచి,
యంధ పరంపరా వ్యాప్త సరణి,

తే. కన్నులకు నిద్ర, మదికి జో, కన్నుధృతికి,
వినమి చెవులకు, నెద్ది భావించి చూడ,
నమ్మహామోహుఁ డెదురుగా నరుగుదేర,
భ్రమసి చూచిరి వాసవా ద్యమరవరులు. 59

వ. అయ్యవసరంబున. 60

కలిరాజు నసైన్యముగ నెదురువచ్చుట

సీ. పాతకంబులు సీలి పట్టు బొందదములు.
పగలింటి నిద్రలు పచ్చదములు.
పరదూషణంబులు ప్రాలంబహారంబు.
లన్య కాంతా సక్తి యంగరాగ.
మీర్ష్యాపరత్వంబు హేలావతంసంబు.
బుధ జన ద్వేషంబు పువ్వుదండ.
మిథ్యా ప్రలాపంబు మృగనాభితిలకంబు.
బహు లాశనత్వంబు పరికరంబు.

తే. పరులఁ జూపులు వా కొల్పఁ, బ్రసభలీల
రాస భాంగరు హాగ్ర ధూమ్ర ప్రకార
బర్బ రాకార దేహ లంబరము నిండి,
నరస వచ్చిరి కలిరాజు సైన్యభటులు. 61

వ. ఆసుభటుల యుభయపార్శ్వంబుల. 62

సీ. కుంద బొజ్జల క్రింద ద్రిండుగా బిగియించి
గదితంపు మడుఁగులు గట్టినారు.
బూజువట్టిన దేహములపై దళంబుగా
మలయజ పంకంబు లలఁదినారు,
నును బట్ట తలలపైఁ గనకంపుఁ జెఱఁగుల
బట్టుఁజీరలు మూయఁ జుట్టినారు
కరము ప్రేలుదు లైన కర్ణపాళంబులఁ
దోరంపుఁ బోఁగులు దొడిగినారు,

తే. వెలయ మృగనాభి గీర్ప్పొట్టు వెట్టినారు.
పసిఁది లాతాలు సేతులఁ బట్టినారు,
చండ ముద్రా ధరులు నభో మండలంబుఁ
బూరటిల బట్లు కలిరాజుఁ బొగడి పొగడి. 63

కలిబట్ల విపరీతవాదములు

వ. త్రైలోక్యంబును బినునట్లుగా నిట్లనిరి: "యాగఫలంబు పాషాణ సలి లోన్మజ్జనంబు. దేశాంతర దేహాంతర కాలాంతరంబులం గర్మఫలభోక్త యాత్మయనుమాట యసత్యంబు. వేదంబ ప్రమాణంబు వేద మర్మభేదంబునంగదా బోధిసత్త్వుండు సత్త్వహేతువుగా జగం బస్థిరం బని సమర్థించె. నెద్దియెద్ది సత్తద్ది యద్ది యద్రువం. బగ్నిహోత్రంబుం ద్రయీతంత్రంబుఁ ద్రిదండంబుఁ భస్మగుంఠనంబును బుద్ధిపౌరుషహీనులగు పురుషాధములకు జీవికోపాయంబులు: స్వచ్ఛందంబు ధర్మంబు: కామదేవుండె దైవంబు: మరణంబె యపవర్గంబు: భస్మీభూతం బగు భూతం బునకుం బున రాగమనంబు గల దనుట భ్రాంతి గాదెఁ యామ్నాయంబు లేమి యెఱుంగుఁ నెఱింగెనేని 'కోహి తద్వేద యద్యముష్మిఁ లోకేఽస్తి వా న వేతి' యని సందేహించునేఁ—యని వెండియు— 64

క. తారు దముఁగాచుకొనరే
యీరసమునఁ గావబోదు రింతుల వంకా
చారస్థితి డాంబికు లగు
వారుఁ మరుఁడు దమకె గాని వారికి లేఁదేఁ 65

క. శతమన్యు నంత ధర్మ
స్థితి యెఱిఁగిన వాఁడు గలఁడె త్రిభువనమునయం
దతని యహల్యా జారత
యితరుల జారత కనుజ్ఞ యిచ్చుట గాదేఁ 66

క. మారుఁడు దుర్వారుఁడుఁ సం
సారమిది యనాదిఁ వంక సంరక్షణ మం
భోరుహవదనల చేతిది:
యేరూపున జాతి శుద్ధి యేర్పఱుప నగుఁ 67

క. రాజానుమతము ధర్మము;
రాజు నికాకుఁడు మీకు బ్రాహ్మణులారా;
రాజు ప్రవర్తించిన పే
రోజన గురు తల్ప గమన ముచితము మీకుఁ. 68

క. ఏకార్యంబు సుఖోత్తర
మాకార్యము సేయ నర్హ మగునెడ, సుకృతం
బాకాంక్షింతురు, సురతము
నాకాంక్షింప, రది యేమి యవనీవిబుధుల్? 69

ఆర్షమతనిరసము

చ. మలిచిన రాలయందుఁ గుసుమంబులు వోయఁగ మీఁద నెన్నఁ డే
ఫల మొకనాఁడు గల్గునను పల్కఁది యెవ్వఁడు నమ్మినాఁడుఁ కో
మల వనరాజిలోపఁ గుసుమంబులు గోయుట యెప్పు డప్పుడే
ఫలములు వోవొ పోవునొ యుపాసకులార, తలంచి చూడుఁడా! 70

తే. అన్య దేహాప్తి సందేహ మైన యెడనుఁ,
గలుషములు మాన నెబ్బంగి వలయునేని,
విడుఁడు యాగంబు లో వేద విప్రు లార,
జంతు హింసా మహాదోష సంశయమున. 71

తే. స్మృతులయందు బలాత్కార కృతములెల్ల
నకృతములుగా విధించినాఁ డట్టెమనువు;
బలిమి బ్రాహ్మణులార, పాపములు సేయుఁ
డేమి సేసినఁ జేయ రయ్యెదరు మీరు. 72

సీ. ఐకమత్యంబు లే దఖిల శాస్త్రములకు,
నిగమంబు లొకజాడ నిలువ కాదు,
నాగమంబులత్రోవ యది యొండు చందంబు,
పంకంబులోని కంబంబు తర్క

మతిగూఢ మై యుండు యామళంబుల చాయ.
యుపనిషత్తుల భావ మొక్కరీతి.
బహువిధంబులు మంత్ర పారాయణంబులు.
సాంఖ్య యోగముల వాసనలు వేఱు:

తే. పట్టి యేదర్శనంబైనఁ బ్రతిభ కలిమి.
వలసినట్లు వక్కాణింప వచ్చియుండు.
నడపి దుఃఖంబు లేక సౌఖ్యంబు గలుగు
ధర్మ మొకఁ డేరికొనుఁడు విద్వాంసులారఁ! 73

స్వైరవిహార ప్రబోధము

తే. అస్మి తా బుద్ధి గలవేహ మనలశిఖి
భస్మమై పోవ నెచ్చోటఁ బాప ముండు!
సౌఖ్యదము లైన పరదార సంగ మాది
పాపములు సేయుఁ దోపిన భంగి జనులు! 74

క. మృతుఁ డఁట పుట్టుఁ బెఱుంగును!
మృతుఁ డఁట వేఱొకఁడు గుడువ మేకొనుఁదృప్తిఁ!
మృతునకు నఁట కర్మఫలం!
బతిధూర్తుల వార్త లేటి కావర్తింపఁ! 75

ఉ. చీటికి మాటికి న్నిఖిల జీవులనుం బొనరించు పాపముల్
గోటులు దన్నుఁ జుట్టుకొన ఘోరపు బాధలఁ బొందు చొంటిమైఁ
బాటిలు నాత్మకుఁ బరమె పాపము సీయదిఁ నిండు బండికిం
జేఁ భరంబెఁ యేమిటికిఁ జేయవు విప్రుఁడ. కిల్బిషంబులఁ! 76

చ. కలుగుట లేమి సందియము కార్య ఫలంబులయందు: నిట్టిచో
ఫల ముదయించె నేని దమపాలిటి వేల్పులు మంత్ర తంత్ర శ
క్తులను దదీయ లాభమునకుం దగు హేతువులందు. రన్యథా
కలనకు నంగలోపములు గారణమందురు మాంత్రికాధముల్. 77

తే॥ అర్థి నర్థింప వర్జింప నలవి గాని
ధర్మము నధర్మమును జెప్పెఁ దగిలి మనువు.
నేరములు వెట్టి దండువు నిశ్చయించి
ధరణిఁగలచోట నర్థ మెత్తంగఁ దలఁచి. 78

శా. లాలా మూత్ర పురీష ఘర్మజల కీలా లాత్మికల్ భామ లం
చేలా రోఁతలు పుట్ట నాడుదురు యోగీంద్రుల్ వృథాలాపముల్;
లాలా మూత్ర పురీష ఘర్మజల కీలా లాత్ములో తా రచేఁ;
బ్రాలే యాంబు పటీరపంక ఘనసార క్షౌద్ర దివ్యాత్ములో; 79

వ. పురాణంబు ప్రమాణీకరింతుమేని తత్ప్రణేత పారాశర్యుండు పాండవుల నగరి చాటుకవి; కవుల మాటల కేటిపాటి; మత్స్య పురాణంబునందు మత్స్యంబు వక్తయఁట; తిర్యగ్జంతు మతంబులు సిద్ధాంతీకరింప వచ్చునె; యది యట్లుండె.— 80

సీ. దిననాథ నందనుఁ దిత్తొల్చి విడిచిరి,
కరుణలే కెముక లేరిరి దధీచిఁ,
పాతాళ బిలమున బలిఁగట్టి వైచిరి,
జీమూతవాహను జీవిపె
రెత్తి పా ల్గొనిరి శిబీంద్రు నంతటివానిఁ,
గలగుండు వెట్టిరి కలశ వార్ధిఁ,
దివుటఁ జొక్కల తేనిఁ దినగోరు మెసఁగిరి,
పండ్లు దుల్చిరి కల్ప పాదపంబు,

తే. నయ్య లెంతకు నేర ర ర్థార్థి జనులు
వీరిమనసులు పట్టి నె వ్వారితరము;
కీర్తి యిటు వెల్గు నంద్రు దాక్షిణ్య ముఱుము,
దారు గల్గినఁ బిది వేలు దమకుఁ గలవు. 81

తే. శాంతమతిఁ గాముకత మాని సప్తతంతు
దీక్షగైకొన్న వారల తెఱఁగు లెస్స.

స్వర్గమున కేగి రం భాది వార సతుల
కుచ భరంబులపై వ్రాలఁ గోరరేని. 82

తే. ఆహవంబున మృతు లైనయట్టి వీరు
అమర లోకంబునకుఁ బోదు రనుట గల్ల:
నిజమ యేని దైత్యారిచే నిహతిఁబొంది
యతనితో విగ్రహింపరే యసురు లచట: 83

క. అక్షచరణుండు చెప్పిన
మోక్షములు కిలా స్వరూపములు. వీనికిఁ గాఁ
బ్రేక్షవంతులు దచ్ఛా
స్త్రాక్షరములు చదువనేల యతి బాలిశులై ? 84

ఆ. దైన్యమునకుఁ ద్రోవ దలఁప నస్థైన్యంబు.
గుక్షివంచనంబు గుడు పుడుగుట.
బుద్ధియైన యట్ల భోగింప నేర్చుట
సారమైన బోధిసత్త్వ మతము. 85

తే. క్రోధనులు దారు పరుల కక్రోధశిక్ష
సేయు చుందురు కపట వశిష్ఠ మునులు.
తారు నిర్ధను లై యుండి ధాతువాద
మొకరికిం జెప్పు విప్రలంభకులు వోలె. 86

తే. కలవు వి ధ్యర్థ మంత్ర భాగములు మూఁడు
శ్రుతుల. నామూఁటియందు మీమతికి నెక్క-
కర్థవా దాంశ మఖిలంబు నన్యతమయ్యె:
నట్ల యగుఁగాక మంత్ర విధ్యంశములును. 87

కలిబట్ల వాచాలతకు వేల్పులు కోపగించుట

వ. అని యీప్రకారంబు వాచాటులై టిట్టిభంబులుంబోలెఁ గర్ణకంఠ కంబు లైన దుర్వర్ణంబులు-వేదంబు ప్రమాణంబు గా దనియును. నాగమంబుల నగడు సేసియు. ధర్మంబుల మర్మంబు లచ్చిపో

నాడియుఁ, బురాణంబులఁ ద్రాణలు సెఱీచియు, నితిహాసంబుల నపహసించియు, యామళంబులం గలంచియు, జన్నంబులఁ జిన్న పుచ్చియు, మంత్రపారాయణంబులఁ దృణీకరించియుఁ, గలికిఁ గౌతూహలంబును, జైనులకు సమ్మానంబును, బౌద్ధులకు నుద్ధతియును, జార్వాకులకు నిర్వ్యాత్తియు, లోకాయతులకుత్సేకంబును, బాషండులకుం జెవులపండువును,గాపాలికుల కుపకారంబునుంగాఁ, గైవారంబు సేయుపాఠకులం గనుంగొని, శక్రుండు సక్రోధుండును, వరుణుం డరుణలోచనుండును, నగ్ని యుద్విగ్నమానసుండును, గృతాంతుం డత్యంత రోషుండునునై, యయ్యాపతులు నలువురు నల్దిక్కు మొగం బై "యోదురాత్ములారా, యేమి దుర్భాషణంబు లాడెదరుఁ దంభోళి ధారా సంరంభంబునుఁ, బాళవల్లీ సముల్లాసంబును, సముజ్జ్వల జ్వాలా కరాళతయు, నుద్దండ గదాదండ తాండవంబు నెఱుంగరేఁ యేల ప్రేలెదరుఁ పుత్త్రీకామేష్టి శ్యేన కారీరీ ప్రముఖంబు లగు మఖంబులు దృష్టఫలంబు లగుటం గన్నులం గానరేఁ యావేశంబున గయాశ్రాద్ధాదు లపేక్షించు భూతంబులం జూచి పుణ్య ఫలంబులుఁ దెలియరాదేఁ యంగార ప్రవేశంబుల దేహంబులు పొక్కకుండుట, నేత్రోత్పాటనంబునఁ గన్నులు వచ్చుట, యాదిగాఁ గల విశేషంబుల దేవతా ప్రభావంబులు భావింపం దగదేఁ యివ్విధంబునం బ్రల్లదంబు లాడెదరు గాన, మిమ్ము నాలుకలు గోయక, పెలవులు ద్రీల్పక, ప్రాణంబులు గొనక యెట్లు సైరింపవచ్చుఁ" ననిన భయం బంది యవ్వందిజనంబులు బృందారకులకు నమస్కరించి యిట్లనిరి. 88

కలిబట్టు వేల్పులను క్షమాభిక్ష యర్థించుట

మ. బలభి ద్వహ్ని యమ ప్రచేతసులకుం బ్రహ్మాయు, వే మెల్లనుం
గలి భూపాలుని యొద్ద పాఠకుల, మీ కైవార దుర్భాషణం
బులకుం గాని యతండు మెచ్చఁడు, దయా బుద్ధిం బరాధీన వృ
త్తుల నిర్వేదల మమ్ముఁ గావఁ దగు నీ ద్రోహంబు లేకుండఁగన్.

సీ. వంది జాతులము, మా వాచాట తాటోప
మునకు నల్గకు మయ్య యనిమిషేంద్ర:
యనపరాధులము, మాయందు నక్కటికంబు
పాటింపు మయ్య కృపీటజన్మ:
పరతంత్రులము మా యబద్ధ వాక్యములకుఁ
దప్పు పట్టకు మయ్య ధర్మరాజ:
యార్తులము, మా యహంకృతి స్ఫురణకు
నెరసు లేరకు మయ్య వరుణదేవ:

తే. భయము గొందుము నిర్ధూత పాతమునకుఁ
దలఁకుదుము భీష ణోల్కా ప్రదాహమునకుఁ,
జంచలింతుము పటు దండ చండిమలకుఁ,
బగులుదుము పాశ వల్లరీ బంధములకు. 90

వ. అని యంజలి పుటంబులు లలాటంబున ఘటియించి యచ్చాటు
కారుఁ గైవారం బుడిగి యూరకుండి, రనంతరంబ— 91

ఆ. గగన మండలమునఁ గాలాయసపుఁదేర
మాలకాకి పడగ దూలియాడ,
ద్వాపరంబు దానుఁ ద న్మధ్య వర్తియై
వచ్చువాని పీలవర్ణ దేహ. 92

కలిపురుషుని భీకరాకృతి

సీ. కఱకు లై పెరిఁగిన కుఱుచెండ్రుకలతోడ
బట్ట యౌదలఁ గావిపాగ యమర,
నిగిడి పూతేకు బాగుగఁ గత్తిరించిన
గడ్డంబుకొన రొమ్ము గమ్మిరింప,
బండికందెనతోడఁ బ్రతి వచ్చు మైచాయ
పీలి పచ్చడముతో మేలపింప,
నవ రక్తచందన ద్రవ కల్పితం బైన
నూత్న త్రిపుండ్రంబు నొసల నొప్పఁ,

తే. గోరమీసలు మిడిగ్రుడ్లు కుఱుచ పొడవు
దొప్పచెవులును గొగ్గిపండులును గలిగి
యున్నమ ద్గ్రీవుఁడై వచ్చు చున్న వానిఁ
గలిమహారాజుఁ గనిరి దిక్పాలవరులు. 93

క. హేలా బృందారకుఁ డగు
నాలవ యుగరాజుఁ గాంచి నయ నాంబుజముల్
వ్రాలిచిరి నిర్జరేంద్రులు,
మాలనిఁ గనుఁగొన్న యుత్తమ ద్విజులక్రియఁ. 94

తే. క్రౌధ గురు కోప రీ ధావలీధుఁ డైన
యాత్రిశంకుండు వోలె జంభారియెదురఁ
గాంతిసంపదఁ గోల్పోయి కలియుగంబు
సాధ్వ సాతిరేకంబున జలదరించె. 95

వ. ఇట్లు ప్రధావోపనమ్రుఁడై ప్రణిపాతంబు సేసి. 96

తే. నేమమే నిర్జరస్వామిఁ శివి సుఖంబెఁ
శర్మ మే నీకు నో యమధర్మరాజఁ
స్వప్తియే పాశహస్తఁ మీ ప్రస్తవమునఁ
దగ నపాస్త రజ స్తమ స్తముఁడ నైతి. 97

కలి వేల్పులఁ గని దమయంతీ స్వయంవరమునకుఁ,
బోవుచున్నట్లు తెల్పుట

వ. దమయంతీ స్వయంవరమునకుఁ బోవుచున్న వాఁడఁ; గాలాతి
పాతంబు గాకుండ నన్ను వీడ్కొలుపుఁడు. నా మనోరథంబు
సఫలం బగునట్లుగా ననుగ్రహంబు సేయుండుఁ; మీ యాశీర్వాదం
బునం గ్రథకైశికాధీశ్వర తనూభవ వివాహం బై మిమ్ము దర్శిం
పం గలవాఁడ నని పల్కుటయు— 98

క. వా రన్యోన్యంబు ముఖాం
భోరుహములు సూచి, నేత్రములఁ జిలునగవుల్

దేరఁగ, నిట్లనిరి యహం
కార గుణాంకురిత బిహళ కలికిం గలికిఁ. 99

సీ. తగు నయ్య కలిరాజుఁ తగవు ధర్మము దప్పి
యాడునె యిట్లు నీయంతవాఁడుఁ
బరమేష్ఠి నైష్ఠికబ్రహ్మచారిగ నిన్ను
నా డెఱుంగఁగఁ జేసినాఁడొ, లేదొఁ
యవకీర్ణి యని నిన్ను నవధరించినయప్పు
డ్రోహిఁగాఁ దలఁపఁడే ద్రుహిణుఁ డాత్మఁ
నీశ్వ రాజ్ఞా నేతు వెట్లు దాఁటఁగ వచ్చుఁ
దదధీనులకు నన్యథాకరించిఁ

దమయంతి నలుని వరించెనని వేల్పులు కలికిఁ దెల్పుట

తే. మాకుఁ జూడంగ నిది యసమంజసంబు;
మిన్న కరుగుము; కాదు నీ కన్న తెఱఁగు;
సత్వరంబుగఁ బరుల కిచ్చా విఘాత
మాచరింపరు కృతబుద్ధు లయినవారు. 100

వ. త్రిభువ నానంద మాకంద వాటికా వతంసం బైన యవ్వృత్తాం
తంబు సరి కదచె; నచ్చోటనుండియ కదా మేము మరలి వచ్చు
చున్నవారము, సానురాగు లగు నాగులం బరిత్యజించి, యనల్పు
లగువేల్పుల నధిక్షేపించి, యసనూను లగు రాజమానులం దృణీ
కరించి, యన్నలినాక్షి నలుం డనువాని వరించెఁ; నేమి సేయ
వచ్చుఁ; నీశ్వరాజ్ఞా బలీయసీ; నీవును మాతోడి వాఁడవ కదా;
మరలి ర మ్మనవుడుఁ; రోషాంధుండై యక్ష్మలీరాజు దివిజ
రాజుల కిట్లనియెఁ: 101

కలి కినిసి, దమయంతి నెత్తుకొని వత్తుననుట

తే. పద్మజున కేమి, మీ కేమి, పరుల కేమి,
యంగనా పరిభోగ లోలాత్మకులకుఁ

నైష్ఠిక బ్రహ్మచారి యై నట్టి బొంది
చేరుగద లేక కలి చెడం జెడియెఁగాక. 102

వ. ఏకపత్నీవ్రతస్థు లైన మీ రేల దమయంతిం గామించి పోయితిరిఁ ధర్మంబు పరుల కుపదేశింప వచ్చుం గాక, తమకుం జేయ వచ్చునెఁ బోదురు గా కేమి. మీయందు నొక్కరుం డ క్కొమ్మ వరియింపఁ గలిగెనేఁ నిషధ రాజు భోజకన్య వరియింప, మీరు లజ్జ వరియాంచితి. రింతియగాకయేమిఁ మిమ్ముం గడకంటం జూచుచు నెమ్మొగం బోర వుచ్చు నటఁగడచి యప్పణఁతి యెట్లు చనియెఁ మీ రెట్లు సహించితిఁ రిది యసంగతంబుఁ చిత్తంబులు చిలివిలి వోవ నట్టిత్తి మీరు సూచుచుండ నమ్మత్త కాని మనుష్య నెట్లు వరియించె; మీయంతవార లపేక్షించి యుండ నప్పద్మాక్షి నతిసాహసంబున నవ్వైరసేని యెట్లు చేకొనియెఁ నతండు చేకొనినం గొనియెఁ గాక, యీకృపీటయోని యతని వివాహంబునం గూటసాక్షి యై కైలాటంబు సేసి యప్పాటం దనకుం బెండ్లి ఘటింపం జేయనావటంబై యుండునట్లు సేయక, హితం బెట్లు పరిగ్రహించెఁ మహానుభావులు మీరు భావంబుల నిట్టి యభిమాన భంగం బెబ్బంగి నంగీకరించితిరో కాని ననుబోఁటికి ని య్యాప వాద కందక్ష చందురునందుఁ గందుంబోలె డెందంబునం బాయదు; మీ యందఱకు నొక్క విన్నపంబు సేసెద ననుగ్రహించి వినుం డ వ్వసుమతీశు మోసపుచ్చి యమ్మచ్చెకంటి నెత్తుకొని మింటి మీఁదికిం దెచ్చెద, నప్పుడు మీ కడకంటికిం గెంపు రాదుగదాఁ మహాలాభంబు పట్టున నీర్ష్యా రోషంబు లెట్టివారికిం బుట్టు; ననాది కాలప్రవృత్తంబు లైన రాగ ద్వేషంబులు భేదింప నెవ్వరికి శక్యం బగుఁ నది యట్లుండె; మఱి యొక్క యుపాయం బవధరింపుఁడు; పాకశాసనుండు, పావకుండు, పరేతపతి, పాశహస్తుండు, పంచ ముంద నైన యేను నియ్యేవురము బాండవులు పాంచాలినిం బోలెఁ బంచికొని యనుభవింతము గాని యప్పంకజాక్షిం బట్టి కొనివత్తునేఁ యని పరమ కప టోపాయ మాయా ప్రయోగ పరి పాటి పాటవంబు దేటపడ బహు ప్రకారంబులం బలికిన. 103

ఆ. హరిహ యాది విబుధ లక్ష్మీ మూర్ఖతా
ముఖరతా వికారములకు తోసి,
కడఁగి పలికి రపుడు గంభీర భారతీ
భార తీవ్ర మైన భాషణముల. 104

వేల్పులు నలుని బొగడి, కలిని వారించుట

సీ. అర్హ మెవ్వనిరూప మంగసంభవ రాజ్య
రుక్మసింహాస నారోహమునకుఁ,
గడుగు నెవ్వనికీ ర్తి కా ర్తికీ తిథి విభా
నాథబింబంబు నెన్నడిమి కందు.
భవన మెవ్వనిప్రతాప ప్రదీపమునకుఁ
బుండరీక భ వాండ మండలంబు,
చుట్ట మెవ్వనికేలు సురభి చింతారత్న
రోహణాచల వారివాహములకుఁ.

తే. కలుష మెవ్వానిఁ దలఁచినఁ గ్రాఁగిపోవుఁ
బుణ్య మెవ్వానిఁ గీ ర్తింపఁ బొడవు వడయు,
వాఁడు విషధేశ్వరుండు మా వరుసవాఁడు
కలిమహారాజ మన్నింతు గాక వాని. 105

ఉ. మచ్చిక వీరసేనుని కుమారునికిం బరమోపకారికిఁ
మెచ్చి జగం బెఱుంగ దము నెయ్యపుఁ జెల్లెలి నిండు కొల్వులో
నిచ్చితి; మింతలోపలనె యింతటివారముఁ దప్పనేర్తు మేఁ
యచ్చపలాక్షి గూఁతు, రతఁ డల్లుఁడు, మాటలు వేయు నేటికిఁ? 106

ఆ. ఏము నలువురందు నెవ్వాఁడు గాఁడాలు
నిచ్చి పుచ్చుకొన్న యాలగ్రద్దఁ
మాకు నింపు గావు మాను మీసుద్దులు,
కలహముల మొగంబి కలియుగంబఁ 107

క. పామరతఁ బట్టఁ బాటి కు
పామర, కలిరాజ, నిషధపతి మద లీలా

పామ రసావేశంబునఁ,
దా మరవిందారిఁ బట్టఁ బాఱిన భంగిఁ. 108

క. కాలోచిత మగుకార్యం
బాలోచితముగ నొనర్పు, మది మేలు, విరు
ద్ధాలాపంబులు పలుమఱు
నేలా పచరింప నిపుడు హే లానిమిషా! 109

వ. అని తమలోన. 110

క. పోయెడుఁ టో యిప్పుడు కా
ర్తీయాకయుగంబునుం దురీయ యుగంబుఁ
దోయి యయి నలున కుపహతి
సేయంగా లేరు వాని శీలము కలిమిఁ. 111

క. యుగశేష మశేషమహీ
జగ దవన పరాయణుండు సమధిక బాహా
యుగ యుగ యుగవ దుపార్జిత
జగతీ విజయుండు నలుఁడు సామాన్యుండే. 112

వ. అని వెండియు నాఖండలాదులు 'పరోక్ష ప్రియా దేవా' యను పురాణ వచనంబు గారణంబుగా నిగూఢ ప్రౌఢ నిజ భాషణ విశేషంబున. 113

తే. 'యామి తత్రే త్యసజ్ జ్ఞాన మమరశేష
రాజసం నః ది హాస్యతాం: రహ తమాంసి:
తత్ర మాగా స్త్వ మితి గతో ద్వాపరేణ
రాజ సంసది హాస్యతాం ప్రథమ.' మనిరి. 114

వ. మఱియు బహుప్రకారంబుల బుద్ధిసెప్పియుం బ్రియంబువలికియు హెచ్చుకుందాడియు బృందారకులు గలిద్వాపరంబుల భూలోక గమనంబు ప్రతిషేధించిరి: యిట్లు ప్రతిషేధించినను వారిసుభాషితంబులు పెడచెవులం బెట్టి మోకకంబును, సాహసంబును, మదం

బును, నహాయయు నవివేకంబునుఁ దనకు నై జగుణంబుల గుటం
గలియుగంబు గదయుగంబు మొగిచి యట్లనియె 115

కలిపురుషుని ప్రతిజ్ఞ

ఉ. వేలుపులార, మీకుఁ బదివేల నమస్కృతు లాచరించెదఁ;
మేలు దలంపుఁ; డే నవనిమీఁదఁ జరించెదఁ గొంతకాల; ము
ద్వేలత నెవ్వఁడే నొకఁడు దేశములోన నధర్మవర్తి యై
వ్రాలినవాఁడు లేఁడె పలువంకల నారసి చూడ వచ్చినఁ; 116

తే. వాని దుర్వృత్తి నెపముగా, పసుధ యేలు
నలునిపైఁ బ్రత్యవాయంబు గొలుపువాఁడఁ;
గొలిపి యతనిఁ బ్రవేశించి నిలుచువాఁడ,
నిలిచి యాతని మన సీక యలఁచువాఁడ. 117

మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞ వేల్పులు, జగ ద్విఖ్యాత వారిత్రు నా
తని నేఁ బట్టెద; నెద్దియేని యొకరంధ్రం బబ్బెడుం గాక; యే
ననువేలంబును గొల్చు దేవతలు తా లా యేమిఁ; యావంత త
ప్పున నైనం గలి సొచ్చుఁ గాని, మయిమ్రోఁ దోనిచ్చునే యెవ్వరిఁ; 118

తే. ఆవగింజలు దాటికాయఁబుగ నాడి,
దొడ్డ సేయుదు సన్నంపు దోస మైన;
హరిహరబ్రహ్మ లై న నాయంతవారి,
కపట మాహేంద్ర జాలాది కౌశలమునఁ; 119

క. కాదంబరిఁ ద్రావింతును,
జూదం బాడింతు, వలలఁ జొక్కులఁ బెట్టం
బైదలుల నియోగింతును,
పైదర్భతనూజ మీ, దిఁ వల పుడిగింతుఁ. 120

తే. వేయుమాటలు నేలఁ యో విబుధులార,
యవధరింపుఁడు నిజము; మీ యడుగు లాన;

భైమితో. భూమితో బెడఁ బాపువాఁడ
నిమిషమాత్రంబునంద యా నిషధపతిని. 121

వ. అని పలికిన నెమ్మనంబులం గుత్సించుచు, నతని యుత్సాహంబు దైవకల్పితంబుగావున, నన్యథాకరింప నలవి గాక, నాకపప్రముఖు లగుబర్హిర్ముఖు లనోన్య ముఖావలోకనంబు సేసి, 'మనకుం గలిరాజుతోడ సంవాదంబితియచాలు; తమ్ముండు నన్నయు నగు కలి ద్వాపరంబులు బ్రహ్మలోకంబుననుండి యా బ్రహ్మనియో గంబునఁ బోవుచున్నవారు గావలయుఁ; బాతెడునీళ్లకుం గట్టపెట్టం బనియేమిఁ పొదండు పొదం' దని పోయిరి. కలియుఁ గామ క్రోధ లోభ మోహ పరివార పరివృతుం డై నిషధదేశంబు చాయన భూమండలంబునకు డిగ్గెఁ; నప్పుడు— 122

నిషధ దేశమువఁ గలి వింతవర్తనము

సీ. హోమాజ్య గంధోర్మి కుద్వేగ మొందుచుఁ,
గ్రతు ధూమములచేత గాసి వడుచు,
నతిథి పాద క్షాళ నాంభఃప్లుతము లైన
గృహమేధి మందిర క్షితితలముల
జీరువాఱుచుఁ, బూర్త శీ రానిలంబులఁ
జలివట్టి వణఁకుచు, సవన తుష్మ
పుటపాకములవెక్కఁ బురపురం బొక్కుచుఁ,
బశుబంధములఁ జూచి భయము పడుచు,

తే. వ్రతుల బృసులకు, యతి కోటి రాంథములకు,
బ్రహ్మచారుల యాషాఢ పంక్తులకును,
నంతరంగంబులో నాత్మహనన శంక
తరతరమె యుద్భవిల్లంగఁ దల్లడిలుచు, 123

సీ. సవన యూప స్తంభ సంభారములు సూచి
కూలంబులో యని స్రుక్కి స్రుక్కి.
భూదేవ నిటి లోర్ధ్వ పుండ్రంబు లీక్షించి
ఖడ్గంబులో యని కలఁగి కలఁగి.
బ్రహ్మచారి జ నోత్కరంపు మౌంజులు సూచి
పాశంబులో యని బ్రమసి బ్రమసి.
యధ్వర స్రు జ్నికాయంబు లాలోకించి
యురగంబులో యని యులికి యులికి.

తే. విప్ర నికరం బనుష్ఠాన వేళలందుఁ
బాణి పంకేరు హోదరాభ్యంతరమున
నినిచి యెత్తిన యాచమనీయ తీర్థ
జలము కాపోదకం బని యలికియలికి. 124

సీ. ఆత్మఘాతకుఁ జూచి హర్షింపఁగా నేలఁ
యతఁడు సర్వస్వార యజ్ఞిక ర్త;
బ్రహ్మఘ్నుఁ గని యేల పరితోష మందంగఁ
నాతఁడు సర్వమే ధాభిరతుఁడు;
బ్రహ్మచారీత్వరీ రతి కేల మోదింపఁ
నది మహావ్రత దీక్ష కంగకంబు;
విప్రుల మధుపాన విధి కేల యలరంగఁ
సౌత్రామ ణేష్టి యాజకులు వారు;

తే. ధూళిధూసరుఁ బరికించి యేల నిక్కఁ
పావన స్నాన విధి మృదా భవ్యుఁ డాతఁ;
డనుచు మూఁడవయుగము ద న్నచట నచట
భ్రాంతిఁ దీర్పఁగగతి లేక భంగపడుచు. 125

వ. నిషధదేశంబులోఁ జనువాఁడు మటియును— 126

తే. స్నాతకుల ఘాతకులఁగాఁగ సంస్మరించు,
సహితులకుఁబోలె వెఱచు న గ్న్యాహితులకు,

దలఁచు దాంతుఁ గృతాంతుఁగాఁ గలియుగంబు
మానితం బైన యమ్మహీమండలమున. 127

సీ. బౌద్ధులఁ బాటించుఁ బరమ బంధులఁబోలెఁ;
జార్వాకులకుఁ గరాంజలి ఘటించు.
జైనులం బొడగన్న సంతోషమునఁ దేలు.
జే యని మ్రొక్కు లోకాయతులకు.
వైతండికుల కభివాదనం బొనరించుఁ.
బాషండులకుఁ జాల భక్తిసేయుఁ
గాపాలికులకు సత్కారంబు గావించుఁ.
బరిచయించును దిగంబరులతోడఁ.

తే. బాశుపత కక్షిపాలికా భస్మ ధూళి
పాళి యుద్ధూళన క్రియా వేళయందు
గాలివెంబడిఁ బై రాలఁ గళవళించుఁ.
గలియుగము పావక స్ఫులింగంబు లనుచు. 128

క. వేగుంబోకల మేల్కొని
భాగవ తోద్గీయమాన భగవద్గీతా
రాగంబులు విని మది ను
ద్వేగంబు వహించుఁ జేఁదు దిన్నవిధమునఁ. 129

సీ. అ ప్పరాకుఁడు పరాకమ్మగా రేతెంచు
స్రోవకు దూరంబు తొలఁగి పోవు.
నా దోసకారి సన్న్యాసి దవ్వులఁ గాంచి.
యోలంబునకు దారి యొదిగి యుండు.
నా పాపజాతి మా సోపవాసిని నీడ
లంఘింపఁ బోయి కా ల్నలియుఁ గూడు.
నా వెనుగొఱకు యాయావర వ్రత ధారిఁ
బగదారి యని డస్సి పండ్లు గొఱకు.

తే. నా నృశంసుండు నుసుఁగు వైఖానసులకు.
నాదురాత్ముండు శ్రోత్రియు నపహసించు.
నాఖలుఁడు సోమయాజి నిరాకరించు.
న క్కిరాతుఁ డనుష్ఠాత ధిక్కరించు. 130

క్ష. అనిర్వాగ్యుఁడు గాఢరాత్రి యని హాహాకారముం జేయు దెం
దాన న్నాధ్వన మంది, బ్రాహ్మణులు సంధ్యా వేళఁ జేత స్సమా
ధానం బొప్పఁగ నావహింప నుదయ త్సప్తాశ్వబింబంబు లోఁ
గా నాకాశపథంబు నిండికొని శ్రీ గాయత్రి యేతేరఁగాఁ. 131

తే. జిన గవేషణ నిరతుఁ [1]డా చెట్ట సూచు
[2]నభినవ బ్రహ్మచారి చ యాజినంబు;
క్షపణ కాలోక నార్థి యాఖలుఁడు గాంచు
నక్ష పణ కేళి రాజసూ యాధ్వరమున. 132

మ. యజమాన ప్రమదా వికస్వర భగ న్య స్తాశ్వ దీర్ఘ స్మర
ధ్వజ దండం బగు నశ్వమేధ మఖ తంత్రంబు న్నిరీక్షించి యి
క్కుజనుం దొత్తిలి నవ్వె వేదవిదులం గుత్సించి పుష్పా స్త్రుఁ చే
నిజహస్తంబున ప్రేసి యశ్రుకణముల్ నిండార నేత్రంబులఁ. 133

వ. ఇవ్విధంబున. 134

ఉ. ధాండిక మండలీ ప్రకృతిబంధుఁడు, బంధకికా ప్రియుండు, పా
షండ సఖుండు, జైన తరు షండ వసంతుఁడునుం, దిరస్కృత
స్థండిల కాయయుం, గపట ధార్మిక మిత్రుఁడు నై వినింద్య క
ర్మం దతఁ డుండెఁ గొన్ని దినము ల్నిష ధావని మండలంబునఁ.

మ. కలికాలంబు విదర్భరాజతనయా గా ఢాంకపాశీ మహో
త్కలికాలంబుఁడు సంచరించె నిషధక్ష్మామండలి న్మార్గభూ
నల నిగ్రాహిణియైన పారిషద సైన్య శ్రేణి దర్పోద్ధతిఁ
నల నిగ్రాహిణి యైన యాత్రకు సముల్లాసంబు సంధిల్లఁగాఁ.

---

1. డే జెష్ఠ 2. నభినవ బ్రహ్మచారిచయంబు వెదుర

కామక్రోధ లోభమోహములను గలి
వేర్వేరు పనులకు నియోగించుట

వ. ఇవ్విధంబునఁ గలియుగంబు దిరిగి తిరిగి, యెప్పట్టునం బాపంబు రూపింప లేక, యొక్కచోట నేకాంతంబునం దమయంతవట్టు వారినిం గూడి మంతనంబుండి, "రం ధ్రాన్వేషణంబులం గాని దోషంబుఁ గానంబడవు; రంధ్రాన్వేషణంబులు గాలక్రమంబునం గాని ఫలింపనేరవు; గావున ద్వాపరం బదేశంబున వివాదలేశంబు లరయునది నాకుం గామ క్రోధ లోభ మోహంబులకును వేఱు వేఱ యధికారంబులు పాలు వెట్టెద, నవి యెయ్యవి యంచేని:

సీ. యతి మాచకమ్మ గొడ్రాలు దీక్షిపత్ని
మగనిఁ బాసినయింతి మరుని పాలు,
తీర్థవాసులును మాంత్రికులు దాయాదులు
దర్కవాదులును గ్రోధంబు పాలు,
యజన దీక్షితులు నధ్యయన పాఠకులును
భస్మ గుంఠకులు లోభంబు పాలు
బాల వైతండిక పామ రాహంకార
చుంబక మతులు మోహంబు పాలు,

తే. కేళి సౌధ మహా చంద్రశాలయందు
హంస తూలిక పాన్పుపై నహరహంబు
నవవధూ కేళి విహర ణోన్మత్తుఁడైన
నిషధనాథుండు నాపాలు నిక్క మరయ. 138

వ. అని యందఱి నియోగించి, 139

ఉ. కాక పతాకతో, ఘన సృగాల కిశోరక రథ్య పంక్తితో
గీకస ఫాలికా ఘటిత కింకిణి కావలితోడఁ గూడి భ
ల్లూకప కృత్తి క్షిప్త మగు లోహ శతాంగముఁ గొంచుఁ దోవనా
ద్ఫాకృతిఁ బించె నప్డు నిజసారథి యైన దురాత్ము దుస్సహా. 140

వ. పంచి, యనంతరంబ యన్నిర్దయుండు దానును గర్దభధూళిలగ్నం
బున నిషధనగరంబుఁ బ్రవేశించి సంధ్యాకాలంబున మసమసక
చీఁకటిం గుఱుమాపుడుం బుట్టంబు ముసుంగు వెట్టికొని పెడ
తెరువున శూన్యభవన ద్వార వేదికా వితంకంబుల విశ్రమించుచు
దేవమందిర ప్రాంగణంబులకుం దొలంగి వేళవాటంబు నడుమ
నొయ్యన నడచి, యట మలంగి దురోదర క్రీడా వినోదంబుల
ననుమోదించుచుఁ, గాదంబరీ గృహంబు లొరసికొనుచుఁ, జైత్యం
బులు గడచి, శృంగాటకంబులు దాఁటి, దూరంబు చని, నిభృత
ప్రకారంబున నృపాగారంబు డాసి, యచ్చేరువఁ గేళి సౌధంబు
కెలన శిలాప్రాకార పరివృతంబై నందనవనంబునకు విం దనం
జాలి చాలం జెన్నొందు మందిరోద్యానంబు దఱిసి నెత్తమ్మి
కొలని కుత్తరంబునఁ గేళాకూళికిం బడమటఁ గుటజ కురంటక
ఝింటికా సర్జ ఖర్జూర కేతకీ షండ మండలంబులోనం గారు
కొని గాలికిం దూఱి రావి యొక్క యీరంబు సొచ్చి యచ్చట.

కా. సంతోషంబున నాశ్రయించె విలస చ్ఛా ఖోపశాఖా శిఖా
సంతా నోదయ చుంబి తాంబర దిశా చక్రంబు భూపాల శు
ద్ధాం తారామ ర మాంగ నాభిసరణ వ్యాపార సంకేత వి
శ్రాంతి స్థానకము న్వితీతక మహా సర్వంసహాజాతముఁ. 142

వ. ఇట్లు కలిరాజు నిషధరాజ ధర్షణార్థంబు శుద్ధాంత లీలావనంబులోని
తాఁడి ప్రూనికోటరంబున వసియించి రంధ్రాన్వేషణ తత్పరుండై
యుండె నట పూర్వంబున. 143

నూతన దంపతుల గృహప్రవేశము

తే. అవ్విధంబున నిషధదేశాధిరాజు
నగరు సొత్తెంచి యంతరాంతరములందు
దొరల మంత్రుల దండనాథులను, నృపుల
నిజనివాసంబులకు నన్పె నిలిచి నిలిచి. 144

ఉ. పాయ దొలంగుఁడం చుభయపార్శ్వములం బగళంబు సేయుచుం
దోయజ లోచన ల్గొలిచి తోఁ జనుదేరఁగఁ, బెండ్లి కూఁతు ర
త్యాయత వైభవ స్ఫురణ నంతిపురంబున కేఁగుదెంచెఁ బై
డాయఁగ జిడ్డి వైచిన కడాని మెఱుంగు పసింది పాలకిన్. 145

ఉ. కైశికవృత్తి యొప్పఁ గ్రథకైశికరాజ సుతా వివాహ దీ
క్షా శుభ వస్తు సంయుతము గా బయకారు లొనర్చినట్టి ప్రా
వేశిక మంగళ ధ్రువలు వీనుల కింపఁగఁ బాడి రంగనల్
దేశి విధంబు మార్గమున తేటయు నొక్కట సొంపగింపఁగాన్. 146

వ. అనంతరంబు వధూవరులు లౌకిక వైదిక కాచార పారగు లగు
పెద్దల పనుపున గృహప్రవేశ సమయోచితంబు లగు మంగళా
చారంబులఁ బ్రవర్తించుచుండి; రప్పుడు వివిధ శిల్ప కల్పనా
నిపుణు లగు శిల్పి జనులు సుపర్వ పర్వత శిఖరోత్సేధం బగు
విహార సౌధం బలకరించి, రందు. 147

నలుని విహారసౌధ వర్ణనము

క. ఒకచోటఁ బువ్వుఁబందిరి,
యొకచోఁ జప్పరము, దూఁగు టుయ్యెల యొకచో,
సకినల గిలిగిలిమంచం
బొకచోఁ, గప్పురపుఁబలుఁగుటోవరి యొకచోన్. 148

సీ. ఒకచోట సాలభంజిక గీలు వన్నిన
మురిపెంపు రవగొండ్లి పరిధవించుఁ,
గుడ్య గ ర్భాగార గూఢ యై యొకచోట
నలవోక నొక్కఁ పద్మాక్షి పలుకు,
నొకచోట జలయంత్ర యుక్తి నీలపుతాల
మొగులు చల్లని చిన్ని ముసురు గురియు,
నొకచోటఁ బగలు చంద్రికలు గాయుచు నుండుఁ
జంద్రకాం తోపల స్తంభ వితతి,

తే. రమణఁ బోషిత రాజకీరములతోడ
నొక్కచోట విటంక నిర్యూహ పంక్తి
నసమశర శాస్త్ర కారిక లభ్యసించు
శారికలు నూత్న కనక పంజరములందు. 149

తే. కోరగించిన కడకంటి కొలికిఁ జూచి
వాఁడి వాలిక పూఁదూపు వంక దీర్చి
చొరగి రతిదేవిపాలిండ్ల నొత్తగిలిన
యించువిలుకాని వ్రాసినా రిడుపునందు. 150

సీ. అమరవల్లభుఁడు గౌతము కూర్మి యిల్లాలిఁ
జేఁకటితప్పు సేసిన విధంబు,
పితభానుఁ డాచార్యు చిగురాకుఁబోఁడిపైఁ
గన్నువై చిన కన్నె కలుపు మరులు,
నట్టేట దాశ కన్యకకు నువ్విళులూరి
జాలిఁ బొందిన పరాశరు విరాళి,
గారపుఁ గూఁతుపైఁ గాఁ గాని పనిఁబూను
వనజసంభవుని నెమ్మనము వెలితి,

తే. దారువన వీథి శీతాంశుధరుని రంతు,
శౌరి గోపాల కామినీ చౌర్య కేళి,
కామ రస భావములు మించి కానఁబడఁగఁ,
దీర్చి యిడుపులయందుఁ జిత్రించినారు. 151

చ. భవ జలరాశి దాఁటునెడ, భావజ వాయువు వీచినం, దపః
ప్రవహణముల్ సమున్నత సుపర్వ వధూ కుచ పర్వ తాహతిం
బవిలిన దీనతా వికలభావము నొందిన మౌని నావిక
ప్రవరుల భావ చిత్రములు వ్రాసినవారు కపోతపాలికల్. 152

శా. చూడా హేమ విటంక కోణముల యంచు ల్మెట్టి యెవ్వారికిం
జూడం గాళ్లు వడంకు న న్నెలవునం జోద్యంబు వేద్యంబుగా

బాడుం గోమల పంచమస్వరమునం బంచేషు శా ర్యాంకము
ల్గ్రీడా కిన్నర యుగ్మముల్ నఖరపాళిం గిన్నెర ల్మీటుచుఁ. 153

తే. వలచుఁ గస్తూరి నిగరాల తలుపు దెఱవ
గాజుటోవరిలో ధూప గంధ లహరి
హట దురు స్ఫూర్తి నాసికా పుట కుటీర
కోట రాంత కుటుంబికా పాటవమున. 154

క. అచ్చట నచ్చట నిడుపుగ
విచ్చినఁ గుసుమాస్త్ర శాస్త్ర వేదుల మనముల్
మెచ్చించుఁ దెరల మంజిడి
పచ్చడములు చతురశీతిబంధంబులతోఁ. 155

క. కలకంఠులకును సురతపుఁ
గులుకు పెలుంగులు వచించు గురువులు వోలెఁ
వలభులఁ గలకలరవములఁ
గలకల యని పలుకుఁ గలికి కలవింకంబుల్. 156

ఉ. టంక ముఖంబుల న్మణి విటంకములఁ లిఖియించి యున్న మీ
నాంక రస ప్రసంగ మధు రాదిమ గాథలు పారదారి కా
హంకరణ క్రియా సమభిహార మహా పరిహాస సంకథా
సంకలితంబు లొప్పిదపు శైలిఁ బఠింతురు ప్రౌఢ భామినుల్. 157

వలదమయంతుల శృంగారకేళీ విహారములు

వ. ఇట్టి కేళీసౌధంబున నిషధరాజు వధూసహాయుండై రతి సహాయుండైన మన్మథుండునుంబోలె నభీష్ట విషయోపభోగంబులం ద్వితీయ పురుషార్థంబు చరితార్థంబుఁ జేయువాఁడై. 158

తే. కామశర వృత్త వర్తికా గంధ తైల
దీపి తానేక దీపికా దీప్తిజాల
వర్ధి తాటోప కామదేవ ప్రతాప
మయిన యా హర్మ్య మెక్కి నింతియును దాను. 159

సీ. ప్రథమానురాగంబు రాజహంసముచేత
దెలిపి యంపినయట్టి దిట్టతనము,
బేరోలగంబున బెద్దగద్దియనుండి
దృష్టించి డిగ్గని ధీరతయును,
నుత్తర ప్రత్యుత్త రోక్తి నైపుణ శక్తి
గర్వంబు సూపిన కలికితనము,
వర మౌవసరమున వాసవాదుల మాయ
మాయింప నేర్చిన మతిబలంబు,

తే. నాత్మ దివ్యావతారతా వ్యంజకంపు
బ్రౌఢి బవరింప బ్రీడాభరంబు కలిమి
వైశికం బియి యుండు నెవ్వరికిఁ జూడఁ,
గాన లజ్జింప లజ్జించెఁ గమలవదన. 160

తే. స్వప్న సంభోగ శత సహస్రములు వోయె:
భ్రమ సమీక్ష వినో దార్ద్రదములు సనియె:
మనములో నిండి యున్నది ననుపుఁ గూర్మి:
యింక లజ్జా భయంబుల కెడము గలదె: 161

తే. ఉపలములకంటెఁగఠినంబు లొక్కవేళఁ,
గుసుమములకంటె నొకవేళఁ గోమలములు,
గాన లజ్జా భయంబులు గలవొ లేవొ:
పువ్వుఁబోఁడుల హృదయంబు లెవ్వఁ డెఱుఁగు: 162

వ. కళావతీప్రముఖ సఖీజన ప్రయత్నంబున సవరత్నశయ్యా సనాథంబును, ధవళ దుకూల కీలిత మనోజ్ఞంబును, బ్రత్యంత స్థాపిత కనక కలశ భృంగారు తాలవృంత దర్పణ తాంబూలపేటికా ఫల కుసుమ గంధ కస్తూరి కాది పరిక రోప శోభితంబును నగు కౌతు కాగారంబు ప్రవేశించి. 163

క. ప్రీతా సరి న్నిమజ్జన
లీలోచిత సమన సల్లలిత ముఖి యగుచు

నేలఁ బాదాంగుళీ ప్రాయుచు
బాలామణి నిల్చెఁ దలిమ పర్యంతమునఁ. 164

ఉ. భావము పల్లవింపఁ బువ్వుఁబానుపుమీఁదికి నేర్పున న్వయ
స్యావలి దార్వ నెంతయును నర్మిలితోఁ గుసుమాస్త్ర శాస్త్ర వి
ద్యా విదుఁ డొయ్యఁ బైఁ దిగిచి యక్కునఁ జేర్చె భుజా
యుగాంక పా
ళీ వలయంబులోనఁ దవిలించి కురంగ విశాల లోచనఁ. 165

క. హారపరీక్షా మిషమున
భూరమణుఁడు గమిచె నింతి పొంకపుఁ జన్నుల్
కూరిమి నేరిమిఁ బులకాం
కూరంబులు వొడమఁ జిగురుగోరులకొనలఁ. 166

చ. శుచి యగు హారదామమున శుక్తిజ రత్న విభా పరీక్షణం
బుచితపుఁ గైతవంబుగఁ బ్రియుండు ప్రియం బెసలారఁ జూచినం
గుచ లికుచ ద్వయం బొరసికొంచుఁ బయిం బులకాంకురంబులం
బ్రచురము సేయుచు న్నిగిదెఁ బాణి వధూమణికంఠసీమకుఁ. 167

తే. నవ సమాగమ వేళ నయ్యవసరమున
నువిద లజ్జాభరంబున కోహటించి
యైదు పది సేసె వలరాజునంతవాఁడు।
నరయ నెవ్వానిసొమ్ము జయాజయములు। 168

విద్యుద్దీప వైచిత్రి

సీ. ఒకదీప మార్చిన నున్న దీపంబులు
నప్పుడ తమకుఁ దా మాఱుటయును,
దాలవృం తానిల చే లాంచ లాదిక
వ్యాపారముల దీప మాఅమియును,

నాటిన దీపంబు లప్రయత్నంబున
మతి చూడఁ జూడంగ మండుటయును,
మండి యాటీయు నాటి *మండియు దీపంబు
వెలుఁగుఁ జీఁకటియుఁ గావించుటయును,

తే. గలుగునట్లుగ వరశ క్తి కలన రాజు
శిల్పముల నవ్వుటాలకుఁ జేయుచుండఁ,
దరుణి కుతుక త్ర పాద్భు తాతంక భార
సంకట స్థాయి వై సారిణాంక యయ్యె. 169

తే. తరుణి లజ్జా భరంబుచేఁ దన్ను వడియుఁ,
దోయజానన వెఱపుచేఁ ద్రోపు వడియుఁ,
నుల్లమున ఖేద మందక యుండ నట్టె
బాలుఁడా యేమి తలపోయఁ బంచశరుఁడు? 170

నలదమయంతుల రహఃకేళి

ఉ. ఇంచుక యుల్లసించినను నే మని చెప్పఁగ, లజ్జ వచ్చి త
ర్జించును, సాధ్వసం బిడరి శిక్ష యొనర్చును, మౌగ్ధ్య మేచి వా
రించుఁ, బ్రగల్భభావము ధరించి: య దేని వధూ మనోగతిం
బంచశిలీముఖుండు పసిపాపఁడు వో నవ సంగమంబునఁ. 171

సీ. చూర్ణాలకంబుల స్రుక్కఁ జక్కఁగఁ దీర్చి
నలువు నెమ్మనములోఁ మొలవఁబెట్టుఁ,
గర్పూర హారంబు గదియించు నెపమునఁ
గుచ కోరకంబుల గోళ్లఁ గముచు,
దల్ప యంత్రణ నిరోధంబు నంకిలి కోర్చి
యర్ధాంకపాళిక నాదరించు,
నిబిడ సీవీ బంధ నిర్మోక్షణమునకుఁ
బని పూని భీతిఁ గంపంబు నొందు,

---

* మండివ దీపంబు

తే. నూరు సంవాహసమునకు నుత్సహించు,
ఘననితంబంబు పై నుండ మనసు వెట్టు,
నిమ్ననాభికి దిగ్గంగ నెమ్మి సేయుఁ,
బద్మలోచన మరగి భూపాలు కరము. 172

తే. విభుఁడు పరిహాస మాడి నవ్వించుఁ గాని,
పడయ లేఁ డయ్యె నెన్ని యుపాయములను
రాజ బిం బాస్య తాంబూల రాగ సుభగ
దంత కురువింద మాలికా దర్శనంబు. 177

మ. మనుజాధీశుఁడు మగ్న హార లతికా మాణిక్య ము ద్రాంకిత
స్తన భారంబుగ గాఢ నిర్దయ పరిష్వంగంబు పూఁబోఁడికిఁ
ననుపుం గూరిమి మైవడి న్మరపెఁ, ద న్మందాక్షి భారంబునుం
దన పూవిల్లును నొక్కచందమునఁ గందర్పుం డొగిఁ వంపఁ
గాఁ. 174

తే. మెలఁత యప్పుడు మందాక్షి మీలితములు
సౌహృదస్మేరములు నైన సంగమముల
ముకుళితంబులుఁ బుష్పితంబులును నైన,
భూజములతోడి యుద్యాన భూమిఁ దోలె. 175

సీ. 'అధరంబు చవి సూపు, మన్య మేమియు నొల్ల,'
నని చెక్కుఁ జేరి మంతనము వలుకు;
ధైన్యంబు దోఁపఁ బ్రార్థన సేసి, తుదిఁ బొంచి,
జలిమి సొంపునన మంబన మొనర్చు;
'వదనారవిం దాసవము ప్రసాదము సేసి
నను నేలికొంటిగా' యనుచు మెచ్చు;
'ననుఁగు భృత్యునకు నీపని యర్హ మగు'నంచు
నూరు సంవాహనం బొయ్యఁ జేయు,

తే. 'నేల కుసుమాస్త్రు కేలికి నింత వెఱవ?
వెఱవ కే నేమి నీ సఖీ వితతి యేమి?'

యనుచుఁ దగ బుజ్జగించి హస్తాంబుజమున
పలపుఁగీలు దెమల్చి భూవల్లభుండు. 176

సీ. పతి పాణి పల్లవ చ్యుత పీవి బంధన
వ్యగ్ర బాలా హస్త వనరుహంబు,
ధవ కృ తాధర బింబ దళన క్షితి వ్యథా
భుగ్న లీలావతీ భ్రూ లతంబు,
ధరణీనాయక భుజా పరిరంభ మండలీ
గాఢ పీడిత వధూ ఘన కుచంబు,
వర న ఖాంకుర మృదు వ్యాపార పులకిత
సీరజాక్షీ నితం బోరు యుగళి,

తే. అస్తివామ్యభార, మస్తికౌతూహలం,
బస్తి ఘర్మసలిల, మస్తికంప,
మస్తిభీతి, యస్తిహర్ష, మస్తివ్యథం,
బస్తి వాంఛ మయ్యె నపుడు రతము. 177

చ. కుతుకమునం గురంగమద కుంకుమ చర్చ వహించి నీల లో
హిత రుచు లై స్వయంభులయి యాహిత సౌఖ్యవిధాయులై న య
య్యతివ పయోధరంబులకు నర్ధ వికాసమయంబున న్సమం
చిత నఖ కింకు కార్చనము సేసె మహీపతి భక్తి యేర్పడన్,

తే. లావునను గూడి పాణి పల్లవ యుగమున
నొత్తి పట్టిన సరకు గా కుల్లసమున
హార కాంతి చ్ఛలంబున నల్ల నవ్వు
తరుణిచన్నులు రాజుచిత్తము హరించె. 179

క. తరుణికి ధాత్రీపతికిని
బరిచుంబనవేళ దంతపక్తిపీడన మి
క్షు రసంపుఁ బానకములో
మిరియపుఁ గారంబు వోలె మెఁ చ్చొనరించెన్. 180

తే. చూచియును, జూచు గ్రమ్మఱ సుదతి దివుటఁ,
గొఁగిలించియు నప్పుడ కొఁగిలించు,
జుంబనము సేసియును రాజసూనుఁ డెలమిఁ
జుంబనము సేయుఁ బొనరు క్త్యంబు గాఁగ. 181

తే. కులుకు చెలుఁగుల నలరారు పులకములను
గంపనులను సమగ్ర సీత్కారములను
జుంబన క్రీడలందు రా సుతునిమోము
శీతకరుఁ డౌట చెప్పక చెప్పె నబల. 182

ఉ. వంచన లేక యాననము వాంచినయప్పుడు ఫాల మోర గా
వించుడుఁ జెక్కుటద్దములు, ప్రీడభరంబునఁ గీ లెఱింగి చుం
బించి, మనంబు తాలిమి గభీరత రిత్తకు నెత్తఁబూనినఁ
మించి ముఖాబ్జచుంబనము మేకొని, సవ్వు విభుండు నేర్పునఁ. 183

తే. సతత తాంబూల భోగ కషాయితములు,
నుదయ భాస్కర నవ సౌర భోల్బణములు,
నయన యధ రామృతముల నింతియును బతియుఁ
జలిపి రన్యోన్య మధు పాన లలిత కేళి. 184

చ. అవహిత భావ భావిత సహస్ర కరామృత భాను మండలుం
డవుచు నసమ్మత క్షీణ సమభ్యుదితం బగు భావ లాభ లా
ఘవము మదిఁ జయించి ప్రియకాంత రసాంతర సన్నిరుద్ధ మా
ర్దవఁ గరఁగించుచుఁ గరఁగె రాజు సమంచిత పారవశ్యఁ డై. 185

తే. భాగ్య వశమున భావ లాభంబు లపుడు
రెండు సమ మైనఁ గుసుమ కోదండ నర్మ
కర్మ కాండ సమాపన శర్మ సార
సంవిభాగంబు సమ మయ్యె సతికిఁ బతికి. 186

వ. ఇవ్విధంబున నవ్వాసు వామ పాదతల విలిప్త మన్మథ శ్రీ విలా
సుండయిన యవ్విలాసివలనం బ్రథమ పరిహాసంబునం బతంగ

పుంగవ గవీ హైయంగవీన రస రసాయ నాస్వాద ప్రరూఢం బును, జిరకా లావస్థాన సుస్థిరంబును. వివిధ విఘ్న పరంపరా నిస్తార నిరంకుశ భా గ్యోదయంబును, సౌభాగ్య గర్వ సర్వస్వ సహాయంబును నైన నిజానురాగంబునకుం దగి, వ్రీడాజిత మన్మథంబులును, దుల్య లజ్జా స్మరంబులును, గందర్వ విజిత మందాక్షంబులునునగు కేళీవిశేషంబులఁ గుచ కుంకుమ పంకంబు చేతను, నున్కుంగురుల చిన్ని పువ్వులచేతను, నడుగునెత్తమ్ముల క్రొత్తలత్తుకచేతను, బింబాధరంపుఁ దాంబూల రసరాగంబులచేత నుం బర్యంక భాగంబు దేటపఱుపం, దులాకోటీ రటనంబును, గంకణ ఝణఝణత్కారంబును, మేఖలా కలాప కింకిణీ కల కలంబునుఁ గులుకుపెలుంగులం గలసి సకినల కీలుఁ బఱపుల చప్పుళ్లు విప్పు సేయం, గ్రమంబున విచ్ఛిన్నహార మండలం బగు సురత తాండవంబునకుఁ గళాపిక యగు పారవశ్యంబునం గుసుమకార్ముక నర్మకర్మ కాండ కేళీ సమాపనా శర్మ సారంబు సమ సంవిభాగంబుగాఁ బంచికొని యనుభవించుచు, నిశ్వాస ధా రాసారంబుల వాసాగారం బధివాసించుచు, నెడనెడం బ్రియ నఖక్షతార్పణంబులు ఫాలీతంబునం దొనర్చిన మరి చావ చూర్ణంబులంబోల నర్ధ నిమీలిత నయన తారకంబునుఁ, బ్రస్వేద బిందు కందళిత నాసికా శిఖరంబును, జర్వణా ధౌత బింబాధర శయాళు యావకంబును, సామి లుప్త లలాట తిలకంబును నగు వదనకమలంబు హృదయవల్లభు వక్ష స్థ్సలైకదేశంబునం జేర్చెఁ: నప్పు డమ్మిథునంబు—— 187

మహాప్రగ్ధర

సరి యా తాయాత రంహ శ్చల కలిత రత క్రాంతి నిశ్వాస ధారా పరిషద్వ్యామిశ్ర భావ ప్రవిఘటిత మిథః ప్రాణ భేదోదయం బై యొరిమ న్వక్షోజ పాళీ యుగ కరి మకరీ యు గ్భుజా మధ్యచిహ్నా భరణ వ్యక్తైక భావో భయ విలసిత హృద్భాగ మై నిద్రవోయెఁ.

వ. మఱియును. 189

తే. సురత పారవశ్యంబులఁ జొక్కి చొక్కి.
కేళి నిద్రా సుఖంబులఁ దేలితేలి,
మేలుకొని బాహ్య రతి లీల మించిమించి,
దంపతులు గ్రీడ సల్పిరి తనివి సనక. 190

సీ. ప్రాణేశు నొసలి లా ఘింకంబు వొడ గాంచి
ముసిముసినగవుతో మోము మలఁచు,
నేల నవ్వితి చెప్పు మిప్పు డం చడిగిన
నధిపుచేతికి మించు టద్ద మిచ్చు,
మఱు పెట్టి చనుదోయి మదనాంకములు సూచుఁ
దను నవ్వు విభుఁ జూపులన యదల్చు,
రాజుచేఁ జికురభారము పెజ్జ మోవంగ
మ్రొక్కించుకొనుఁ బాదములకు నలిగి.

తే. రుద్ర మూర్తి జిగీ షానురూప కలన
కతనుఁ దేకాద శాకృతి యైన భంగిఁ
జరణ నఖ దర్పణములందు ధరణీ విభుఁడు
లీలఁ బ్రతిబింబితుండుగా లోలనయన. 191

సీ. దంత క్షత వ్యథా దాయి కాస్యమునకు
దంతక్షత వ్యథ దండు వయ్యెఁ,
గుచ కుంభ మర్దన క్రూర కర్మం బైన
కరము పాదము లొత్తి కరుణ వడసె,
దీప మార్చిన యప్డు దీప్తి సూపినకల్లి
మౌళి రత్నము మ్రొక్కి మాన్చికొనియె,
నొత్తిన తప్పు నో నుడిపెఁ గ్రీడాక్లాంతి
నమృతంబు గురిపి ది వ్యాభరణము

తే. మోస గాకుండ నపరాధములకుఁ దగిన
శాస్తి యన్నింటి కిబ్బంగి సంభవించె
సతికిఁ బతికిని నవ్వేళ సంఘ టిల్లు
శంబరారాతి ధర్మ యుద్ధంబునందు. 192

ఉ. మంకెనపువ్వుమీఁది యళిమాడ్కి నృ పాధర పల్ల వోద రా
లంకృతి యైన దంతపద లాంఛనముం గని కన్నుఁ గోనలం
దంకురితంబు లైన దరహాస లవంబులు పద్మనేత్ర యి
ట్టింకులు పేనెఁ బిష్మముల యీఱమిఁ గాటుక చిమ్మ చీఁకటిఁ.

ఉ. క్రిక్కిఱిచన్నుదోయి యిరుగ్రేవల కాంతియుఁ బంచ బాణుఁ గ్రొ
వ్వెక్కఁగఁ జేయ, హస్త యుగ మెత్తి విహార భరంపుఁబేర్మికిఁ
విక్కి ప్రసూనము ల్గురియు వేనలి వీడిచి కొప్పు వెట్టుచోఁ,
జొక్కులఁ బెట్టె భూవరునిచూపులఁ గోమలి బాహా మూలముల్.

శా. వాసో భూషణ గంధ మాల్య రచనా వైచిత్ర సజ్జాంగి యై
యా సీమంతిని యన్యకాంత యను మిథ్యా భ్రాంతి పుట్టించుచుఁ,
వాసాగారమునందు నొక్కతెయ నానా భంగి వర్తించు, న
త్యాసక్తి న్నవ సౌఖ్యలీలల విభుం డామోదముం బొందఁగాఁ.

ఉ. కైటభవైరియుఁ జలధికన్యయు నాదిగఁ, గీటకంబునుం
గీటకపత్నియుం దుదిగఁ, గృత్స్నము రాజును దాను నై నిరా
ఘాటరతిఁ సుఖించుటకుఁ గాంక్ష యొనర్చు మనోంబుజంబునఁ
బాటలగంధి నిత్య నిరుపాధిక రాగ నిబంధనంబునఁ. 196

ఆ. వనిత రూప వేష వా సోంగ వాసనా
భూషణాది బహు విశేష రచన
నన్య దివ్య కాంత యను శంక పుట్టించి.
నేర్పు గ్రొత్త గాఁగ నృపతిఁ గవయు. 197

వ. ఇవ్విధంబున నమ్మిథునంబు నిధువనక్రీడా పరాధీనంబై యానంద
జలధి నోల లాడుచుండ, నవ్విభావరి జరాభావంబు ధరియించెఁ;
మనోభవుండు కోదండంబెక్కుఁడించి సంగ్రామ విరామ సూచ
కంబుగాఁ గుక్కుట కంఠ కాహళంబులు వట్టించెఁ; నప్పుడు
వైతాళికులుం గేళీప్రాసాద పర్యంత భాగంబుననుండి యుచ్చై
స్వరంబున ని ట్లనిరిఁ 198

ఆశ్వాసాంతము

మ. ప్రణ తానేక నృపాల మౌళి వలభీ పర్యంక రత్నావళీ
ఘృణి కిర్మీరిత పాద పీఠ జయ లక్ష్మీ కేళి మాణిక్య ద
ర్పణ, ద ర్పాంధ విరోధి రాజ నివహ ప్రా ణాని లాహార భ
క్షిణ కుక్షింభరి భూరి దక్షిణ భుజా స్తంభాసి కుంభీనసా॥ 199

క. ప్రౌఢ జయ శ్రీ కుచ భర
గాఢ పరీరంభ కేళి కౌతుక సుఖ సం
రూఢ నవపులక ముకుళ
వ్యూఢోరస్థ్సల, విలోచనోత్సవమూర్తీ॥ 200

మాలిని.

అమృత జలధి కన్యా ప్రాణ నా థాంఘ్రి సేమా
సముదిత సుర గంగా సామ్య కీ ర్తి ప్రదీపా॥
కమల భవ పురంధ్రీ కంఠ నక్షత్ర మాలా
సమధిక మణి రోచి స్ప్వచ్ఛ లీలానులాపా॥ 201

గ ద్య ము

ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర నకల విద్యానవాత
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారవైషధ కావ్యంబునందు
సప్తమాశ్వాసము.

శృంగారనైషధము

అష్టమాశ్వాసము

[వైతాళికుల మేలుకొలుపు గీతములు - ప్రాతఃకాల వర్ణనము - వలఁదు ప్రాతస్నాన సంధ్యాదులఁ దీర్చుట - వల దమయంతుల సరస సల్లాపములు - వైతాళిక పురంధ్రి పేయు మాధ్యాహ్నిక ప్రశస్తి - నలుని శివారాధనము - వలఁదు శ్రీహరిని బూజించుట - భగవన్నుతి - దశావతార స్తుతి - పంగీతాది గోష్ఠి - సాయం సంధ్యా వర్ణనము - నక్షత్ర వర్ణనము - అంధకార వర్ణనము - చంద్రోదయ శోభ - చంద్ర వర్ణనము - ప్రబంధోప సంహారము - కావ్యోప సంహారము - ఆశ్వాసాంతము.]

శ్రీ ధామ రెడ్డి వేమ

క్ష్మాధీశ్వర సచివ పింగనామాత్య, దిశా
సౌధ శిఖ రాగ్ర కీలిత
సౌధీయ స్ఫటిక కుంభ సన్నిభ కీర్తి. 1

వైతాళికుల మేలుకొలుపు గీతములు

వ. అవధరింపుము— 2

మ. జయ శీతాంశు కు లావతంస! నిషధస్వామీ! మహారాజ! య
వ్యయ ధై ర్యాకర! నిద్ర మేల్కొనుము; సంధ్యావేళయేతెంచె; నీ
నయనాబ్జంబుల కిచ్చు భవ్య శకు నానం దైక కల్యాణముఁ
శయనోత్థాయము భోజరాజతనయా సంపుల్ల నేత్రాబ్జముల్. 3

మ. వరుణ ప్రేయసి యైన దిక్కు గదియ న్వాంఛించుచుఁ జంద్రికా
పరిధానంబుఁ గ్రమక్రమంబునఁ బరి భ్రంశంబు నొందించు చం
దురునిం గన్గొని యాంద్ర ది గ్వనిత ప్రత్యూష ప్రసా దోదయ
స్ఫురణ వ్యాజమున న్నిజాననమున న్మానెం బ్రహాస ద్యుతుల్.

సీ. చంద్రాతపంబులు సాంద్రక్షీపాతమ
స్సహాయుధ్వలై పరిక్రాంతిఁ బొందె.
నతిదరిద్రాణ దేహ ద్యుతి ప్రాణ మై
ప్రాలేయకిరణ బింబంబు ప్రాలె.
నపరస్పరంబు లై యాకాశ వీథికిఁ
గొన్ని భాస్కర క రాంకురము లెగవె.
నమహాతితరదీప్తి సంతంతఁ జుక్కలు.
సంఖ్యా విధేయ శేషంబు లయ్యెఁ.

తే. గుముద కేదారముననుండి క్రొత్త విరియుఁ
గమల షండంబునకు వేడ్కఁ గాఁపువచ్చు
కొదమ తుమ్మెద కడ తొక్కఁ గుసుమ వెట్టె.
నభినవం బైన ప్రథమ సం ధ్యాగమంబు.

క. కరవాఁడి సూది తుద మొన
నర దఱుపంబడిన ముత్తియంబును బోలెఁ
గర మొప్పె రజని కరిణీ
కర వమథువు హిమము కుశ శిఖా శిఖరమునఁ. 6

మ. దివిషద్దంపతి తల్ప మైన గగ నోద్దేశంబునం దారకా
నివహంబు ల్గుసుమ ప్రగంధములుగా నిర్వాణ కాంతి చ్ఛటా
నవ తూల ప్రక రోదరంభరి నిశానాథుండు గం దోపధా
న విధా లీల వహించె నిత్తఱి నఖండం బైన బింబంబుతోఁ.

శా. శ్యైనంపాతమెయి న్నభంబున సహస్రాంశుండు వైచెఁ గర
శ్యేన వ్రాతము నంధకార బలిభు క్ష్వేణీ జిఘాంసా రతిఁ:

దానం జంద్రుఁడు పశ్చిమాశకు శశి త్రాణార్థమై యేఁగె, ను
డ్డీనం బయ్యె నుడుప్రవజంబు పారిపాటిం బారువాలో యనఁగా. 8

క లఘుగతి ననూరుసారథి
విఘటిత తిమిరుఁ డయి వీఁడె పచ్చేసె దివిఁగా
మఘవ పుర ప్రాసాద
ప్రఘాణక. ప్రాంగణము లుపఘ్నుంబులుగాఁగా. 9

చ. గ్రహములు నిర్జరీ సురత కాల విమోక్షిత హార రత్న సం
గ్రహములు మేఘపీథి యను కౌతుక మందిర చత్వరంబునఁ
బహరికర మార్జనా విధి ప్రభాతముఖంబునఁ బాయఁ దట్టె ని;
ష్ప్రహహ భుజిష్యవో నియతిఁ యంతక యారసి చూడవచ్చినఁగా.

సీ. ఆమ్నాయ శాఖా సహస్ర వివర్తంబు,
లడులాజ కల్యాణ హోమ పహ్నా.
లాకాశ హర్మ్యాగ్ర హస్త దీపంబులు,
ప్రాలేయ జలరాశి బాడబములు,
చక్రవాక మనోవిశ ల్యౌషధంబులు,
దశదిశీ కుంకుమ స్థాసకములు,
రాజ మండల కాంతి రాజయక్ష్మము, లంధ
కార వేదండ కంఠీరవములు,

తే. పద్మ వన నిర్జిబంధన బాంధవములు.
క్షీర వాకర సమ్మోహ కారణములు,
సవిత్ర మణి పావ కేంధన సామిధేను.
లెగసె నుదయాద్రి యవుల పీరెంద కొనలు. 11

క. పసిపాప యెంద కొనలును
మసమసకని యారులుఁ గలసి మన మలరించెఁగా
దెసల నలుగడల గుంజా
విసరంబుల సరులు వ్రేల విడిచినభంగిఁగా. 12

సీ. నముచిసూదను వీటి నడు వీథి చక్కటి
కింతకు నేతెంచు నినుని తేరు,
కట్టుపకాసు లై గగనాంగణంబున
మందేహా లింతకు మాఱుకొండ్రు,
స్రవియించు నింతకుఁ బ్రథమాద్రి చఱులలో
నూష్మ సోఁకి శిలాజ తూత్కారములు,
ప్రీతి నింతకు నేఁగుఁ బిచ్చుకుంటుకు మ్రొక్క-
వినుత సౌభ్రాత్రుండు వినత పట్టి,

తే. మేలుకొనఁ గదె రాజన్య మీనలక్ష్మ!
కాలకంఠ సమర్చనా కాల మయ్యె,
విశ్వ విశ్వంభరా భార విధృతి దీక్ష,
దీర్ఘతర నేత్ర, విషధ ధాత్రీ కళత్ర! 13

ప్రాతఃకాల వర్ణనము

వ. మఱియును, దిమిర విరహ పాండూయమాన దిఙ్మండలంబును, విచేయ తారకంబును, దరిద్రాణ ప్రాణ రోహిణీరమణ బింబ చుంబ్యమాన చర మాచల శిఖర భాగంబును, శిర సలిల క్షోద కుక్షింభరిశీరకంఠ రవి మయూఖంబునుఁ, గుముద కేదార నిద్రా సుఖ నిదానంబును, నిశా విరహ విహ్వల చక్రాహ్వాయ విహం గమ స్త్రీపుంస హృదయ బృంహితాహ్లాదంబును, గువలయినీ కుక్షి భ్రూణాయమాన మదసుప్త బింభరంబును, లవణస్య దౌప వాహ్య హయ విలేహ్యమాన మాణి మంథ శిలా శకలంబును, సంధ్యా మౌనవ్రతపరాయణ విశిష్టాధ్యేతృ జనవిహితాధ్యయన విరామంబును, బ్రాహ్మణాభిమంత్రి తా ర్ఘ్యాంజలి జల వజ్ర ధారా విదారిత మందేహ దేహంబునునై, యత్తఱిం గ్రొత్త విరియు నెత్తమ్మి విరుల కేసరంబుల వాసనలు గ్రోలి మత్తిల్లి యుల్లా సంబునం దూలియాడు కొదమ తుమ్మెద కదుపులు ఘుస్మృణ సుమన శ్రేణి శోణం బగు పొడుపు సంజకెంజాయయుం గలయ బెరసి గురివెంద పేరుల యందంబు వహించుటయునుం, గుళ

కిసలయంబులమీఁదం బ్రాలేయాంభఃకణ క్రమ సంభృతంబు లై రజనియను పిడియేనుంగు పూత్కారంబు సేసి యుమిసినం జలికిన కరవమథు శీకరంబులం బోని యుదకబిందు సందోహంబులు సుషిర కరణ నిపుణకర నిశా తాయస సూచీ శలాకా శిఖాంకుర సంకరంబునం గరంబు హత్తిన ముత్తియంబుల ననుకరించుట యును, వికసితైకదళంబు లగు కుశేశయ కోరకంబులచేతం గమలాకరంబులు మిహిర కిరణాభోగ భోజనార్థంబు సంధ్యారాగాంబువుం జేత మొదల నాపోశనం బెత్తు భావంబు భజియించుట యును, జాలాకిత తమస్సంధు పూరంబు లగు బిసినీబాంధవుని కరంబుల వలన రంధ్ర స్రుతంబు లగు నంధకార బిందు సందోహంబు లిందిందిర వ్యాజంబున నంభోజ వనంబులలోనం దొరఁగి విస్మర మధు స్రోతఃకచ్ఛ ద్వయీ పరిసరంబులం బంక శంకా వహం బగుటయునుఁ, దట రుహ తరునికాయ నిష్కూహ క్రీడా నీడంబుల నిద్రించి మేల్కాంచి కలగొనం బిల్కా పులుఁగుల యెలుంగుల కోలాహలంబులచేతనుం బోలెఁ బ్రత్యుద్బుద్ధంబు లగు సరోజాతంబులలో మధువ్రతవ్రాతంబులు వధూవదన లబ్ధ మధు రాధర సుధా పానంబుతోడ సాధు విధేయ మానంబు లైన మధుపాన మహోత్సవంబులం బ్రవర్తిల్లుటయు, గాఢతమ తమస్తమాల గహన భంగమాతంగంబులును, గన దనఘ కనత్కనక రేణు త్రసరేణు విసర పిశంగంబులు నగు పతంగ కిరణ శృంగంబులు భవన వలభి జాలంబులం దూటి, భ్రమ దణు గణా క్రాంతంబులై కుంద పరిభ్రమణ భ్రాంతి నాపాదించుటయును, విభాత లక్ష్మీ విలాసంబు విశ్వ నయనోత్సవం బయ్యె. వెండియు:—

మ. సలి లాభ్యుక్షణ కంబు సంభవ రజో జంబాల పాండూభవ
జ్జలజ చ్ఛ త్కరపత్త్రి భావ భజనఁ సంధిల్లి శీతాంశు మం
డల మి ప్డస్తమి తార్ధ బింబ మగుచు న్నక్షత్ర శంఖ చ్ఛిదా
కలన చ్ఛేక సరోజ బాంధవ కరాగ్ర స్వైర నిష్పీడనఁ. 15

*చ. తటుకున నస్తమించెఁ బతిదైన్యము జూడఁగ నోఁతి తారకా
పటలమునుం ద్రియామయును; బాపురె! యింతుల వాఁడిపంత
ములఁ;
గటకట! త ద్వియోగమునఁ గ్రాఁగి నశింపఁగ నిష్ఠురాత్మఁ దై.
పటికమొకో విధుండుఁ; నడుపట్టు కలంకము నల్ల గారయోఁ; 16

ఉ. నిద్దుర మేలుకొమ్మ రజనీకరవంశవతంసఁ; కుంకుమం
బద్దిన భంగి మింట నదె యామిని చెల్లెలి కాల్యసంధ్య దా
నుద్దియ సేయుచున్న యది; యుష్ణమయూఖ సుత ప్రసూతికిం
బ్రొద్దులు సొచ్చియున్నయవి పూర్వదిశా సరసీరుహాక్షికిఁ. 17

శా. వై దర్భీహృదయేశ! మేలుకొని నిర్వర్తింపు సంధ్యా నవ
ప్రాదుర్భావ విధేయముఁ విధి కలాపంబుఁ; ముహూర్తంబులో
నాదిత్యం డిటఁ దోడుసూపుఁ బటు రంహఁ; పిష్టపిష్టికృత
ష్మా దిగ్వ్యోమ మహాతమోఘ్నము నమోఘంబుఁ మయూఖౌ
ఘముఁ. 18

శా. ప్రాతఃకాలము వాయసంబు 'పణినాపత్యోక్త శాస్త్రింబులోఁ
దాతజ్ స్థానులు చెప్పుఁ దెప్పి' యను చందం బొప్పుఁ గా కౌ
యనం.

జాతుర్యం బలరార నుత్తరము విస్పష్టంబుగాఁ గోకిల
వ్రాతం బిచ్చెఁ దుహీ తుహీ యని గృహారామ ప్రదేశంబులఁ.

ఉ. వారక రాత్రి యెల్లఁ బ్రియ వల్లభుఁ డైన శశాంకుఁ గూడి యి
చ్ఛా రతికేళి జాగరము సల్పిన ఖిన్నత నొక్కొ దీర్ఘికా

---

* ఒక వ్రాఁతప్రతిలో దీనికి వద్యాంతరము:—

ఉ. చుక్కల వెయ్యపుం దగవు సూచిన, యామిని కూర్మి చినఁ,
జక్కన వాథు దీవతకుఁ జాలక మున్కొడ నస్తమించె న
మ్మక్క! శిలావిశేషము గదా శశి యాశ్మన నీల రేఖ గా
దొక్కొ కళంక? మెట్లవిన నోర్చెఁ దదీయ వియోగదుఃఖముఁ.

కైరవ రాజి యిప్డు నిజ గర్భ నివిష్ట మద ద్విరేఫ యుం
కార మిషంబునం దఱుచుగా గుఱు వెట్టుచు నిద్ర వోయెడిఁ. 20

వ. అని యివ్విధంబునం బ్రభాతకాల వర్ణనంబు సేయు వైతాళికుల నాదరించి— 21

మహాప్రగ్ధర

బిలవ ద్దారిద్ర్య ముద్రా ప్రకుపిత కమలా పాట లాపాంగ రోచిఃకలికా సందేహ దాన క్షీమ కమల మణీ గ్రామ జాగ్ర న్మయూ ఖోజ్జ్వల ఋద్ధ స్వర్ణభూషా సముదయ ముదయ త్సాన్వంత సంప్రీతి నా సూ
తులకుం బుత్తెంచె భూనాథు సతి యుడిగపుం దోయజాతాక్షిచేతఁ. 23

వ. అప్పుడు— 23

వటుఁడు ప్రాతస్స్నాన సంధ్యాదులఁ దీర్చుట

తే. తనకు నెద్దానిఁ గన్యా ప్రదాన వేళ
యౌతకంబున నిచ్చె నెయ్యంపు మామ,
యట్టి యీశ్వర వర దత్త మైన రథముఁ
గామ గమనంబుఁ దఱఁచె నక్షీణమ నృపతి. 24

క. మదిఁ దలఁచినంత మాత్రన
యుదయించు సహస్రరశ్మి కుపమానం బై
మదన క్రీడా సౌధము
తుదనిలువున నిలిచె రథము తోయదవీథిఁ. 25

తే. కనక కింకిణికా జాలకములు మెఱయ
గగన తరు పుష్ప మగు పుష్పకంబు వోలె
నెచటనుండియొ యేతెంచి యెదుట నున్న
పసిఁడి తే రెక్కొ వసుమతీ పాల సుతుఁడు. 26

కా. వా తాహార విరోధి నెక్కొ చను విష్వక్సేనుఁడుంబోలె ని
ర్ధౌ తాసి ద్యుతి మేచకం బగు విమ ద్భాగంబునఁ భాస్కర

ద్యోత స్ఫీత విమాన మెక్కి మదిలో నుత్సాహ మేపారఁగాఁ
బ్రాత స్స్నానము సేయఁ బోయె ధరణీ పాలుండు మిన్నేటికిఁ.

వ. ఏఁగి యట మహోనట జటాటవీ వాటి నవతరించి: నభోవీథీ మేథీ భూతంబగు ధ్రువ మండలం బొరపికొనుచు, శింశుమా రాకారం బునం దారకామూర్తి యై పవ్వళించిన పాంచజన్య ధరుని చరణ పల్లవంబుఁ బ్రక్షిళించుచు, సో మార్క్ మయ మహాసోపానం బులం బ్రవహించి, పరివహ పవన ధుంపా సంపాతంబులం దూఁగియాఁడు కరుళ్ల చప్పుళ్లు దిక్పుటంబుల నాస్ఫోటింపం, ద్రివిష్టప లలాటికా తిలకంబును, నరక పుర గోపుర ద్వార దంతార్గళయును, నారాయణ చరణారవింద మకరంద బిందు నిష్యందంబునుఁ బుండరీక భవకమండలు తీర్థ ధారయు నైన యమ్మహా నది డాసి, విమానంబు డిగ్గి, జలావగాహ నాయాత జంభారాతి కుంభి కుంభ స్థలీ సాంద్ర సిందూర పరాగ సంధ్యాయమాన సలిలంబును, నప్సరః కుచతటీ పటీర చర్చా మచర్చికా సురభి ళంబును, బ్రతీర పారిజాత కుసుమ ధూళి పాళి పిళంగిత సైక తంబును, జింతామణీ శిలాసంఘాత సంఘట్టన సముచ్చల జ్జ్వల శీక రాసార చ్ఛటా స్ఫోటిత గగన భాగంబును, గన త్కనక పులిన వేదికా మధ్యాసీన కామధు గ్ధే నూధస్య ధారా ధోరణీ ప్రవాహ బ్యంహి తోర్మియు నగు నొక్కరేవున డిగ్గి: తత్ప్రదేశంబున. 28

సీ. అత్యంత నియతిఁ బంచాగంబు పఠియించె.
నఘమర్షణ స్నాన మాచరించె.
దైవత ఋషి పిత్ర తర్పణం బొనరించె.
సంధ్య నారాధించె. సవితఁ గొలిచె.
గాంగేయ వాలుకా లింగమూర్తిని నిల్పి
కాంచనాబ్జములఁ బూజించె శివునిఁ,
పారిజాతక లతా పల్లి వాగ్రంబులు
చిదిమి యొయ్యన మేపెఁ ద్రిదశ గవికిఁ,

తే. గేలుదో యెత్తి యొదలఁ గీలుకొలిపి
గగన మునిరాజు లైన చుక్కలకు మ్రొక్కి,
దివ్యరథ మెక్కి వేగ నేతెంచె మరలి
యధిపుఁ డటు సురనదీ దీర్థయాత్ర సలిపి. 29

తే. హృద్య సౌధాద్రి కుట్టి మానేక రూప
ధాతు కాధిత్యకా తటాంతరము సేరె
ధరణినాథ పురంద రాధ్యాసితంబు
రత్న దివ్య విమాన ధారాధరంబు. 30

తే. దివస ముఖ కార్య జాతంబుఁ దీర్చి వచ్చు
పతి నెదుర్కొనే భక్తిసంభ్రమ మెలర్పఁ
జెలువ, ప్రత్యగ్దిశా సింధు సలిల వీచి
తూర్పు దెస వచ్చు నిందుచందురునిఁ బోలె. 31

నల దమయంతుల సరస సల్లాపములు

వ. తరణి ఖర కిరణ కందళిత మందాకినీ కన కారవిందంబునకు
విం దై నిజ సందర్శ నానంద మంద స్మిత సుందరం బగు
నయ్యిందువదన వదనంబు మదనరాగంబు సంపాదింప సర్వ
సర్వంసహా నిలింప సార్వభౌముండు— 32

ఉ. మానస సంప్రమోదము సమగ్రముగా సుర లోక వాహినీ
స్నాన విధి ప్రవృత్తి వచనంబునఁ జెప్పక చెప్పినట్లు, స
మ్మానననఁ ద న్నెదుర్కొనిన మానవతీ జనతా లలామకుం
గానుక యిచ్చెఁ దావి వెలి గాని కన తక్కన కారవిందమున్. 33

క. పురుషోత్తమ లాలిత య
త్తరుణీమణి మిగుల నొప్పెఁ దత్సమయమున
సురసింధు హేమ కమలముఁ
గరకమలంబున ధరించి కమలయుఁ బోలెన్. 34

తే. రాజముఖికి న య్యేక వరాటకంబు
లలిత సమ్మానమున నేక లక్ష మయ్యె:
రాజకృపఁ గన్న యొక్క- వరాటకంబు
నేక లక్షం బగును; సంశయింప నేల? 35

వ. అనంతరంబ విధివిశేషంబు సమాప్తింపం గోరి చకోరలోచనం
గడకంట నీక్షించుచు నిషధాధ్యక్షుం డగ్నిహోత్రగృహంబునకుం
జని. 36

తే. తన కనిష్టంబు లగు కలి ద్వాపరముల
కేఁబు సూపియుఁ బోలె ధాత్రీశ్వరుండు
నిత్య సత్త్రీత బుత్వి క్ప్రీజీత యైన
త్రేత సేవించె విజిత మిత్త్రీతరుండు 37

తే. విభుఁడు ప్రాహ్ణీతవ క్రియా విధి కలాప
మీ విధంబునఁ దీర్చి సద్భావ మొప్ప
భామినీ భావ జిజ్ఞాసఁ బాదపద్మ
యుగము నిశ్శబ్దముగ మెట్టు చొయ్య వచ్చె. 38

ఉ. మిన్నక చేర వచ్చి యొక మేలపు మైవడిఁ బువ్వుఁబోఁడి క్రా
ల్గన్నులు మూసెఁ బాణి కమలంబుల భూపతి. నవ్వుచున్న యా
సన్న సభీజనంబుఁ గనుసన్న నదల్చుచు, న వ్యధూటి క్రా
ల్గన్నులఁ జేరలం గొలుచు కై వడిఁ గన్నుల నవ్వు దేఱఁగాఁ. 39

తే. ఒక్క పూఁబోఁడి భ్రూసంజ్ఞ నొయ్యఁ బిలిచి
యాత్మ హస్తాధికార మ య్యబ్జవదన
హస్తముల కిచ్చి యెఱుఁగనియట్ల తాను
వసుమతీశుండు నగె నవ్వె వచ్చినట్లు. 40

తే. జ్ఞాత హస్తాంబుజాంతర స్పర్శ యగుటఁ
గైతవంబు నెపంబుగాఁ గమలనయన
మానసంబున మాన సంపద వహించె,
నాననంబున ధరియించె మౌనముద్ర. 41

చ. కుటిల కటాక్ష వీక్షణముఁ గోమల నూత్న కపోల రాగముం
జటుల సమంచిత భ్రుకుటి సంవళనంబునుఁ జూచు వేడుకఁ
జిటపొట రేఁచె రాజు సరసీరుహనేత్రకుఁ: గామకేళికిఁ
గటుకులు గాని మానముల గావె ప్రదీపన సిద్ధి హేతువుల్. 42

వ. అప్పుడు నృపతి సా మోపాయంబునం బ్రణయ మానం బపన
యింపం దలంచి యి ట్లనియె: 43

ఉ. దాస్యము నిన్న రే కుసుమధన్వఁ దొకండును సాక్షిగా సరో
జాస్య వహించినాఁడ: విను; మప్పుడ మ్రొక్కఁట లేదు, నీకు వి
శ్వాస్యుఁడఁ గాన: మ్రొక్కఁ గొను స్వస్తటినీ సలి లాభిషేక సా
రస్య పవిత్ర మస్తకము వ్రాల్చెద పీ పద యుగ్మకంబు పై. 44

తే. కుటిల మగు నీ కటాక్షంబు గువలయాక్షీ!
యించుకించుక నామీఁద నెట్టఁబాతీ
నిగిడి మరలిన భావంబు నిజము దెలిసె
శ్రవణ కూప నిపా తైక శంకఁ జూవె. 45

క. లేయొండ వేఁడి యయ్యెం
దోయజ షండమున కింపు దొలఁకించుక్రియఁ
నీ యలుక పరుస నయ్యెను
నా యెడఁదకు వేడ్క సేయు నళినదళాక్షీ! 46

తే. చివురుఁ గెమ్మోవి చిఱుగాటు నెవము గాఁగఁ
దామరసనేత్ర! కోపింపఁ దగదు మమ్ము:
ఫల ర సాస్వాద మొనరించు చిలుకమీఁద
బింబవల్లీ మతల్లి కోపించు నెట్లు? 47

తే. ఉవిద, నీమాట విన నొల్ల మూరకుండు:
కా దనక వింటి మే, నేమి కారణంబొ?
రాజ కీరంబు మము నిష్ఠురంబు లాడుఁ,
బ్రతిపదంబును బిరుసగాఁ బలుకు వీణ, 48

వ. అని వెండియు రసావేశంబున. 49

తే. చూడ వేటికి నిడు వాలు సోగ మీల
సూడు పట్టంగఁ జాలెడు చూపుఁగొనలఁ
బలుకుపలుకున నమృతంబు చిలుకు చుండఁ
బలుక వేటికి చిలుకల కొలికికానఁ 50

శా. కోపం బింతయు నుజ్జగించి సుమనఃకోదండ నారాచ ధా
రా పాణింధమ మైన నీ ధవళ నేత్ర జ్యోత్స్న నై ఁ జల్లమేఁ
తాపం బారఁగ గొఁగిలించుకొనవేఁ తథ్యంబు నీ బంట నేఁ
యో పుంస్కోకిల వాణి యో శశిముఖీ యో పక్వ బింబాధరాఁ 51

మ. విసు వౌచున్నది కాలయాపనకు; నువ్విళ్లూరెడు భావముల్;
రస భంగం బగు మానరోష మతిదీర్ఘం బయ్యె నే; నింతటం
బ్రిస భాలింగన పూర్వకంబుగ మనోరాగంబు రెట్టింపఁగా
జీసి ధా త్వర్థ మనుగ్రహింపఁ గదవే నీరేజపత్త్రేక్షణా 52

వ. అని పలికి బలిమిన యాలింగనంబు సేసి తల్పంబునకుం దార్చి.

తే. పతి కళావతి యనుదానిఁ బద్మనయన
దమ సహోదరి గారాపు దాది కూఁతు
నంతికమునకు రప్పించి. యాదరించి.
నర్మసాక్షిఁ గావించి నగుచుఁ బలికె. 54

వ. కళావతీ. నీవు నొడికారపు మాట లాడం బ్రోడ వని విందుము;
నీ వెఱుంగని పాడిపంతంబులు లేవు; తగవు దప్పక చెప్పెదేని
గొన్నిమాట లడిగెదము; మాటలాడక విచారించి యుత్తరం
బిమ్ము. 55

తే అన్యపురుషునిఁ గలలోన నైనఁ దలఁప
దాత్మలో నంద్రు మీ విదర్భాత్మజాత;
యన్య పురుషుఁడు గాఁడె పుష్పాయుధుండు;
వనిత దన యాత్మలోన నె ట్లునిచె నతనిఁ 56

వ. అని యడిగిన నది యిట్లనియె: 57

తే. వనిత హృదయంబులో నున్నవాఁడ వీవు;
నీ ప్రతిచ్ఛాయ మదనుండు నృపవరేణ్య;
యట్లు గా కున్న, నశరీరుఁ డయిన యతఁడు
పుణ్య కుథ మూర్తి దేవరఁ బోలు చెట్లు? 58

వ. అనిన నృపాలుం డిట్లనియె: 59

తే. తోఁకచుక్కలఁ బోలు దృక్తోయజముల
వెలితి లే కుండ మీబోఁటి చెలులఁ జూచుఁ;
గాంత వీక్షింప దరగంటఁ గాని మమ్ము;
నేము నేసిన యపరాధ మేమి సెపుము? 60

క. భూపాల, మెఱుఁగుఁబోఁడుల
*చూపులకుఁ దాయు సీదుసొబ; గట్లగుటఁ,
మాపిన్నది యినువింతల
చూపుల నరగంట వెఱచుచు న్నినుఁ జూచుఁ. 61

క. కలకంఠి దనకు వలసినఁ
'గలికీ', యని నిన్నుఁ బిలుచుఁ గల మధురముగా;
'నల' యను రెండక్షరములు
పలుకఁగ నాలికకు నెంత భారంబౌ కదా? 62

తే. మగువ దేవర దివ్యనామము జపించు
నెమ్మనమ్మున నిత్య వ్రతమ్ము గాఁగ
నచ్చ ముక్తా ఫ లైకావళీ చ్ఛలమునఁ
జన్నుఁగవ నక్షిసూత్రంబు సంతరించి. 63

వ. అనిన నలుం డిట్లనియె: 64

---

* చూపుల కంట్రాయి

చ. మదగజరాజ కుంభముల మచ్చరికించు చురోజ కుంభముల్
గదిసి కలంత మేరయునుఁ గైకొని యున్నవి యెల్లవారికిఁ
విదితముగాఁగ; నిట్టి తటీ నీ చెలి దెందమునందు నేమియుం
గదలిక మాకు నుండ నవకాశము లేదు గదే కళావతీ. 65

తే. రమణీ హృదయంబునను మహారాజ వీవు
గరిమ విచ్చేసి యుండిన కారణమున
దీని వక్షోరుహంబు లాలోన నుండ
నెడము లేకున్న మరి కదా వెడలె వెలికిఁ 66

వ. అని కళావతి రాజు నుద్దేశించి, 67

ఉ. వంచన యింత లేక కర వాఁడి నఖంబుల నొక్కి నొక్కి నొ
ప్పించితి, రెండు సేతులనుఁ బెద్దయు లావున నొత్తి యొత్తి పీ
డించితి, విట్టి ఱా కటికి దెందము వానికి నీకుఁ గాక మా
చంచలనేత్ర యొప్పుల కుచంబులు పయ్యెదలోన డాఁగెడుఁ. 68

ఉ. మ్రుచ్చిలి గంధ వారణ సమూహము కుంభ విలాస సంపదల్
మ్రుచ్చిలి మించు పయ్యెదల లోపల డాఁగుచు నుండు నెప్డు మీ
నెచ్చెలికత్తె చన్నుఁగవ; నీవు విచారము సేయుమా మదిఁ;
మ్రుచ్చులఁ గిట్టి పట్టుదురు, నొంపుదు, రే మన వచ్చు రాజులఁ;

వ. అని పలికి రాజు 'కళావతీ, నీవు మామాటలకుం బ్రత్యుత్తరం
బులు పొసంగ నిచ్చితి; మే లనవచ్చు; నీ ప్రసంగం బిట్లుండెఁ;
నీ చెలికత్తియ నేఁడు మాతోడ నేల పలుకదుఁ; నీవు చెవిఁ జేరి
మంతనం బుండి తదభిప్రాయం బెఱింగి మాకుం జెప్పుమా;
మెచ్చుగల' దనినం బ్రసాదం బని, మదన రాజకార్య షాడ్గుణ్య
చక్రవర్తి నియగు నయ్యంతి దమయంతిం జేర వచ్చి యషడ
క్షీణ మంత్రరహస్యంబున. 70

మ. వరివస్యా నియమం బఖండితముగా వాత్స్యాయనీ యాదిక
స్మర శాస్త్రింబులు వింటి నా ముఖమునఁ; జూణండు నీభర్త; నే

ర్పరి వై చిత్తము కీ లెఱింగి సురత ప్రాగల్భ్యముల్ సూపితే
సరసీజాననఁ యన్న. నుగ్మలి వయస్యఁ ప్రేసెఁ గెందామరఁ.

వ. ప్రేసి, యసూయాకుటిలం బగు కటాక్షవీక్షణంబునం దర్జించె. నిట్లు నిర్భర్త్సింపఁబడి వైదర్భిం జూచి రిత్త యలుక దెచ్చుకొని 'యుపదేశగురువనగు నాకు రతిరహస్యవార్త నెప్పవై తి. ధూర్తవై నీవు నెప్పకుందుగా కేమిఁ నానేర్పున నీమగనిచేతన చెప్పించెద: నిదెచూడు.' మని మఱియుం గొంత తడవు మంతనం బున్న యది యై భుద్ధాంతచారిణీ మహీకాంతునితో నిట్లనియె. 72

తే. అధిప. వైదర్భి దర్పాంకు రాగ్ర బుద్ధి:
మన తలంపులఁ బోల దీ మగువ తలఁపు:
బాల యనుచున్నవార మి ప్పద్మనయన:
నిట్టి ప్రౌఢియుఁ గలదె యేయింతులకును? 73

వ. 'ప్రణయ కోపంబులు రతి దీప నౌషధంబులు: పొలయలుక లేక మగవారికి మగువలు ప్రాఁతులుగారు: దీర్ఘం బయ్యెనేని యవియే ప్రేమ భంగ కారణంబులు: గావునం గోపం బింతమాత్రంబ చాలు:' నని పలికి దేవర మాఱుగాఁ బాద ప్రణామంబు సేయం బోయి లీలా కమలంబున మొత్తు వడితిఁ: బడుదుఁగా కేమిఁ: యమ్మత్తకాశిని చిత్తం బెఱింగి వచ్చితి: నవధరింపుము: 74

ఉ. తా మది నమ్మకున్నది విదర్భనరేంద్రతనూజ నిన్ను. సు
త్రాముఁడ వంచు: నీ యరమరంబునఁ బో మన సీదు నీకు: సు
త్రాముఁడు గాని వానికిఁ బ్రతాపమునం జదలేటి పైఁడి కెం
దామర పువ్వుఁ దే వశమె ధాత్రికి మాటలు వేయు నేటికిఁ? 75

క. దంభోళి భాగ్యరేఖా
దంభంబునఁ బ్రస్ఫుటముగ ధరియించెదు హ
స్తాంభోజంబున దేవర:
జంభారివె యగుట కేల సందేహింపఁ? 76

తే. లోకపాలుఁడ, వస్వల్ప లోచనుఁడవు,
వజ్రపాణివి, దేవతా వల్లభుఁడవు;
ఇన్నిలాంఛనములు గూడ నింద్రుఁ డవుదు;
నైషధుండ వగుటకుఁ జిహ్నంబు సెపుమ! 77

వ. మహేంద్రుం డింద్రజాల మాయా విదుండు, స్వయంవర సమయంబునం దెట్లట్ల నలరూపధారియై వచ్చెనో యని శంకించుచున్నయది, మందాకినీ కాంచన కమల దానంబు సుమీ యీ సందేహంబునకు నిదానంబు. 78

ఉ. రోయఁ దొకించు కేనియు మరుత్పతి యన్యకళత్ర దూష ణా
న్యాయము సేయ మన్మథమదాంధత; నాక్రమభూమిఁ గొక్కఱో
కోయని కూయఁడే యతఁడు గుక్కుటమై నడిరేయి గౌతమ
ప్రేయసిఁ దొందఁ గోరి తనపెద్దతనంబు జలంబు పాలుగా. 79

వ. వీవు తత్త్వ నైషధుండ వైతేని యనన్యసాక్షికంబు లగు శయ్యా రహస్యంబు లుగ్గడించి, యి ప్పంకజాక్షి శంకా కలంకం బపనయింపు. మనుడు; మంద స్మితసుందరవదనారవిందుండై యయ్యిందుముఖి నుద్దేశించి పురందరుండను సందేహంబు దీందు పడు నట్లుగా మహీపురందరుం డిట్లనియె. 80

తే. మఱచితే నెమ్మనంబులో మెఱుఁగుఁబోఁడి,
ప్రథమ రతికేళి నతిపరిశ్రాంతిఁ బొంది
కూడ రెండవరతికి నూల్కొనని నిన్ను
గ్రీష్మయామిని యని యేను గేలి గొంటి. 81

తే. నీవు మృదుశయ్యఁ గపటంపు నిద్రవోవ
నెలఁత, కే ల్దమ్మి యిడితి వీ నిమ్ననాభిఁ
నప్పు డచ్చోటఁ బులకంబు లంకురింప,
నంబురుహ నాభి వైన చందంబుఁ దలఁపు. 82

ఉ. కామిని, ఘర్మ బిందువులు గస్తురి బొట్టునఁ దోఁగి రేఖ లై
కోమల గండ పాళికల కోణములన్ దిగజాఱి నంచల

శ్యామల మైన యాత్మవదనాబ్జముఁ జూతుగదే మదీయ చిం
తామణీ దామ దర్పణమున న్నెఱిఁ దత్సమ యోచితంబుగాఁ.83

తే. తరుణీ యెఱుఁగవె పీటికా దానవేళ
గురు జన ప్రాంతమునయందు గూఢవృత్తి
నాగవల్లీదళంబు నెన్నడుమఁ జీటి.
మడిచి యందిచ్చినపుడు గో రిదుఁ గేల. 84

ఉ. మానిని భోజ నావసర మధ్యమునం గొనియాడ గోస్తనిం.
బేనియ సంస్తుతింప, వినుతింపను మీఁగడ, ఖండశర్కరా
పానక ముగ్గడింపఁ, బ్రతిపక్ష చ టూక్తి నిసర్గ రోష ర
క్తానన మైన నీ యధర మల్గునొ యంచు మదిం దలంకుచుఁ.

తే. ఆననం బాదిగా నాభి యవధి గాఁగఁ,
బ్రేమ భవ దంగకములు చుంబించునపుడు
చరమ చుంబనవేళ నోసరసిజాక్షి,
యేను జెక్కిలి గిలిగింత లిడుటఁ దలఁతేఁ

మ. అని సంకల్పిత వైక సాక్షు లగు శ య్యానేక సంభోగ చి
హ్నానలఁ భూపతి ప్రత్యభిజ్ఞకొఱకై యందంద వాక్రుక్కవ్వ.
వ్వనితా రత్నము వాలుఁగన్నులఁ బతి న్వారించుచు, న్మ్మాసె
య్యన ధాత్రేయి శ్రుతి ద్వయంబు నిజ హస్తాం భోజ యుగ్మ్మ
బునఁ. 87

వ. ఇట్లు లజ్జావశంబునం దన వీనులు మూసిన, 88

తే. అధిపఃతాటంక చక్ర ధా రాంచలములు
వాఁడు, లతికోమలములు పూఁబోఁడి చేతుఃలొయ్య నేతెంచి శ్రుతిరోధ ముడుప నీకు
నర్హ: మాయాస మైనను నయ్యెఁ గాని. 89

వ. అనిన విని, 'నీవు మాన్యురాలవు, నీ మాట యతిక్రమింప
వచ్చునే' యనుచు న మ్మచ్చెకంటిం గ్రుచ్చి కౌఁగిలించుకొని

శయ్యాతలంబునకుం దెచ్చి ముచ్చట వోవం జెక్కుటద్దంబులు
ముద్దు వెట్టుకొనియె న య్యవ సరంబున సమీప కక్ష్యాంతరంబున
నుండి వైతాళిక పురంధ్రి యుచ్చైస్స్వరంబున. 90

వైతాళిక పురంధ్రిసేయు మాధ్యాహ్నిక ప్రశస్తి

సీ. అవధారు దేవ, మధ్యాహ్న సంధ్యా వేళ
దిన యౌవనంబు దోతెంచె నిపుడు;
అతితీవ్ర తాప త ప్తాంగి యై మేదిని
భవ దాప్లవన వాఃపిపాసు వయ్యె;
మార్తాండ మండలీ మధ్య భాగంబున
సీ దెందమున(బోలె నిలిచె శివు(డు;
ష్ణ్మరీతీపం బైన సీప్రతాపంబుతో
హెచ్చు కుం దాడె వీరెంద వే(డి;

తే. నీల సీలంబు లైస్స నీ నిడుద నెఱుల
యందు(బ్రవహించు చమల గం గాంబు ధార(
దల(చు(గాక కళిందజా సలిల వేణి
తరళతర వీచికా పూర్వ పరిచయంబు. 91

వ. అని వైతాళిక పురంధ్రి పలికిన. 92

త. ధరణీనాథుండు గేళి సౌధంబు డిగ్గి
జలకమింటికి నేతెంచె సమ్మదమున;
నవసరము వేచియున్న నానావనిపులు
దవ్వుదవ్వుల నిలిచి వందన మొనర్ప. 93

తే. అంగుళిక్షేప లోచనాపాంగ భంగి
విభ్రమ భ్రూ తరంగ సంవేల్లనముల
నాదరంబు ప్రసాదించి యవ్విభుండు.
సకల నృపతుల నిజనివాసముల కనిచె. 94

వ. అనిచి మజ్జనశాల కరిగి. 95

తే. కలపములతోడి నవ యష్టికర్దమమున
నలుఁగు వెట్టించికొని రాజనందనుండు
మహిత మృగనాభి పంకంబు మోఁ దాల్చి
జలజలోచన లార్పంగ జలక మాడె. 96

చ. మహిపతి భామినీ కర సమంచిత కాంచన కుంభ తీర్థ వా
ర్ల్లహరులు మూర్ధ భాగమున వ్రాలఁగ నొప్పె విలోచ నోత్సవా
వహ మహనీయ మూ ర్తి యయి. వారిజలోచన పాదతీర్థ వా
ర్ల్లహరులు మూర్ధభాగమున వ్రాలఁగ నొప్పు హిమాద్రి కైవడిఁ.

క. వ్యామగ్రాహ్య స్తను లగు
భామలు మును జలక మార్పఁ. బదపడి నిషధ
స్వామికిఁ దీర్థం బార్చిరి
భూమీ విర్జరులు మంత్ర పూ తాంబువులన్. 98

ఉ. అంతర కల్ప్యమాన చులు కాచమనంబుగ నైషధ క్షిమా
కాంతుఁడు తీర్థ మాడె మధు కైటభ వైరి పదాంబు జోద రో
ద్యాంత మధూళి యైన భువారి మహీదివిజు ల్వి నిర్మల
స్వాంతులు చేరువ న్నిలిచి వారుణ సూ క్తము లుచ్చ రింపఁగన్.

తే. కమల కింజల్క రేణు సంకాశ మైన
గౌర మృత్సాన్నద్రవం బింగకములఁ బూసి
తీర్థమాడె మహారాజు త్రిదశసింధు
పుణ్య జలముల సంకల్పపూర్వకముగ. 100

క. గర్భ ధృత హరిత కోమల
దర్భం బై యొప్పె ధరణీధవు హ స్తము వై
దర్భీ కుచ యుగ విరహ హ
వి ర్భు గ్భూ మాంకు రాభి వృతమును బోలెన్. 101

తే. మృదులంతర గౌర మృద్విందు వదనచంద్ర
చికుర శేషాంబు మౌ క్తిక ప్రకర దశన

గురు పయఃకుంభ పృథుల వక్షోజ కుంభ
పతి భజించె గంగా జలాప్లవన లక్ష్మి. 102

సీ. సీమంత మేర్పడఁ జికుర భారమున సు
శ్లిష్ట బంధంబుగ శిఖ యమర్చి,
గన్నేరుఁ బూచాయఁ గనుపట్టు జిలుఁగైన
సలిలకాషాయవస్త్రంబుఁ గట్టి
చంద్రాతపముతోడ సరియైన వెలిపట్టుఁ
బుట్ట ముత్తర వాసముగ ధరించి,
ప్రక్షాళితములైన పదియాఱు వన్నియ
కనకంపుగొడుగుఁబాగాలు దొడిగి,

తే. శైవుఁ డగు బ్రాహ్మణ బ్రహ్మచారి యచ్చ
హస్త మవలంబనంబుగ నల్ల నడిచి
నియత మౌన వ్రతంబుతో నృపతి సొచ్చె
శాంత చిత్తుఁడై దేవ పూజాగృహంబు. 103

నలుని శివారాధనము

సీ. అభిన వాజ్య సమేధి తాఖండ దీపంబుఁ
బుష్ప మండపికా విభూషితంబు
ననవద్య బహా నివేద్య సమన్వితంబును
వివిధ చిత్ర సువ స్త్రి విలసితంబు
నఖిల తీర్థాంబు పూర్ణార్ఘ్యపాత్రంబును
గల ధౌత రత్నోపకరణచితము
శశికాంత కుట్టిమ క్ష్మా కుట్టమితమును
జందన ప్రక్ష్మాళిత యుతంబు,

తే. నయాన యద్దేవ పూజా గృహంబునందు,
భద్ర పీఠాసన స్థుఁడై పరమ నియతి
నాగమో క్త ప్రకారంబు ననుసరించి,
శంభు లింగంబుఁ బూజించె జనవిభుండు. 104

తే. పసిఁది ధత్తూర పుష్పంబు ఫాలనయను
పానవట్టంబు పైఁ బెట్టఁ బార్థివుండు,
విశ్వపతి యాత్మసంగ్రామ విజయ లబ్ధ
మదన కాహళముగ దాని మదిఁ దలంచె. 105

క. అమృతాంశు మౌళి మౌళిం
గమలభవ కపాల మాలికకు సదృశముగా
విమ లారవింద కోరక
సముదయ మాల్యంబు నిషధ జనపతి చుట్టెఁ. 106

సీ. ఖట్వాంగపాణిఁ జెంగల్వపుష్పంబుల,
ఫాల లోచను బిల్వపల్లవముల,
నాగేంద్ర కేయూరు నాగకేసరముల,
బాలేందు కోటిరుఁ బాటలములఁ,
గుసుమ కోదండారిఁ గుండ వర్ధనములఁ,
గాంచ నాచల చాపుఁ గాంచనముల,
నంబికా హృదయేశు నసి తాంబుజంబుల,
దక్షాధ్వర ధ్వంసి దమనకములఁ,

తే. బొండు మల్లియ విరిదండ ఖండపరశు,
నఖిల పుర సార్వభౌము దూర్వాంకురముల,
బింబ శీపత్సలాంఛన ప్రాణబంధు,
శివునిఁ జేమంతిబంతిఁ బూజించె నలుఁడు. 107

ఉ. దగ్గఱ మేదినీ పరిభృద్ర ప్రవరుండు సువర్ణపాత్రలఁ
బుగ్గన దివ్య సౌరభ విభూతి యెలర్పఁగ సాత్కరించెఁ బెం
పగ్గల మైన భక్తి మహిషాక్షి రజ స్ప్రసరేణు సమ్మిళ
ద్ధుగ్గులు ధూప ధూమములు గోమల తారకరాజ మౌళికిఁ. 108

తే. సరస ధూపార్థ మై కామశరములందుఁ
బురములందును బొగ సూపె భూవరుండు

మదనసంహారుఁడునుఁ బురమర్దనుండు
నయిన దేవర కామోద మావహిల్ల. 109

పీ. పద్మాసనస్థుఁ డై భావించె మానస
కమలకర్ణికయందుఁ గాలకంఠుఁ,
బంచాస్యమ్రోల జపించెఁ బంచబ్రహ్మ
పంచాక్షరంబులఁ బరమనియతి,
భక్ష్య భోజ్యాదిక బహు పదార్థంబుల
నసమాప్తినకు నుపహార మిచ్చె,
రాజ దే వోపచార ప్రకారంబుల
నతిభక్తిఁ గొలిచె రాజార్ధమౌళి.

తే. మంత్రపుష్పంబుఁ బెట్టె మన్మథవిరోధి
మూర్ధ భాగంబునందు సమ్మోద మెసఁగ,
నవని సంస్పృష్ట సకలాంగుఁ డగుచు మ్రొక్కె-
నిఖల లోకైక భర్తకు నిషధరాజు. 110

నలుఁడు శ్రీహరిని బూజించుట

వ. అనంతరంబ పరమపురుషునిం బురుషోత్తము నారాధింప నద్దేవుని
సన్నిధికి వచ్చి. 111

పీ. కీలుఁగొప్పునఁ బై ఁది గేదంగి రేకులు
గొనలు గానంగ రాఁ గుదురుపఱిచి,
కర్ణపాళంబులఁ గలధౌతమయ పాండు
పుండరీకవతంసములు ధరించి,
బాహా మధ్యంబునఁ బవడంపుఁ జివుళులఁ
బచ్చలఁదోమాలె యచ్చుపఱిచి,
చరణ పీఠంబుల గరుడాంక మణి ఖండ
తులసీ దళంబులు నెలవుకొలిపి,

తే. పురుషసూక్త నిపాఠంబు పఠిచయించి,
పావ నాష్టాక్షరీ మంత్ర వఠనఁ దగిలి,

పాంచరా త్రోదిత క్రియా పథమునందు
నలిననాభు సమారాధనంబు సేసె. 112

చ. గురుతర కౌస్తు భాఖ్య మణి కుట్టిమ మైన రథాంగపాణి పే
రురమునఁ బూన్చె నొక్క- యపి తోత్పలమాలిక షట్పదావళీ
గరు దని లావతారమునఁ గంపము నొందెడు రేకు లిందిరా
తరళ కటాక్ష వీక్షణ విధా వికటాయిత మభ్యసింపఁగా. 113

క. అలనాఁటి కాళియోరగ
వలనంబులు దలఁప కున్నె వనమాలి మది
న్నల ద త్త వికచ విచికిల
కలికా డుండుభ కదంబ ఘటితాంగకుఁ డై. 114

క. నరనాథ సమర్పిత మగు
విరవాదుల దండ యెప్పె వెన్నుని పాదాం
బురుహంబున నంగుటమున
నురలిన యాకాశగంగ కుపమానం బై. 115

భగవన్నుతి

వ. ఇవ్విధంబున నిషధవేశాధ్యక్షుండు పుండరీకాక్షు నర్చించి ప్రణా
మంబు సేసి యప్పరమపురుషు ని ట్లని స్తుతియించె: 116

సీ. జయ భూ ర్భువ స్స్వ స్త్రిజగ దేకనాయక.
జయ సర్వ దేవతా సార్వభౌమ.
జయ పూర్వ గీర్వాణ సంహార కారణ.
జయ కుక్షి నిహిత విశ్వ ప్రపంచ.
జయ జహ్నా కన్యకా జనక పాదాంభోజ.
జయ కోమ లాంబుద శ్యామ లాంగ.
జయ వై జయంతికా స్రక్పరిభాలంకార.
జయ పుండరీక విశాల నయన.

తే. జయ శతక్రతు ముఖ మరు చ్చక్రవాళ
కనక కోటీర చారు సంఘటిత నూత్న
రత్న నీరాజన క్రియా రాజమాన
చరణ పీఠాంతి కోద్దేశ జయ రమేశ! 117

క. భవదీయము లగు మహిమము
లవాఙ్మనస గోచరంబు లంభోరుహసం
భవ భవుల కనిన శక్యం
బవునే మాబోఁటివారి కమ్యత, పొగడఁగా! 118

శా. ఓ దామోదర! యిందిరా యువతి విద్యు ల్లేఖతో, నూత్న పిం
ఛా దామ త్రిదశేంద్ర కార్ముకముతో, సమ్య క్కృపా వృష్టితో,
నీ దేహం బను మేచకాంబుదము మన్నేత్ర ద్వయీ చాతకా
హ్లాదంబుం బొనరించుఁగాత భవ తాపాటోపముం బాపుచున్. 119

దశావతార స్తుతి

తే. కపటమత్స్యంబి వైనీవు గదలి నడుమఁ
బుచ్చ మల్లార్ప నెగసిన భూరిజలము
మింటఁ గడుఁ దెల్ల నై పాఱుచుంటఁ జూచి
యభ్రనది యంచు వర్ణించె నఖిలజగము. 120

క. గత భువనసర్గ సముదయ
ధృత భూవల యాంక సదృశ దృఢచరమతనూ
విలతబహుచక్రచిహ్నముఁ
బతగధ్వజ, కపటకచ్ఛపము నినుఁగొలుతున్. 121

తే. చించి వెడలిన తనురుహ శ్రేణిచేతఁ
బద్మజాండంబు కడప పూబంతిఁ బోలఁ
బెరిఁగియున్నట్టి కిటి రూప ధరుని నిన్ను
ఖుర చతుష్టయ బిల చతుష్కరధిఁ గొలుతు. 122

మ. అతిగంభీర హిరణ్య దైత్య హృద యాహంకార కూ పోద రా
పతిత స్వర్గ రమా సువర్ణ కలశ ప్రత్యుద్ధృతి ప్రక్రి యా
యత పంచాంగుళ లోహయంత్ర మగు నీ హస్తంబు వర్ణింతు ను
ద్ధత కంత ధ్వని కుంతి తారి హృద యోత్కంఠా నృకంఠీరవా: 123

తే. 'భోగి సహవాస సంబంధములు భజింతు,
భువన ధార హస్తంబునఁ బోయు' మనుచు,
రెంట మాటల బలిఁ బ్రతారించినట్టి
దంభనామన, మా మనస్తాప ముడుపు. 124

మ. తతి నాక్రాంత సమస్త లోక, బలి దైత్య ధ్వంసి, యో దేవ: నీ
యఱికా లుద్ధతి రాహుమండలము బ్రహ్మాండంబుతో నొత్తినం,
గుఱిగుట్టుం చెడ సంది వి ట్టొఱలు న గ్గోరాహి నీయంఘ్రికిఁ
గిఱుఁ జెప్పైన విధంబు నామనములోఁ గీలించిన ట్లయ్యెడుఁ. 125

తే. తిరిగె నఁట జాంబవంతుండు దేవ, నీకు
దైత్య బంధన వేళఁ బ్రదక్షిణంబు:
దద్భ్రమీ చక్ర వలయంబు దంభ వటుక:
యుచిత బంధన రజ్జు వై యుండ కున్నె: 126

తే. క్షత్త్రిజాతికి నీచేయి కారణంబు,
దత్తయంబున కదియ నిదాన మయ్యెఁ:
గారణమునంద విలయంబు గార్యమునకు
ననుట యుచితంబు గాదె రామావతార: 127

సీ. తను సృజించిన విధాతకుఁ బూర్వ రాముండు
లీ లాభ్యసన హస్త లేఖనముగఁ,
దన విశ్వ భూషణత్వముతోడ ఖర దూష
ణ చ్ఛిదాకేళి యన్వయము నొందఁ,

దన్నుఁ జింతించు నధ్యాత్మ వేదులు రావ
ణానీక హృన్మోహ మాసపడఁగఁ.
దన ఖడ్గ ధారఁ ద్రెచ్చిన శంబుకుని కీర్తి
కడలి కంబు కదంబకంబు గెలువ.

తే. దివ్య నామ సహస్ర ప్రతినిధి యనఁగఁ
దారక బ్రహ్మ మనఁ దన పేరు మెఱయ,
నతిశయిల్లిన పీ స ప్తమావతార
మహరహంబును వర్ణింతు నాదిపురుషఁ 128

సీ. జనకాజ్ఞకును లోక జన వాదమునకుఁ గా
నుర్వీజ యగు లక్ష్మి నుజ్జగించి,
తజునిఁ బుత్త్రునిఁజేసి తట్టి నెయ్యముపొంచె
నజుని పౌత్త్రింద వై యవతరిలితి,
ధాత్రి విష్వక్సేకు సంతతి నుద్భవం బొంది
యాశ్రయించినవారి కమ్మృత మిత్తు,
వాలాయముగ విశ్రవసు కూర్మి కన్నెకు
విశ్రవ స్త్వము గూర్ప వేడ్కపడితి.

తే. పెద్ద కాలంబు వాసితి ప్రియవధూటి,
ననుజు నొకనాఁడు వాసి బేహంబు దొఱఁగి,
తెవ్వఁ డెఱుఁగును సీచంద మిట్టి దనఁగ,
రాజి తానేక గుణ భద్ర రామభద్రఁ 129

తే. కామ సమ్మోహిత క్రౌంచ ఘాతమునకు
పగచి నీ చాటుకవి చెంచు వానిఁ గినిపేఁ;
గామ మోహిత యగు నింతిఁ గస్తిపఱుప
ననుజుఁ బురికొల్పి: తిది నీకుఁ జనునె రామఁ 130

తే. నంద నోద్యాన వాటి కాంతరము సొచ్చి
వితరణ స్పర్ధఁ బోలె దైవత కుజంబుఁ

బెఱికి భువిమీఁదఁ బడ వైచి పేర్చినట్టి
విక్ర మాలంకరిష్ణు శ్రీవిష్ణుఁ గొలుతు. 131

తే. శైశవము నాఁడు కర్పరీ శకలపాళిఁ
దెచ్చి కాఁచింది తరఁగలఁ ద్రెవ్వ వైతు;
భావి బాణ భుజా దండ భంజనమున
కభ్యసన మయ్యె నీ కది యబ్జనాభ! 132

చ. వలపలి కన్ను నీకు రవి, వారిజలోచన, చందురుండు దా
పలి నయనంబు: కర్ణుఁడును బార్థుఁడుఁ దత్పితృయనందనుండుఁ ద
త్కులజుఁడు: వీ రొకం డొకనితోఁ గలహింప సహించి తెట్లొకో!
వలపలి లోచనాబ్జమును వామ దృగబ్జము వేఱె యచ్యుతా! 133

తే. అమరపతి సూను నిర్జించి తార్కుఁ గూడి
దైత్యమర్దన, రామావతార వేష!
నా మనఃక్లేశ ముడుగ నే యార్కు నఱఁచి
తమరపతిసూనుఁ గూడి కృష్ణావతార. 134

తే. దైత్య మర్దన, శ్రీవత్స ధారణంబు
పొసఁగు దేవర శ్రీవల్లభుండ వగుట;
దామరసనేత్ర, నీవు రాధాప్రియుండ;
వకట! రాధేయుఁ జంపించు టర్హ మగునె! 135

తే. కుముద బాంధవ, రేవతీ రమణ, భద్ర,
కామ పాల, శర న్మేఘ గౌర వర్ణ,
త్రిజగతీ లోచ నోత్సవ, దేవ నీకు
నందమై యుండు నీలాంబ రాకలనము. 136

క. బలరామ కృష్ణ సంజ్ఞలఁ
దెలుపు నలుపు నై న దివ్య తేజంబులతో
నిల మీఁద నవతరించిన
జలజాక్షుని నెఱులు శర్మసౌరభ మొసఁగున్. 137

తే. ఏక: యద్వ్యయవాది: త్రయీవిదూర:
యనవగీత చతుర్విధ ఖ్యాతి మార్గ:
పంచబాణారి: షడభిజ్ఞ: పరమపురుష:
బుద్ధ: సంప త్పరంపరా వృద్ధి నొసఁగు. 138

తే. బుద్ధ: సీగట్టి హృదయ సంపుటముఁ దాఁకి
కుంఠితము లయ్యె మరు నంపకోల లెల్ల:
మొద్దువోయి కదా యిప్డు మురవిరోధి.
యఱరు లెల్లను వర్తు లాస్యంబు లయ్యె. 139

తే. ముఖ్య చతురాననుఁడ వీవు ముని శరణ్య.
గౌణ చతురాననుం డల కమలభవుఁడు,
నీవు సర్వజ్ఞుఁడవు బుద్ధదేవ నిజము,
శంభు సర్వజ్ఞు డనుట లాక్షణిక వృత్తి. 140

తే. జ్ఞాన కర్మేంద్రి యోపాధి సంప్రభూత
దశ మహాకల్ప సీహార దశశతాంశు
దశమ దివ్యావతారు నత్యంత నియతిఁ
గల్కి దేవుని నినుఁ గొల్తుఁ గైటభారి: 141

క. విశ్వ వ్యాప్త యగో ని
త్యైశ్వర్య సమృద్ధి విష్ణుయనుఁ డను నామం
బీశ్వర కల్కిసమాహ్వాయ
నిశ్వస దర్థ మయి చెల్లు నీ జనకునకున్. 142

క. కురువీర పంక్తికంధర
హిరణ్యకశిపుల జయించి తీ వంబురు హో
దర మూఁడవతారంబుల
నర హరి లీలా విడంబన ప్రౌఢుఁడ వై. 143

తే. అర్జున చ్ఛేద మొనరించి తర్జ చక్ర
సన్నిభం బైన శిత పరశ్వథముచేత:

సర్వలోకేశ, సంపూర్ణ చక్ర ధార
బాణ భంజన మొనరింపఁ బిరువె నీకుఁ 144

తే. ప్రథమ పరమేష్ఠి నైన నీ ప్రకృతియందు
శేష ఫణి రాజ నైన నీ శిరసునందు
గపట బాలుండ వయిన నీ కడుపునందు,
విశ్వములు తెండు నని నాథ విందు శ్రుతుల. 145

క. సంసారి నికర మానస
సంస ద్భవ నావకర రజ శ్శోధని యో
కంసారి, నీ పదాబ్జ ని
నంసా పరిశుద్ధి బుద్ధి నైపుణిఁ దలపఁ. 146

తే. ధర్మ బీజ వియ న్నదీతాతపాదఁ
కామి తార్థ ప్రదా నైక కల్పవృక్షఁ
కామ జనకఁ చి దాత్మ ప్రకాశ రూపఁ
కమలనాభఁ చతుర్వర్గ గతివి నీవ. 147

తే. విశ్వరూప, భవ ద్భూరి విభవ మహిమ
యెంత వరింపఁ జాలు మా యీ మనంబు?
ప్రాత నైన చీర చెఱఁగున బిడుగువాఁడు
హేమ శైలంబు చిదిపి తా లెన్ని ముడుచుఁ 148

వ. అని యనేకప్రకారంబులం బ్రస్తుతించి నమస్కరించెఁ నివ్విధంబున దేవతార్చనం బొనర్చి, భోజన కార్యంబులు దీర్చి, విజిత నైజయంతం బగు భద్రాంత కేళీసౌధంబెక్కి, విహిత కులదేవతా భక్తియుం గృత భుక్తియు నగు దమయంతీ మహాదేవితోడం గూడె ననంతరంబ. 149

నంగీతాది గోష్ఠి

కా. ఆ రామా రమణుల్ రమాసతియు దైత్యారాతియుం బోలె శృం
గార క్రీడలఁ బ్రొద్దు పుచ్చిరి *రహిఁ గంధర్వకన్యా కథా

---

* వధూ గంధర్వ విద్యా

కీ రాలాప కలాప కోకిల కుహూ కేళీమయూ రాంగనా
చారీ మండల తాండ వారభటికా సంరంభ సంభావనన్.

151

వ. అంత—

సాయం సంధ్యా వర్ణనము

తే. గగన హరినీల శైల శృంగముననుండి
ధాల్లి పడెఁ బ్రొద్దు జేగుఱుఁ గల్లువోలెఁ;
ద న్నిపాత సముద్భూత ధాతు ధూళి
చందమునఁ దోఁచె దివ సావసాన సంధ్య. 152

ఉ. కోమల తామ్ర చూళికల క్రొవ్వెఱి సంజకుఁ బ్రోది వెట్టఁ, ని
స్సమ కఠోర కార రుతిఁ జెట్టుప లార్చుచు నట్టు లెత్తి, వి
శ్రామమ పోలెఁ గూసె విలస చ్చరహూచల కూటి పక్కణ
గ్రామటికా కుటీర శిఖరంబులఁ గుక్కుటి చక్రవాళముల్. 153

చ. తలఁ బ్రతిబింబి భాను మణిఁ దాల్చి, విహార వనాంతరంబునన్
మలఁగి మలంగి పెంజిలుము నాగువు భంగి నవీన సారణీ
సలిల భరంబు దోలుకొని చయ్యన వచ్చినఁ జూచి, భీతి వి
ట్టులియుచుఁ బోయె న త్తతి వియోగముఁ బొంది రథాంగదంపతుల్.

154

శా. రశ్మి గ్రాహి గరుత్మ దగ్రజ కర ద్వావిరామ భ్రమిం
గాశ్మీరాభ నవేష్టకా రుచిర రాగంబున్ సహస్రాంశు కా
ష్ఠాశ్మంబున్ గదియించె ధాత నవ సంధ్యా ఖడ్గము న్వేదనా
వేశ్మ స్వాంత రథాంగ దంపతి చమూ విచ్ఛేద లీ లార్థ మై. 155

తే. సలిలనిధి సార్వభౌమ కాష్ఠా పురంధ్రి
యోలగందంపుఁ బసు పాడి నొక్కా యనఁగఁ,
గమల కింజల్క రేణు సంకాశ మగుచు
నింగి నెఱ సంజ కెంజాయ నివ్వటిల్లె. 156

క. కుసుమం బద్దిన విధమునఁ,
బసుపున హత్తించినట్లు, బింగారమునం

బిన నిచ్చినగతి. సంధ్యా
వసరంబున నింగి యరుణ వర్ణం బయ్యెఁ. 157

నక్షత్ర వర్ణనము

క. అభినవ సంధ్యా తాండవ
రభస రయ చ్ఛిన్న హిమధరాధర కన్యా
ప్రభు హా రాస్థులథంగిఁ
నభస్థలిం దారకా గణంబులు వొడిచెఁ. 158

మ. చర మాళా నిక షోప లాంచలమునఁ సంధ్యా ప్రకా శోదయం
బొరఁ గావించి విరించిచేఁ గొనిన సూర్యుం డ న్నవార్వన్నె బం
గరపుం బూదియకై వియ ద్వివణి వేడ్కఁ గాలమ న్నచ్చు చె
చ్చెరఁ జిల్లించిన గవ్వ చొక మన మించెం దారకా చక్రముల్. 159

మ. నభ మెల్లం గలయంగ నిండఁ బొడిచె న్సంధ్యావశే షాదృ తా
రభటీ డంబర తాండవ భ్రమరి కారంభంబున న్మాంభవీ
ప్రభు పా దాహతి మీఁదికి న్నెగయుచుఁ బ్రహ్మాండ గోళంబుతో
నభిసంబద్ధము లయ్యెనో రజత శై లాళ్మంబు లన్న ట్టుడుల్. 160

సీ. చుక్కలో యివిఁ గావు, సురలోక వాహినీ
విమ లాంబు కణ కదంబములు గాని;
తారలో యివిఁ గావు, తారాప థాంభోధి
కమనీయ పులిన సంఘములు గాని;
యుడువులో యివిఁ గావు, మృదునంబరంబునఁ
దాపించినట్టి ముత్యాలు గాని;
రిక్కలో యివిఁ గావు, రే చామ తుఱుముపైఁ
జెరివిన మల్లె క్రొవ్వీరులు గాని;

తే. యనుచు లోకంబు సందేహ మందుచుండఁ
బొడిచె బ్రహ్మాండ పేటికా పుట కుటీర
చారు కర్పూర ఫాలికా సంచయములు
మెండుకొని యోలి నక్షత్ర మండలములు. 161

చ. హాట దురు లీల నిర్జరులు నచ్చరలేములు వేల్పుచేట నొ
క్కొట విహరింప, నందడికఁ గాక తొలంగి చరించు మీన క
ర్కట మకరంబు లొక్కొ, యనఁగా, గగనాగ్రమునందు మీన క
ర్కట మకరంబు లెంతయుఁ బ్రకాశము నొందె నిశా ప్రసంగతిన్.

మ. విపు లాకాశ నిపాత భీతి కలనా విన్యస్త దుర్వర్ణ కీ
ల పరి స్ఫూర్తి నిశా లతా కుసుమములో భాపిల్లె బ్రహ్మాండ మం
డప కాష్ఠామల కీట రంధ్ర రజముల్ నాకాపగా చక్రవా
క పురంధ్రీనయ నాభ్ర బిందువులు నక్షత్ర గ్రహ గ్రామముల్.163

అంధకార వర్ణనము

ఉ. కాల కిరాత పాద తల ఘట్టనఁజేసి వియ ద్వ్యనీ మహా
కాల ఫలంబు భాస్కరుఁడు గ్రక్కున నస్తమహా మహీధర
స్థూల శిలా స్థలిం బడియెఁ, దోరము లైన తదీయ బీజముల్
నీల రుచుల్ వడిం జెదరె నింగి ననచ్ఛ తమ శ్ఛలంబునన్. 164

తే. పగలు బ్రహ్మాండ భాండ కర్పరమునందు
గగన మణి దీపమున నై న కజ్జలంబు
రాలెనో కాక యంధకారంబు పేరఁ
గాల వాతూల హతి నిశా వేళయందు. 165

వ. అంత నమ్మహీకాంతుం డట మున్న నిశా ము ఖోచిత క్రియా
కలాపంబులు నిర్వర్తించుటంజేసి క్రీడాసౌధంబు నేడవ నిలువు
నకు దమయంతీ సమేతంబుగా నరిగి, యచ్చోట శుద్ధాంత కాంతా
జనంబు బరివేష్టింపం గొలువుండెఁ; నప్పుడు పొడుపు గుబ్బలి
మీఁదం బొడతెంచు పూర్ణచంద్రబింబంబుం బొడగని యంగన
కిట్లనియె: 166

చంద్రోదయ శోభ

తే. శుద్ధ కాంచన పిండంబు సూర్యుఁ దిగిచి,
పూర్ణశీ పూఁత బంగారు పూదె నొసఁగి

సాయ మనుధూ ర్తు వంచించె జగము నెల్ల
దెల్లఁబాతెరు నదె చూడు తెఱవ! విధుఁడు. 167

సీ. ఇందుకాంతంబుల నెబ్బంగి వడిసెనో
నిష్యంద కీలాల నిర్ఝరములు?
చక్రవాకముల లోచనయుగ్మకముల నె
ట్లుబ్బెనో విరహ బాష్పోదకములు?
చంద్రాతపమున నేచందానఁ గురిసెనో
ధారాళ మగుచు హీహారవృష్టి?
ఏపిన వీథికల నేవిధమునఁ గాఱెనో
శేఫాలికా పుష్ప సీధు ధార?

తే. యిన్ని ముఖముల నభివృద్ధి యెసఁగదేని,
యొదిఁగి పవలింటియట్టుల యుండుఁగాక,
యూర కేల విజృంభించు నుదధు లేడు
నుత్పలేక్షణ, యీ శశాంకోదయమున? 168

క. లీలావతి, యామవతీ
కాళింది సైకతంబు గగ నోదన్వ
ద్వేలా డిండీరము చం
ద్రాలోకం బింత యొప్పు నా యివ్వేళన్? 169

ఉ. దేవి, తమో మషీ రసము తేటఁ బొసంగఁగఁ గట్టి వెట్టి, యం
కావళి వ్రాయఁగాఁ దొడఁగె నంబర సంపుటకాంతరంబునం
బూవిలుకాని శౌర్యగుణముల్ హరిణాంకుఁడు, ముత్తియంబులం
దావడముల్ రచించిన విధంబున, రుక్మటికా ముఖంబులన్. 170

చంద్ర వర్ణనము

తే. చామ, యీశాన మౌళి నీచందమామ
కొంచె మై యుండు ననయవాంకురముకంటె,
డాసి గ్రహముండ మాల్య మండలము నడుమఁ
గీల్కొనిన రాహు వక్త్రి మీఱించి యొక్కొ? 171

క. శివునకుఁ జకోరములకుఁ
దివిజులకును నిచ్చుఁ దుహిన దీధితి యీతం
డవయవము రుచుల నమృతము:
నువిద తగుం గల్పతరు సహోదరుఁ డగుటఁ. 172

ఉ. అంగద నంకవర్తి హరి ణాభ్యవహార విలోలబుద్ధి యై
మ్రింగు విధుంతుదుం డనెడు మేటి భుజంగమ మీ శశాంకు: సా
రంగముఁ బాయఁ దీయవసరంబున మే లని మెచ్చియో సుమీ
మ్రింగియుఁ గ్రాయు నచ్చిలువ మెత్తఁ విధుం గసుగంద
కుండఁగఁ. 173

తే. లతల క్రీనీడఁ దిలతండులితము లగుచుఁ
గాంత. యీ విండు రేఱేని కరము లమరు.
నంగుళీ కీలి తేంద్రనీ లాంగుళీయ
కంబులునుఁ బోలె లీలా వనంబునందు. 174

తే. తండ్రి కంభోనిధికిఁ బోలె ధవళనేత్ర.
హాని వృద్ధులు గల పీ శశాంకునకును:
రాజబింబనిభాస్య. కారణ గుణంబు
గార్యమున సంక్రమించుట గలద కాదెఁ 175

తే. వహ్ని మొద లైన యఖిల దైవత గణంబు
దృప్తిఁ బొందుదు రీ సుధా దీప్తియందు.
మహిత పుణ్యాత్మ కళ్యాణ గృహమునందుఁ
బొలఁతి యభ్యాగతులు దృప్తిఁ బొందునట్లు. 176

తే. ప్రవహ వాయు కురంగ మందిరమునందు
డప్పి గొని యీసుధాంశు మండలము సొచ్చి.
యమృత పంకంబులో నంఘ్రు లణఁగుటయును.
వెడల లే కున్న యది చూడు విద్రుమోష్ఠి. 177

సీ. ఓషధీ సందేశ భాషా ప్రణీధి యైన
మృగము గాఁటోలు నీ మృగము దరుణి,
రు ద్రాగ్రహ త్రాన విద్రావితం బైన
మృగము గాఁటోలు నీ మృగము దరుణి,
ప్రవహ నామక మహా పవన వాహన మైన
మృగము గాఁటోలు నీ మృగము దరుణి,
రోహిణీ శుద్ధాంత గేహ వర్ధిత మైన
మృగము గాఁటోలు నీ మృగము దరుణి,

తే. సతత సేవా సమాయాత సకల భువన
భవ్య విపి నౌషధీ లతా పల్లి వాగ్ర
భక్షిణ క్షీబ మై సుధా పాయి యగుచు
మగువ యీ చంద్రునందు నీ మృగము బ్రదికెఁ. 178

తే. కంతుఁడును నీ విధుండు నొక్కఁ-తవారు,
సఖ్య మీ యిద్దఱికు నొప్పు సద్మకు లగుట;
ముదిత, యొక్కఁ-డు హరుని నెన్నుదుటికంట,
నొకఁడు కంసారి కుడికంట నోహటిలిరి. 179

ఉ. బాలిక, యీ సుధాకరుఁడు పంకజనాభుని వామ భాగ దృ
గ్గోళక మైననాఁడు నవ కోమల బాల తమాల కందళీ
కాళిమ గేలి సేయు నడు కం దిది తన్నయనాంతరంబున
స్నిల కనీనికా మఘవనీల మణీత్వము నొంద కుండునే? 180

ఆ. కమల విపిన దాహ కంతో క్త పటు తీవ్ర
శక్తి యగు హిమాగ్నిసంగమమునఁ
గందఁ బోలు శిర కరు డెంద మీభంగి,
నాఁతి యొండు కారణంబు లేదు. 181

క. హరిత చ్ఛాయా చ్ఛలమున
భర ఖేదము వాయ నమృత పానీయ సరో

వర మగు సీశశియందుం
దరుణీ, యోలాడుచున్న ధరణిం గంచేఁ 182

తే. జనకుఁ డగు దుగ్ధవార్ధి కుచ్చైశ్రవంబు
గలిగెఁ; నై రావణంబును గలిగెఁ; నట్టి
తనకు గారాబుఁ బట్టికి వనజవై రి
కొక్క కుండేలు గలుగుట యువిద, యరుదెఁ 183

తే. జ్యోత్స్న నాఁగఁ దమిస్ర నా మథయభార్య
లుడుపతికిఁ; నందు నొకతె దె, ల్పొ ర్తు నలుపుఁ
తాను వారికి మెచ్చుగాఁ దాల్పఁబోలుఁ
దెలుపు నలుపును నగు మేను నెలఁత యితఁడు. 184

మ గణుతింపంగ నితండు పాల్కడలికిఁ గారాపుఁబి త్తుర్రిండు, బ్రా
రా, జోషధిభర్త, నెట్టుకొని సంపాదించినఁ బ్రాఁతి యౌ
సంత్రౌషధము, ల్పురా విహిత కర్మం బెట్టిదో కాక! ల
లుష్యము రాజయక్ష్మమును జిక్కం బెట్ట లేఁ డయ్యెఁడుఁ.

తమ తిమిర సీలీ
లాగుర సమ కళంక కజ్జల పంక
క్షళన గోక్షీరము లివె
ప్రాలేయకరాంశు లంబరము శోధించెఁ. 186

తే. జలద కాశిమఁ బాపంగఁ జాలఁగాని
సహజకాశిమఁ బాపంగఁ జాల దయ్యె
శారదారంభవేళ యాచందురునకు;
నతివ, యయ్యెడి దౌఁ గాని యదియుఁ గాదు. 187

తే. అ స్తమించిన యప్పు డీ యమృతకరుని
కళలు పదునొక్కఁ డెక్కఁ రుద్రుల శిరంబు,
నసమరాణుని దొనఁ జొచ్చు నై దు కళలు;
కొంత, యది సూవె పదియాఱు కళల లెక్కఁ. 188

తే. అమృత జంబాలమున సందు లదికి యదికి,
వేయు నక్షత్రముల నొక్కవిధమువాని
జేర్చి విధి చందురునిగా నొనర్చె నేని,
లలన, వీమోము సరి, సకళంకుఁ డీతఁడు. 189

తే. చంద్రమండల మిది పితృస్థాన మగుట,
జన సమావర్జిత స్వధా సలిల తిలలు
మంత్రబలమున నెక్కొ వీమధ్యమునకుఁ,
జంద్రబింబాస్య, లాంఛనచ్ఛాయ గాదు. 190

మ. ఇదె వీక్షింపు చకోర శాబిక ని భాక్షీ, దీర్ఘికా హంసి యి
ప్పుడ కాంతఃప్రతిబింబితుఁ గగన మధ్యోపస్థితుం జంద్రునిఁ
బది దర్శించి నిజాధినాథుఁ డనుచుఁ వాత్సల్య మేపారఁగాఁ
జదు రొప్పం బరిచుంబినం బొనరుచుం జంచూపుటాగ్రంబునఁ.

మ. అకలం కాఖిల దీర్ఘికా జల తపస్యత్కైరవ శ్రేణికా
ముకుళీభవ నమాధి భంగ కలనా ముద్గాప్పరఃకామి
వికచాస్యాంబుజ మీ నిశాకరుఁడు. దేవీ! చూడు మీ సం
ద్రిక లేత ద్దరహాసచంద్రికలఁ; సందేహంబు లే దెంతయు

మ. నవ లావణ్య రసంబు పల్లెరములోనం బోసి, యుగ్రంబునఁ
భవదీ యాస్య మొనర్చి, యార్చి, విదపం బ్రాలేయరు శ్మండలం
బు వినిర్మించె విరించి; యచ్చిలుము వో పూఁబోడి, యాచిహ్నఁమం
బువులం దాతఁడు చేఁ దొలంచు మిసిమిం బుట్టెఁ సరోజాతముఁ.

గా. ఛాయా మార్గ భుజంగ హారమును, జంచ త్తారకా మండల
స్నాయ ద్దివ్య కపాల భూషణము, జ్యోత్స్నా భస్మగౌరంబు నై
యీ యాకాశము శంభుమూర్తి యగు త న్నేర్పాటునం దెల్పెడుం
దైర్యా ఖిలిమ భూతి సూక్ష్మతర మధ్యా దేవి, వీక్షింపుమీ. 194

మ. అలరుంబోఁడి, సహస్రపత్త్రి తుల నాహంకార లీలా విశ్వం
భల సౌభాగ్య కళా కలాప మగు నీ కాంతాస్యముం బోలఁగా

వలదా యీ శశికిం గళంకికి మృగ వ్యా ధోత్తమాంగ స్థలీ
వల దాకాశ ధునీ త టావని పనీ వానీర కోయష్టికిఁ. 195

క. దేవిఁ యితఁడు హర్యక్షీ
భావము భజియించి యుండఁ బ్రకృతి విరోధం
బేవెంటఁ గలిగె నొక్కో-
కావలమున నకటఁ సింహికాసూనునకుఁ. 196

స్రగ్ధర

నానా ధావళ్య సంతానములకును నిదానంబు నా నొప్పు పీ ఠా
కా నక్షత్రేశు మేనం గలదె యొక కళంకంబునుం గాకతా
యానఁ బై త్రోవ రాఁగా, హరిహయ నగరీ హ స్తిరా డ్గంద పింద
స్థా నాపాదాన దాన ద్రవ నవ లవముల్ దాఁకెఁ గా క్షపీఠిఁ. 197

మ. ఉడుపీథీ హరిసీల రత్నమయ పా త్రోత్సంగ భాగంబునం
గడు గారా మొనరఁ ద్రుషాంకునకు నంక చ్ఛాయయఁ కమ్మ నూఁ
బిడితోఁ గూడ సుధాంశు బింబ మను సర్పిఃపాయసాహారముం
గుడువం బెట్టెనొ బింతికూళ్లకును జాకోరంబు లేపారఁగాఁ. 198

శా. అభ్రాంతంబున సింహికాతనయ దం ష్ట్రాంకూర యం త్రోద్భవ
శ్వ భ్రాళీ పతయాళు దీధితి సుధా సార చ్ఛటా వాహి యై
భ్రాంతుండు సహస్ర ధార కలళ స్ఫూర్తిం బ్రవర్తిల్లె హే
లా భ్రాజిష్ణు రతి స్మ రోద్వహన కల్యా ణాభిషేకా ప్తికిఁ. 199

క. పదియేను దినంబులకుం
బదియే న్గళ లెక్క- మేను పరిపూర్ణముగాఁ,
బదియాఱవ కళ యితనిది
మదిరాక్షి. వృషధ్వజుండు మౌళిధరించుఁ. 200

సీ. ముక్క-ంటి తలపువ్వు, ముస్నిటి లేఁబట్టి,
కైట భారాళి డాకన్నుఁ దమ్మి,
గగన లక్ష్మికి దంత కాంద శాటంకంబు,
కలువలవిందు, జక్క-వల గొంగ,

వలరాజు వెల్లిల్లి, వనజబాంధవు నుద్ది,
శిరాంశురశ్మంబు, చేదుమందు,
గన్నులపండువు, గ్రహ సార్వభౌముండు,
సురల యాఁకటి పంట, యిరులుదాయ,

తే. శ్రీమహాలక్ష్మి సైదో, దశేషభువన
సౌధ కలధౌత కలశంబు, చందమామ,
రాజవదన, కల్యాణ పరంప రాభి
వృద్ధి గావించుఁ గాత మీవిశ్వమునకు. 201

ప్రబంధోపసంహారము

వ. అనుచు నిజవంశమకుట మాణిక్యంబైన రోహిణీరమణునకు రమణీ సమేతంబుగాఁ బుష్పాంజలి సమర్పించి యంగుళీయక మణిప్రభాసందోహంబు చంద్రికాప్రవాహంబుపై వెల్లిగొన భూవల్లభుండు పాణిపల్లవంబులు మొగిడ్చి ఫాలభాగంబునఁ గీలు కొలిపెఁ: నివ్విధంబున నాదంపతు లనురాగసంపద పొంపిరి వోవం బ్రాజ్యంబులగు రాజ్యసుఖంబు లనుభవించుచుండిరి: తత్కాలంబునం జాతుర్వర్ణ్యంబు నిజధర్మంబుఁ దప్పక మెలంగె. వాతజ్వరాగ్ని క్షుత్పిపాసావ్యాధి తస్కరభయంబు లుడిగెఁ; బర్జన్యుండు గాలంబుఁ దప్పక వర్షించె: దేశంబులు ధనధాన్య సమృద్ధంబులయ్యెఁ: సురభు లమృతంబులు గురిసెఁ: దరువులు పుటక పుటకంబుగ మధున్యందంబుఁ జెందెఁ: సకల జనంబులు పరమానందంబు నొందిరి.

కావ్యోపసంహారము

మామల్లదేవీ నందనుండును, శ్రీహీర రోహ ణాచల రత్న ప్రరోహంబును, జింతామణీ మంత్ర చింతన ఫలంబును, గన్యాకుబ్జ రా జాస్థాన రంగ మంగళాభరణంబును, గౌడ విజయ కావ్య కర్తయుఁ, గవి చక్రవర్తియు, ఖండన గ్రంథకారుండును, వైతండిక కమల షండవేదండంబును నగు శ్రీహర్ష మహా కవీ

శ్వరుండుఁ గవి కు లాదృ ష్టాధ్వ పాంథుం డొనర్చిన నైషధ శృంగార కావ్యం బాంధ్రభాషా విశేషంబున, నశేష మనీషి హృదయంగమంబుగా, శబ్దం బనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, ననౌ చిత్యంబు పరిహరించియు, మాతృకానుసారంబునఁ జెప్పఁబడిన యీభాషానైషధకావ్యం బాపస్తంబసూత్ర, భారద్వాజగోత్ర, యుభయకులపవిత్ర, దానవిద్యా సత్పుత్ర, నెల్లూరి తూర్కరాజ పౌత్ర, మామిడి పెద్దనామాత్యపుత్ర, పెదకోమటి వేమ భూపాల కరుణాపాత్ర వినయవివేక సాహిత్య పింగనామాత్య సీవు కృతినాయకుండవుగాఁ బుణ్యశ్లోకుండు నలుండు కథానాయ కుండుగా, విలసిల్లు నాచంద్రతారార్కంబు. 202

ఫలశ్రుతి

సీ. నలచక్రవర్తి పుణ్యశ్లోకుఁ డగుటను,
దమయంతి పతి దేవతా వతంస
మగుట, నప్పరమ భవ్య పురంధ్రి పురుషుల
చరితంబు సత్కావ్యసరణిఁ గూర్చి
చింతామణీ మంత్ర సిద్ధుం డుపాధ్యాయ
భట్టహర్షుండు వాక్ప్రౌఢి మెఱయఁ,
జెప్పిన నైషధ శృంగార కావ్యంబు
దెలియఁ జెప్పితి నాంధ్రదేశభాష,

తే. నిమ్మహాకృతిఁ బఠియించు నెవ్వఁడేని,
యాతఁ డవగత కలి దోషుఁ డగుచుఁ గాంచు
నాయు రారోగ్య విమల విద్యా వివేక
భాగ్య సౌభాగ్య వైభవ ప్రాభవములు. 203

ఆశ్వాసాంతము

క్ష. అలంకాపుర శంకరాచల మహీ వ్యాపార పారంగత
ప్రాలేయద్యుతి కీర్తి మండలః కృపా పాథోనిధిః దాన వి
ద్యాలంకారః కరాళ హాలహాల జి హ్వాభీల నిస్త్రింశః లో
కాలో కోపరిభాగ సంతమస సంహార ప్రతా పాతపాః 204

క. హాటక రత్నమయ తులా
కోటి యుళం యుళ కఠోర కోలాహల వి
స్ఫోటిత కుటిల మహీభృ
త్కోటీ కఠినాంతరంగః తులితానంగాః 205

మాలిని

జగ దవన ధురీణాః సాధు రక్షి ప్రవీణాః
నగ పతి సమ ధైర్యాః నంది తాచార్య వర్యాః
యగణీత గుణ భద్రాః త్యాగ ముద్రా సముద్రాః
విగత సకల దోషాః విశ్వ లో కైక భూషాః 206

గ ద్య ము

ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య పుత్ర వకం విద్యానవాథ
శ్రీనాథ ప్రణీతంబైన శృంగారవైషధ కావ్యంబునందుఁ
అష్టమాశ్వాసము.

సం పూ ర్ణ ము

289

సంస్కృతమున మహాకవి భట్టహర్షుని (విద్వదౌషధము)
నైషధమునకు ఆంధ్ర విద్వత్కవి అప్రతిమానువాదము;
ఉద్దండ పండిత కవుల నిర్జించి, కంచుఢక్కలఁ బగులఁగొట్టించి,
పండిత రాజసభలఁ గనకాభిషేకములు సేయించుకొని,
అనవద్య వాగ్వైభవమునఁ దెలుఁగు వాఙ్మయ జగత్తు వేలిన

శ్రీనాథకవి సార్వభౌముని శృంగారనైషధము

Check List

Book Number	RS301C273	Date	20/3/2023
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CT, X, 289		
Missing Pages	NO		
Prepared By	J. Adilakshmi	Cutting By	J. Adilakshmi
Scanned By	P. Pragathi	Pages	341
Quality Checking	Ramya		